ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, డిసెంబర్ 23, 2014,

ఇరవై రెండో సమావేశం, సంపుటం-1, నంబరు-5,

జయనామ సంవత్సరం, పుష్య-2.

**TUESDAY, THE 23rd DAY OF DECEMBER, 2014,**

**TWENTY SECOND SESSION, VOLUME - 1, NO.5,**

**2ND PAUSH, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**
**మంగళవారం, డిసెంబర్ 23, 2014.**

# అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---


(1) సభా కార్యక్రమం – శ్రీ జి. వెంకటస్వామిగారి మృతిపట్ల సంతాప తీర్మానం
(2) సభా కార్యక్రమం – ప్రకటన
(3) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు
(4) సభా కార్యక్రమం – ప్రకటన
(5) సభా కార్యక్రమం – ప్రత్యేక ప్రస్తావన
(6) ప్రభుత్వ తీర్మానం
(7) రాష్ట్రంలో రుణ మాఫీపై లఘు చర్చ
(8) ప్రభుత్వ బిల్లులు


---

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
# TUESDAY, THE 23RD DECEMBER,2014

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M., THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

## సభా కార్యక్రమం

## శ్రీ జి. వెంకట స్వామి గారి మృతి పట్ల సంతాప తీర్మానం

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, మొదట వెంకటస్వామి గారి గురించి అందరూ మాట్లాడాక సంతాపం తెలియచేద్దాము. ఈ సభలో వ్యక్తిగా వెంకటస్వామిగారు రెండు సార్లు ఉన్నారు. పార్లమెంటు మెంబరుగా కూడా ఉన్నారు. ఆయన ఒక దళిత నాయకుడిగా ఈ సభలో అనేక మంది పెద్దలతో ఉన్నారు కాబట్టి మనం సముచితమైన గౌరవాన్ని, ప్రాధాన్యతను ఇవ్వవలసి ఉంది.

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీ వెంకటస్వామి గారి సంతాప తీర్మానం గురించి మొదటగా శ్రీ సి. రామచంద్రయ్య గారు మాట్లాడుతారు. ఆ తరువాత తీర్మానాన్ని ఆమోదించుదాం.

శ్రీ సి. రామచంద్రయ్య (శాసన సభ నియోజకవర్గం) ః అధ్యక్షా, శ్రీ వెంకటస్వామిగారు చాలా కురువృద్ధుడు. ఆయన రాజకీయాలలోనే కాదు, బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి. ఒక ప్రముఖ కార్మిక నాయకుడు. ఆయన చిన్న స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగినటువంటి ఒక గొప్ప నాయకుడు. ఈ రోజు ఆయన సమకాలీకులు ఎవరైనా ఉన్నారంటే, రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ గారు ఉన్నారు. కేంద్ర కార్మిక మంత్రిగా, రాష్ట్ర కార్మిక మంత్రిగా మొట్టమొదటగా కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని కృషి చేసిన మహనీయుడు. ఏ విషయమైనా వివాదమౌతుందని తెలిసినా కూడా భయపడకుండా చాలా నిర్భయంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే వ్యక్తి. అటువంటి అభిప్రాయాలను Central Working Committee, Congress Party లో చెప్పిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. శ్రీమతి ఇందిరా గాంధీ గారికి అతి సన్నిహితుడిగా, ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలు అపారం.

ఉ. 10.10

నాకు గుర్తుంది ఆయన ఆంధ్ర రాష్ట్రం సమైక్యంగా ఉండాలని కోరుకున్న వ్యక్తి. తరువాత, పరిస్థితుల ప్రాబల్యం వల్ల, డిమాండు వల్ల విభజనవాదం వినిపించారు. కానీ, ఒకప్పుడు ఆయన సమైక్యవాదనే విషయం నాకు గుర్తుకు వస్తోంది. ఏదైనా ఒక ఇష్యూ వచ్చినప్పుడు, సామాన్య ప్రజానీకం ఎంత శాతం మేరకు లాభపడుతుంది అని ఆలోచన చేసేవారు ఆయన. ఈ విధానం కామరాజ నాడార్ గారి మంత్రివర్గంలో ఉండేదని నేను చదువుకునే రోజుల్లో విన్నాను. ఎంతమంది ప్రజానీకం దీని వల్ల లాభ పడతారు? ఎంత పర్సంటేజీ లాభ పడతారు? అనేటటువంటిది ప్రాథమికంగా వారు అడిగేవారట. అదే ధృక్పధం శ్రీ జి. వెంకట స్వామి గారికి ఉండేది. నేను చాలా తక్కువ కాలం ఆయన కాంటెంపరరీగా రాజ్యసభలో, లోక్‌సభలో ఉన్నాను.

అధ్యక్షా, చావు ఎవ్వరికీ తప్పదు. కానీ, ఆ వ్యక్తి ఎంత వరకు సమాజంపైన చెరగని ముద్ర వేశారు, చనిపోయిన తరువాత ఎంతమంది ఆయన్ని గుర్తు పెట్టుకున్నారో అతనే గొప్పవాడు. ఈ రోజున అలాంటి వెంకటస్వామి గారి మరణం పార్టీకే కాదు. దేశానికి, రాష్ట్రానికి కూడా తీరని లోటు. ముఖ్యంగా బలహీన వర్గాలకు, వెనుకబడిన వర్గాలకు సంబంధించిన సమస్యల విషయంలో ఎంతో కృషి చేసిన వారాయన. ఒక గొప్ప దళిత నాయకుడు. ఒక టవరింగ్ పర్సనాలిటీ అని చెప్పొచ్చు. ఈ రోజున అటువంటి నాయకుణ్ణి మనం కోల్పోవడం చాలా దురదృష్టకరం. వారి మరణం పట్ల నేను ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలుపుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, మేము శ్రీ జి. వెంకట స్వామి గారి కుటుంబంతో దాదాపుగా 40 సంవత్సరాలుగా సన్నిహితంగా ఉన్నాము. నన్నపనేని వెంకట రావు గారితో, ఎడ్లపాటి వెంకటరావు గారితో, కాసు బ్రహ్మానంద రెడ్డి గారితో ఇలా అనేక మంది మా జిల్లా మంత్రులతో కలిసి వారు పని చేశారు. మొదట్లో తెలంగాణా ఉద్యమం కోసం వారు పోరాడినా, ఆ తరువాత సమైక్యవాదిగా రాజమల్లు, రాజారాణి గారితోపాటుగా, వారు కూడా ఈ రాష్ట్రం కలిసి ఉంటే బాగుంటుందని ఆలోచన చేసిన మాట వాస్తవం. వారు 7 సార్లు పార్లమెంటు సభ్యునిగా గెలిచి, రెండు సార్లు శాసన మండలి సభ్యునిగా ఉండి, ఒక్కసారి అసెంబ్లీకి కూడా గెలిచినట్టు నాకు గుర్తుంది.

శాసన మండలి నుండే వారు మంత్రిగా పని చేశారు. అందరితోనూ చాలా స్వతంత్రంగా మాట్లాడేవారు. ' కాకా ' అని అందరూ చాలా ముద్దుగా పిలుచుకునే వారు. నేను అంకుల్ అని పిలిచే దాన్ని. అనారోగ్యంతో నాంపల్లి కేర్ ఆసుపత్రిలో వారు మూడు సార్లు చేరినప్పుడు, ఆయన్ని చూడటానికి నేను మూడుసార్లూ వెళ్లాను. చివరి సారి మాత్రం ఎందుకో వెళ్లలేకపోయాను. ఇటీవల హాస్పిటల్‌లో ఉన్నారనే విషయం కూడా నాకు తెలియదు. వారి పిల్లలు వినోద్ గారు గానీ, వివేక్ గారు గానీ నన్ను బాగా పలుకరిస్తారు. తరచూ వారు ఎదురుపడినప్పుడు, నాన్న గారు ఎలా ఉన్నారని అడిగే దాన్ని. ఆరోగ్యం బాగా లేదని చెబుతుండేవారు. ఒకసారి వచ్చి చూస్తానని కూడా చెప్పాను. చివరిసారి మాత్రం వెళ్లలేకపోయాను. ముఖ్యంగా ఈ ఆరేడు నెలల్లో నేను వారిని చూడలేకపోయాను.

అయితే, వారు దళిత నాయకుడు. దళితుల కోసం పోరాటం చేశారు. వారి కోసం పోరాటం చేయడమే కాకుండా, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పి.వి. నర్సింహారావు గార్లతో పాటు కలిసి వారు పని చేసిన విషయం మనకందరికీ తెలుసు. ఆ తరువాత, మొన్నమొన్నటి వరకూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో కూడా వారున్నారు. డా.మర్రి చెన్నారెడ్డి గారికి అత్యంత సన్నిహితంగా ఉండేవారు. అధ్యక్షా, ఆ విషయం మీక్కూడా తెలుసు. మన ప్రస్తుత మండలి సభ్యులు శ్రీమతి పి.శమంతకమణి గారు అప్పట్లో మంత్రిగా పని చేశారు. నేను గవర్నమెంట్ చీఫ్ విప్‌గా పని చేసి ఉన్నాను. చాలాసార్లు వారితో కలిసిమెలసి భోజనాలు చేయడం, కూర్చోవడం, మాట్లాడుకోవడం జరిగేది. వారి ఇద్దరు కోడళ్లు ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారే. వెంకట స్వామి గారి సతీమణి గారు కూడా చాలా మంచి మనిషి, చాలా ఓర్పు గల మహిళ. నిజంగా వారు అందరికీ గుర్తుండిపోతారు.

కొన్ని విమర్శలు వారి మీద ఉన్నప్పటికీ, అవి కూడా పేదవాళ్ల కోసం ఇళ్ల నిర్మాణం చేసేటప్పుడు వచ్చిన విమర్శలుగా మాకు ఆయన చెబుతుండేవారు. అదే విధంగా అనేక చర్చల్లో పాల్గొనేవారు. మంచి వక్త. ఎందుకో తెలియదు గానీ, వారు మా జిల్లాలకు ఎక్కువగా వస్తుండేవారు. ఏ మీటింగ్ జరిగినా, ఎవరు పిలిచినా కూడా రాకుండా ఉండేవారు కాదు. అనేకసార్లు మా జిల్లాకు రావడం జరిగింది. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి గారు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి గార్లు ముఖ్యమంత్రులుగా ఉండి మా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు గానీ, నేను ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఉన్నప్పుడు గానీ వారు మా జిల్లాకు పలుమార్లు రావడం జరిగింది.

ఈ రోజు వారు లేని లోటు ఒక్క దళిత వర్గానికే కాదు, రాష్ట్రానికే కాదు, కార్మిక లోకానికే కాదు. అనేకమందికి ఇది తీరని లోటు. ఈ రోజు వారి మరణం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీమతి పి.శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మహా మనిషి అయిన శ్రీ జి. వెంకట స్వామి గారు పరమపదించడం చాలా విచారకరమైన రోజు. ఆయన రాజకీయాల్లో కురువృద్ధుడే కాకుండా, దళిత వర్గాల అభ్యున్నతి గురించి నిరంతరం కృషి చేయడం, వారి సంక్షేమం గురించి ఆలోచన చేయడం వారిలోని గొప్పతనం. ఆయనది అలాంటి స్వభావం. ఆయన అందరితోనూ కాకా అని పిలిపించుకోవడమే కాకుండా, సమస్యలపై పట్టు, పట్టుదల ఉన్న వ్యక్తి. జీవితకాలంలో నిరంతరం రాజకీయాలను మాత్రమే కాకుండా, పేద ప్రజల గురించి కూడా ఒక మంచి ఆలోచనతో, తానే కాకుండా, తన పిల్లల్ని కూడా రాజకీయాల్లోకి ప్రవేశపెట్టారు. అనేకమంది దళితుల గురించి ఒక ఉన్నతమైన ఆలోచన చేసి, తన ఆలోచనను మన రాష్ట్రంలోనే గాకుండా, కేంద్రంలోనూ ప్రవేశపెట్టడం జరిగింది. అటువంటి మహానుభావుడు ఈ రోజు మరణించడమనేది మా దళితులకు ఒక తీరని లోటని చెప్పాలి. దళితులకే ఒక కలికితురాయి వంటి వ్యక్తి మరణించడం, అటువంటి వ్యక్తిని కోల్పోవడం మా జాతికి చాలా లోటు.

ఏది ఏమైనప్పటికీ మనిషిగా పుట్టడం, గిట్టడం దేవుడి సంకల్పం కాబట్టి, జీవితకాలంలో గొప్ప వ్యక్తిగా వెలుగొందినందుకు మేం సంతోషిస్తూ, వారి మరణం పట్ల విచారిస్తున్నాం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, పెద్దలు శ్రీ జి. వెంకట స్వామి గారు హైదరాబాదు నగరంలో ఉన్న గుడిసెవాసులందర్నీ ఒక సంఘంగా ఏకం చేసి, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా బీదలందర్నీ ఒక తాటి మీదకు తీసుకువచ్చి, గుడిసెవాసులందరికీ పట్టాలివ్వాలని, పక్కా ఇళ్లు కట్టించాలని, నగరంలో వారికి సుస్థిరమైన స్థానాన్ని కల్పించాలనే ఒక దీర్ఘకాలికమైనటువంటి కన్‌సిస్టెంట్ స్ట్రగుల్ నడిపినటువంటి వ్యక్తిగా, గుడిసెవాసుల తరఫున తన ఇంటి పేరుని కూడా గుడిసెల వెంకటస్వామిగా మార్చుకున్నటువంటి ధన్యజీవి ఆయన.

అంతేగాకుండా, 1970, 1980 దశకాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వారు తిరుగులేనటువంటి ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ఉన్నారు. వారు అలా ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ఉన్న సమయంలో, నేను ఐడిపిఎల్‌లో ఒక కార్మికుడిగా వారి ఆధ్వర్యంలో 52 రోజుల పాటు సమ్మె కూడా

నిర్వహించాము. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ట్రేడ్ యూనియన్ నాయకుడిగా వారు ఉద్యమాన్ని నడిపి రాజకీయాలకు అతీతంగా ట్రేడ్ యూనియన్లని, కార్మికులను ఐక్యం చేసే ప్రత్యేకమైన మనస్తత్వం కలిగిన వ్యక్తి వారు. అంతమాత్రమే కాకుండా, కేంద్ర కార్మిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు పి.ఎఫ్. చట్టంలో, ఇపిఎఫ్ ప్రొవిజన్స్‌లో పెన్షన్స్ స్కీమును తీసుకురావాలన్న ట్రేడ్ యూనియన్ల డిమాండ్ మేరకు, '1995 కార్మిక పెన్షన్ చట్టం' రూపొందించడం జరిగింది.

ఉ.10.20 & 10.30

అధ్యక్షా, పెన్షన్ మూడవ బెనిఫిట్‌గా కావాలని కొన్ని కార్మిక సంఘాలు దీనిని వ్యతిరేకిస్తున్న దశలో వెంకటస్వామి గారు  సొంతంగా చొరవ తీసుకొని ట్రేడ్ యూనియన్ నాయకులందరిని అనేకసార్లు పిలిచి ముందు మనం ఈ పెన్షన్ స్కీంను మంజూరు చేయించుకుందాం, ఆ తరువాత ఐక్య కార్యాచరణ ఉద్యమంలో దీనిని మూడవ బెనిఫిట్‌గా సాధించుకునే దానికి ప్రయత్నం చేద్దామని కష్టనష్టాలకు ఓర్చి, అందరిని ఒప్పించి 1995 వ సంవత్సరంలో పెన్షన్ చట్టాన్ని తీసుకురావడంలో అత్యంత కీలకమైన భూమికను పోషించినటువంటి ఆ మహనీయుడు,  ట్రేడ్‌యూనియనిస్టు, రాజకీయవేత్త, దళిత నాయకుడు అయిన వారు రాజకీయాలకు అతీతంగా ప్రజలతో కలిసి ఉండేటటువంటి లక్షణం కలిగిన ఒక వ్యక్తిగా ఎదిగారు. వారు దాదాపు ఒక దశాబ్ద కాలంగా అనారోగ్యంతో రాజకీయాలకు దూరంగా  ఉన్నప్పటికి ఎప్పటికప్పుడు రాజకీయాల గురించి, కార్మిక సంఘాల గురించి తెలుసుకుంటూ, కార్మిక పక్షపాతిగా ముద్రపడినటువంటి జి. వెంకటస్వామి గారు ఈరోజు మన మధ్య లేకపోవడమనేటటువంటిది ఒక తీవ్రమైన నష్టం. ప్రత్యేకించి కార్మిక వర్గానికి  తీరని లోటని చెప్పి AICTU గా, కమ్యూనిస్టు పార్టీగా వారి మృతికి మేము నివాళులు అర్పిస్తున్నాము.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, శ్రీ జి. వెంకటస్వామి గారి మరణం మనందరిని కలచి వేసిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వెంకటస్వామి గారు కాంగ్రెస్ పార్టీలో చాలా కాలం దాదాపు ఐదు దశాబ్దాలకు పైబడి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించినటువంటి మహనీయమైన వ్యక్తి. ఒక దళిత వర్గానికి సంబంధించిన వ్యక్తి అయినప్పటికి కూడా ఆయన ఏ విషయాన్ని చెప్పాలన్నా చాలా కూలంకషంగా, ఖరాఖండిగా, మొహమాటం లేకుండా చెప్పేటటువంటి అతి తక్కువ మంది వ్యక్తులలో వెంకటస్వామి గారు ఒకరని తెలియజేస్తున్నాను. దాదాపు 1985 సంవత్సరం నుండి ఆయనను అతిసన్నిహితంగా చూచినటువంటి వ్యక్తిని. అనేక సందర్భాలలో వారితో మాట్లాడడం, చర్చలలో కూడా వారితో పార్టిస్పేట్ చేయడం కూడా జరిగింది. ఆయన దాదాపు 7 సార్లు పార్లమెంట్‌కు, రెండు సార్లు కౌన్సిల్ మెంబర్‌గా   ఎంపిక కాబడడం, 1978 వ సంవత్సరంలో రాష్ట్ర మంత్రిగా ఇక్కడ పనిచేయడంతో ఇక్కడ మీ అందరికి సుపరిచితులు. అదే విధంగా, శ్రీమతి ఇందిరా గాంధీ గారి మంత్రివర్గంలో కూడా ఆయన సహాయ మంత్రిగా పనిచేసిన దాఖలాలు ఉన్నాయి. పి.వి. నరసింహారావు గారి మంత్రి వర్గంలో కూడా ఆయన మంత్రిగా సేవలు అందించినటువంటి వ్యక్తి. అదే విధంగా, పార్టీకి సంబంధించి చూచినట్లయితే పిసిసి అధ్యక్షునిగా పని చేశారు. అదే విధంగా, సిడబ్ల్యూసీలో కూడా అత్యున్నత స్థానమైనటువంటి సిడబ్ల్యూసీ మెంబర్‌గా పనిచేయడం కాంగ్రెస్ పార్టీలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా కొనియాడుతున్నాను. ముఖ్యంగా, వారి కుమారులైన వినోద్ కాని, వివేక్ కాని మాకు అత్యంత సన్నిహితమైనటువంటి

సోదర సమానులు. వారికి నా ప్రత్యేకమైన సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వెంకటస్వామి గారు ముఖ్యంగా జంటనగరాలలో ఉన్నటువంటి గుడిసె వాసులందరిని సమీకరించి, వారందరికి గృహ వసతి కల్పించాలనే సదుద్దేశ్యంతో, ఆశయంతో ఆ రోజులలోనే ప్రయత్నం చేసిన వ్యక్తిగా అందరికి తెలిసిన విషయమే. అదే విధంగా, దళితుల యొక్క హక్కుల కోసం ఎప్పుడూ కూడా పరితపించేటటువంటి వ్యక్తి. ఆయన రాష్ట్రంలో కార్మిక శాఖను నిర్వహించినప్పటికి కూడా రాష్ట్రంలో పిడిఎస్ సిస్టంను ప్రారంభించడం కూడా జరిగింది. ఆయన చదువుకున్నది తక్కువైనప్పటికీ కూడా కామన్‌సెన్స్ ఉన్న వ్యక్తులలో వెంకటస్వామి గారు ఒకరని కచ్చితంగా చెప్పక తప్పదు. వీటన్నింటికన్నా ఆయన ముఖ్యంగా ప్రముఖ కార్మిక నాయకుడు. జంట నగరాలలోనూ, చుట్టు ప్రక్కల ఉన్నటువంటి రంగారెడ్డి, మెదక్ జిల్లాలలో పారిశ్రామిక రంగంలో ఉన్నటువంటి అనేక కార్మిక సంఘాలకు ఆయన అధ్యక్షుడిగా ఉండడం, రాష్ట్ర INTUC అధ్యక్షుడిగా కూడా ఆయన పనిచేయడం జరిగింది. ఏదేమైనప్పటికి, వారి మరణం మనందరిని దిగ్భ్రాంతిని కలిగించింది. వారి కుటుంబానికి నా హృదయపూర్వకమైన సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ఐలాపురం వెంకయ్య (స్థానిక సంస్థలు, కృష్ణా) : అధ్యక్షా, వెంకటస్వామి గారితో నాకు దాదాపు 45, 50 సంవత్సరాల నుంచి పరిచయముంది. వారితో కలసి నేను అనేక కార్యక్రమాలలో పాల్గొన్నాను. విజయవాడ వచ్చారంటే ప్రత్యేకంగా మా ఇంటికి కాని, మా హోటల్‌కు కాని వచ్చిన సందర్భాలున్నాయి. బాలాగౌడ్ గారు, రాజారం గారు, వెంకటస్వామి గారు మేమందరం కలిసి అనేక కార్యక్రమాలలో పాల్గొనేవారం. అంత మంచి మనిషి, అనేక పదవులు నిర్వహించినటువంటి గొప్ప మనిషి ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని మీ అందరికి మనవి చేసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు (నామినేటెడ్) : అధ్యక్షా, వెంకటస్వామి గారితో నాకు 40 సంవత్సరాల అనుబంధం ఉంది. మేము ఇద్దరం ఒకేసారి అసెంబ్లీ నియోజవర్గాల ఎం.ఎల్.సీలుగా ఎంపిక కావడం జరిగింది. అలాగే, ఇద్దరం కలిసి ఎం.ఎల్.సీలుగా, మంత్రులుగా కూడా పని చేయడం జరిగింది. ఆయన కొలీగ్స్‌గా మీరు,నేను, బసవపున్నయ్య గారు మన ముగ్గురమే ఈ హౌస్‌లో ఇప్పుడు ఉన్నాము. ఆయన గుడిసెల వెంకటస్వామిగా ఎంతో ఎదిగారు. ఆయన స్కెచ్ చేస్తే ఎంతటి వారైనా పడిపోవలసిందే. ఆయన చదువుకోకపోయినా ఆయన చాలా గొప్ప మేధావి. భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పగల వ్యక్తి ఆయన. ఎప్పుడైనా ఢిల్లీ వెళ్లినప్పుడు నేను ఆయన దగ్గరనే ఉండే వాడిని. ఒకసారి మీ జిల్లాకు రావాలి, మీ వ్యవసాయాన్ని చూడాలి, మీ జిల్లాలో ఉన్న చెరువులను చూడాలని చెప్పి ఎం.ఎస్.ఆర్ గారు , వెంకటస్వామి గారు ఇద్దరు కూడా వచ్చి అక్కడున్న వ్యవసాయ భూములను చూడడం, చేపల చెరువులను చూడడం, చేపల చెరువులను చూడడానికి పడవలలో తిరగడం గురించి పత్రికలలో ప్రముఖంగా వచ్చింది. ఆయన విద్యా వ్యాప్తికి కూడా చాలా కృషి చేశాడు. ఈ ఊళ్లో ఇంజనీరింగ్ కాలేజీ తప్ప అన్ని రకాల కాలేజీలను అంటే లా కాలేజీ, డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజీలు అన్ని ఏర్పాటు చేశారు. అలాగే, పరిశ్రమలను కూడా రాష్ట్ర వ్యాప్తంగా గానే కాకుండా, ఇతర రాష్ట్రాలలో కూడా ఎన్నో పరిశ్రమలను పెట్టారు. అలాగే, తన నియోజకవర్గమైన పెద్దపల్లి నియోజవర్గానికి నన్ను తీసుకెళ్లి టెలికమ్యునికేషన్స్‌కు సంబంధించి అనేక ఎక్చేంజీలకు నా చేత ఇనాగ్యురేషన్ చేయించుకున్నారు. ఎప్పుడు ఎక్కడకు వెళ్లినా కూడా ఇద్దరం కలిసి వెళ్లేవారం. మేము రోజూ కలవకుండా, మాట్లాడుకోకుండా ఉండే సందర్భాలు చాలా తక్కువగా ఉండేవి. ఆయన సమాజ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు కాబట్టి, నా కొలీగ్‌గా ఉన్నాడు కాబట్టి ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః సభ తరఫున సంతాప తీర్మానం.

## సంతాప తీర్మానం

కేంద్ర మాజీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపము తెలుపుతున్నది. 1929 వ సంవత్సరం అక్టోబరు, 5 వ తేదీన హైదరాబాద్ నగరంలో ఒక దళిత నిరుపేద కుటుంబం అయిన మల్లయ్య, పెంటమ్మ దంపతులకు ఆయన జన్మించారు. ఆర్య సమాజ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. ఆ తరువాత ఉర్దూ మీడియం హైస్కూల్లో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. స్వామి రామానందతీర్థ శిష్యునిగా పనిచేసి హైదరాబాద్ విమోచన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1946 వ సంవత్సరంలో సత్యాగ్రహ ఉద్యమంలో పనిచేసి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయుడు ఆయన. కార్మిక నాయకునిగా అనేక పోరాటాలు చేశారు. బీద దళిత, బడుగు వర్గాలకు ఆయన కొండంత అండగా ఉండే వారు. బి.ఆర్. అంబేద్కర్ సొసైటీని ఏర్పాటు చేసి, అనేక విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు విద్యను నేర్పినటువంటి వారు ఆయన. 1987వ సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 1978–84 మధ్యకాలంలో శాసనమండలి సభ్యునిగా ఉన్నారు. 1978 నుండి 1982 వ సంవత్సరం వరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా తమ సేవలను అందించారు. 1967, 1971, 1977 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో సిద్ధిపేట పార్లమెంటు నియోజకవర్గం నుండి మూడు సార్లు, 1989, 91, 96, 2004 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో కరీంనగర్ జిల్లా పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుండి ఎన్నికయ్యారు. 1973 వ సంవత్సరంలో మొదటిసారి కేంద్ర పునరావాస శాఖ మంత్రిగా పనిచేశారు. రెండు పర్యాయాలు కేంద్రంలో ఇందిరాగాంధీ మరియు శ్రీ పి.వి. నరసింహారావు గారి మంత్రి వర్గంలో కూడా కేంద్ర మంత్రిగా ఆయన పనిచేశారు. ఆయన మరణం తీరని లోటు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మరియు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ సభ తెలుపుతున్నది. రెండు నిమిషాలు ఈ సభ మౌనం పాటిస్తుంది.

( ఆ సందర్భంలో రెండు నిమిషాలు సభ మౌనం పాటించింది)

# సభా కార్యక్రమం

## ANNOUNCEMENT

I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly.

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy of the following Bills as passed by the Legislative Assembly on 22nd December, 2014 and signed by me:

1. The Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014 (L.A. Bill No.12 of 2014)
2. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014 (L.A. Bill No.9 of 2014)
3. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014 (L.A. Bill No.10 of 2014)
4. The Andhra Pradesh Education (Amendment) Bill, 2014 (L.A. Bill No.11 of 2014)
5. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Second Amendment) Bill, 2014 (L.A. Bill No.13 of 2014)."

The above Bills will be taken up today and the Amendments to the above Bills will be received upto 12.30 noon today.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం)ః అధ్యక్షా, మాకు ఈ బిల్లులే ఇవ్వలేదు. ఇక అమెండ్‌మెంట్స్ దేని గురించి సూచించాలి?

MR. CHAIRMAN : Before passing the Bill, the Bill will be circulated.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ఇంకా సర్క్యులేట్ చేయలేదు. మెంబర్స్ చదువుకోవడానికి టైం ఇవ్వాలి కదా.

MR. CHAIRMAN : As a practice, the Bills are placed on the Table of the House for the sake of Members. But, they have taken care to circulate a Bill copy to the Floor Leaders. Let us adjust.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)ః అధ్యక్షా, సవరణలను ఫ్లోర్ లీడర్ల దగ్గరే తీసుకోండి. మమ్మలను అడగడం ఎందుకు? ఆ నలుగురి దగ్గరే తీసుకోండి.

మిస్టర్ ఛైర్మన్ : బాలసుబ్రహ్మణ్యం గారూ, ఫ్లోర్ లీడర్స్ మీకు సప్లై చేస్తారు కదా. It was placed on the Table of the House.

Sri M.V.S. SARMA : Sir, if that is the procedure, Sir you please declare that is the procedure.

MR. CHAIRMAN : Sarma Garu, it is a usual procedure. If you want they will definitely circulate the Bills. Actually, they don't want to disturb the proceedings of the House. That is the reason why, they have placed on the Table of the House.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, consultancy లేకుండా ఏదో పాస్ చేశామని అనిపించుకుంటే ఎలా? బిజినెస్ ఎక్కువ ఉంది కాబట్టి రెండు రోజులు సమావేశాలను పొడిగించమని బిఏసీలో అడిగితే పొడిగించడానికి వీలు కాదన్నారు. ప్రభుత్వానికి అర్జెంట్ కార్యక్రమాలుంటాయి కాబట్టి వాళ్లు పొడిగించడం లేదని అనుకున్నాము. కాని, సెక్రటేరియట్ అధికారులు వీలైనంతవరకు ముందుగా సభ్యులకు ఇన్‌ఫార్మ్ చేయాలి. ఇప్పుడు బిల్లు ఇస్తే అర్ధగంటలో అమెండ్‌మెంట్స్ ఇవ్వడానికి మేము ఏమైనా బృహస్పతులమా? What are the implications, complications, repercussions మొదలైన వాటిని స్టడీ చేసి అమెండ్‌మెంట్స్ ఇవ్వాలి. చట్టం చేసేటప్పుడు మొత్తం ప్రజానీకమంతా మనవైపు చూస్తుంది. వాళ్లకు ఉపయోగపడే చట్టాలను చేయాలని మొత్తం ప్రజానీకమంతా మనవైపు చూస్తుంది. దానిలో మన ignorance వల్లనో లేక అవేర్‌నెస్ లేకపోవడం వల్లనో పొరపాట్లు చేయడమనేది మంచిది కాదు. కాబట్టి sufficient time ఇవ్వాలి.

MR. CHAIRMAN : Generally, most of the Bills are having small amendments . In fact, some of the Members are also said that it will pass. Anyway, I have taken note of it. I will direct the Legislature Secretariat to circulate the Bills to all the Members of this House well in advance.

శ్రీ మహ్మద్ జాని (శాసనసభ నియోజకవర్గం) : ఇంత పెద్ద A.P Capital Billను ఎప్పుడు చదవాలి? ఇప్పటి వరకు మాకు సర్క్యులేట్ చేయనేలేదు. నేను దీనిని అక్కడ నుండి తెచ్చుకున్నాను.

MR. CHAIRMAN : Janab, it was laid on the Table of the House. If you want they will circulate now itself. Before circulating the Bills, they have got an idea that's why they stopped. It was nothing wrong in it. Anyhow, I will direct the Legislature Secretariat, from here onward circulate the Bills to all the Members of this House well in advance.

SRI C. RAMACHANDRAIAH: Sir, sufficient time should also be given.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

MR. CHAIRMAN: Okay, now with the consent of the House, I will take up Question Nos. 7807 (48) and 7633 ( 49) together.

## పంట బీమా పథకం

ప్రశ్న నెం. 7807 (48)
సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, మేకా శేషుబాబు, సి. నారాయణ రెడ్డి, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రైతులకు పంట బీమాను విస్తరించలేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?
(ఆ) అయితే, ఆ విషయాలేమిటి?
(ఇ) గత సంవత్సరం పంట బీమా కొరకు మంజూరైన మొత్తాన్ని బ్యాంకులు రైతులకు చెల్లించలేదన్న విషయం వాస్తవమేనా?
(ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ – ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖ (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

(అ) లేదండీ.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
(ఇ) లేదండీ.
(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, రైతులకు పంట బీమాను వర్తింపచేయలేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని అంటే లేదంటే ఎలా? ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులందరూ, ప్రజానీకమంతా పేపర్ల ద్వారా, మీడియా ద్వారా అన్ని విషయాలను తెలుసుకుంటున్నారు. అసలు ఆ బీమా పథకాన్ని వర్తింపచేయలేదు, వర్తించదు అని అందరూ అనుకుంటుంటే ప్రభుత్వమేమో లేదండి అని అన్నారు. రెండవ ప్రశ్నకు ఏమో ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని అన్నది. గత సంవత్సరం పంట బీమా కొరకు మంజూరైన మొత్తాన్ని బ్యాంకులు రైతులకు చెల్లించలేదన్న విషయం వాస్తవమేనా అని అంటే అది కూడా లేదన్నారు. అసలు బీమా డబ్బు అంటూ బ్యాంకులకు వచ్చిందా? లేకపోతే ఆ వచ్చిన దానిని వాళ్లు చెల్లించవలసిన అప్పులకు జమ వేసుకున్నారా? లేకపోతే అసలు ఇవ్వడమే లేదా? అసలు ఈ పంట బీమా పథకమన్నది రైతులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కాంబినేషన్‌లో కట్టుకునే విషయమది. 49 శాతం డబ్బును రైతులు తమ వాటాగా చెల్లిస్తే, 51 శాతం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండు కలిపి కట్టాలి. అసలు ఎందువల్ల ఈ బీమా పథకం ఆగిపోయింది? ఎందువల్ల రైతులకు ఈ బీమా పథకం వర్తించక మొన్న వచ్చిన తుఫాను దెబ్బకు నష్టపోయారు? ఖరీఫ్ సీజన్‌లో కూడా బీమా అమౌంట్ అసలుకు రాలేదా? వస్తే బ్యాంకులు రైతుల బాకీల క్రింద జమ చేసుకున్నాయా అనే విషయాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి ఒక దానిలో వర్తింపచేయలేదనే విషయం ఉంది. వేరే దానిలో విస్తరింపచేయలేదనే విషయం ఉంది. వర్తింపచేయడం, విస్తరింపచేయడం ఈ రెండింటిలో దేనిని పరిగణనలోకి తీసుకొని గౌరవ మంత్రివర్యులు లేదండీ అని అన్నారో అర్థం కాని విషయం. తరువాత, ఈ సమాధానాలన్నీ సంబంధిత మంత్రి గారి ఆమోదం పొందిన తరువాతనే ఇచ్చామనే క్లాజు ఉంటుంది. నేను మనవి చేసేదేమిటంటే... లేదండీ, ఉత్పన్నం కాదండీ అనేటటువంటివి టెక్నికల్‌గా ఏదో బిట్ పేపర్‌కు అన్సర్ చెప్పే విధానంలో కాకుండా గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు దాని ఉద్దేశం ఏమిటి, దాని పూర్వాపరాలు ఏమిటి, సభ్యుడి యొక్క ఆలోచన ఏమిటి అనే దానికి తగినట్లుగా సమాధానం ఇచ్చే విధానాన్ని అమలు చేయాల్సిన అవసరముంది.

ఉ.10.40

పంట బీమా వర్తింపచేయలేదనేది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అంటే మంత్రిగారు లేదని సమాధానమిచ్చారు. అంటే పంట బీమా వర్తింపచేయడం లేదనా, అసలు పంట బీమా లేదనా? ఈ విషయాలను కాస్త వివరంగా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ ప్రతిపాటి పుల్లారావు : సభ్యులు శ్రీ ఆదిరెడ్డి అప్పారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇన్సూరెన్స్ అనేది రుణ మాఫీతో సంబంధం లేకుండా రూ.579,68,58,000లు రైతుల అకౌంట్లకు ఇన్సూరెన్స్ జమ చేయడం జరుగుతున్నది. ఇప్పటికే కొంతమంది అకౌంట్లలోకి వేయడం జరిగింది. ఇంకా మిగిలినవి కూడా ఒకటి, రెండు రోజులలో వేయడం జరుగుతుంది.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : సమాధానంలో "లేదని" చెప్పారు కదా!

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : రైతులకు పంటల బీమాను "విస్తరింప చేయలేద"నే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని ప్రశ్నలో అడిగారు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : మేము ప్రశ్నలో అడిగింది "వర్తింప చేయలేదా" అని విస్తరింప చేయడమనేది కాదు. వర్తింప చేయడం వేరు విస్తరింప చేయడం వేరు. ప్రశ్న మార్చారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : నా దగ్గర ఉన్నదాంట్లో విస్తరింప చేయలేదా అనేది వచ్చింది.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : ప్రింటెడ్ బుక్‌లో వర్తింప చేయలేదా అనేది ఉంది సమాధానంలో విస్తరింపచేయమని ఉన్నది. రెండింటికీ అర్థమే మారిపోతుంది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : ప్రింటింగ్‌లో తేడా వచ్చినట్లుంది.

మిస్టర్ ఛైర్మన్: వర్తింప చేసిన తరువాతనే విస్తరింపచేయడం వస్తుంది. ప్లస్ లేకుండా మైనస్ ఎలా వస్తుంది?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : ప్రశ్నలు మారకూడదు కదా సార్. రైతులకు బీమా పథకం ఎందుకు వర్తించలేదు. అనేది మా ప్రశ్న. దానిని విస్తరింపచేయలేదంటే అర్థమే వేరు. విస్తరించడమంటే enlarge చేయడం అని అర్థం. దానికి లేదని అన్నారు. సరే. కానీ మేము వర్తింపచేయడం లేదా అని అడిగాము. అంటే extension.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : ట్రాన్స్‌లేషన్‌లో Wording mistake వచ్చింది. బీమాకు సంబంధించి రుణ మాఫీలోనే అడ్జస్ట్ చేస్తారని గత సంవత్సరం రూ.579 కోట్లు కాగా, గత నెల వరకూ కొంత confusion ఉన్నది. అయితే, ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా ఒక జి.వో.ని జారీ చేశారు. రూ.579,68,58,000లు లోన్ వేవర్‌కు సంబంధం లేకుండా ప్రతి రైతుకి ఇన్సూరెన్స్ కొరకు వారి అకౌంట్‌లో నేరుగా జమ అవుతుంది. ఈ సంవత్సరం కూడా కొంతమంది loanees, non loanees ఉన్నారో, వాళ్లకు కూడా ఇన్సూరెన్స్ చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించడం జరుగుతుంది. ఎవరైతే లోన్ తీసుకున్నారో వాళ్లందరికీ ఇన్సూరెన్స్ వచ్చింది. Non loanees కు కూడా ఇన్సూరెన్స్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, మంత్రిగారు చెప్పినదాని బట్టి చూస్తే, ప్రత్యేకంగా రుణాలకు సంబంధం లేకుండా వచ్చినటువంటి బీమా సొమ్ముని రైతుల ఖాతాలకు చేరుస్తామని అంటున్నారు. అయితే, కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను మేము చూశాము. రుణం మాఫీ చేసినప్పుడు ఆ సొమ్ము బీమాతో కలిపి అని మేము చదివాము. కానీ, మంత్రిగారేమో, బీమా సొమ్మును సెపరేట్‌గా రైతుల ఖాతాలోకి వేస్తామని అన్నారు. మరి, ఏది కరెక్టో మాకు అర్థం కావడం లేదు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : రుణమాఫీకి, బీమాకి సంబంధం లేదు. బీమా సొమ్ము నేరుగా రైతుల ఖాతాలోకి జమ చేయబడుతుంది. మీకున్న సందేహం గత నెలవరకూ కూడా ఉన్నది. ఈ డిసెంబరులో చాలా స్పష్టంగా జి.వో. ఇచ్చారు. రుణ మాఫీ వేరు. బీమా వేరు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : ప్రశ్నలు అ, ఆ లకు సమాధానం రాలేదు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఈ బీమా ఎందుకు వర్తించలేదనే విషయం కూడా తెలియపరచాలి కదా! రుణ మాఫీ చేయకపోవడం, కొత్త రుణాలు ఇవ్వకపోవడం వల్ల బీమా వర్తించలేదా అనేది తెలియపరచలేదు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: లోన్ తీసుకునే వారికి బీమా చేయించుకునే సౌకర్యం ఉన్నది. బీమా సౌకర్యం గలవాళ్లు 2,51,000 మంది. లోన్ తీసుకున్న వాళ్లు 2,31,000 మంది. Non loanees 20,000. వీళ్లందరికీ లోన్ సౌకర్యం వర్తిస్తుంది. మిగిలిన కొంతమంది లోన్ తీసుకోని వారు ఉన్నారు. బీమా లేకపోవడం వల్ల రైతులు నష్టపోతారు అని సభ్యులు అడుగుతున్నారు. దానిని కూడా ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. ఎవరైతే, గత సంవత్సరం బీమా చేసుకుని ఈ సంవత్సరం చేసుకోలేదో వారికి కూడా రుణ మాఫీతో సంబంధం లేకుండా బీమా చేస్తే ఏవిధంగా లబ్ధి చేకూరుతుందో ఆ విధంగా వారికి లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. బీమా చేయనటువంటి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోందని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె. ఎస్. లక్ష్మణ రావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, పంటల బీమా పథకం అనుకున్న ఫలితాలు ఇవ్వడం లేదని నేను భావిస్తున్నాను. బీమా చేయడానికి యూనిట్‌ను ఏ ప్రాతిపదికన తీసుకున్నారు? రైతు ఒక యూనిట్‌గానా? లేక మండలం ఒక యూనిట్‌గా తీసుకున్నారా? రైతును ఒక యూనిట్‌గా తీసుకోవాలని నేను తమ ద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను. ఉదాహరణకు మా పల్నాడు ప్రాంతంలో మిర్చిని పండించి కళ్లాలలో ఆరబోస్తారు. ఆరబోసినప్పుడు వర్షం కురిస్తే ఆ రైతు నష్టపోతాడు. మండలం ఒక యూనిట్‌గా తీసుకుంటే ఆ రైతుకు లబ్ధి చేకూరదు. అందుకని బీమా పథకాన్ని రైతు ఒక యూనిట్‌గా తీసుకునే విధంగా రూపొందించాలని నేను కోరుతున్నాను.

డా. ఎమ్. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం, కర్నూలు): అనంతపురం జిల్లాలో వాతావరణ బీమా వల్ల రైతులకు ప్రయోజనం చేకూరడం లేదు. సాంకేతికంగా అటువంటి పరిస్థితి ఎందుకు ఉన్నది? రెండు సంవత్సరాల క్రితం వాతావరణ బీమా పథకాన్ని కొత్తగా పరిచయం చేశారు గానీ, దానివల్ల ఉపయోగమేమీ కనబడడం లేదు. కాబట్టి, మంత్రిగారు ప్రత్యేకంగా దానిపై శ్రద్ధ పెట్టి ఎటువంటి బీమా పథకం అయితే రైతుకు ఉపయోగపడుతుందనేది చూసి తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తగిన విధంగా చేయవలసిన అవసరమున్నదని నేను భావిస్తున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : గతంలో WBCIS (వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం) ఉండేది. దానికి ముందు NAS, MNAIS రెండూ ఉన్నాయి. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని తాజాగా కేంద్రప్రభుత్వం రైతాంగానికి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. కనుక, డా. ఎమ్. గేయానంద్‌గారు చెప్పినట్లుగా, నష్టపోయిన వారికి ఆశించిన స్థాయిలో ప్రయోజనం జరగలేదనేది మాత్రం వాస్తవం. ఈ రోజు మనం దాదాపు 500 నుండి 600కోట్ల రూపాయల బీమా కడుతున్నాము. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం రైతులకు బీమాను మరింత మెరుగ్గా ఏ విధంగా తీసుకురావాలో చూసి ఆ మేరకు బీమా కంపెనీలపై మరియు కేంద్రప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడం జరుగుతున్నది. వారు కూడా ఏ స్కీము పెడితే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందో చూసి చేస్తామని అన్నారు. శ్రీ కె.యస్. లక్ష్మణరావు గారు అడిగినదానికి సమాధానంగా, ప్రధాన పంటలకు గ్రామం యూనిట్‌గా తీసుకోవడం జరుగుతున్నది. రైతు యూనిట్‌గా చేయడానికి అడ్మినిస్ట్రేషన్‌లో టెక్నికల్ సమస్య ఉన్నదని కంపెనీల వాళ్లు చెబుతున్నారు. ప్రభుత్వమైతే రైతు ఒక యూనిట్‌గా తీసుకోవాలనే కోరుతున్నది. కనుక, ఆ విధమైన modification ను తీసుకురావడానికి మన ప్రభుత్వం కేంద్రాన్ని, అలాగే బీమా కంపెనీలను కోరడం జరిగింది. మన రాష్ట్రంలో కేవలం గ్రామ స్థాయికే వెళ్లగలిగాము. గ్రామం యూనిట్‌గా వరి, మేజ్‌లను, మండల వారీగా రెడ్ గ్రామ్‌ను తీసుకోవడం జరిగింది. రైతుని ఒక యూనిట్‌గా తీసుకుంటేనే రైతుకు లబ్ధి చేకూరుతుంది. ఆ దిశగా బీమా కంపెనీలపై వత్తిడి తీసుకురావడం జరుగుతోంది.

ఉ.10.50

## రాష్ట్రంలో బిందు సేద్యం

ప్రశ్న నెం. 7633 (49)
శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో బిందు సేద్యాన్ని ప్రోత్సహించడానికి ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ – ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖ (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)

(అ) అవునండీ.

(ఆ) జాతీయ సూక్ష్మ సేద్యం కార్యక్రమాన్ని (ఎన్ఎంఎంఐ) "జాతీయ వ్యవసాయ సుస్థిరత కార్యక్రమంతో" తగురీతిగా కలుపుతూ, చేరుస్తూ 2014–15 నుండి అమలులోకి వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతన పథకాన్ని రూపొందించింది. జాతీయ వ్యవసాయ సుస్థిరత కార్యక్రమం క్రింద వ్యవహరించే నాలుగు అంశాలకు గాను, సేద్యపు భూమిపై నీటి నిర్వహణ అనేది సూక్ష్మ సేద్యంతో వ్యవహరిస్తుంది. 2014–15 సంవత్సరానికి గాను 41,895 హెక్టార్ల విస్తీర్ణానికి వర్తించే విధంగా సేద్యపు భూమిపై నీటి నిర్వహణ కోసం రూ.311.54 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది.

శ్రీ ఆర్.రెడ్డప్ప రెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, గత సంవత్సరం నుంచి వర్క్ ఆర్డర్లు రావడం లేదు. చిత్తూరు జిల్లాలో పీలేరు నియోజకవర్గానికి తప్ప మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో రైతులు గత నవంబర్ నెల నుంచి డ్రిప్ ఇరిగేషన్ కోసం వేచి చూస్తున్నారు. రెండవది, కేంద్రప్రభుత్వం రూ. 311 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. ఆర్థిక సంవత్సరం అయిపోతూ ఉంది. వర్క్ ఆర్డర్లు ఎందుకు ఆగిపోయాయో తెలియజేయవలసిందిగా నేను మంత్రిగారిని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు కేంద్రం ఇచ్చే నిధులు మొత్తం కాంట్రిబ్యూషన్ కాదు. మొత్తం ప్రాజెక్టులో కేంద్రప్రభుత్వ వాటా మాత్రమే వారు ఇవ్వడం జరుగుతోంది. ఆ ప్రాజెక్టులో కేంద్రప్రభుత్వ సహాయం రూ. 118.33 కోట్లు. వారు ఇచ్చిన సబ్సిడీ కంటే రాష్ట్రప్రభుత్వం అదనంగా భరించి ఇవ్వడం జరుగుతోంది కాబట్టి రాష్ట్రప్రభుత్వం రూ. 132.93 కోట్లు డ్రిప్ మరియు స్ప్రింకిల్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించడం కోసం ఇస్తోంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు గత నవంబర్ నెల నుంచి ఇంతవరకూ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వలేదనే విషయం వాస్తవం. ఎందుకంటే, గతంలో ఐదు సంవత్సరాలే వారంటీ ఉంది. ఇప్పుడు పది సంవత్సరాలు నిర్వహణ కూడా వారే చేయాలనే విషయంలో రేట్లు ఫైనలైజేషన్ వల్ల మరియు కంపెనీలు ముందుకు వచ్చే విషయంలో కొంత ఆలస్యం జరిగింది. ఆ రేట్లను ఇప్పుడు ఫైనలైజ్ చేశాము. వెంటనే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, ఏదైతే 41,895 హెక్టార్లు టార్గెట్ అనుకుంటున్నామో

రూ. 311 కోట్లు మార్చి 15 వ తేదీలోపు పూర్తిచేసి మొత్తం ఫంక్షనింగ్ కావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విధమైన ఆదేశాలు కూడా జిల్లాలకు జారీచేయడం జరిగింది. ప్రత్యేకించి, అనంతపురం జిల్లాలో పది ఎకరాల వరకూ కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. ఆ రకంగా ప్రభుత్వ ఆదేశాలు కూడా జారీచేయడం జరిగింది. అదే విధంగా చిత్తూరు జిల్లాలో ఇవ్వమని అడుగుతున్నారు. చిత్తూరు జిల్లాలో కూడా పది ఎకరాల వరకూ ఇవ్వాలని ప్రభుత్వ పరిశీలనలో ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా నేడో, రేపో దానిపై ఒక నిర్ణయం తీసుకోబోతున్నారు. కనుక జిల్లాల వారీగా మీసేవ ద్వారా నమోదు చేసుకున్న రైతులుగానీ, ప్రాథమిక తనిఖీలు అమలుచేయడానికి కూడా ఒక దశ వరకూ ఆర్డర్లు కూడా ఇచ్చాము. ప్రస్తుతం 1,04,499 మంది రైతులు 1,28,545 హెక్టార్లకు మీసేవలో కూడా నమోదు చేసుకున్నారు. వారందరికీ వెంటనే ఆర్డర్లు ఇస్తున్నాము. మార్చి నెల, 15 వ తేదీలోపు ఇన్‌స్టాల్ చేయడం కూడా పూర్తవుతుంది.

డా.ఎం.గేయానంద్: అధ్యక్షా, అనంతపురం జిల్లా కరవుకు పరిష్కారం బిందుసేద్యం అని ప్రభుత్వం చెప్పడం జరుగుతోంది. మన ముఖ్యమంత్రిగారు కూడా అనంతపురం వచ్చినపుడు బిందుసేద్యాన్ని నూరుశాతం అమలుచేస్తామని చెప్పారు. కానీ, వేల దరఖాస్తులు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని తక్షణమే పరిశీలించి నెల రోజులలోపు పరిష్కారం చేయవలసిందిగా నేను కోరుతున్నాను. వాటిని ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారో తెలియజేయవలసిందిగా నేను మంత్రిగారిని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు డా. గేయానంద్ గారు అడిగిన విషయం, అనంతపురం జిల్లాలో డ్రిప్ మరియు స్ప్రింకిల్ ఇరిగేషన్‌కు నూరుశాతం తీసుకోవాలని చెప్పారు. దానికోసం తక్షణ ఆదేశాలను కూడా జారీ చేస్తున్నాము. మార్చినెల, 15వ తేదీలోపు చేసే వాటిలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా అనంతపురానికి నూరుశాతం ఇవ్వడం జరుగుతుంది. తక్షణమే ఇన్‌స్టాలేషన్ కూడా జరుగుతుంది.

## సబ్సిడీపై కిరోసిన్

ప్రశ్న నెం.7724(41)
శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పౌర సరఫరాలశాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో పిడిఎస్ క్రింద ఇచ్చే సబ్సిడీ కిరోసిన్‌ను పెద్ద పరిమాణంలో నల్లబజారుకు మళ్లిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే, వ్యవస్థను పటిష్టపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత):

(అ) ప్రమేయమున్న కిరోసిన్ డీలర్లు మరియు ఇతర ప్రైవేటు వ్యక్తులపై 2014లో చేసిన తనిఖీలలో 154 కేసులను నమోదు చేయడమయింది.

(ఆ) అయితే, లబ్ధిదారులకు తగురీతిగా కిరోసిన్‌ను సరఫరా చేసేందుకు వీలుగా దిగువ చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

- సంబంధిత తహసీల్దారు/సహాయ సరఫరా అధికారి సమకూర్చిన రూటు అధికారి పర్యవేక్షణ క్రింద చౌకధరల దుకాణం ముంగిటకు నిత్యావసర సరుకులను రవాణా చేయడం జరుగుతున్నది.
- సరుకుల పంపిణీని సమీక్షించేందుకు అదనపు పనులను ఆహార సలహా కమిటీలకు అప్పగించడమైనది.
- అమలు అధికారులు రెగ్యులరుగా ఎఫ్.పి. దుకాణాలు/కిరోసిన్ డీలరు వంటి వాటిని తనిఖీలు చేసేలా చూడడం.
- ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచే ఉద్దేశంతో రాష్ట్ర మంతటా ఇపిఓఎస్ ప్రాజెక్టును అమలుచేయాలని భావించడం జరుగుతున్నది. లబ్ధిదారుని కుటుంబ సభ్యులు మాత్రమే సరుకులు తీసుకొనేలా చూడడం జరుగుతున్నది.
- కేంద్రప్రభుత్వ ఆదేశాల ప్రకారం, ప్రస్తుత వ్యవస్థలో ఉన్న దిగువ సవాళ్లను అధిగమించేందుకు టిపిడిఎస్ కార్యకలాపాల ఎండ్ టు ఎండ్ కంప్యూటరీకరణ కోసం రాష్ట్రప్రభుత్వం చర్యను చేపట్టింది.
- టిపిడిఎస్ సరఫరా క్రమంలో ఆహార ధాన్యాల లీకేజీలు, మళ్లింపులు.
- నకిలీ, బోగస్ రేషన్ కార్డులు చేర్చడం, ముగింపు తప్పులు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: అధ్యక్షా, రాష్ట్రంలో పి.డి.ఎస్. క్రింద ఇచ్చే సబ్సిడీ కిరోసిన్‌ను పెద్ద పరిమాణంలో నల్లబజారుకు మళ్లిస్తున్న విషయంలో, మంత్రిగారు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. మంత్రిగారు కొత్తగా వచ్చినప్పటికీ చాలా శ్రమించి పనిచేస్తున్నారు. అయితే, ప్రతిరోజు వార్తాపత్రికలలో, టెలివిజన్లలో చూసినప్పుడు కిరోసిన్‌లో కల్తీ కలపడం, నల్లబజారులో కిరోసిన్ దొరకడం జరుగుతూనే ఉంది. ఇటువంటివన్నీ సరిదిద్దడానికి మనం తీసుకున్న చర్యలు ఏమిటి? ఈ డీలర్లు ఎంతమంది ఉన్నారు? అవకతవకలకు పాల్పడే డీలర్ల స్థానంలో కొత్త డీలర్లను తీసుకునే ఆలోచన ఏదైనా ఉందా? గతంలో అవకతవకలకు పాల్పడిన డీలర్లను ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మార్పు చేయవలసిన అవసరం ఉంది కాబట్టి మీరు వారిపై తీసుకున్న చర్యలేమిటని నేను తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత: అధ్యక్షా, మాదృష్టికి వచ్చిన 154 మందిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. మొత్తం తనిఖీలు 699, నమోదు కాబడిన కేసులు 154, 1,22,454 లీటర్ల కిరోసిన్‌ను, రూ. 18,22,557 లు నగదును సీజ్ చేయడం జరిగింది. డిస్పోజ్ చేసిన కేసులు 83, జప్తు చేసిన స్టాకు విలువ రూ. 5,69,000 లు. ఎక్కడైనా కిరోసిన్ విషయంలో అవకతవకలు జరిగిన కేసులు మా దృష్టికి తీసుకువస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకుని డీలర్‌షిప్‌ను కూడా రద్దుచేయడం జరుగుతోంది.

## అమ్మ హస్తం కొనసాగింపు

ప్రశ్న నెం.7800 (42)
శ్రీమతి పి. శమంతకమణి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం  తెలియజేస్తారా?

(అ) ఇంతకు మునుపు 9 రకాల సరుకులను సరఫరా చేసినట్టి అమ్మ హస్తం పథకాన్ని ప్రభుత్వం కొనసాగిస్తుందా?

(ఆ) ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూపులకు ప్రమేయాన్ని కల్పించేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా ?

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత)ః

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఇది వర్తించదు.

ఉ.11.00

శ్రీమతి పమిడి శమంతకమణి ః అధ్యక్షా, ఒకవేళ వీటిని అమ్మ హస్తం క్రింద కొనసాగించకుంటే, పండుగ సమయంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలితగారు ఫెస్టివల్ ప్యాకెట్ అని ఇచ్చేవారు, కాబట్టి ఆ విధంగానైనా మంత్రిగారు ఫెస్టివల్ ప్యాకెట్ రూపంలో నిత్యావసర సరుకులు పేదలకు ఇచ్చే ఆలోచనలో ఉన్నారా అని అడుగుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగినట్లు సరుకులు నిలుపుదల చేయాలనే ఆలోచనలో మేము లేము. గతంలో అమ్మ హస్తం క్రింది ఇచ్చిన తొమ్మిది నిత్యావసర సరుకులు సక్రమంగా అందించలేదు, అదీ కాక అవి నాసిరకంగా ఉన్నాయి, కాబట్టి వాటిని నిలిపివేయడం జరిగింది. ఇంకా వాటిని పూర్తిగా నిలిపివేయలేదు. ఇంకా ఏ విధంగా ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా సరుకుల పంపిణీ చేయాలనే ఆలోచనలో మేమున్నాం. సభ్యురాలు అడిగినట్లు పండుగలకు సరుకులు ఇచ్చే ఆలోచనలో మేమూ ఉన్నాం, ఆ విషయమై త్వరలో చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ ఛైర్మన్ ః తమిళనాడు రాష్ట్రంలో అమ్మ క్యాంటిన్‌లు లాగా మన రాష్ట్రంలో కూడా అన్నా క్యాంటిన్ల ప్రతిపాదన ఉందన్నారు, ఆ విషయమై ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

శ్రీమతి పరిటాల సునీత ః అధ్యక్షా, అన్నా క్యాంటిన్లను అమలు చేయడానికి కొంతమంది కమిటీ సభ్యులం తమిళనాడు రాష్ట్రానికి వెళ్లి అక్కడ నిర్వహించబడుతున్న క్యాంటిన్లపై ఒక సర్వే చేశాం. పెద్దాయన శ్రీ నందమూరి తారక రామారావు గారి పేరు మీద క్యాంటిన్లను ప్రారంభించాలనే ఆలోచనలో మేమున్నాం, కాబట్టి వాటిని కొన్ని ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి హాస్పిటల్స్‌లో రోగులకు, కార్మికులకు, నిరుపేదలైన వారికి అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నాం.

మిస్టర్ ఛైర్మన్ : మన వద్ద కూడా ఔట్‌సోర్సింగ్ విధానంలో తక్కువ జీతాలకు పని చేసే సబార్డినేట్ ఉద్యోగులు కూడా ఉన్నారు, కాబట్టి నేను వారి తరఫున మాట్లాడుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత : అధ్యక్షా, వాటన్నిటినీ కూడా దృష్టిలో పెట్టుకొని కమిటీ ద్వారా చర్చించి ఎక్కడ ప్రారంభిస్తే బాగుంటుందనే ఆలోచన చేసి త్వరలో తగు చర్యలు తీసుకుంటాం.

## క్రొత్త ఇసుక విధానం

ప్రశ్న నెం.7748(44)
శ్రీ బి. చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) నూతన ఇసుక విధానాన్ని ప్రకటించడమయిందా ?
(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?
(ఇ) ప్రభుత్వానికి అందిన రాబడి మొత్తం మరియు ఆ విషయంలో స్థానిక సంస్థలకు చెల్లించిన పన్ను మొత్తం ఎంత?

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత)

(అ) అవునండీ.
(ఆ) ప్రభుత్వం 28-08-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV)శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.94, 28-08-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV)శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.95 క్రింద రూపొందించిన నియమావళి, కార్యవిధానాల ద్వారా మరియు తదుపరి 07-10-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV)శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.97, 21-10-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV)శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.99, 21-10-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV)శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం.310, 06-11-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV)శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.101, 09-12-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV)శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం.382, 12-12-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV)శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.205 మరియు 17-12-2014 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV)శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.207 ద్వారా జారీ చేసిన సవరణల ద్వారా 2014 – నూతన ఇసుక విధానాన్ని ప్రకటించింది.

నూతన ఇసుక విధానం ప్రకారం, మహిళా సాధికారత కోసం పర్యావరణ అనుమతి (సి), ఎస్టాబ్లిష్‌మెంట్ కోసం సమ్మతి (సిఇఎఫ్) మరియు నిర్వహణ కోసం సమ్మతిని పొందిన మీదట

మహిళా స్వయం సహాయక బృందాలకు రాష్ట్రంలోని 68 ఇసుక రీచ్‌లను కేటాయించడమయింది. అవి నిర్వహణలో ఉన్నాయి. తదుపరి, ఇసుకను పొందడానికి (22) రిజర్వాయర్లలో ఒండ్రు తొలగింపును, 88 III ఆర్డరు ప్రవాహాలను కూడా మహిళా స్వయం సహాయక బృందాలు నిర్వహిస్తున్నాయి.

ఇసుక త్రవ్వకాన్ని జిల్లాలలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా స్థాయి ఇసుక కమిటీ మరియు రాష్ట్ర స్థాయిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (ఎస్ఇఆర్‌పి) ప్రధాన కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షించడమవుతున్నది.

(ఇ) 17-12-2014 తేదీ నాటికి, 12,67,942 సిబిఎం ఇసుక విక్రయంపై సిబిఎం ఒక్కింటికి రూ.40 /- ల చొప్పున సీనరేజి రుసుము నిమిత్తం రూ.5.07 కోట్ల మొత్తాన్ని వసూలు చేయడమయింది. ఈ మొత్తాన్ని స్థానిక సంస్థలకు జమచేయడమవుతున్నది.

శ్రీ బి.చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, 28-08-2014 నుంచి 17-12-2014 వరకు తొమ్మిది జీ.ఓలు జారీ అయ్యాయి. జీ.ఓలు ఏవైనా వచ్చాయంటే అవి పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటాయి. ఒక్క జీ.ఓ.లో కూడా ఎక్కడ పేద ప్రజల గురించి ప్రస్తావించలేదు. ఇసుకను ఏవిధంగా అమ్ముకోవాలనే ఆలోచనపైనే ఇవి వచ్చాయి. ఈ రోజు ఈనాడు పత్రికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి బ్యానర్ ఐటమ్ ఒకటి ప్రచురమయింది అది – "ప్రభుత్వం నిర్ణయించిన ధరే అధికం, పేదలకు ఉచితంగా ఇచ్చే వెసులుబాటు లేదు. రవాణా ఖర్చు తడిసి మోపెడంత" అని ఉంది. ఒక క్యూబిక్ మీటరు ధర రూ.650గా నిర్ణయించారు. ఆ విధంగా వచ్చిన మొత్తంలో 25 శాతం మేరకు మహిళా సాధికారికత గ్రూపులకు, 75 శాతం రైతు రుణ మాఫీకి ఖర్చు చేయాలనే విధంగా జీ.ఓల్లో ఇచ్చారు. మరి పేదలు ఇల్లు నిర్మించుకోవాలన్నా, ఇందిరమ్మ ఇల్లు పథకం క్రింద చిన్న ఇల్లు నిర్మించుకోవాలన్నా, ఎంతలేదన్నా 10 ట్రాక్టర్ల ఇసుక అవసరమవుతుంది. అందుకు ఏటివద్దనే రూ.20,000 చెల్లించవలసి వస్తోంది. నారుపోయలేదు, నీరు పెట్టలేదు, పంట నూర్చలేని బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారు కేవలం ఐదు రకాల పన్నులే వేశారు, ఔరంగజేబు జుట్టు మీద పన్ను వేశాడు. కానీ ఇసుక పన్ను ఎక్కడా వేయలేదు. This is the first time, in the History of the World. ఇలాంటి పన్నును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. కుబేరులకు ఎక్కువ ధరకు అమ్ముకునే విధంగా ఏదైనా పద్ధతిని ప్రవేశపెట్టండి కానీ, పేదలకు ఇసుకను అందుబాటులో ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఈ నాలుగు నెలల సమయంలో జారీ చేసిన తొమ్మిది ఉత్తర్వులలో ఎక్కడా పేదలగురించిన ప్రస్తావన లేదు. కనుక దయచేసి ఇసుకపై పన్ను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గుండుమల తిప్పేస్వామి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో వర్షాలే లేవు, మరి ఇసుక ఎక్కడినుంచి వస్తుంది? తాడిపత్రిలో ఒకటి, సింగిరిమలలో ఒకటి చొప్పున పాయింట్లు పెట్టారు. తాడిపత్రినుంచి మడకసిరి వరకు ఇసుక రావాలంటే 250 కి.మీ. రావాలి. కనుక నేను మంత్రిగారిని కోరేదేమిటంటే – అనంతపురం జిల్లాలోని 1, 2, 3 స్ట్రీమ్‌లకు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలి. ఎందుకంటే పక్కన ఉన్న చిన్న చిన్న వాగుల్లోంచి ఇసుక తీసుకురావాలంటే కూడా ఆంక్షలున్నాయి, దీని వల్ల చాలా ఇబ్బంది అవుతున్నది. అక్కడ నుంచి ప్రజల అవసరాల నిమిత్తం ట్రాక్టర్లపై, బండ్లపై ఇసుకను తరలిస్తున్నప్పుడు వారిపై దొంగతం కేసు,

క్రిమినల్ కేసులు పెడుతున్నారు. ఈ ఉత్తర్వుల వల్ల అనంతపురం జిల్లాకు చాలా అన్యాయం జరుగుతుంది, కాబట్టి ఈ ప్రభుత్వ ఉత్తర్వుల నుంచి అనంతపురం జిల్లాను పూర్తిగా మినహాయించాలని కోరుతున్నాను.

శ్రీ అంగర రామ మోహన్ (స్థానిక సంస్థలు, పశ్చిమ గోదావరి)ః అధ్యక్షా, పాత కాంట్రాక్టర్ల వద్ద కోట్ల విలువైన ఇసుక నిలువలున్నాయి. మా పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా నిలువలున్నాయి, దానిపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు ః అధ్యక్షా, మంత్రివర్యులు సమాధానమిస్తూ, మహిళా స్వయం సహాయక బృందాలకు రాష్ట్రంలోని 68 ఇసుక రీచ్‌లను కేటాయించడమయింది, అవి నిర్వహణలో ఉన్నాయని చెప్పడం జరిగింది. అయితే వాటిని ఏ ప్రాతిపదికను వారికి కేటాయించారో తెలియపరచాలని వారిని కోరుతున్నాను.

MR. DEPUTY CHAIRMAN : Minister garu, please give your reply.

శ్రీమతి పీతల సుజాత ః అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి గారు, మన ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఒక మంచి ఆలోచనతో, మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయనే ఉద్దేశంతో స్వయం సహాయక గ్రూపుల ద్వారా మహిళలకు పని కల్పించి, వారు అన్ని రంగాల్లో ముందుండాలనే మంచి ఉద్దేశంతో రాష్ట్రంలోని వారికి 68 ఇసుక రీచ్‌లను కేటాయించడమయింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇసుక మాఫియాగా ఏర్పడి ఇసుకను ఎంతగానో దుర్వినియోగం చేసిన విషయం మనం చూశాం. అప్పుడు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎవరికీ ఇసుక ఇవ్వలేదు. వారికి అనుగుణంగా వారు దోచేసిన సందర్భాలు మనం చూశాం. అయితే ప్రస్తుతం మాఫియాను దరి చేరనివ్వకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా వారికి అందుబాటులో ఇసుకను ఉంచాలని, అందులో మహిళలైతే అంకిత భావంతో, ఓర్పుతో పని చేస్తారని, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వారికి 68 రీచ్‌లను ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, వారికి ఇచ్చిన ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలంటే ప్రజాప్రతినిధులమైన మన సహాయ సహకారాలు కూడా వారికి అవసరం. కనుక సభ్యులందరూ మహిళలను బలపరచాలని సభాముఖంగా అప్పీలు చేస్తున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు ః (మైకులేకుండా) మీరు సభను తప్పుదోవ పట్టిస్తున్నారమ్మా.

శ్రీమతి పీతల సుజాత ః నేను ఆ విధంగా చేయడంలేదు. వాస్తవాలను వివరిస్తున్నాను. ప్రజల అవసరాలకు అనుగుణంగా మనం అమెండ్‌మెంట్స్ చేయడం జరిగింది. ప్రజలు ఇబ్బందులు పడకూడదని మాత్రమే సవరణలు చేశాం తప్ప వేరొక ఉద్దేశంతో కాదు. కనుక జీ.ఓలన్నీ ఒకసారి స్పష్టంగా చదవాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. గోదావరి, కృష్ణ, పెన్నా పరివాహక ప్రాంతాలన్నీ 5వ ఆర్డర్‌లోకి వస్తాయి. 4వ ఆర్డర్ పరిధిలోకి నాగావళి, వంశధార ప్రాంతాలు వస్తున్నాయి, వీటన్నిటికీ కలిపి ఒక క్యూబిక్ మీటరు రూ.650/- ధర నిర్ణయించడం జరిగింది. పెద్దనదుల పరివాహక ప్రాంతాల్లోని ఇసుక నాణ్యత ఉంటుంది కాబట్టి దానికి ఆ నిర్ణయించడం జరిగింది. 3వ ఆర్డర్‌లో స్థానికంగా ఉండే పిల్ల కాలువల క్రింద ఉండే ప్రాంతం వస్తుంది. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో ఉండే 3వ ఆర్డరు క్రింద వచ్చే ఇసుక ధర రూ.300 నుంచి రూ.350 మధ్య

నడుస్తోంది. నాణ్యత ఉన్న 3వ ఆర్డర్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా రూ.500/- ధర ఉంది. ప్రస్తుతం 68 రీచ్‌లకు యంఓఈఎఫ్ క్లియరెన్స్ వచ్చింది. నదీపరివాహక ప్రాంతాల్లో ఇసుక రీచ్‌లకు మాత్రమే యంఓఈఎఫ్ క్లియరెన్స్ అవసరమవుతుంది. 3వ ఆర్డర్‌లో ఉండే రీచ్‌లకు క్లియరెన్స్ అవసరం లేదు. 68 రీచ్‌లను మహిళా బృందాలకు అప్పగించి పని చేయించటం జరుగుతోంది. సభ్యులు శ్రీ గుండుమల తిప్పేస్వామి గారు అనంతపురం జిల్లాకు ప్రభుత్వ ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఉండే విధంగా సవరించాలని కోరారు, కాబట్టి ఆ విషయాన్ని కూడా మేము పరిశీలిస్తాం.

ఉ11.10

ఆ మ్యాక్ సొసైటీల గురించి గౌరవ సభ్యులు తిప్పేస్వామిగారు అడిగారు. అనంతపూర్ జిల్లాకు సంబంధించి ఆ జీ.ఓను సవరించాలనీ, ఆ జిల్లాకు వర్తింపచేయకూడదన్నారు. వారు చెప్పిన అంశాలను పరిశీలిస్తాము. అంగర రామమోహనరావుగారు జిల్లాలో స్టాక్ పాయింట్స్ ఎక్కువున్నాయి కాబట్టి దానిమీద ఏం చర్యలు తీసుకున్నారని అడిగారు. గతంలో చాలా దారుణంగా ఈ మాఫియా వాళ్ళందరూ కూడా వాళ్ళ పీరియడ్ ఆఫ్ లీజ్ టైం అయిపోయిన తరువాత ఇసుకను అనధికారికంగా దాచేసుకున్నారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో చూస్తే 4.50 లక్షల క్యూబిక్ మీటర్ ఇసుక అక్కడ నిలవ ఉంది. మొత్తం ఇసుకంతా దాచేశారు వాళ్ళు. అయితే అది కోర్టులో కేసు నడుస్తోంది. స్వయంగా ముఖ్యమంత్రిగారు కలుగచేసుకుని ఇసుక విషయంలో చాలా ఇబ్బంది ఉంది కాబట్టి దానిని ప్రజలకివ్వాలనీ, అది కూడా డ్వాక్రా సంఘాలకిచ్చి మనం పనిచేయించాలని కోర్టుద్వారా కూడా మేము ఆర్డర్స్ తీసుకొచ్చాము. అయితే దానిమీద కూడా కొంతమంది కోర్టుకెళ్ళి స్టే తెచ్చుకున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లకు అధికారాలనిస్తే, వాటిమీద వారికేం అధికారముందని కొంతమంది కోర్టుకెళ్ళారు. అందువల్ల అది కొంచెం ఆగింది. త్వరలోనే స్టాక్ పాయింట్స్‌కూడా ప్రారంభించి, దానిని కూడా గౌరవ మహిళా సభ్యులకిచ్చి చేయిస్తామని తెలియజేస్తున్నాను.

ఏ ప్రాతిపదికన ఇచ్చామని గౌరవ సభ్యులు అప్పారావుగారు అడిగారు. ఇప్పుడు ఒక గ్రామంలో ఒక రీచ్ ఉంటే అక్కడ ఒక మ్యాక్ సొసైటీ మనం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సొసైటీలోని సభ్యులంతా కలిసి గ్రూపులుగా ఏర్పడి ప్రెసిడెంట్, సెక్రటరీలుగా నిర్ణయించుకుని ఒక కమిటీగా ఏర్పడ్డారు. ఇందులో ఎవ్వరి జోక్యమూ లేదు. దయచేసి గౌరవ సభ్యులు కూడా రీచ్‌లకు వెళ్ళి పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇస్తే వాటిని పరిగణనలోకి తీసుకుని ఇంకా ఎలా మెరుగ్గా పనిచేయాలో కూడా మా ప్రభుత్వపరంగా పరిశీంచి ముందుకెళ్తామని తెలియజేస్తున్నాము.

మ్యాక్ సొసైటీలో 12 నుండి 15 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటుచేయడం జరిగింది. ఈరోజున వాళ్ళకి ఖర్చులోనే సీనరేజ్ ఫీజు కూడా వెళ్ళిపోతుంది. ఇప్పుడు వే బిల్స్‌ను ఇవ్వడానికి డిపిఓగారిని కన్వీనర్‌గా పెట్టాము కనుక వారే ఇస్తారు. అదే డిపిఓ ద్వారా సీనరేజ్ ఫీజు కూడా వెళ్ళిపోతుంది. ఎక్స్‌పెండిచర్ ద్వారా మొత్తం ఖర్చుని చూపించి యంత్రాలద్వారా చేస్తే రు.178, మనుష్యుల ద్వారా చేస్తే రు.221 చెల్లించాలని పెట్టడం జరిగింది. ఉదాహరణకి మనుష్యులద్వారా చేసినప్పుడు రు.221 కన్నా ఎక్స్‌పెండిచర్ తగ్గించుకుంటే ఆ మిగిలినదంతా కూడా ఇన్సెంటివ్‌గా

వాళ్ళకే వెళ్ళిపోతుంది. సాధారణంగా మహిళలకి ఇన్సెంటివ్‌గా రు.5 పర్ క్యూబిక్ మీటర్‌కి పే చేయడం జరుగుతుంది. కాబట్టి మహిళలందరూ కూడా చాలా ధైర్యంగా పనిచేస్తున్నారు. గౌరవ సభ్యులను కూడా అక్కడికి వెళ్ళి పరిశీలించమని కోరుతున్నాను. మహిళలకు సపోర్టు చేయండి. మీకు ఇంకా ఏదైనా అనుమానముంటే శాసనసభ, శాసనపరిషత్‌లోనే కాకుండా ఛాంబర్‌కు రండి. మీ సలహాలు, సూచనలన్నీ కూడా తీసుకుంటాము. మనమందరమూ కూడా కలిసి ఆలోచించుకుని చేద్దాం. ఈరోజున పేదరికం పోవాలన్నా, గెలుపు సాధించాలన్నా, ముఖ్యంగా మహిళలైతేనే కదా కుటుంబాన్ని పోషించేది. వాళ్ళని ప్రోత్సహించడానికి మనం కలిసికట్టుగా ముందుకెళ్ళాలి.

శ్రీ బి.చంగల్ రాయుడు : అవసరమైన సమాధానం తప్ప మిగిలినవన్నీ వస్తున్నాయి. మీరు మహిళలకెంత ఇస్తున్నారు. కేవలం రు.5 ఇస్తున్నారు.

(అంతరాయం)

శ్రీమతి పీతల సుజాత : ఈ అంశం దినపత్రికలో వచ్చిందని గౌరవ సభ్యులు చెప్పారు. స్పెసిఫిక్‌గా మీరు ఏదైనా చెప్తే చర్యలు తీసుకుని ముందుకెళ్తాను.

శ్రీ బి.చంగల్ రాయుడు : జీ.ఓ.నెం.95లో 25% of the net profit goes to the Mahila groups అన్నారు. అయితే అక్కడ పనిచేస్తున్న కార్మికులకు ఎంతిస్తున్నారు? కడప జిల్లాలో అయితే రు.137 ఇస్తున్నారు. అదీ రెండుచోట్ల లోడింగ్, ఒక్కచోట అన్‌లోడింగ్, ఇన్‌క్లూడ్ సినరేజ్ ఛార్జెస్ అన్నారు. మహిళలకు ఇచ్చేది రు.5 అని మీరే చెప్తున్నారు. అధ్యక్షా, తప్పుదోవ పట్టించే విధంగా సమాధానముంది. దయచేసి మీరు అన్ని జీ.ఓలను పరిశీలించండి.

SMT. PEETHALA SUJATHA: If sand excavated for 10,000 cubic meter అనుకుంటే sand cost would be Rs.650/- per cubic metre అంటే వారికి రూ.65లక్షలు వస్తుంది. ఇన్‌సెంటీవ్‌గా మ్యాక్స్ సొసైటీకీ రూ.5/-లు per cubic metreకు వస్తుంది. అంటే ఒక సొసైటీకీ రూ.50వేలు వస్తుంది. యంత్రం ద్వారా రూ.178/-, మనుష్యులద్వారా రూ.221/- అని పెట్టిన ఆ ఎక్స్‌పెండీచర్ గనుక తగ్గించుకుంటే ఒక్కొక్క క్యూబిక్ మీటరుకి ఇన్‌సెంటీవ్‌గా రూ.5/- వస్తుంది. దానితో చూసుకుంటే గనుక ఒక్కో గ్రూపుకి రూ.2.50,000/- వస్తుంది. కాబట్టి మహిళలందరికి కూడా ఇది బాగా ఉపయోగపడి, లాభసాటిగా ఉండి, వారందరూ సంతోషంగా ఉండేందుకు ఇలా చేయడం జరిగింది. ప్రత్యేకంగా మీ దృష్టిలో ఏదైనా ఉంటే దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా చర్యలు తీసుకుంటాం. అదేవిధంగా మీ సలహాలు కూడా తీసుకోవడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేయడం జరుగుతుంది.

(గౌరవ సభ్యులు శ్రీ బి.చంగల్ రాయుడుగారు మాట్లాడడానికి అవకాశమివ్వమని కోరసాగారు)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : చంగల్ రాయుడు గారూ, సమయం తక్కువగా ఉంది. ఇది చాలా విస్తృతమైన సబ్జెక్ట్. రాబోయే సమావేశాలలో దీనిమీద ఒక లఘు చర్చ పెడదాం. ఈరోజు ఈ ప్రశ్నా సమయంలో ఇంతకంటే ఎక్కువ సమయం ఇచ్చేందుకు వీలుకాదు. In the next session you come up with short discussion. You give notice. This is a very big subject.

సభ్యులందరి ఆందోళన నాకు కూడా అర్థమవుతోంది. ఎందుకంటే మా గ్రామం ప్రక్కన కూడా ఒక పెద్ద నది ఉంది. అక్కడి నుండి ఇంతకుముందు ఇసుకను ఫ్రీగా తీసుకునేవాళ్ళు. ఇప్పుడు క్యూబిక్ మీటరుకు రూ.650/- కట్టాలంటే చాలా బాధపడుతున్నారు. దీనివల్ల దొంగతనాలు కూడా చాలా జరుగుతున్నాయి. రాయల్టీకి ఎక్కువ డబ్బులు పోతున్నాయి. ఈ సబ్జెక్టు గురించి తదుపరి సమావేశాలలో చర్చిద్దాం.

## మధ్యాహ్న భోజన కార్యక్రమంలో వంట చేసేవారికి గౌరవ వేతనం

ప్రశ్న నెం. 7694(46)
శ్రీ బి.చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పనిచేస్తున్న వంట వారికి చెల్లిస్తున్న రూ.1000/-ల గౌరవ వేతనాన్ని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఆ) ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో కేంద్ర మరియు రాష్ట్ర నిధుల వాటా వివరాలేమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) లేదండీ.

ఆ) మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని అమలు చేయడానికి కేంద్ర మరియు రాష్ట్ర వాటా 75:25 గా ఉంది.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, అక్కడ వంట వచ్చిన వారికి నెలకు రూ.1000/- వేతనం ఇస్తున్నారు. దానిని ఏమైనా పెంచుతారా అని ప్రభుత్వాన్ని అడిగితే, లేదన్నారు. అందరికి అన్నం పెట్టేవాళ్ళు పస్తులుండాలా? ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి వెళ్తే రోజుకు రూ.150/- వస్తుంది. పెంచే ప్రయత్నముందా అని నేను అడిగితే లేదంటున్నారు. వాళ్ళు ఏమి తిని బ్రతకాలి. అందరికీ అన్నం పెట్టి వీరు పస్తులుండాలా? దయచేసి ఈ విషయం మీద ప్రభుత్వం ఆలోచించాలి. తొమ్మిది, పది తరగతుల వారికి ఇస్తున్న పేమెంటు అంతా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. నేను కూడా కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగింది. ప్రధానమంత్రి గారి దగ్గర నుండి నాకు సమాధానం కూడా వచ్చింది.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : సప్లిమెంటరీలో రండి.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, 9, 10వ తరగతి విద్యార్థులకి అన్నం పెట్టిన వారికి సరుకులకు డబ్బులివ్వలేదు. రూ.150కోట్లు అప్పులున్నాయి. 9, 10వ తరగతి వారికి ఇవ్వాల్సిన మెస్ ఛార్జీలు ఎప్పటిలోగా మీరు ఇస్తారు?

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు : అధ్యక్షా, మధ్యాహ్న భోజన కార్యక్రమ నిర్వాహకులకి గత మూడు మాసాలుగా బిల్లులు చెల్లించని మాట వాస్తవమేనా? అయితే, ఎప్పటిలోగా చెల్లిస్తారు?

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఇప్పటికీ బకాయిలు ఎంత చెల్లించాల్సి ఉంది? ఎప్పుడు చెల్లిస్తారు. అలాగే అనంతపురం జిల్లాలో ఆహార పదార్థాల్లో బల్లిపడి పిల్లలు అనారోగ్యానికి గురయ్యారని వారం కిందట టి.వి. ఛానల్లో ఒక స్క్రోలింగ్ వచ్చింది. అటువంటి వారి మీద ఏమైనా చర్యలు తీసుకున్నారా? అని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : అధ్యక్షా, ఈ మధ్యాహ్న భోజన పథకం నిరంతర ప్రక్రియ కాబట్టి, దీనిలో జరిగే అవకతవకలను నియంత్రించడానికి ప్రభుత్వ పరంగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? ఇంకేమైనా కొత్త కార్యక్రమాలు చేపట్టే ఉద్దేశ్యం ఏమైనా ఉందా తెలుపవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.11.20

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు): మధ్యాహ్న భోజన పథకంలో నెలనెలా ఎందుకు భోజనపథకం యొక్క నిధులు విడుదల చేయకూడదు. రెండవది ఇస్కాన్ లాంటి సంస్థలకు ఈ భోజనాల ఏర్పాటు విధులను అప్పచెప్పారు. చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలలోని కొన్ని మండలాలలో వారు అందించే భోజనం అత్యంత ప్రమాదకరంగా అనారోగ్యాన్ని సృష్టించే విధంగావుంది. అనేక పత్రికల్లో మీరు చూసే ఉంటారు. సద్ది భోజనం పెట్టడం, కొన్ని కొన్ని బాక్టీరియాలు, వైరస్‌లు లాంటివి చేరడం, చెత్తపదార్థాలు ఆ భోజనంలో ఉండటం వల్ల చాలా మంది అనారోగ్యంపాలవుతున్నారు. వాటిని నివారించవలసిన అవసరం ఉంది. ఈ మధ్యాహ్న భోజన పథకానికి పెంచిన పైసలు – అంటే ఒక్క రూపాయి కనీసం ఇవ్వకపోతే, ఆ పోషకాహారం పిల్లలకు ఏవిధంగా లభిస్తుందో వివరించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వర రావు: అధ్యక్షా, నేను మూడు ప్రశ్నలు మాత్రమే మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. 1.ఈ మధ్యాహ్న భోజనానికి సంబంధించి 1 నుంచి 5 తరగతుల వరకు, అలాగే 6 నుంచి 8 తరగతుల వరకు కేంద్రప్రభుత్వం యొక్క సహకారంతో, రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తుంది. 9, 10 తరగతుల పిల్లలకు రాష్ట్రప్రభుత్వమే నిర్వహిస్తుంది. ఇందులో 1 నుంచి 8 తరగతుల వారికి వచ్చేటటువంటి రెమ్యునరేషన్ గాని అలాగే cooking agencys కి ఇచ్చే హానరోరియమ్ కానీ గత కొన్ని జిల్లాలో 4 మాసాలుగా పెండింగ్ లో ఉన్నాయి. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 3 మాసాలుగా పెండింగ్‌లో ఉందని మాదృష్టికి వచ్చింది. వాటిని ఎప్పటిలోపు రీలీజ్ చేస్తారు అనేది ఒకటి.

2. అలాగే, ఈ కుకింగ్ కాస్ట్‌కు సంబంధించి ఎదైతే రెయిజ్ చేసారో అది ప్రైమరీకి వచ్చేటప్పటికి రూ.4.35పైసల నుంచి రూ.4.60 పైసలకు మాత్రమే పెంచారు. అంటే కేవలం 25 పైసలు పెంచారు. అలాగే 6 నుంచి 10 తరగుతుల వరకు ఉన్నటువంటి కుకింగ్ కాస్ట్ ఎద్దైతే ఉందో అది రూ.6.00 నుంచి రూ.6.38 పైసలకు పెంచారు – అంటే కేవలం 38 పైసలు మాత్రమే పెంచారు. ఈ పెంపుదలతోనే నాణ్యమైనటువంటి పౌష్టికాహారాన్ని ఆ agency లు అందిచగలుగుతాయా? కాబట్టి దీన్ని పెంచేటువంటి ఉద్యేశం ఏమైనా ఉన్నదా? ఖచ్చితంగా పెంచాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యంః ఒక చిన్న అంశము ఈ మధ్యాహ్న భోజనాన్ని ఇస్కాన్ టెంపుల్ వారికి అప్పజెప్పారు. వాళ్లకు ఉన్న ఆచార పద్ధతుల్లో వారికి కోడిగుడ్డు సరఫరా అనేటువంటిది లేదు. వాళ్లు దానికి అంగీకరించరు. కానీ S.T., S.C., పేద పిల్లలు ఈ భోజనం చేస్తున్నారు. కోడిగుడ్డుకు ఉన్న పోషక విలువల దృష్ట్యా మనము కూడా బయట ఇతర ఎజెన్సీలకి సప్లై చేసినప్పుడు కోడిగుడ్డును సరఫరా చేయమని చెబుతున్నాము. మీరు ఈ కాంట్రడిక్షన్‌ను ఎలా అడ్రస్ చేస్తారు? అందువల్ల ఇస్కాన్ టెంపుల్ కి అప్పజెప్పితే వాళ్లు కోడిగుడ్డు పెట్టలేకపోతే ఆ కోడి గుడ్డు స్కూల్ లెవల్లో అయినా ఆhelpers అయినా పెట్టే విధంగా అయిన ఏర్పాటు చేయండి. కోడిగుడ్డుకి పొంగల్, అరటిపండు ప్రత్యామ్నాయం అని చెప్పడం మాత్రము కరెక్ట్ కాదు. నాకు తెలిసినంతవరకు సుప్రీంకోర్టు దీన్ని అమలు చేయమని ఇచ్చినటువంటి తీర్పులో కూడా పిల్లల అలవాట్లకు తగినటువంటి ఆహారాన్ని సరఫరా చేయాలి. స్థానికంగా వండినటువంటి ఆహారాన్ని సరఫరా చేయాలనేటువంటి డెరెక్షన్ ఇచ్చింది ఆ రోజు. (అగర్వాల్‌గారు కేసువేసిన సందర్భంలో సుప్రీంకోర్టు ఇచ్చిన డైరెక్షన్‌ను ఉటంకించారు). కాబట్టి పసి పిల్లలకు వారి ఇంటి పరిసరాలలో వారు రోజూ ఏది తింటున్నారో ఆ ఆహారం సరఫరా చేయటం అనేటువంటిది చాలా కీలకమైన అంశం. ఇస్కాన్ లాంటి టెంపుల్‌లో పెడుతున్నప్పుడు ఇది అమలు కావడం లేదు. మంత్రి గారు దానిని పరిశీలించి దానికి వేరే మార్గం ఏదైనా ఉంటే చూడమని కోరుతున్నాను.

MR. DEPUTY CHAIRMAN: (Addressing Dr. M. Geyanand) Please be straight to the point, only state your supplementary.

డా. ఎం.గేయానంద్ః సార్ ఈ మధ్యాహ్న భోజనం పథకంలో పని చేస్తున్న సిబ్బంది లేదా పని వాళ్లను తొలగిస్తున్నారు. ఈ మధ్య కాలంలో అనంతపురం జిల్లాలో చాలా ఏజెన్సీలను నిబంధనలకు విరుద్ధంగా తొలగిస్తున్నారు. కాబట్టి ఆ రకంగా నిబంధనలకు వ్యతిరేకంగా బాగా పని చేస్తున్న కూడా మధ్యాహ్న భోజన ఏజెన్సీలను తొలగిస్తున్న అధికారుల మీద మీరు ఏమి చర్య తీసుకుంటారో చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః చంద్రశేఖర్ గారు....

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః కేంద్రప్రభుత్వం రిలీజ్ చేసే నిధులకు మ్యాచింగ్ గ్రాంట్స్ కలిపి అవి చివరకు ఏజన్సీలకు వచ్చేటప్పటికి గత అనేక సంవత్సరాలుగా 3,4,5,6 నెలలుగా గ్యాప్ ఏర్పడి సర్వీసెస్‌లో క్వాలీటీ లేక అనేక విధాలుగా నష్టపోవడం జరుగుతున్నది.

MR. DEPUTY CHAIRMAN: Please be specific to the question. It is only a supplementary. We are not having discussion.

SRI P.J. CHANDRASEKHAR RAO: I am making a question on which he has to reply.

MR. DEPUTY CHAIRMAN: Please put the question straight.

SRI P.J. CHANDRASEKHAR RAO: The Hon'ble Minister has to reply on a question based on my explanation. The delay that is taking place for the payment of the ….

MR. DEPUTY CHAIRMAN: Actually, as per the Rules, only the Member who asked the question can put the supplementary. But, I am allowing so many people. If you make it a debate, it is already 11.30 a.m. There is lot of agenda that is left over…

SRI P.J. CHANDRASEKHAR RAO: With due respect to the Hon'ble Chairman, if you ask me to sit down, I will sit down.

MR. DEPUTY CHAIRMAN: No. I am telling you please be straight to your supplementary. Whatever supplementary you wanted to ask, make it straight.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: సార్,ఈ స్కీమ్ మొదలయినప్పటి నుంచి కూడా regular payment అనేది ఏజన్సీలకు దొరకడం లేదు. అది ఈ రోజుకి కూడా కొనసాగుతూనే ఉన్నది. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకునేటువంటి administrative చర్యలు ఏమిటి అనేది ప్రధానం. రెండవది ఈ స్కీముని ఇతర రాష్ట్రాలు దేశ వ్యాప్తంగా కూడా అమలు జరుగుతున్నప్పటి నేపథ్యంలో తమిళనాడులో అమలు జరుగుతున్నప్పటి విధానం మొత్తం దేశానికి ఆదర్శవంతంగా ఉంది. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ స్కీమును ప్రవేశపెట్టిన నేపథ్యంలో, తమిళనాడు విధానాన్ని అనుసరించడానికి రాష్ట్రప్రభుత్వం ఏమైనా పరిశీలన చేసి అమలు చేస్తుందా?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: మంత్రిగారూ,....

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, చంగల్‌రాయుడు గారు, లక్ష్మణ్ రావుగారు, పుల్లయ్య గారు, శ్రీనివాసులు నాయుడు, శ్రీనివాసులు రెడ్డి గారు, నాగేశ్వర రావు గారు, బాలసుబ్రహ్మణ్యం గారు, గేయానంద్ గారు, చంద్రశేఖర్ గారు all most all అందరూ కుడా ఈ పథక ప్రాధాన్యతపై మాట్లాడారు. దీంట్లో అందరికంటే ముందు చంగల్‌రాయుడుగారు ఎవరైతే Cook-cum-helpers ఉన్నారో వాళ్ల వేతనాలు పెంచే విధంగా పరిశీలిస్తారా అని అడిగారు. దానిని మానవతా దృ క్పథంలో చూడాలన్నారు. దానిని ఆ కోణంలోనే ఆలోచిస్తాము. కానీ, ప్రస్తుతానికి ప్రభుత్వానికి పెంచాలనే ఆలోచన లేదు. ఇంతమంది అడిగారు కాబట్టి, definitely we will examine it. రెండవది, payment కి సంబంధించి కొంత ఆలస్యం అయిన మాట వాస్తవం. దానికి కారణాలు ఏమిటంటే – మనకు ఎఫ్.సీ.ఐ.నుండి బియ్యం సరఫరా అవుతుంది. రీ–కన్సీలియేషన్ ఆలస్యం అయ్యింది కాబట్టి కొంత ఆలస్యమైంది. మొన్ననే రూ.200 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. మిగతా వాటికి కూడా ప్రయార్టీ ఇచ్చి తొందరలోనే payment లేకుండా వాళ్లు కూడా చేయలేరు కాబట్టి పిల్లలకు భోజనం కరెక్ట్ గా సప్లై చేయాలంటే ఖచ్చితంగా దానికి ప్రాధాన్యతగా తీసుకుంటాం. ఎందుకంటే, మధ్యాహ్న భోజనం గ్రీన్‌ఛానల్‌లో ఉంది. కాబట్టి దానిని ప్రయారిటైజ్ చేసి తప్పకుండా వాళ్లకు త్వరలోనే కరెక్టుగా payment వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము.

ఉ. 11.30

సభ్యులు శ్రీ బాలసుబ్రహ్మణ్యం గారు అడిగినట్లు ఇస్కాన్ వాళ్లు పిల్లల భోజనం లో గుడ్డు పెట్టడం లేదు కదా అని అడిగారు. అది నిజమే. కానీ గుడ్డుకు బదులు మేము అరటి పండు పెడుతున్నాము.

డా. ఎం. గేయానంద్ : అది ఆల్టర్‌నేటివ్ కాదు కదా సార్ గుడ్డు ప్రోటీను, పండు కార్బోహైడ్రేట్.

శ్రీ గంటా శ్రీనివాసరావు : మీరు వేరే ఏదైనా సూచిస్తే దానిని పరిశీలిద్దాము.

డా. ఎం. గేయానంద్ : సార్, ఇస్కాన్ భోజనం చాలా సద్దిగా ఉండి పిల్లలకు వాంతులు, విరోచనాలు అవుతున్నాయి.

శ్రీ గంటా శ్రీనివాసరావు : శ్రీ గోవిందరెడ్డి గారు ఏమన్నారు? ఇస్కాన్ వాళ్లు చాలా బాగా చేస్తున్నారు. మిగతావి కూడా ఇస్కాన్‌కు ఇద్దాము అన్నారు.

(అంతరాయం)

శ్రీ గంటా శ్రీనివాసరావు : ఈ మిడ్ డే మీల్ ఏ ఉద్దేశ్యంతో పెట్టారనేది అందరికీ తెలుసు.

డా. ఎం. గేయానంద్ : మీరు కూడా పరిశీలించండి. పిల్లలకు పెట్టే భోజనం బాగుందంటే సంతోషం.

శ్రీ గంటా శ్రీనివాసరావు : నేను కూడా కొన్ని చోట్ల పరిశీలించాను.కొన్నిచోట్ల కొన్ని ఇబ్బందులున్నాయి. దానికి సంబంధించి తప్పకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఏ లక్ష్యంతో ఈ పథకం పెట్టిందో దానిని నూటికి నూరు శాతం మంచిగా చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, రాజమండ్రిలో ఇస్కాన్ టెంపుల్ నుండి మధ్యాహ్న భోజనం సప్లై చేస్తున్నారు. అది నిజంగా చెప్పాలంటే మూతలు పెట్టి తీసుకువస్తున్నారో లేదో కూడా తెలియదు. సోదరులు చెప్పినట్లు చాలా దారుణంగా నుజ్జు నుజ్జుగా ఉంటోంది. గుడ్డు బదులు పనికిమాలిన అరటిపండు పెడుతున్నారు. అది తినడానికి కూడా అసహ్యంగా ఉంటే నేనే చూసి స్వామీజీ దగ్గరకు వెళ్లి మీదృష్టికి వచ్చిందో లేదో తెలియదు, చాలా దారుణంగా ఉన్నాయి, ఈ అరటిపండ్లు పశువులు కూడా తినవు పచ్చగా గట్టిగా ఉన్నాయి అని చెప్పాను. ఇటీవల 15 రోజుల క్రితం పాతబకాయిలు ఇవ్వలేదని సడన్‌గా ఆపేశారు. దానికి కమీషనర్ పట్టించుకోలేదు, డి.ఇ.ఓ కూడా పట్టించుకోలేదు. ఎవరూ పట్టించుకోక అది ఆగిపోయే పరిస్థితి వస్తే మేమే కలుగజేసుకుని ఇవ్వడం జరిగింది. మేము చెప్పేదేమంటే గుడ్డు చాలా ప్రాధాన్యం కలది. కాబట్టి మంత్రివర్యులకు మీద్వారా చెప్పేదేమంటే మెనూకి ఇంతని ఇస్కాన్ కు ఇస్తున్నారు. అందులో గుడ్డుని తీసేసి మెనూ వాళ్లకి నిర్ణయించి, గుడ్డుని వేరేగా సప్లై చేసే విధంగా చూస్తే బాగుంటుంది. అవకాశం ఉంటే దానిని అమలు చేయాలని కోరుతున్నాము.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః అధ్యక్షా, నాణ్యత విషయంలో కొన్ని చోట్ల కొన్ని ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవం. నేను పాఠశాలలకు వెళ్లినప్పుడు కూడా పిల్లల నుండి ఫిర్యాదులు వచ్చాయి. కొంతమంది పిల్లలు ఆ భోజనం తినలేక ఇంటినుండి బాక్సులు తెచ్చుకుంటున్నారు. మీకు ఇక్కడ భోజనం పెడుతున్నారు కదా ఇంటినుండి ఎందుకు తెచ్చుకుంటున్నారని మేము ఆ పిల్లల్ని అడిగాము. ఇక్కడ పెట్టే భోజనం నాణ్యత సరిగ్గా లేదు కాబట్టి మా తల్లిదండ్రులు కూడా పాఠశాలలో తినడానికి ఒప్పుకోవడం లేదని, అందుకని తెచ్చుకుంటున్నామని వారు చెప్పారు. ఖచ్చితంగా నాణ్యత విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. అందుకే ప్రభుత్వం ఒక ఉత్తర్వు ఇచ్చింది. ప్రతీ పాఠశాలలో ఒక టీచర్ ఖచ్చితంగా ఆ భోజనం తినాలని చెప్పాం. అలా చేస్తే అయినా నాణ్యత విషయంలో శ్రద్ధ తీసుకుంటారని చెప్పడం జరిగింది. రెండవది, ఇందాక గౌరవసభ్యులు మాట్లాడుతూ బల్లి పడిందని చెప్పారు. కొన్ని చోట్ల నాణ్యత సరిగ్గా ఉండడం లేదని చెప్పారు. అటువంటి స్పెసిఫిక్ ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటి మీద యాక్షన్ తీసుకుంటున్నారు. కొంతమందిని సస్పెండ్ చేస్తే తిరిగి వాళ్లు గొడవ చేస్తున్నాము. మేము ఎం.ఇ.వోలుగా ఉన్నాము. మాకు సంబంధం లేదు, మేము అడిషనల్ బర్డెన్ తీసుకుని పనిచేస్తోంటే మీరు మమ్మల్ని సస్పెండ్ చేస్తారేమిటని గొడవ చేస్తున్నారు. ఖచ్చితంగా ఎక్కడైతే నాణ్యత సరిగ్గా లేదో అటువంటి వాటి దగ్గర ప్రభుత్వం కాంప్రమైజ్ కాదలచుకోలేదు. ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటాము. క్వాలిటీని మెరుగుపరచి, గవర్నమెంటు ఏ లక్ష్యంతో దీనిని పెట్టిందో దానిని నెరవేర్చడానికి కృషిచేస్తాము.

శ్రీ . పి.జె. చంద్రశేఖర రావు ః సార్ గుడ్డు గురించి చెప్పలేదు.

MR. DEPUTY CHAIRMAN: No more discussion, please take your chair. The minister has given enough reply.

**EXPANSION OF 4G COMMUNICATION**

L.C.Q.No.7653(47)
Sarvasri M.V.S. Sarma, Balasubramanyam Vitapu, K.S. Lakshmana Rao, MLCs

Will the Hon'ble Minister for Information & Public Relations, Information Technology Electronics & Communications be pleased to state?

a) Municipality and Corporation wise details of 4G Communication Expansion works taken up in the State;

b) Whether the road cutting & restoration charges payable by the service providers are revised; and

c) If so, the details thereof.

Hon'ble Minister for Information & Public Relations and Information Technology, Electronics & Communications (Sri Palle Raghunatha Reddy):

a) M/s Reliance Jio has taken up works in 64 Municipalities and Corporations of Andhra Pradesh to provide 4G Services (Details are in the Annexure).

b) G.O.Ms.No.12, Dt: 28.07.2014 was issued by ITE&C Department specifying the road cutting and restoration charges payable by the service providers based on 2013-14 SSR. Later G.O.Ms.No.20, Dt: 26.09.2014 was issued by ITE&C Department specifying the revised road cutting and restoration charges as per 2014-15 SSR.

c) Road cutting and restoration charges

| S. No. | | G.O.Ms.No.12, Dt: 28.07.2014 | G.O.Ms.No.20, Dt: 26.09.2014 |
|---|---|---|---|
| 1. | CC Roads | Rs. 1569/- Rmt | Rs. 1676/- Rmt |
| 2. | BT Roads | Rs. 1998/- Rmt | Rs. 2068/- Rmt |
| 3. | Foot Path | Rs. 670/- Rmt | Rs. 726/- Rmt |
| 4. | Berm / WBM | - | Rs. 259/- Rmt |

**ANNEXURE**
**List of Municipalities & Corporations**

| Sl | District | Cities | Municipality Grade/ Corporation |
|---|---|---|---|
| 1 | East Godawari | Amalapuram | I |
| 2 | East Godawari | Kakinada | Corporation |
| 3 | East Godawari | Peddapuram | II |
| 4 | East Godawari | Rajahmundry | Corporation |
| 5 | East Godawari | Tuni | II |
| 6 | East Godawari | Samalkota | II |
| 7 | East Godawari | Pitapuram | II |
| 8 | East Godawari | Mandapeta | II |
| 9 | Srikakulam | Srikakulam | I |
| 10 | Srikakulam | Palasa | |
| 11 | Visakhapatnam | Visakhapatnam | III |
| 12 | Vizianagaram | Bobbili | II |
| 13 | Vizianagaram | Vizianagaram | Selection |
| 14 | Vizianagaram | Saluru | II |
| 15 | West Godawari | Narsapur | I |
| 16 | West Godawari | Tanuku | I |
| 17 | West Godawari | Bhimavaram | Selection |
| 18 | West Godawari | Eluru | Corporation |
| 19 | West Godawari | Tadepalligudem | Selection |
| 20 | Guntur | Mangalagiri | II |
| 21 | Guntur | Bapatla | II |
| 22 | Guntur | Chilakaluripet | I |
| 23 | Guntur | Guntur | Corporation |
| 24 | Guntur | Narasaraopet | I |
| 25 | Guntur | Piduguralla | II |
| 26 | Guntur | Sattenapalli | II |
| 27 | Guntur | Tenali | Special |
| 28 | Guntur | Vinukonda | III |
| 29 | Guntur | Repalle | II |
| 30 | Guntur | Ponnuru | II |
| 31 | Guntur | Tadepalli | III |
| 32 | Krishna | Gudivada | Special |
| 33 | Krishna | Machilipatnam | Special |
| 34 | Krishna | Nuzividu | III |
| 35 | Krishna | Vijayawada | Corporation |
| 36 | Nellore | Kavali | II |
| 37 | Nellore | Nellore | Corporation |
| 38 | Nellore | Gudur | III |
| 39 | Ongole | Chirala | I |
| 40 | Ongole | Kandukur | II |
| 41 | Ongole | Ongole | Corporation |
| 42 | Ongole | Markapur | II |
| 43 | Ananthapur | Ananthapur | Corporation |
| 44 | Ananthapur | Guntakal | I |

| | | | |
|---|---|---|---|
| 45 | Ananthapur | Hindupur | Special |
| 46 | Ananthapur | Tadpatri | I |
| 47 | Ananthapur | Kadiri | II |
| 48 | Ananthapur | Dharmavaram | Selection |
| 49 | Ananthapur | Raydurg | II |
| 50 | Kurnool | Adoni | Special |
| 51 | Kurnool | Kurnool | Corporation |
| 52 | Kurnool | Nandyal | Special |
| 53 | Kurnool | Yemmiganur | I |
| 54 | Chittoor | Chittoor | Corporation |
| 55 | Chittoor | Madanapalle | I |
| 56 | Chittoor | Tirupati | Corporation |
| 57 | Chittoor | Srikalahasthi | I |
| 58 | Chittoor | Palamaneru | III |
| 59 | Chittoor | Puttur | III |
| 60 | Cuddapah | Badvel | III |
| 61 | Cuddapah | Cuddapah | Corporation |
| 62 | Cuddapah | Proddutur | Special |
| 63 | Cuddapah | Rayachoti | III |
| 64 | Cuddapah | Pulivendula | III |

శ్రీ ఎం.వి.యస్. శర్మ ః రిలయన్స్ దగ్గర ప్రభుత్వం వసూలు చేస్తున్న దానిలో ఫుల్ రికవరీ చేసేదానిలో ఎంత ఖర్చవుతుందో అంతా వసూలు చేసే ప్రిన్సిపల్ మీదనే పెట్టారా లేకపోతే ఏమైనా వాళ్లకి రాయితీ ఇచ్చారా? ఒకవేళ తక్కువ అయితే డిఫరెన్స్ కాస్ట్‌ని ఎవరు భరిస్తారు? మున్సిపల్ అధికారులను విశాఖపట్టణంలో అడిగితే ఆ మెయిన్ రోడ్డు మీద రన్నింగ్ మీటర్‌కు తిరిగి రిస్టోర్ చేయడానికి రూ. 3,900/- ఖర్చవుతోందని చెబుతున్నారు. రూ. 3,900/- పడిన చోట మనం రూ. 2,068/- వాళ్ల దగ్గర వసూలు చేస్తున్నాము. రెండిటికీ తేడా దాదాపు రూ. 1900/- ఎవరు భరించాలి? రిలయన్స్‌కి తక్కువకు ఇవ్వడానికి గల కారణాలు ఏమిటి? రెండవ ప్రశ్న విశాఖలో ఎంత దూరం ఏ ఏ తరహా రోడ్లుకు రిలయన్స్ వాళ్లు అనుమతి కోరారు? మూడు రివైజ్‌డ్ రేట్లు ప్రకారం రిలయన్స్ వాళ్లు ఎంత కట్టాలి? ఎంత కట్టారు? నాలుగు మొత్తం కాస్ట్ కట్టకుండా త్రవ్వడానికి ప్రొవిజన్ లేదు అన్నది వాస్తవమేనా? అటువంటప్పుడు ఫుల్‌గా కట్టకుండా విశాఖపట్టణంలో రోడ్లన్నీ త్రవ్వడానికి వాళ్లకు పర్మిషన్ ఎవరు ఇచ్చారు?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః మొదటిది శర్మ గారు అడిగినట్లు కేంద్రప్రభుత్వం రిలయన్స్‌కు పర్మిషన్ ఇచ్చింది. ఇది చాలా పెద్ద వర్కు. రూ. 4,500 కోట్ల పెట్టుబడి. ఫేజ్ వన్‌లో ఈ 4G ఇవ్వాలనే ఆలోచనతో 502 మండలాలు, 2,713 గ్రామాలకు 4G విస్తరించాలనే ఉద్దేశంతో ఇచ్చాము. వాళ్లు 60 శాతం పూర్తి చేశారు. ఇది సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చింది, వేరేవాళ్లు ఇచ్చింది కాదు. ఈ రోడ్ కటింగ్స్ గాని, ఈ సి.సి రోడ్లు, బి.టి రోడ్లు వేయడంలో కాని, ఈ పి ఆర్ ఇ ఎన్ సి, ఆర్ అండ్ బి ఇఎన్ సి, సంబంధిత పబ్లిక్ అండ్ హెల్త్ ఇ ఎన్ సి లు కూర్చొని రేటు ఎంత పడుతుందో నిర్ణయం తీసుకుని దాని ప్రకారం వాళ్లు కట్టాలని సర్వీస్ ప్రొవైడర్స్ కి ఇస్తారు. వాళ్లు చేసి బిల్లు వీళ్లకు పంపిస్తారు. రిలయన్స్ మీద మనకు ప్రత్యేకమైన అభిమానం లేదు. ఈ రాష్ట్రప్రయోజనానికి భిన్నంగా ఎవరు ప్రవర్తించినా కూడా ఈ ప్రభుత్వం వాళ్లకు సహకరించే ప్రసక్తే లేదు. ఎంత రేటు పడుతుందో అంతరేటు వసూలు చేస్తాము. అదేవిధంగా విశాఖపట్టణంలో ఎన్ని రోడ్లు, ఎంత డిస్టెన్స్ అని అడిగారు. దీనిలో అనుబంధంగా లిస్ట్ ఇచ్చాము. ఏ మండలాలకు, కార్పోరేషన్స్‌కు కవర్ అవుతుందో లిస్ట్ ఇచ్చాము. ఆ పరిధిలోకి వచ్చేవన్ని ఉంటాయి. ఇప్పటివరకూ 60 శాతం వర్కు మాత్రమే పూర్తయ్యింది. ఇక్కడ గౌరవసభ్యులు ఒక విషయం తెలుసుకోవాల్సిన

అవసరం ఉంది. ఏ వ్యవస్థ అయినా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, చారిత్రకంగా, పారిశ్రామికంగా అనుకున్న రీతిలో అభివృద్ధి సాధించాలంటే ఈ కమ్యూనికేషన్ వ్యవస్థను బాగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం గతంలో మీకు తెలుసు 2000వ సంవత్సరంలో మొబైల్ రివల్యూషన్ తీసుకువచ్చింది. అప్పట్లో మొబైల్ ఫోన్ అంటే చాలా ఆశ్చర్యంగా చూసేవాళ్లు. ఈ రోజు మొబైల్ లేకుండా ప్రజా జీవనం నడవడం లేదు. ఒక కార్మికుడు కాని, కూలీ గాని, డ్వాక్రామహిళలు గాని ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి వచ్చింది. ఇప్పుడు ప్రస్తుతానికి Net data revolution in the country మొట్టమొదటిగా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ప్రియతమ ప్రధానమంత్రి గారు కూడా డిజిటల్ ఇండియా, గౌరవ ముఖ్యమంత్రి గారు డిజిటల్ ఆంధ్రప్రదేశ్ నినాదం ఇచ్చారు. మీరు అడిగిన ప్రశ్నలో భాగంగా 4జీ సిస్టం ప్రవేశపెడుతున్నాము. ఈ 4జీ సిస్టమ్ వలన కనీ వినీ ఎరుగని రీతిలో డెవలప్‌మెంట్ వస్తుంది. అంటే హెల్త్ సైడ్ గాని, ఎడ్యుకేషన్ సైడ్ గాని తర్వాత సర్వీస్ సైడ్ గాని చాలా ఉపయోగాలున్నాయి.

ఉ.11.40

4 జిబి సేవల వల్ల ఆరోగ్యం పరంగాగాని, విద్య పరంగాగాని, సర్వీసు పరంగా గాని చాలా ఉపయోగం ఉన్నది. దీనివల్ల మనకు విద్యకు సంబంధించి డిగ్రీ కళాశాలలకు, ఇంజనీరింగు కళాశాలలకు మార్చి, ఏప్రిల్ లోపల 4 జిబి సేవలు అందుబాటులోకి వస్తాయి. అమెరికాలో పిల్లలు ఉంటే తల్లిదండ్రులు ఎదురెదురుగా కూర్చుని మాట్లాడిట్లుగా మాట్లాడుకోవడానికి, కంప్యూటర్లకు, టాబ్‌లకు, ల్యాప్‌టాప్‌లకు, వైఫైలకు అనుసంధానం చేస్తున్నాము. ఇది చాలా మంచి విప్లవం రావడానికి అవకాశం ఉంది. బ్యాంక్ లీకేజెస్ కి గాని , మీ సేవ సర్వీసులకు గాని వాడుకోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. దీనిలో 4 జిబి కి సమాంతరంగా భారత ప్రభుత్వం కూడా తయారు చేస్తుంది కాబట్టి 6 నెలలలోపు......

శ్రీ ఎం.వి.యస్. శర్మ ః అధ్యక్షా, నాప్రశ్న వాళ్ల దగ్గర నుంచి వసూలు చేసే డబ్బులు గురించి, 4జిబి యొక్క ప్రత్యేకతల గురించి కాదు.

డా. పల్లె రఘునాథ రెడ్డి ః ఇది చాలా ముఖ్యమైంది కాబట్టి అందరికీ తెలియాలని చెబుతున్నాను.

శ్రీ ఎం.వి.యస్. శర్మ ః అది ముఖ్యమైనదే కావచ్చు, దాని గురించి తెలియజేయాలంటే ఒక స్పెషల్ డిస్కషన్ ద్వారా అందరికీ తెలియజేయండి. నేను అడిగిన ప్రశ్నకు మీరు సమాధానం ఇవ్వడం లేదు. విశాఖపట్నంలో రిలయన్స్ కంపెనీ ఎన్ని కి.మీల రోడ్డుకి దరఖాస్తు చేసుకుంది? ఎంత మొత్తం వారు చెల్లించారు? వారు చెల్లించాల్సిన మొత్తం చెల్లించకుండానే వారికి త్రవ్వడానికి అనుమతిని ఎందుకిచ్చారు? అక్కర్లేని సమాచారం మాకెందుకు?

డా. పల్లె రఘునాథ రెడ్డి ః సరే, ఆయన విశాఖపట్నం గురించి చెప్పమన్నారు? నేను రాష్ట్రానికనుకున్నాను. Okay, he is confined only to Visakhapatnam. I am very happy. విశాఖపట్నంలోని పలాస అంటే మున్సిపాలిటి పరంగా విశాఖపట్నం -3.

శ్రీ ఎం.వి.యస్. శర్మ ః సార్, పలాస శ్రీకాకుళం. విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః మంత్రిగారు మీరు ఒక పని చేయండి. Minister Garu will you please, note down the supplementary and communicate that answer to the Member.

డా. పల్లె రఘునాథ రెడ్డి ః విశాఖపట్నాన్ని మేజరుగా తీసుకుందాము. దీనిలో దాదాపు 800 కి.మి ల నుండి 1000 కి.మి ల వరకు మొదటి ఫేస్‌లో ఉంటుంది. రెండవ ఫేస్‌లో మిగతాది చేస్తాము.

శ్రీ ఎం.వి.యస్. శర్మ ః అందుకనే అడిగాను సార్. మాకు మున్సిపల్ అధికారులు చెప్పిన ప్రకారం వాళ్లు మొత్తం మొదటి ఫేస్‌లో 224 కి.మి లకు అడిగారు, కాని ఇప్పటికే 500 కి.మి ల వరకు త్రవ్వారు. ఈ 224 కి.మి లకు మీరు చెప్పిన రేట్లు ప్రకారం 27 కోట్ల రూపాయలు అయ్యింది. కానీ వాళ్లు ఇప్పటికి చెల్లించింది మాత్రం 15 కోట్ల రూపాయలు మాత్రమే. పూర్తిగా డబ్బు కట్టకుండా వాళ్లు ప్రారంభించడానికి అవకాశం లేదు. రాష్ట్రప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రిలయన్స్‌కి రాయితీ ఇవ్వడం లేదన్నారు. చాలా సంతోషం. కానీ వాళ్లు 224 కి.మి లకే ఇంకా 12 కోట్లు కట్టాలి. మీరు చెప్పిన దాని ప్రకారం 1000 కోట్లు అంటే దాదాపు 100 కోట్లు కట్టాల్సి ఉంది. ఆ డబ్బు కట్టకుండానే వాళ్లు విశాఖ నగరమంతా త్రవ్వేశారు. వారికి ఎవరు అనుమతినిచ్చారని నేను అడిగాను?

డా. పల్లె రఘునాథరెడ్డి ః రిలయన్స్ అనేది ఒక ప్రతిష్టాత్మకమైన సమస్య. నాలుగువేల కోట్లు మొదటి ఫేస్‌లో పెడుతున్నారు కాబట్టి డబ్బులతో పెద్దగా సమస్య లేదు. మీరు చెప్పిన ప్రకారం వాళ్లు కట్టకపోతే అధికారులను పంపిస్తాం. రాష్ట్రానికి రెవెన్యూ రావాలి. ఎటువంటి పరిస్థితులలో కుడా వదిలి పెట్టే పరిస్థితి లేదు. ఒక నెలలోపు వారి దగ్గర అంతా వసూలు చేస్తామని సభకు తెలియజేస్తున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Now, Question Hour is completed.

## సభా కార్యక్రమం

## ANNOUNCEMENT

I am to announce to the House, that the answers pertaining to 15 Starred Questions, NIL Un-starred Questions and 4 Short Notice Questions which were not included in the business, on any day till 23-12-2014, are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

I am also to announce to the House that the Ministers concerned are, hereby, directed to furnish the replies directly to the Members, as regards the remaining Starred, Un-starred, Short Notice Questions and Notice under Rule 70 which were admitted and communicated to the Departments and for which answers have not been furnished, under intimation to this Secretariat. Now, the House is adjourned for Tea Break for 15 Minutes.

(Then, the House adjourned at 11-45 a.m.)

---

మ.12.20

(తేనీటి విరామానంతరం సభ మ.12.24 ని. లకు పునః ప్రారంభమయ్యింది.)
(ఉపాధ్యక్షుల వారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.DEPUTY CHAIRMAN: Now, I will take up Special Mention.

## సభా కార్యక్రమం

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ ఎం.వి.ఎస్. శర్మః అధ్యక్షా, గత శాసన మండలి బడ్జెట్ సమావేశాల్లోనే రాష్ట్రంలో కార్మిక చట్టాల అమలు గురించిన చర్చ జరిగింది. ఆ చర్చ సందర్భంగా కార్మిక శాఖామంత్రి గౌరవనీయులు శ్రీ కె. అచ్చెన్నాయుడు గారు విశాఖపట్నంలోని గంగవరం పోర్టులో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించడానికి గాను, సభకు స్పష్టమైన హామీనిచ్చారు. ఇంతవరకూ అది అమలు జరగనందువల్ల, ఇప్పుడు గంగవరం పోర్టులో కొన్ని వేల మంది కార్మికులు ఆందోళనలో ఉన్నారు. అది జాయింట్ మేనేజ్‌మెంట్‌లో ఉన్న సంస్థ. అదేదో ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కాబట్టి, మా మాట వినడం లేదని చెప్పడానికి అవకాశం లేదు. ఆ మేనేజ్‌మెంట్ కూడా గవర్నమెంట్‌లో ఒక భాగం. కాబట్టి, ఈ విషయంలో గవర్నమెంట్‌కు కూడా కొంత బాధ్యత ఉంది. అందువల్ల, అక్కడి యూనియన్ల ప్రతినిధులతో చర్చించాలి. వారి ప్రధానమైన సమస్యలేమంటే – కనీస వేతనాలు, బోనస్, ఉద్యోగ రక్షణ. ఈ మూడు కోర్కెలు చాలా న్యాయమైనవి, సాధారణంగా అక్కడి యాజమాన్యాలు అమలు జరుపవలసినవి. అవి అమలు జరుపనందువల్ల, వారు దీర్ఘకాలంగా ఆందోళనలో ఉన్నారు.

కాబట్టి, దయచేసి, తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే – ఇదివరకు సభలో ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని వెంటనే అమలు జరుపడానికి చర్యలు తీసుకోవాలని, తగు విధంగా అధికారులను ఆదేశించాలని తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లేకపోతే, వారి ఆందోళన ఉధృతమౌతుంది. కీలకమైన పోర్టు రంగంలో ఆందోళన అనేది, అభివృద్ధి చెందాలనుకుంటున్న మన రాష్ట్రానికి క్షేమదాయకం కాదు. కాబట్టి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: ఈ రోజు చివరి రోజు కాబట్టి, కొన్ని ప్రభుత్వ బిల్లులు కూడా సభలో పాస్ చేయాల్సిన అవసరముంది. So, Short Discussion on Loan Waiver is also an important subject. We will continue that subject upto 01.50 p.m. After that, we will take up the Government Resolutions. Immediately, after completion of Government Bills and Resolutions, we will take up the remaining Short Discussion on Loan waiver. ఇప్పుడు రుణ మాఫీ అంశంతో మొదలుపడదాము.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఒక ర్యాటిఫికేషన్ ఉంది. ఇది కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్. తమరు పర్మిట్ చేస్తే, ర్యాటిఫికేషన్ మనం పాస్ చేసి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించాలి.

## GOVERNMENT RESOLUTION

SRI YANAMALA RAMAKRISHNUDU: (LEADER OF THE HOUSE): Chairman Sir, I beg to move:

"That this House ratifies the amendment to the Constitution of India falling with in the purview of clause (b) of the proviso to clause (2) of Article-368 thereof, proposed to be made by the Constitution (one Hundred and twenty-First Amendment) Bill, 2014 as passed by the House of Parliament." be taken into consideration."

ఇది సింపుల్ అధ్యక్షా. నేషనల్ జ్యుడీషియల్ కమీషన్ వేయడానికి పార్లమెంటులో బిల్లు పాస్ చేశారు. దాంట్లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మిగతా కొంతమంది ఎమినెంట్ జ్యూరిస్ట్స్ ఉంటారు. ఇక ముందు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల ఎంపిక ఈ కమీషన్ చేస్తుంది. రాజ్యాంగం ప్రకారం ఆ బిల్లు పార్లమెంటులో పాసైన తరువాత, మనం ర్యాటిఫై చేయాలి. కాబట్టి, ఇప్పుడు మన దగ్గరకు వచ్చింది. దీన్ని ర్యాటిఫై చేయాల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Motion moved. The question is that the Government resolution is before the House.

"That this House ratifies the amendment to the Constitution of India falling with in the purview of clause (b) of the proviso to clause (2) of Article-368 thereof, proposed to be made by the Constitution (one Hundred and twenty-First Amendment) Bill, 2014 as passed by the House of Parliament." be taken into consideration."

PAUSE

The Resolution was adopted.

Now, we will take up Short Discussion on Loan Waiver. I am to announce to the House that today keeping in view of the continuous Session there will be a working lunch for the Members and the arrangements were made for working lunch in the lounge because, all the Bills have to be passed and the Government Agenda has to be cleared. Another thing is we have also discussion on the Loan waiver. Therefore, all the Members can also be participated in the Lunch, which was arranged in the lounge.

శ్రీ పి. జె. చంద్ర శేఖర రావుః ఉన్నదే తక్కువ మంది సభ్యులైతే, వర్కింగ్ లంచ్ పెడితే ఇక్కడ ఎవరుంటారు సార్? ఉన్న సభ్యులే 20, 30 మంది ఉన్నారు. వర్కింగ్ లంచ్ పెడితే, పది మంది అటు పోతే, పది మంది మాత్రమే ఇక్కడుంటారు. కాబట్టి, ఒక 15 నిమిషాల పాటు హౌస్‌కు బ్రేక్ ఇస్తే, మళ్లీ కూర్చుంటే సరిపోతుంది.

MR.DEPUTY CHAIRMAN: We will go according to the convenience of the Members.

# రాష్ట్రంలో రుణ మాఫీపై లఘు చర్చ

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః అధ్యక్షా, 2014 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు రుణాలను మాఫీ చేస్తామని, స్వయం సహాయక సంఘాల్లోని మహిళ గ్రూపుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. తప్పనిసరిగా మీ రుణాలన్నీ మాఫీ చేసి, మీ బంగారమైనా, మీ పేపర్లయినా, మీ డాక్యుమెంట్లయినా మీ ఇంటికి పట్టుకువచ్చిస్తామని ఆ రోజున మ్యానిఫెస్టోలో ఎన్నికల ప్రచారంలో చెప్పడం జరిగింది. దానికి ప్రజలు అంగీకరించారు. చంద్రబాబు నాయుడు గార్ని నమ్మారు. విశ్వాసముంచి, ఓట్లు వేశారు. వారు అధికారంలోకి రావడం జరిగింది.

మ.12.30

రైతులకు, మహిళలకు రుణ మాఫీ విషయానికి వచ్చేసరికి రైతులకు ప్రత్యేకంగా వ్యవసాయ రుణాల మొత్తం రూ.87,612కోట్లు ఉండగా, వాటిని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చి, రూ.15,000కోట్లకు కుదించడమైనది. అలాగే, వ్యవసాయ రుణ ఖాతాలు దాదాపు కోటికి పైనే ఉన్నాయి. కానీ, ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నది మాత్రం కేవలం 82.66 లక్షల ఖాతాలు మాత్రమే. అందులో రుణమాఫీకి అర్హమైనటువంటి ఖాతాలు 43.43 లక్షలు. వీటిల్లో 22.79 లక్షల ఖాతాలుగల కుటుంబాలు అర్హమైనవని తేల్చి చెప్పడం జరిగింది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ తెరమీదకి తీసుకువచ్చిన తరువాత రూ.87,612 కోట్లు అని చెప్పారు. ఇది కూడా ఎవరో చెప్పినది కాదు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారు స్వయంగా ఎలక్షన్లకు ముందు ఆల్ బ్యాంకర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి వారి సమాచారం ప్రకారం మానిఫెస్టోలో పెట్టడం జరిగింది. అయితే, ఇప్పుడు దానిని రూ.15,269 కోట్లకు కుదించడం జరిగింది. ఇవన్నీ వట్టి మాటలు కాదు. ఇవన్నీ బ్యాంకులలో యదార్థ రుణాలు అని నేను మనవి చేస్తున్నాను. క్షేత్ర స్థాయి తనిఖీల పేరిట ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇతర డాక్యుమెంట్లు చూపించాలని ఏకంగా 42.23 లక్షల ఖాతాలను తిరస్కరించడం జరిగింది. 18 లక్షలకు పైగా ఖాతాలను అసలు మాఫీ కింద పరిగణనలోకి తీసుకోకుండానే తిరస్కరించడమైనది. ఈ విధంగా ఉన్నదాంట్లో 6వ వంతు కుదించడమైనది. వ్యవసాయ రుణాలను అణా పైసలతో తీరుస్తాం, అధికారంలోకి వస్తే మొదటి సంతకం రుణమాఫీపైనే పెడతాము, రుణ మాఫీ చేసి రైతులను, మహిళలను ఆదుకుంటామని చంద్రబాబునాయుడుగారు చెప్పారు. తరువాత లక్షన్నర వరకూ మాత్రమే మాఫీ చేస్తామని చెప్పారు. మొట్టమొదట ప్రచారంలోగానీ, మానిఫెస్టోలో గానీ, ప్రమాణస్వీకారం చేసినప్పుడు గానీ చెప్పినదాని ప్రకారం మొత్తం రుణాలు మాఫీ చేస్తారని అందరూ ఎదురు చూశారు. తదుపరి పరిణామంలో కుటుంబంలో లక్షన్నర మాత్రమే మాఫీ చేస్తామని అన్నారు. తరువాత రేషన్ కార్డు ఆధారంగా చేస్తామని అన్నారు. రేషన్ కార్డులో ఇద్దరు అన్నదమ్ముల పేర్లు ఉండి, వారు వేరు వేరుగా బ్రతకవచ్చు. వాళ్ల పేర్లు ఒకే రేషన్ కార్డులో ఉండి వారు వేరు వేరుగా రుణాలు తీసుకున్నట్లైతే, ఆ రేషన్ కార్డులో ఉన్న ఒకే రుణాన్ని మాఫీ చేస్తామంటే ఆ అన్నదమ్ములిద్దరూ కొట్లాడుకునే పరిస్థితి వస్తుంది. రుణమాఫీ కోసం ఆధార్ కార్డుని లింకప్ చేశారు. దానితో పాటు రేషన్ కార్డు సబ్మిట్ చేయాలని భూమి సర్వే నెంబర్లు, మిగతా వివరాలు ఉంటేనే మాఫీ అవుతాయని లేకపోతే అవవని ఆంక్షలు పెట్టడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు ముందరేమో అణాపైసలతో సహా రుణ మాఫీ చేస్తామని, ఎవరూ ఖంగారు పడవద్దు అని చెప్పారు. ఆ నమ్మకంతో రైతులెవరూ బ్యాంకులకు పైసా రుణం చెల్లించకుండా ఉండడం వల్ల అపరాధ వడ్డీ 13 నుండి 14

శాతం వేయడం జరిగింది. రెండు సంవత్సరాలకు కలిపి రూ.28వేల కోట్లు వడ్డీ మాత్రమే కట్టే పరిస్థితి ఏర్పడింది. రుణ మాఫీ చేయనందువల్ల, కనీసం రీ షెడ్యూల్ కూడా జరగని కారణంగా రైతులకు కొత్త రుణాలు రాలేదు, బీమా సౌకర్యం కూడా కలగలేదు. తుఫాను, వరదల కారణంగా పంటలు పాడైపోయినప్పుడు రైతులకు బీమా సౌకర్యం రాకపోవడానికి సక్రమంగా రుణ మాఫీ జరగకపోవడమేనని నా అభిప్రాయం. రుణమాఫీ కోసం చంద్రబాబు నాయుడు గారు రైతు సాధికారిక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు బడ్జెట్ నుండి రూ.5 వేల కోట్లు నిధి పెట్టారు. వ్యవసాయ రుణాలకు సంబంధించి రూ.87,612కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా, ఈ 5 వేల కోట్లు ఏ మూలకు సరిపోతాయి? ఈ సంవత్సరం రూ.14 వేల కోట్లు వడ్డీ కట్టవలసి వచ్చింది. మరి ఈ 5 వేల కోట్లను వడ్డీకి జమ చేస్తారా, అసలుకు జమ చేస్తారా? ఈ విషయంలో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జూన్, 21వ తేదీన ప్రభుత్వం ఒక ప్రకటన చేయడం జరిగింది. 2014, మార్చి 31 వరకూ రైతులకు ఏ రుణాలు అయితే ఉన్నాయో, వాటన్నింటినీ తప్పకుండా మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. ఆ రుణ మాఫీ కింద ఉన్న భారాన్ని ఎక్కువగా భావించి తరువాత 2014, జనవరిలో రుణాలు తీసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది, ఎమౌంట్ ఎక్కువగా ఉంది, ఈ మాఫీ భారాన్ని తగ్గించుకోవాలనుకుంటే కటాఫ్ డేట్ ముందుకు మార్చాలని అనుకున్నారు. ఆ ఉద్దేశం ప్రకారం 2013, డిసెంబరు వరకూ మాత్రమే లోన్ తీసుకున్న రైతులకు రుణ మాఫీ చేస్తామని ఆగస్టు 14 వ తేదీన ఆంక్ష పెట్టడం జరిగింది. తదుపరి పరిణామాలలో క్రమక్రమంగా రూ.1,50,000లు ఇంటికి ఒకటి చొప్పున, ఆధార్ కార్డు లింకప్ వంటివి వచ్చాయి. రైతుల వ్యవసాయ రుణాలు అని అన్నారు. పంట రుణాలు అనలేదు, వేరే రుణాలు అనలేదు. వ్యవసాయ, డ్వాక్రా సంఘాల రుణాల మీద తొలి సంతకం చేస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. తదుపరి క్రమంలో రూ.50 వేలు రుణం ఉంటే వారికి మాత్రమే మాఫీ చేస్తామని అన్నారు. అంటే రూ.1, 50,000లు నుండి రూ.50,000లకు కుదించడం జరిగింది. ఉద్యాన పంటలు, పండ్ల తోటలు వ్యవసాయ పంటలు కాదు కాబట్టి వీటికి ఎకరానికి రూ.10,000లు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. అది ఇంతవరకూ ఏ మేరకు అయిందో వివరణ రాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే, 16 నుండి 20 లక్షల ఎకరాలలో ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారు. ఇన్ని లక్షల ఎకరాలలో వారు సాగు చేస్తున్నప్పుడు, పంటలు దెబ్బతిని నష్టం వాటిల్లినప్పుడు వారిని వ్యవసాయ రుణాల కింద రారు అని పక్కన పెట్టడం ఎంతవరకూ సమంజసం? రుణమాఫీ విషయంలో ఆర్థికంగా వెసులుబాటు కాకపోవడం, మరేదైనా కారణాల వల్ల ప్రభుత్వం నుండి ఈ విధంగా ఒక ప్రకటన తరువాత మరో ప్రకటన రావడం ద్వారా రైతులకు ఏం చేయాలో తెలియక అగమ్యగోచరంగా ఉన్నది.

మ.12.40

తేది. 10.06.2014 న ఈనాడు వార్తాపత్రికలో "సంతకం పెట్టగానే మాఫీ అయిపోతుందా" అని గౌరవ ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత నేను నా మొదటి సంతకాన్ని రుణమాఫీ దస్త్రంపై పెడతానని చెప్పిన గౌరవ ముఖ్యమంత్రిగారు, రుణమాఫీ కోసం ఆయన ఒక కమిటీని వేసి, ఆ కమిటీ విధివిధానాలు రూపొందించాలని, ఆ కమిటీని వేసేందుకు మొదటి సంతకం చేసారు గాని, రుణమాఫీ చేయడం కోసం కాదనేది మనందరికీ తెలుసు. "మీరు 15 రోజుల్లో ప్రాథమిక నివేదిక ఇవ్వాలి, 45 రోజుల్లో తుది నివేదిక ఇవ్వాలని" ఈ కమిటీని ఆదేశించడం కోసం దస్త్రంపై ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టారు తప్ప రుణమాఫీ మీద కాదు.

తేది. 25.06.2014 న ఆంధ్రజ్యోతి దినపత్రికలో "కుటుంబానికి రూ.1.50 లక్షలు మాత్రమే రుణమాఫీ" అని శ్రీ చంద్రబాబునాయుడుగారు ప్రకటన ఇవ్వడం జరిగింది. ఆధార్‌తో ఈ పథకాన్ని లింక్ చేయడానికి వీలులేదని కోర్టులు చెబుతూంటే, "రుణమాఫీ పథకాన్ని ఆధార్‌తో లింక్ చేస్తాం" అని తేది. 26.06.2014 న మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు ప్రకటన ఇవ్వడం జరిగింది. "రుణాలని రీషెడ్యూల్ చెయ్యడానికి అంగీకరించండి - ఢిల్లీలో బాబు వీడుకోలు" అని తేది. 26.06.2014న వార్తాపత్రికలో ప్రకటనవచ్చింది. "ఫలించినటువంటి చంద్రబాబునాయుడుగారి ప్రయత్నాలు, రుణాల రీషెడ్యూల్‌కి ఆర్.బి.ఐ. అంగీకారం" అని తేది. 09.07.2014 న ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలో మరొక ప్రకటన వచ్చింది. "కుటుంబంలో ఒక్కరికే రుణమాఫీ-చంద్రబాబునాయుడు" అని తేది. 13.07.2014 న ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలో ప్రకటన వచ్చింది. "రుణమాఫీ చేసి తీరుతాం, కానీ ఆర్.బి.ఐ. సహకరించటం లేదు" గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రకటన తేది. 09.08.2014 న ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలో వచ్చింది. "రుణమాఫీకి చందాలివ్వండి" తేది. 18.09.2014 న ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలో గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రకటన వచ్చింది. చందాలివ్వమని రాజధానికో లేక మరొక దానికో అడగడంలో తప్పులేదు. దీనిని కూడా నేను తప్పు అని అనడం లేదు. కానీ, "మాకు రుణమాఫీ చేయడం కోసం చందాలు తీసుకుంటారా, ఆ చందాలు తీసుకుని మాకు ఇస్తారా, చివరకు చందాల సొమ్మును మేము తీసుకోవలసిన పరిస్థితి వచ్చిందా" అనే ఆవేదనతో కూడా కొంతమంది రైతులున్నారు.

శ్రీ సిద్ధా రాఘవరావు: అధ్యక్షా, రుణమాఫీ కోసం చందాలు అనేది ఇంతవరకూ ఎక్కడా వినలేదు, ఏ వార్తాపత్రికలో వచ్చిందో మాకు తెలియదు, మేము చూడలేదు. రుణమాఫీ కోసం చందాలు తీసుకోవడమనేది నూటికి నూరుశాతం లేదు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, తేది. 18.09.2014 న ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలో ఈ వార్త వచ్చినట్లుగా తమరిద్వారా గౌరవ మంత్రిగారికి నేను తెలియజేస్తున్నాను. "రుణ విముక్తికి సాధికారిక కార్పోరేషన్ ఏర్పాటు" అని మరొక వార్త వచ్చింది. ఆ వార్తలో "ఇరవై శాతం రుణ విముక్తి చేస్తాం, తొలి విడతగా కార్పోరేషన్‌కి రూ. 6 వేల కోట్లు ఇస్తాం, మిగిలిన 80 శాతానికి రైతులకి బాండ్లు ఇస్తాం, పది శాతం వడ్డీ ఇస్తాం" అని అప్పుడు పార్లమెంటు సభ్యులుగా ఉన్న శ్రీ సుజనాచౌదరిగారు చెప్పినట్లుగా తేది. 29.09.2014 న ప్రకటన వచ్చింది. "ఏడాదికి ఇరవై శాతం చొప్పున ఐదేళ్లలో రుణవిముక్తి" గౌరవ ముఖ్యమంత్రిగారు తేది.3.10.2014 నాటి ప్రకటన కూడా వార్తాపత్రికలో వచ్చింది. "దీపావళి పండగకు ముందే, అంటే తేది. 22.10.2014 కంటే ముందుగానే "ఇరవై శాతం రుణం చెల్లిస్తాం" అంటూ గౌరవ ముఖ్యమంత్రిగారు తేది. 08.10.2014 న ప్రకటన ఇవ్వడం జరిగింది. "ఇరవై శాతం చొప్పున ఐదు విడతల్లో రుణవిముక్తి" తేది. 10.10.2014 న ఒక ప్రకటన వచ్చింది. "నవంబరు పది కల్లా రైతుల ఖాతాల్లో మాఫీ సొమ్ము" తేది. 22.10.2014 న ఒక ప్రకటన వచ్చింది. వ్యవసాయ, డ్వాక్రా రుణమాఫీకి సంబంధించి అసలుగానీ, వడ్డీగానీ ఏమీ చెల్లించొద్దని చెప్పడం జరిగింది. డ్వా క్రా సంఘాల విషయానికి వచ్చినట్లయితే, ఒక్కొక్కరికి రూ. 10 వేల రుణమాఫీ చేస్తామని" విజయవాడలో జరిగిన టి.డి.పి. విస్తృత స్థాయి సమావేశంలో గౌరవముఖ్యమంత్రిగారు తేది. 20.11.2014న చెప్పడం జరిగింది. "రుణమాఫీకి సంబంధించి అన్ని పత్రాలు ఇచ్చిన రైతుల ఖాతాలు నలభై మూడు లక్షలే, ముఖ్యమంత్రిగారు నాలుగవ తేదీన విధాన ప్రకటన చేస్తారు, పది నుంచి జరిగే శాసనసభ సమావేశాల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బు జమచేస్తాం" తేది. 03.12.2014 న ఈనాడు వార్తాపత్రికలో మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుగారు

చెప్పినట్లు మరో స్టేట్‌మెంటు వచ్చింది. "రుణాలు చెల్లించవద్దని చంద్రబాబునాయుడు గారు చెప్పలేదు" గౌరవ మంత్రి శ్రీమతి పరిటాల సునీతగారి స్టేట్‌మెంటు ఈనాడు వార్తాపత్రికలో తేది. 09.12.2014 నాడు వచ్చింది. ఈ విధంగా, ఒకదాని తరువాత ఒకటి మంత్రులు వేరేగా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకలాగా, రకరకాల స్టేట్‌మెంట్లు రావడంతో, ఈ స్టేట్‌మెంట్లన్నింటినీ చూసి రైతులందరూ చాలా బాధపడి, ఆవేదన చెంది, చివరికి మా రుణాలు ఏమవుతాయి, మేము ఏమైపోతామోననే పరిస్థితిలో ఉన్నారు. మొట్టమొదట వ్యవసాయ రుణాలు అని చెప్పారు, తరువాత పంట రుణాలని అంటున్నారు, స్పష్టత లేదని అంటే, పెద్దలు శ్రీ పరకాల ప్రభాకర్‌గారు ఒక స్టేట్‌మెంటు ఇవ్వడం జరిగింది. "అసలు జగన్మోహన్ రెడ్డిగారికి వ్యవసాయ రుణాలు అంటే ఏమిటో తెలియదు, వ్యవసాయ రుణాలు, పంట రుణాలు రెండూ ఒక్కటే, ఆయనకు తెలియక మాట్లాడుతున్నాడు. అలాగే బ్యాంకులు అడ్డగోలుగా రైతులతో కలిసిపోయి రుణాలు ఇచ్చేస్తే, ప్రభుత్వానికి ఈ అప్పులు తీర్చవలసిన బాధ్యత ఉందా? అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు" అని పరకాల ప్రభాకర్‌గారు చెప్పడంలో ఏమి అర్థం ఉంది. రైతులు బ్యాంకులతో కలిసిపోయి, దొంగ పనులు చేసారా? ఈ విషయం వార్తాపత్రికలో వచ్చింది, దీనిని మేము వేరేగా చెప్పడంలేదు. రైతుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. "మేము పరకాల ప్రభాకర్‌గారి దృష్టిలో దొంగలగా అయ్యామా" అని రైతులు ఎంతో ఆవేదన చెందుతున్నారు.

రుణాల మాఫీ విషయంలో రైతులు నేడు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారంటే, ఒక పక్క వారికి కొత్త రుణాలు రాలేదు. మరొకపక్క పావలా వడ్డీ సౌకర్యం లేదు. గతంలో ఉన్న జీరో శాతం వడ్డీ ద్వారా వచ్చే లబ్ది కూడా లేని పరిస్థితి వచ్చింది. దీనివల్ల ఎక్కువ వడ్డీకి ప్రయివేటు రుణాలు తెచ్చుకొని, పంటలు పండించుకునే పరిస్థితి ఏర్పడి రైతులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. పంటల బీమా పథకం పోయింది. గతంలో ఉన్న రైతులు, బ్యాంకులకు మధ్యన ఉండే సత్సంబంధాలు దెబ్బతిన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఖచ్చితంగా రుణమాఫి చేసి వుంటే, ఖచ్చితంగా వారికి కొత్త రుణాలు వచ్చివుంటే, కొత్త రుణాల మీద వారికి వెంటనే బీమా పథకం కూడా వర్తించి వుండేది. మొన్న సంభవించిన హుద్‌హుద్ తుఫాను వల్ల రైతులందరికీ బీమా పథకం అమలయ్యేది. కానీ, ఎప్పుడైతే రైతులకు రుణాలు ఇవ్వలేదో, రీషెడ్యూలు కూడా జరగలేదో, వారికి కొత్త రుణాలు రాక, బీమా సౌకర్యం లేక రైతులు చాలా ఇబ్బంది పడ్డారు. అలాగే, అన్నీ పోయి, బ్యాంకులు రుణాలు ఇవ్వకపోయినా, ప్రయివేటు వ్యక్తుల వద్ద రూ. 5 లకు లేదా రూ. 10 ల వడ్డీకి అప్పులు తెచ్చుకొని, రైతులు పంటలు పండిస్తే, పండిన పంటలకు సరైనటువంటి మద్దతు ధర లేనటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం నిర్ణయించిన సెంటర్ల దగ్గరకు వెళ్లి ఈ ధాన్యాన్ని రైతులు అమ్మితే, ఆ ధాన్యం డబ్బును ప్రభుత్వం బ్యాంకుల్లో జమచేస్తుంటే, రైతులు అప్పులే తీర్చాలా లేక బతకాలా అనే అయోమయ స్థితిలో ఉన్నారు.

మహిళా సంఘాల విషయంలో, కుటుంబానికి రూ. 10 వేలు మాఫీ చేస్తామని చెప్పి చెయ్యకుండా, మహిళలు పొదుపు చేసుకున్న సొమ్మునుండి వారికి చెప్పకుండా బ్యాంకులు లోన్ మొత్తాన్ని తిరిగి జమచేసుకోవడం జరుగుతోంది. బ్యాంకు కార్యాకలాపాలను కూడా తగ్గించి నేడు మహిళా సంఘాలు నిర్వీర్యమయ్యాయి. కాబట్టి, మా ఆవేదన ఏమిటంటే కరక్టుగా వారికి సకాలంలో రుణాలు ఇచ్చిఉంటే, వారికి బీమా సౌకర్యం వచ్చివుంటే, ఈ రకమైన ఇబ్బందులు ఉండేవి కావు. అలాగే, ఈ మహిళల విషయంలో కూడా స్పష్టత ఉంటే, వారికి కూడా ఇబ్బంది లేకుండా ఉండేది. మహిళలు కూడా చాలా చక్కగా బ్యాంకులతో వ్యాపారం చేసుకుని ఉండేవారు.

బ్యాంకులు నుంచి అప్పులు తెచ్చుకొని ఆ మొత్తాన్ని చాలా చక్కగా ఉపయోగించుకుని ఉండేవారు. ఆ మొత్తాన్ని తిరిగి బ్యాంకులకు కట్టేవారు. నేడు ఆ పరిస్థితి లేదు. ఈనాడు బ్యాంకులతో ఈ విధంగా కార్యకలాపాలు జరిపే మహిళల్లో కేవలం 40 శాతం మాత్రమే మిగిలారు. ఇక రైతుల విషయానికి వస్తే, వారు అప్పులపాలై ఉన్నారు.

కాబట్టి, మేము కోరేదేమంటే రైతుల విషయంలోగానీ, మహిళల విషయంలోగానీ, ఏదైతే మీరు మాటిచ్చారో, వ్యవసాయ రుణాలు, పంట రుణాలు అని కాక, అటు రైతులకు ఇటు మహిళలకు సహాయసహకారాలు అందించి వారిని ఆదుకోవాలని మా వై.ఎస్.ఆర్. పార్టీ తరపున నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.50

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, ఋణమాఫీపై లఘు చర్చకు అనుమతించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఆరుకాలం కష్టించి పనిచేసే రైతులకు కాస్త ఊరట కలిగించాలి, వారిని ఋణ విముక్తులను చేయాలనే ఉద్దేశంతో చేసినటువంటి ప్రక్రియలో భాగమే ఈ ఋణ మాఫీ కార్యక్రమం అని అందరికీ తెలిసిన విషయమే. రైతు ఎప్పుడూ ప్రకృతి వైపరీత్యాలతోను, మరొక ప్రక్క కరువు, వరదలతో ఎప్పుడూ సతమతమవుతున్నాడు. ఈ రాష్ట్రంలోని రైతులు సుమారు 123 సంవత్సరాల కాలంలో సుమారు 77 తుఫానులను చూశారు. అటువంటి రైతులకు ఖచ్చితంగా ఊరట కల్పించాలనే ఈ ఉద్దేశ్యం ఎంతైనా అభినందనీయమే. ఈ ప్రభుత్వం ఎన్నికల సమయంలో, అధికారంలోకి రాకముందే కనీసం రెండు సంవత్సరముల నుంచి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో పబ్లిక్ మీటింగుల్లో ఆయన అభిప్రాయాలను చెప్పడం జరిగింది. రైతు పడుతున్న బాధలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని, వారు పడుతున్న ఈతి బాధలను చూసి నాకు నిద్రపట్టలేని పరిస్థితి ఉంటోందని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇంత దయనీయ స్థితిలో ఉన్న రైతాంగానికి నా వంతు కృషిగా నేను ఏదో ఒకటి చేయాలనే తపనతో, ఎంతో ప్రేమతో, అభిమానంతో ఆయన అనంతపురంలో రైతాంగం దుస్థితిని చూసి, ఆరోజునే చెప్పడం జరిగిందని అనేక సార్లు ఆయన వక్కాణించారని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కానీ, దీనికి ఎంత ఖర్చవుతుందనేది ఒకసారి ఆలోచించినప్పుడు సుమారుగా ఒక లక్ష, రెండు వేల కోట్ల రూపాయలు అవుతుందని ఆ రోజు స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ చెప్పింది. రైతు ఋణాలకే సుమారుగా రూ.87,500కోట్లు, మిగిలిన వాటికి ఎంత అవుతుందని ఆ రోజు వచ్చిన వార్తలను మేము చూశాము. అంటే, ఇంత మొత్తాన్ని ఏ విధంగా ఇస్తామనే అనుమానం కూడా ఉంది. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారికి ఉన్న అపారమైన అనుభవం, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న అనుభవాన్ని చూసి ప్రజలు ఆయనను నమ్మి ఈ రాష్ట్ర పగ్గాలు కట్టబెట్టిన తరువాత, ఆ ఆశలు నీరుగారిపోయాయేమోనన్న అనుమానం ఈ రోజున కనిపిస్తోంది. కానీ, ఇప్పటికీ కూడా మేము నమ్ముతున్నాం, శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు ఆయన చేసిన వాగ్దానం, ప్రమాణాలని నిలబెట్టుకుంటారనే నమ్మకం, ప్రగాఢ విశ్వాసం మాకు ఖచ్చితంగా ఉంది. కానీ దాన్ని నిభాయించుకోవలసిన అవసరాన్ని ఆయన చూపించుకోవాలి. ఆ రోజు ఆయన ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే 22-05-2014న నేను మా ప్రతిపక్షనాయకుడైన శ్రీ సి. రామచంద్రయ్యగారు, మా పిసిసి అధ్యక్షులు శ్రీ ఎన్. రఘువీరారెడ్డిగారితో కలిసి గవర్నరుగారిని కూడా కలవడం జరిగింది. ఇదివరలో 2004వ సంవత్సరంలో ఆ రోజుల్లో విద్యుత్తు మాఫీలను ఏ విధంగా చేశారు?

ఉచిత విద్యుత్తును ఎలా ఇచ్చామనే అంశాలు గురించి కూడా మాట్లాడడం జరిగింది. ఎందుకంటే, రాబోయే రోజుల్లో ఖరీఫ్ సీజన్ వచ్చేస్తోంది. రైతులకు లోన్లు ఇవ్వవలసిన ఆవశ్యకత ఉంది. ఆలశ్యం అయినట్లయితే వారందరూ ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో ఈ విషయాన్ని గవర్నరుగారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఈ అంశాలను నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువెడతామని గవర్నరుగారు మాకు చెప్పడం జరిగింది. కానీ, తదుపరి ముఖ్యమంత్రిగారు చేసిన వాగ్దానం, ప్రమాణ స్వీకారం చేసిన సమయంలోనే తొలి సంతకం పెడతా మని చెప్పారు, అలాగే పెట్టారు, అందులో ఎటువంటి సందేహం, అనుమానం లేదు. వాటితోపాటు మరో నాలుగు అంశాలకు సంబంధించి కూడా సంతకాలు పెట్టారు. అవి ఎన్‌టిఆర్ సుజల స్రవంతి, లేక ఉద్యోగుల వయస్సు పెంపకం మొదలైన వాటికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి గారు సంతకాలు పెట్టారు. కానీ, అవి ఇస్తున్నప్పుడు వాటి రూప ప్రక్రియ the metamorphosis occurred from June 8th onwards, if you see the statement..... అక్కడే ప్రతిపక్షంలో ఉన్న వారికి, విపక్షాలలో ఉన్న వారికి లేకపోతే రైతాంగంలోనే ఒకవిధమైన అనుమానం, అలజడి వచ్చింది. ఎందుచేతంటే, ఆరోజు మీరు మార్చి 31వ తారీఖున మీ వాగ్దాన పత్రంలో పెట్టిన దానికి తదుపరి అధికారంలోకి వచ్చినపుడు ఉన్న మాటకు కొంత తేడా కనిపిస్తోంది. మొదట ఋణాలు, తరువాత పంట ఋణాలు, ఆ తరువాత సుమారు రూ. 1,50,000లకే కుదించామని అన్నారు. ఆ తరు వాత కుటుంబంలో ఒక్కరికే అన్నారు. ఈ విధంగా రూప ప్రక్రియ జరిగిన తరువాత జనంలో ఒక విధమైన భయం, అలజడి కలుగుతోంది. ఇది సహజంగానే కలుగుతుంది. 2012లో వచ్చిన పైలిన్, హెలెన్, నీలం వంటి తుఫానుల మూలంగా ఇప్పటికే దెబ్బమీద దెబ్బ తగిలి వెన్నువిరిగిపోయిన రైతాంగానికి హుద్ హుద్ తుఫాను అనేది "మూలిగేనక్కపై తాడిపండు పడిన చందంగా తయారైంది". చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వస్తే మనకు కాస్త ఊరటకలుగుతుందని అందరు నమ్మిన తరుణంలో ఏమిటి ఈ విధమైన మెటమార్ఫిసిస్, అని కొంత అలజడిగికి గురైన మాట వాస్తవం. తరువాత మీరే ఋణం కట్టేసుకునేట్లయితే వడ్డీతో సహా మేము చెల్లిస్తామన్నారు. బ్యాంకుల నుంచి మరలా లోను రాని తరుణంలో ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీతో అప్పులు తెచ్చుకొని నారుమళ్లు వేసుకొని పంట చేతికి వచ్చే తరుణంలో, ఒకవైపు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి, మరొక వైపు కొన్ని ప్రాంతాల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ విధమైన పరిస్థితుల్లో రాష్ట్ర విభజన దృష్ట్యా నూతంగా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు గారికి ఒకవైపు రాజధాని నిర్మాణంలో ఉండే ఇబ్బందులు, మరొకవైపు రెవెన్యూ కొరత, మరొక వైపు లోన్ వైవర్ వంటి అనేక సమస్యలతో సతమతమవుతూ ఏమి చేయాలో పాలుపోని తరుణంలో కొంత వరకు ఆ భారాన్ని తగ్గించుకోడానికి ప్రయత్నం చేసిన మాట వాస్తవమే. ఊపిరి సలుపనటువంటి స్థితిలో ముఖ్యమంత్రిగారు ఉన్నారని మాకూ తెలుసు. ఆయన చేసిన ఎఫర్ట్సును మేము శంకించలేదు. ఏదోవిధంగా ఏదైనా చేయాలనే తాపత్రయం ఉంది, కానీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకూ, చేపడుతున్న పనులకు పొంతన లేనటువంటి పరిస్థితి. లోన్ కట్టడానికి బ్యాంకుల నుంచి ఒత్తిడి రావడంతో రైతాంగమంతా గగ్గోలు పెడుతున్నారు. మరి చేసిన వాగ్దానాలను నిభాయించుకోలేని దయనీయమైన పరిస్థితిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి చేయాలనే తపన ఉన్నా, చేయటానికి చేతిలో డబ్బులు లేవు. బడ్జెట్‌లో రుణమాఫీకై కేవలం రూ.5000 కోట్లనే కేటాయించారు. రుణ మాఫీకై రూ.1.02 లక్ష కోట్ల రూపాయలు అవసరమవుతుండగా కేవలం రూ.5000 కోట్లు కేటాయించడం పట్ల ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటని మేము ప్రతిపక్షనాయకులుగా వారిని అడిగాం. కానీ ఏదోఒకటి చేస్తారనే ఆశ. ఆ ఆశలన్నీ అడియాశలైపోతున్నాయా, లేకపోతే చేసినటువంటి

వాగ్దానాలన్నీ పాక్షికంగా నెరవేరుతున్నాయా అని ఆలోచించనట్లయితే, చేసిన వాగ్దానాలు పాక్షికంగానే నెరవేతున్నట్లు కనిపిస్తున్నది.

మ 1.00

ఈ రాష్ట్రంలోని మొత్తం 82.66 లక్షల మంది రైతాంగంలో రు.50,000కు లోపు రుణాలున్న రైతులకు ఈ విధమైన అవకాశం కల్పిస్తే సుమారు 40.77 లక్షల మంది రైతులకు ఇది వర్తిస్తుంది. దీనివల్ల సుమారుగా 46, 47 శాతంమందికి ఊరట కలుగుతుందని మేము కూడా సంతోషించాము. కానీ ఈమధ్య కాలంలో చూసినట్లయితే అది కూడా వారికి చేతికందినట్లుగా ఎక్కడా అగుపించడంలేదు. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నింటినీ ఎంత చిత్తశుద్ధితో చేసిందనే అంశాలకు సంబంధించి లబ్ధిదారులందరితో ప్రముఖ పాత్రికేయులముందు చెప్పమన్నప్పుడు, వారు చెప్పిన ఒకటి, రెండు దృష్టాంతాలను మీ దృష్టికి తీసుకురావాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

అనంతపురం జిల్లాలో పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించిన సుబ్బయ్యచౌదరి అనే వ్యక్తికి 43 సెంట్లు భూమి ఉంటే అతనికి వచ్చింది రు.112.35 మాత్రమే. ఆయనకూడా రు.50,000లోపు రుణం ఉన్న వ్యక్తి. వారికివ్వలేదని నేను అనడంలేదు. దానిలో కూడా 1/5 శాతం అంటే 23 పైసలు వచ్చినట్లుగా పత్రాన్ని పంపితే దానిని తీసుకొచ్చి మా అందరికీ చూపించారు. అది కంప్యూటర్ తప్పిదమా, అధికారుల తప్పిదమా అనేది నేను చెప్పడంలేదు. ఇటువంటివి కూడా ఉన్నాయి. అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గానికి సంబంధించిన ఒక గ్రామంలో రు.1,40,000 రావలసిన వ్యక్తికి రు.4,000 వచ్చింది. అదే విధంగా రు.20,000 రావలసిన వ్యక్తికి రు.1.40,000 బ్యాంకులో వేసినట్లుగా వారికి సమాచారం వచ్చింది. ఈ విధమైన అవకతవకలు కూడా జరిగాయి. కానీ అది కావాలని చేశారని నేననడంలేదు. వాటిని సరిచేయాల్సిన ఆవశ్యకత ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టాలని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ ఆరునెలల కాలంలో రైతులందరూ కూడా ఈ విధమైన ఇబ్బందులతో, అప్పులబాధతో, ఈతిబాధతో ఉన్న వారందరికీ కూడా రక్షణ కల్పించాల్సిన బాధ్యత, మీరు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీమీద ఉంది. అది వీలైనంత త్వరలో వారిచేతికి అందేవిధంగా ఉండాలి.

చివరిగా ఒకే ఒక్కమాట చెప్పి ముగిస్తాను. ఉత్తర కోస్తాలో హుద్‌హుద్ తుఫాను వచ్చి ఏ విధంగా బీభత్సం సృష్టించిందీ, ఏ విధమైన నష్టం వాటిల్లిందీ, ఎంత భయానకమైన పరిస్థితి అక్కడుందో మనందరమూ కూడా చూశాము. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే ఆశతో ఈ రైతాంగం ఎదురుచూశారు. ఇన్స్యూరెన్స్ కట్టలేని పరిస్థితిలో, ఈ తుఫాను తాకిడివల్ల వాళ్ళకొచ్చిన నష్టానికి, ఆ ప్రాంతంలో ఉన్న రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ కానీ, ఇన్స్యూరెన్స్ విషయంలో వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందా అని అడుగుతున్నాను.

అదే విధంగా మిగిలిన పది జిల్లాల్లో కూడా చూసినట్లయితే అదృష్టవశాత్తూ కోస్తాలో 974 కిలోమీటర్ల సుదీర్ఘమైన తీరప్రాంతమున్న ఈ రాష్ట్రంలో సంవత్సరం విడిచి సంవత్సరం ఖచ్చితంగా తుఫాను, వరదలు రావడం ఆనవాయితీగా వస్తుంది. అదృష్టవశాత్తూ తుఫానురాలేదు కాబట్టి ఆ పది జిల్లాల్లో ఈ ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్స్యూరెన్స్‌మీద ప్రభుత్వానికి పెద్ద భారంలేదని

తెలియజేస్తున్నాను. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని రైతు శ్రేయస్సు దృష్ట్యా మీరు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవలసిన బాధ్యత మీ భుజస్కంధాలమీద ఉందని తెలియజేస్తూ దీనిని ఖచ్చితంగా, వీలైనంత త్వరలో చేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులు, విపత్తులు, పరిణామాలు వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకున్నప్పటికీ కూడా ప్రతిపక్షాలు మాట్లాడుకునే తీరు విమర్శ చేయడమే ధ్యేయంగా కాకుండా ఒక సూచనగా ప్రభుత్వానికి చేసుంటే చాలా బాగుండేది. ఎందుకు చెప్తున్నానంటే ఈనాడు మనము ఎట్లా విడగొట్టబడ్డాము? ఎట్లా దెబ్బతిన్నాము? మనకున్న ఆర్థిక వనరులేమిటి? ఏ బడ్జెట్‌తో మనం వచ్చాము? కేంద్రంతోటి సఖ్యతగా ఉంటూ, సామరస్యంతో మెలుగుతూ, అక్కడ, ఇక్కడ భాగస్వామ్యంగా ఉండి ఈరోజు మనం నడుస్తున్నామనేది అందరికీ తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారిని ఎన్నుకున్నప్పుడు ఒక ఆశాజ్యోతగా, దెబ్బతిన్న, విడగొట్టబడిన ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాష్ట్రం, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణ రథసారధిగా ఆయనే ఉంటారనీ, తద్వారా రాష్ట్రానికి మేలు జరుగుతుందనే నమ్మకంతో, ప్రగాఢ విశ్వాసంతో, ఏదైతే హామీలిచ్చారో ఆ హామీలన్నీ నెరవేర్చే విధంగా అయిదు సంవత్సరాలు అధికారాన్నివ్వడం జరిగింది. అయితే ఎప్పుడిస్తారు? ప్రమాణ స్వీకారం రోజు చెప్పారు కదా? మొదటి సంతకం అన్నారు కదా ఇంకా ఇవ్వడంలేదేమిటి? ఇంకా ఇవ్వడంలేదేమిటి? అని తొందరపడి ఒక కోయిల ముందే కూసిందన్నట్లు కొంతమంది ఒక నెల నుంచే మొదలుపెట్టారు. ఒకపక్క నవనిర్మాణం, మరోపక్క పునర్నిర్మాణం చేయాల్సి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం నవనిర్మాణమైతే, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలో పునర్నిర్మాణం చేయాల్సి వచ్చింది. ఇవికాక కొన్ని జిల్లాల్లో కాలువల్లో నీళ్ళురాక, కరెంటు లేనటువంటి పరిస్థితుల్లో ఏంచేయాలని ఆలోచిస్తున్నప్పుడు అదృష్టవశాత్తు ఆ కరెంటు లోటు లేకుండా ఇచ్చే పరిస్థితి వచ్చినప్పటికీ కూడా అతివృష్టి, అనావృష్టి వల్ల కొన్ని జిల్లాల్లో మనం దెబ్బతిన్నాం. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్షాలు సహకరించి నిన్నగాక మొన్న వచ్చారే, ఉన్నటువంటి బడ్జెట్ ఏమిటి? మరి కేంద్రం ఏ విధంగా సహాయం చేస్తుంది? ఈ రాష్ట్ర బడ్జెట్‌లో ఇవన్నీ ఏ విధంగా అనుసరిస్తారు? మరి ఒకపక్కన అక్కడ నష్టమొస్తే దానినెట్లా భర్తీచేస్తారనే ఆలోచనతోటి సూచనలు చేసినట్లయితే చాలా బాగుండేది.

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం తుఫానువల్ల రెండు నెలలు సరిపోయింది. ఒక నెలంతా మంత్రులు, అధికారులు సమస్తం కూడా అక్కడ ఉండి ఆ మూడు జిల్లాల్లో కూడా పర్యవేక్షణే కాకుండా సహాయ సహకారాలు అందించాల్సిన పరిస్థితి వచ్చింది. ఎక్కడో ఒరిస్సాలో తుఫాను వస్తే ఆరోజు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మనం సహాయం చేశాం. ఈరోజు మనదగ్గర ఇంత పెద్ద తుఫాను వచ్చినప్పుడు చాలామంది బాధ వ్యక్తం చేశారు. స్వచ్ఛందసేవా సంస్థలు ముందుకొచ్చాయి. కొంతమంది ఆర్థికంగా కూడా సహాయం చేశారు. అయితే ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కూడా అక్కడ ఉన్న పరిస్థితిని మనం దృష్టిలో పెట్టుకోవాలి. వారు రంగంలో దిగిన తరువాత మొదటి విడతగా ఇంతిస్తున్నాం. రెండవ, మూడవ విడతగా ఇంతిస్తామని ప్రకటిస్తే కొంతమంది ఒకేసారి ఇవ్వమంటారు. అన్నీ ఒకేసారి ఇవ్వమంటే ఎట్లా అధ్యక్షా? పోనీ నీకు అన్నం పెడతామన్నామనుకోండి ఒక పది నిమిషాలలోనే పెట్టమని అడిగితే ఎవరూ అన్నంపెట్టలేరు. పొయ్యిలో పుల్లలున్నాయో లేవో చూసుకుని, బియ్యం ఉడకబెట్టి అది

ఆరేంతవరకూ ఉండాలి. దాంట్లోకి ఒక కూర తయారుచెయ్యాలి. అప్పుడు పూర్తవుతుంది. అలాగే ఒక ఇల్లు కట్టాలంటే కూడా వెంటనే తెల్లారేపాటికి ఇల్లురాదు. అప్పుడు కూడా ఆ ఇంటికోసం స్థలం ఎంపిక చేసుకుని చేయాలి. అదేవిధంగా ఒక ఫ్యాక్టరీ కట్టాలన్నా, ఒక ఇండస్ట్రీ పెట్టాలన్నా కూడా నువ్విక్కడ ఫ్యాక్టరీ కడతానన్నావు, ఇండస్ట్రీ పెడతానని వాగ్దానం చేశావుకదా? తెల్లారేపాటికి చెయ్యమంటే చెయ్యలేరు. లేదూ పదిరోజుల్లో చెయ్యమంటే చెయ్యలేరు. స్థలం ఎంపిక చేయాలి. ఆర్థికపరమైన సౌకర్యం, కాలుష్య నియంత్రణ మండలి అనుమతి, కేంద్ర ప్రభుత్వ సహకారముండాలి. అంతేగాక రాష్ట్రప్రభుత్వంలో బడ్జెట్ ఉండాలి. ఇవన్నీ కూడా చూసుకునే చేస్తాం. అటువంటిది ఒక రియల్ ఎస్టేట్ ఏదన్నా మనం చేసుకోవాలన్నా అక్కడ దానికి తగిన విధంగా మనమంతా ఏర్పాట్లు చేసుకోవాల్సిన అవసరముంది. అక్కడున్న వనరులన్నీ చూసుకోవాల్సిన అవసరముంటుంది. అటువంటి చిన్న చిన్న విషయాలకే మనం అంత ప్లానింగ్‌గా ఉండాల్సిన అవసరముంటే, ఈరోజున రైతు రుణాలిచ్చేదాంట్లో వ్యవసాయ రుణాలను మాఫీచేస్తామన్నారు. వ్యవసాయం చేసేవారు రుణాలు కట్టవద్దంటున్నారు. దానికి ఎలా ఉంటుందంటే మీ నాయన అనే దానికీ మీ అమ్మ మొగుడు అనేదానికి చాలా తేడా ఉంటుంది. పదం ఒక్కటే అయినా అర్థంలో చాలా తేడా ఉంటుంది. ఆరోజున చంద్రబాబునాయుడుగారు చెప్పిందేమిటి? మేము వ్యవసాయ రుణాలను మాఫీచేస్తాం. మీరు వ్యవసాయ రుణాలు ఎవరి దగ్గర తీసుకున్నారో వాటిని కట్టవద్దు అన్నాము. నిజమే మేము అబద్ధం చెప్పడంలేదే. కట్టద్దన్న మాట నిజమే. రుణాలు మాఫీ చేస్తామన్నమాట నిజమే. అంటే వ్యవసాయానికి కాకుండా వేరే విధంగా తీసుకున్న వాటికి మాఫీ చేయమంటే ఎలా? ఉదాహరణకు వినుకొండ ప్రాంతంలో ఎన్ని బోగస్‌లు బయటపడ్డాయో, ఎన్ని బయటపడుతున్నాయో మీరు చూస్తున్నారు.

మ. 1.10

ప్రతిఒక్కరూ కూడా వెళ్లి నేను రుణాలు తీసుకున్నాము మాఫీ చేయండి నేను దేనిని తీసుకుంటే మీకు ఎందుకు నేను అక్కడ తీసుకుంది వ్యవసాయ రుణమే అని చెప్పి అంటే అక్కడ బోగస్ పాస్ పుస్తకాలు కూడా చూపించి అక్కడంత కూడా బోగస్ కాదు అని చూపించి వాళ్లు తీసుకున్నప్పుడు ... కట్టాలంటే ఎట్లా దాని కోసం కొంత time తీసుకుని దానికి ఒక కమిటీ వేసి దాన్ని కాబినేట్ లో చర్చించి ఉన్నటువంటి బడ్జెటులో ఇంత ఇప్పుడు ఇస్తే తరువాత కొంత ఇద్దాము అనే ఉద్యేశంతోటి ఈ విధంగా ఒక ప్రభుత్వం మంచి ఆలోచన చేస్తున్నప్పుడు ఏం లేదు అసలు అవ్వలేదు గగ్గోలు పెడుతున్నారని పద్మరాజు గారు చెబుతున్నారు. పద్మరాజు గారు ఎక్కడ కూడా 13 జిల్లాలో గగ్గోలు పెట్టలేదు. అడుగుతారు, కొంత మంది బుణాలు మాఫీ చేయని వాళ్లు ఎందుకు తీసుకున్నారో వాళ్లకు తెలుసు అందుకోసమే తేలు కుట్టిన దొంగలాగ కొంత మంది ఉన్నారు. ఈ మాటంటే కొంత మంది రైతులను అవమానపరుస్తున్నారంటారు. రైతుల పేరుతోటి బోగస్ కార్డులు తీసుకుని నేను మాట్లాడుతున్నా నన్ను మాట్లాడనివ్వండి.

SRI R. PADMARAJU: Sir, you have mentioned my name, I have to answer.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అవ్వచ్చు మీరు అన్నారు కాబట్టి ...

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః ఏదో మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడేసి..

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః మీ ఇష్టం వచ్చినట్లు మీరు మాట్లాడారు గగ్గోలు పెడుతున్నారు గగ్గోలు ఎక్కడ ఉంది అని ...

శ్రీ రుద్రరాజు పద్మరాజుః గగ్గోలు పెట్టడం అంటే వాళ్లు బాధను వ్యక్తం చేస్తున్నారు. గగ్గోలు పెట్టడం అంటే మీ ఇంటి ముందుకు వచ్చి ధర్నాలు చేయడం కాదు.

శ్రీ సి.రామచంద్రయ్యః ఆయన ఇంతకుముందు చెప్పారు, మీరు విన్నారు ఆయన పేరు ఎందుకు mention చేయాలి. మీరు ప్రతి సారి controversy చేస్తున్నారు. అది మీకే damage అవుతుంది.

(అంతరాయం)

శ్రీ సి.రామచంద్రయ్యః ప్రజలు ఏ విధంగా feel అవుతున్నారనేది ఆయన వ్యక్తం చేసారు.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః నిజమైన వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వ్యవసాయానికి నిజంగా ఖర్చు పెట్టిన వారు ఉన్నారో వాళ్లు వేచి చూస్తున్నారు. ప్రభుత్వాన్ని అర్థం చేసుకుంటున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి గారినే కాదు ప్రభుత్వాన్నే కాదు యంత్రాంగాన్నే కాదు వాళ్లు ఆలోచన చేసి ఈ పరిస్థితిలో ఇస్తాను అన్నారు కాబట్టి ఇస్తారు అని వాళ్లు వచ్చి నాలుగు నెలలు కాలేదు ఈ విధంగా అక్కడ ఇబ్బందులు వచ్చాయి, విపత్తులు వచ్చాయి. విపత్తులు వచ్చినప్పుడు మనం సహాకరించాలని రైతులంతా కూడా ఆలోచన చేస్తున్నారు. అలాగే ఏదైతే బోగస్‌గా తీసుకున్నారో వాళ్ల అంతరాత్మకు కూడా తెలుసు ఆ అంతరాత్మకు తెలసినప్పుడు వాళ్లు కూడా మనం అడగడం న్యాయం కాదేమే అని చాలా మంది వెళ్లకుండా ఉరూకుంటున్నారు. కాకపోతే కొంతమంది వెళ్లి మా రుణాల పరిస్థితి ఎంటి అని అన్నప్పుడు బ్యాంకులు వాళ్లకున్నటువంటి పరిధిలో వాళ్లకున్నటువంటి ఆదేశాలనుసారం వాళ్లు బ్యాంకులు పై వాళ్లు చెప్పినట్లు దాని ప్రకారం నామ్స్ ప్రకారం అయితే మేము ఇస్తాము, లేదా కార్డు ఉండాలి, ఆధార్ కార్డు ఉండాలి లేకపోతే వ్యవసాయ భూమి ఎంత ఉంది ఎంత తీసుకున్నారు, ఇవన్ని అడిగి తీసుకుంటే తప్పేమి లేదు కదా రుణాలను మాఫీ చేసారు కదా దాంట్లో మిగిలిన దాని కోసం వేచి చుడాకుండా ఇంకా 4 సంవత్సరాలు మేము అధికారంలో ఉన్నాము, ఖచ్చితంగా ఆ తరువాత ఒక 5 సంవత్సరాలు ఉంటాము. 10, 15 సంవత్సరాలు ఉండే అవకాశం మాకు ఉంది ప్రజలు మమ్మల్ని నమ్ముతున్నారు, ఇటువంటి పరిస్థితుల్లో వాళ్లు గగ్గోలు పెడుతున్నారు వీళ్లు అది చేస్తున్నారంటే అది కాదు చెప్పండి ఇదిగో ఈ పద్ధతి ప్రకారం .....

MR. CHAIRMAN:Silence Please. No cross talking. Let her complete.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః ఈ రోజున జరుగుతున్నటువంటి పరిణామాల్లో ఏ జిల్లాను తీసుకున్నా, ఎక్కడైనా సరే ఇవాళ అన్ని విధాలా కుడా తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుంటుందనే భరోసా, నమ్మకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం కల్పించింది. ఆ భరోసా వారికి ఇచ్చింది. వారికి కుడా అదే విధంగా ఉంది. ఉన్నటువంటి పరిస్థితులు, వచ్చినటువంటి విపత్తులు మళ్లీ చెపుతున్నారు.

ఆ పరిస్థితిని అధిగమించి కూడా కొన్ని ఇబ్బందులు పడి నష్టమైన కష్టమైన ఇష్టంతో రైతుల కోసం ఏదైతే వాగ్దానం చేసామో ఆ వాగ్దానం నిలుపుకోవడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుంది. ఖచ్చితంగా భవిష్యత్తులోనే కాదు ఇప్పుడిప్పుడే కాదు తాత్కాలికమైనటువంటి ఉపశమనమే కాదు దీర్ఘకాలికమైనటువంటిది ఎదైతే ఉందో వారికి అవసరాలు కోసం ఖచ్చితంగా అన్ని సౌకర్యాలు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది, అన్ని వనరులను కల్పిస్తుంది. వాళ్లకు నీళ్లు ఇచ్చే దానిలో కానీ, విద్యుత్ ఇచ్చే దానిలోకాని, విత్తనాలు పంపిణీ చేసే దానిలో కానీ వాళ్లకు గిట్టుబాటు ధరను కల్పించే దానిలో కాని, అదే విధంగా రైతాంగానికి ఇచ్చినటువంటి భరోస ప్రకారం రుణాలు మాఫీ చేసే విషయంలో కుడా అచీతూచీ అడుగులు వేసి ఒక కమిటీ ద్వారా దానికి మాట రాకుండా ఉండాలని మరి ఎవరైతే అర్హులు కాని వాళ్లు ఉన్నారో వాళ్లను పక్కన పెడితే తప్పేముంది? అర్హులు ఎవరైతే ఉన్నారో వాళ్లను చూడటం మంచిదే కదా ఆ అర్హుల్లో కూడా కొంత అంటే ఒకేసారి కాకుండా ఉన్నటువంటి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని మొదటి విడతగా, రెండవ విడతగా ఖచ్చితంగా మేము అన్నమాట ప్రకారం వాళ్లను సంతృప్తిపరచగల శక్తి సామర్థ్యం తెలుగుదేశం ప్రభుత్వానికి ఉంది ఎవరూ కుడా భయపడవలసిన అవసరం లేదు అని మనవి చేస్తూ ఖచ్చితంగా తెలుగుదేశ ప్రభుత్వం మాట మీద నిలబడుతుందని, మంచి పేరు తెచ్చుకుంటుందని చెబుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఋణమాఫీ అనేటువంటి ఒక అంశము చాలా ప్రభావశీలమైనటువంటిది, సామాజికమైనటువంటి రాజకీయమైనటువంటి మూలాల్లోకి వెళ్లి పరిశీలన చేసి దీనిమీద ప్రభుత్వాన్ని కానీ, రాజకీయపార్టీ కానీ, ప్రజాసంఘాలు కానీ వ్యవహరిస్తున్నటువంటి సాంప్రదాయం మన రాష్ట్రంలో ఉన్నటువంటి విషయం మనకందరికి తెలుసు. దీన్ని రాజకీయాలకు అతీతంగాను, సామాజికంగాను ఆలోచన చేయవలసిన అంశమని నేను అభిప్రాయపడుతున్నాను. ఎన్నికల ప్రణాళికలో వారు వాడినటువంటి పదబంధం, ఆ పదబంధం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి కోటికి పైగా ఉన్నటువంటి కమతాలు చేస్తున్నటువంటి రైతులు వాళ్లు అర్థం చేసుకునేటువంటి విధానం, అర్థం చేసుకున్నటువంటి విధాన ఫలితంగా 2014 లో జరిగినటువంటి ఎన్నికల్లో వారి యొక్క ఓటును ప్రభావితం చేసినటువంటి విషయాన్ని మనము ఏదో రాజకీయమైనటువంటి ఉద్యేశంతో కాకుండా ప్రజల వైపునుంచి ముఖ్యంగా రైతులవైపు నుంచి ఆలోచించినప్పుడు ఈ రుణమాఫీ అనేటువంటి వాగ్దానం తెలుగుదేశం పార్టీ యొక్క ఎన్నికల ప్రణాళికల్లో లేకపోతే ఈ రోజున తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండటం సాధ్యం కాదు. అనేటువంటి విషయం తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఆమోదిస్తారని నేను అభిప్రాయపడుతున్నాను. ఇంత అత్యంత ప్రాధాన్యతగలిగినటువంటి ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలు గడిచాక ఆ రైతులకు ఈ వాగ్ధానం యెడల వచ్చినటువంటి ప్రతిఫలం ఏమిటి ? లాభం ఏమిటి ? ఆ హామీని ఏ మేరకు నెరవేర్చారు ఏ మేరకు అమర్చలేకపోయారు, ఎందుకు అమర్చలేకపోయారు, అనేటువంటివి ఈ రోజు మనము చర్చిస్తున్నందుకు మనమందరము కూడా ఏదో ఒకరిమీద ఒకరు scold చేసుకోవాలి అనేటువంటి ఒక అభిప్రాయంతోటికాకుండా దీని మీద సరైనటువంటి అవగాహన కల్పించుకొనేటువంటి రీతిలో మనము స్పందించవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. అధికారంలోకి రావటానికి ఆచరణ సాధ్యం కానటువంటి లేదా ఉన్నటువంటి సూత్రాలు, బ్యాంకు రూల్స్ కానీ, సామాజిక రూల్స్ కానీ Constitution కానీ వివిధ రూల్స్ కానీ మన ఆర్థిక పరిస్థితి కానీ అనుకూలత లేనటువంటి విషయం తెలిసినప్పటికి కూడా ప్రజలను

నమ్మించడానికి, ఓట్లు సంపాదించడానికి అధికారానికి వచ్చే దానికి హామీలు ఇచ్చి హామీలు ఇచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా పోవడం అనేటువంటిది ప్రజాస్వామ్యానికి ఒక తీరని మచ్చ అనేటువంటి విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవి చేసుకుంటున్నాను.

ఏదైతే ఒక హామీ ఇచ్చినప్పుడు గతంలో ఈ విషయము మీద చర్చ వచ్చినప్పుడు కూడా మేము మనవి చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు మేము ఈ ఋణమాఫీ ఎట్లా సాధ్యం కాదు అంటారు మీరు, మేధావుల తోటి ఆర్థికవేత్తలతోటి నాకున్న సుదీర్ఘమైనటువంటి అనుభవంతోటి నేను ఈ వాగ్దానాన్ని చేసాను, చేస్తున్నాను, దీన్ని అమలు చేసితీరతాను ఇటు సూర్యుడు అటు ఉదయించిన సరే ఈ రైతులకు సంబంధించిన ఋణమాఫీ మీద నా యొక్క నడక కార్యక్రమంలో  పాదయాత్ర కార్యక్రమంలో వారి యొక్క పరిస్థితి చూసి నా హృదయం ద్రవించిపోయింది. అప్పుడే నేను నిర్ణయం తీసుకున్నాను అని చెప్పి వారు చాలా ఉద్రేకంతోటి మాట్లాడటం జరిగింది. ఆ ఉద్రేకం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రుణమాఫీ చేసిన దానికి డబ్బులు pool చేసినటువంటి దానికి కానీ దాన్ని పరిష్కరించేటువంటి విషయంలో కానీ ఆ ఉద్రేకం లేకపోవడం అనేటువంటిది ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి  రైతుల దురదృష్టంగా నేను భావిస్తున్నాను. ముఖ్యంగా చెప్పాలంటే వ్యవసాయ ఋణాలు అంటే ఏమిటి, పంట ఋణాలు అంటే ఏమిటి, లోన్స్ అంటే ఏమిటి, బంగారు ఋణాలు అంటే ఏమిటి, అనేటువంటి ఇవన్నీ కూడా వ్యవసాయ ఋణాలలోకి వచ్చేటటువంటి వాటిని పంట ఋణాలు  ఒక్క మాటతోటి కుదించేసారు. ఇది మొట్టమెదట ఇచ్చినటువంటి హామీని తూట్లు పొడవటంలో ప్రభుత్వం జయప్రదమైంది. ఆ మేరకైన సరే పంట ఋణాలను మొత్తం రద్దు చేయడానిక ప్రభుత్వం సిద్ధపడిందా అంటే వారు వాగ్దానం చేసిన ప్రకారంగా ఆ మొత్తానికి కాకుండా 1,50,000కు దీన్ని పరిమితం చేస్తామని వాగ్దానం చేసారు. రెండవసారీ దాన్ని బలహీనపరచారు, ఈ బలహీనపరచిన తరువాత దీనికి సంబంధించినటు వంటి దానికి వారికి మేలు చేసే దానికి 1,50,000లు అయిన కానీ చిన్న, సన్న కారు రైతులందరికి ప్రయెజనం జరుగుతుంది కాబట్టి ఆచరణ సాధ్యమైనటువంటి విషయం కాదు కాబట్టి  రాష్ట్రం విడిపోయినటువంటి నేపథ్యంలో లోటు బడ్జెట్ ఉన్నటువంటి పరిస్థితిలో 1,50,000ల మంది రుణ మాఫీ కూడా ప్రజలకు ఊరట కలిగిస్తుంది అనేటు వంటి ఉద్దేశంతోటి మాపార్టీ తరపున మేము దాన్ని బలపరిచాము.

మ. 01.20

వారు చెప్పిన ప్రకారం పంటరుణాలు మొత్తం మాఫీ చేస్తారనుకుంటే దానిని రూ. 1,50,000 లకు మాత్రమే పరిమితం చేశారు. రెండవసారి దానిని బలహీనపర్చారు. ఇది బలహీన పర్చిన తరువాత వారికి మేలు చేయడానికి రూ. 1,50,000 లకు గాని, చిన్న సన్నకారు రైతులందరికీ ప్రయోజనం జరుగుతుంది కాబట్టి, ఆచరణ సాధ్యమైనది కాదు కాబట్టి, రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో, లోటుబడ్జెట్‌లో ఉన్న పరిస్థితులలో రూ. 1,50,000 కూడా రైతులకు ఉపశమనం కల్గిస్తుందని మేము మాపార్టీ దానిని బలపర్చాము. అయితే దీనిని అమలు పరచే క్రమంలో కింద, మీద పడి అబద్ధాలు ఆడుతూ ప్రజలకు ఒక సమాచారం లీక్ చేస్తూ, తర్వాత కాదని చెప్పి, పిదప పాక్షికంగా ఆమోదించి ప్రజలను పూర్తిగా తయారు చేసే ఒక ఇన్‌ఫర్‌మేషన్ మెకానిజం, పర్సుయేషన్ మెకానిజం, ప్రజలు ఏదో ఒకటి వచ్చిందిలే అని అనుకునే ఒక పరిస్థితికి ప్రజలను నెట్టివేసే ఒక తెలివైన విధానాన్ని ప్రభుత్వం అమలు పర్చడం సరైనవిధానం కాదని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్నీ ప్రక్కకు పెడితే నేను మనవి చేసేదేమంటే వ్యవసాయదారులు అనే దానిలో కౌలు

రైతుల సంఖ్య దాదాపు 60 నుండి 70 శాతం ఉన్నారు. ఈ కౌలు రైతులకు సంబంధించి ఎవరికి ఎంత భాగం అనేది స్పష్టీకరించలేదు. కౌలు రైతులకు లేదని గాని, అసలైన రైతులకు ఇస్తామని గాని చెప్పలేదు. ఎవరైతే వ్యవసాయం చేస్తున్నారో వాళ్లందరూ వ్యవసాయదారులే అవుతారు. వాళ్లు కౌలుదారులు కావచ్చు, అసైన్డ్ భూములు కావచ్చు, భూ యజమాలు కావచ్చు. అయితే ఈ కౌలు రైతులకు సంబంధించినటువంటి వాళ్లకు లైసెన్సులు, సర్టిఫికేట్స్ ఉన్నాయా అని అడుగుతున్నారు. మన రాష్ట్రంలో 13 జిల్లాలలో 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. మన వ్యవసాయ శాఖామంత్రి గారు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు ఇచ్చిన లెక్కల ప్రకారం 16 లక్షల మంది ఉన్నారు. అందులో 311 మంది రైతులకు ఇచ్చారు. వాటిని మాఫీ చేసే దానిలో కూడా ప్రభుత్వం పట్టించుకోక పోవడం అనేది సన్న, చిన్న కారు రైతులకు ఏ మాత్రం ప్రయోజనం లేని వ్యవహారంగా దీనిని తీసుకురావడం జరిగింది. మొత్తం మీద చూసినట్లయితే దీనిని అమలు చేస్తున్న క్రమంలో ఈ ఋణమాఫీని అమలు చేస్తున్న క్రమంలో ఓట్లు వేయడానికి ముందు ఊరురూ తిరిగి మీ దగ్గర డబ్బు ఉన్నా సరే మీరు డబ్బు బ్యాంకులకు చెల్లించవద్దు. నేను అధికారంలోకి వస్తాను, మొదటి సంతకం రుణమాఫీ మీదనే పెడతాను అని చెప్పిన ఫలితంగా అప్పులు కట్టడం మానేశారు. శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఇంటింటికీ తిరిగి చెప్పారు. ఆ మాట లేకుండా ఒక్క మీటింగు కూడా జరగలేదు. కాబట్టి డబ్బులు ఉన్న రైతులు కూడా డబ్బులు కట్టని పరిస్థితిలో కరువు మండలాలని, ఆ పేరుతోనో, ఈ పేరుతోనో రైతుల రుణాలు కూడా రీషెడ్యూల్ కూడా చేసే పరిస్థితి లేని సందర్భంలో రైతులు ఆశగా ఎదురు చూస్తున్న రుణమాఫీని ఒక్క సారిగా నీరు కార్చేశారు. తరువాత కోటయ్య కమిటీ అన్నారు, తరువాత కోటయ్య కమిటీ కూర్చున్నారు, చర్చించారు. వారు ఏదో సూచించారు. ఆ తరువాత దానిని తీసి ప్రక్కకు పడేశారు. తరువాత రిజర్వ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ అన్నారు. వాళ్లు సహకరించడం లేదన్నారు. అది కూడా ప్రక్కకు పడేశారు. రూ. 1,50,000 రుణమాఫీ అన్నారు. దానిని కూడా సరిగ్గా అమలు చేయలేదు. ప్రభుత్వం అవలంబించిన విధానం వలన ఏ రకంగా చూసినప్పటకీ కరీఫ్‌కు లోన్స్ వచ్చే అవకాశం కూడా రైతులు కోల్పోయారు. గతంలో కట్టాల్సిన వడ్డీని కూడా మేము కడతామని ప్రభుత్వం చెప్పింది. ఆ వడ్డీని కూడా కట్టలేదు. డీఫాల్ట్ అయిన పరిస్థితులలో రైతులకు మళ్లీ లోన్లు తీసుకోవడానికి అవకాశం ఏర్పడలేదు. నేను మరో విషయం కూడా మనవి చేయదలచుకున్నాను. రైతులకు సంబంధించిన కో ఆపరేటివ్ సొసైటీలు పనితీరు పూర్తిగా కుప్పకూలిపోయింది. లోన్లు ఇచ్చేవాళ్లు లేరు, తీసుకునేవాళ్లు లేరు. ఇచ్చిన డబ్బులు అడిగేవాళ్లు లేరు,తీసుకున్న డబ్బులు కట్టేవాళ్లు లేరు. వ్యవసాయంలో కో ఆపరేటివ్ సొసైటీ విధానం తీసుకువచ్చిన మూల ఉద్దేశ్యం, మౌలిక ఆశయాలుకు గాట్లు పెట్టారు. ఇక ఆ తరువాత డ్వాక్రా రుణాలు. డ్వాక్రా మహిళలకు రూ. 10,000 చొప్పున రుణమాఫీ చేస్తామని చెప్పారు. నేను ఈ విషయం ప్రస్తావించడం సమంజసమో కాదో నాకు తెలియదు గాని, మాకు బలంగా ఉన్న ప్రాంతాలలో కూడా ఎన్నికలలో చంద్రబాబునాయుడు గారు సంతకం పెడితే మాకు రూ. 10,000 రూపాయలు రుణమాఫీ చేస్తారు, మీరు మంచివాళ్లు, బాగానే చేస్తారు, మా వెంటే ఉంటారు కానీ రూ. 10,000 రూపాయలు ఇవ్వలేరు కదా అని మాకు సంబంధించిన, మేము నిర్మించిన, మేము లోన్లు ఇప్పించిన వాళ్లు కూడా గంపగుత్తగా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారు. కానీ వాళ్లకు ఇప్పటివరకూ రూ. 10,000 అందలేదు. డ్వాక్రా మహిళలను గురించి శ్రీ చంద్రబాబునాయుడు గారు చాలా గొప్పగా చెబుతున్నారు. నేనే డ్వాక్రా సంఘాలను నిర్మించాను, నాద్వారానే వీళ్లు ప్రపంచ మార్కెట్‌లోకి వెళుతున్నారని చెబుతున్న నేపథ్యంలో రూ. 10,000 మాఫీ చేయకపోవడం

అన్యాయం. రుణమాఫీ సరిగ్గా అమలు చేయనందున ఆత్మహత్యలు పెరిగాయి. ఒక్క అనంతపురం జిల్లా తీసుకుంటే 40 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః గౌరవ సభ్యులు చంద్రబాబు నాయుడు గారి పేరు చెప్పారు. ఒకటి చెప్పండి 9 సంవత్సరాలు శ్రీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డ్వాక్రా మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వ్యవస్థలో వారిని గౌరవంగా నిలబెట్టారా లేదా? డ్వాక్రా సంఘాలు అప్పట్లో పనిచేశాయా లేదా? తరువాత పది సంవత్సరాలు డ్వాక్రా సంఘాలు ఎక్కడయినా కనిపించాయా? డ్వాక్రా సంఘాలు రాకముందు బంగారం కొనుక్కునే పరిస్థితిలో లేరు. ఇంటికి కావాల్సిన సామాన్లే కాదు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ అమెరికా వైట్ హౌస్ నుండి సింగపూర్, మలేషియా దగ్గరి నుండి గుంటూరు బెజవాడే కాదు, రాయలసీమ తెలంగాణాలో ఎక్కడ పడితే డ్వాక్రా బజార్లు ఏర్పాటు చేసి ఎగ్జిబిషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉత్పత్తిని ఏర్పాటు చేసి ఎగుమతులు ఏర్పాటు చేసి ముడి సరుకుని ఇచ్చి పనితనం నేర్పి, శిక్షణ ఇచ్చి డ్వాక్రా మహిళలను తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబునాయుడు గారిది కాదు అని చంద్రశేఖరరావు గారు, మీరు కూడా ఆ విధంగా మాట్లాడితే ఎలా సార్? ఇంకెవరు మాట్లాడినా కూడా మేము ఊరుకుంటాము కాని, దయచేసి మీరు ఆ విధంగా మాట్లాడకూడదు.

MR. DEPUTY CHARIMAN: Rajakumari Garu, please sit down. I am not allowing you. Please, sit down.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః ఏంటి sit down Sir. అక్కడ కూర్చోమనండి. నన్ను కూర్చోమంటారేంటి? చంద్రబాబు నాయుడు గారు చేసిన మంచి పనుల గురించి చెబుతుంటే మీరు నన్ను కూర్చోమంటారేమిటి?

శ్రీ సి. రామచంద్రయ్యః మంత్రిగారు చాలా సీనియర్, చాలా నాలెడ్జ్ ఉంది. మంత్రిగారు ఏమీ అనలేదు.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ః దయచేసి కూర్చోండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః నన్ను కూర్చోమంటారేమిటి? అక్కడ వాళ్లని కూర్చోమని చెప్పారా?

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ః దయచేసి కూర్చోండి. It is not the way Rajakumari Garu.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః నన్ను కూర్చోమంటారేమిటి ? ఇందాక అక్కడ మాట్లాడడానికి అనుమతించారు కదా ? మాట్లాడడానికి ఒక పద్ధతి ఉండాలి.

శ్రీ పి. జె. చంద్రశేఖరరావుః అధ్యక్షా, రుణమాఫీ సరిగ్గా జరగనందున కొన్ని ఆత్మహత్యలు జరిగాయి. ఒక్క అనంతపురం జిల్లాలోనే 40 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లకు తెలుగుదేశం పార్టీవాళ్లు బస్సుయాత్ర చేసి, వాళ్ల ఇళ్లకు

వెళ్లి రూ. 50,000/- ఉదారంగా ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి, ఇక్కడున్న రుణమాఫీ అమలు జరగని నేపథ్యంలో, ఇతర వ్యవసాయ సంబంధ సమస్యలు పరిష్కారం కాని సందర్భంలో వాళ్లు ఆత్మహత్యలు చేసుకుంటే ఈ ప్రభుత్వం కనీసం అక్కడికి వెళ్లి పరామర్శించడం వారికి ఏదైనా కాంపన్‌సేషన్ ఇవ్వడం, ఆపదలో మేము ఉన్నామని హామీ ఇవ్వడం అనే కనీసమైన మానవ ధర్మాన్ని నిర్వహించలేదు. తెలంగాణాలో రూ. 5,00,000/- కాంపన్‌సేషన్ డిమాండ్ చేసిన తెలుగుదేశం పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు అదే రూ. 5,00,000/- చెల్లించాల్సిన నైతికమైన బాధ్యత వారికి ఉందని మనవి చేస్తున్నాను. అలాగే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అని పెట్టి దానికింద 30 టర్మ్స్ & కండీషన్లు పెట్టి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫ్యామిలీ కార్డు, మండల రెవెన్యూ ఆఫీసుది అని, వ్యవసాయ సంబంధిత కార్డు అని రకరకాల నిబంధనలు పెట్టి ఆ కండీషన్లలో ఏ ఒక్కటీ లేకపోయినా సరే వారికి రుణమాఫీ వర్తింప చేయలేదు. ప్రకటించిన లిస్ట్‌లో పేర్లు లేక పూర్తిగా అస్సహాయులైపోయిన రైతులకు సంబంధించి ఏ ఒక్క కార్డు ఉన్నా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫ్యామిలీ కార్డు, మండల రెవెన్యూ ఆఫీసుది అని, వ్యవసాయ సంబంధిత కార్డులలో ఏ ఒక్క కార్డు ఉన్నా సరే వారికి రుణమాఫీ వర్తింప చేస్తుందని ప్రభుత్వం చెబుతోంది కానీ ఆచరణలో అది సాధ్యం కావడం లేదు. కాబట్టి దానిని గ్రౌండ్ లెవల్‌లో తీసుకుపోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ.1.30

MR. DEPUTY CHAIRMAN: With your permission, ప్రభుత్వ బిల్లులు ఉన్నాయి. 1.30 p.m వరకు లోన్ వేవర్ మీద చర్చ కొనసాగించి, బిల్లులు కంప్లీట్ చేసిన తరువాత again we will take up this subject.

SRI M.V.S. SARMA: One suggestion Sir, మేము మాట్లాడిన తరువాత రిప్లై ఇవ్వమనండి. Our experience is that once the Government Business is over the discussion will be a formal. If they are serious about it, let them finish the Bills.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, మంత్రిగారు అసెంబ్లీలో సమాధానం చెబుతున్నారు. ఆయన రావాలి. దానికి సంబంధించిన మంత్రిగారే సమాధానం ఇస్తారు. అందువల్ల ఆయన వచ్చే వరకు బిల్లులు ప్రవేశ పెడితే మంచిదని నా ఉద్దేశం.

శ్రీ సి. రామచంద్రయ్యః సార్ బిల్లులు ఎలాగైనా ఆలస్యంగానైనా మేము పాస్ చేస్తాము. ఎందుకంటే ప్రభుత్వ పనులకు అవి చాలా అవసరం.

శ్రీ యనమల రామకృష్ణుడుః మాకు ఆలస్యమైతే కుదరదు. ఎందుచేతనంటే మాకు పార్టీ మీటింగు కూడా ఉంది. చాలా చిన్న చిన్న బిల్లులు మాత్రమే. ఇంతలో మంత్రిగారు కూడా వస్తారు. ఆయన వచ్చాక విస్తృత చర్చ జరిగిన తరువాత సమాధానమిస్తారు.

శ్రీ ఎం.వి.యస్.శర్మః అధ్యక్షా, నా apprehension ని వారే రుజువు చేశారు. They have a party meeting.

SRI YANAMALA RAMAKRISHNUDU: Yes, naturally.

SRI M.V.S. SARMA: They are planning their programme at the cost of the Council Sir.

SRI YANAMALA RAMAKRISHNUDU: But, not at the cost of the Council. 4 గంటల వరకు కొనసాగిస్తామన్నారు. అప్పటి వరకు అందురూ ఇక్కడ ఉంటారు. మంత్రిగారు సమాధాన మిస్తారు. ఇంక అభ్యంతరం ఏమిటో నాకు తెలియడం లేదు.

శ్రీ ఎం.వి.యస్.శర్మః చర్చ కొనసాగాలి సార్.

శ్రీ సి.రామచంద్రయ్యః నిన్న అసెంబ్లీలో CRDA బిల్లు లేట్ అవర్స్‌లో ప్రవేశ పెట్టారు. అది ఇక్కడ introduce చేస్తున్నారు, supplementary business వస్తుంది. నిన్నటి నుంచి carry forward business లు కొన్ని ఉన్నాయి. ప్రభుత్వ బిల్లులు ఉన్నాయి. దానికి మీరు ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యుల అభిప్రాయం. అంతేకాని మీ పార్టీ ప్రోగ్రామ్‌లు ప్లాన్ చేసుకోవద్దని మేము అనడం లేదు. దానికి మాకు ఎలాంటి అభిప్రాయం లేదు. కానీ not at the expense of the business of the Council. దాని ప్రకారం మీరు చేసి ఉంటే బాగుండేది.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ హౌస్‌లో ఉండే బిజినెస్ అంతా పూర్తి చేస్తాము. కొంచెం తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాము. This is our request. అంతకంటే మేము చెప్పేది ఏది లేదు. రామచంద్రయ్య గారికి అన్నీ తెలుసు. మొన్నటి వరకు ఆయన కూడా ప్రభుత్వంలో ఉన్నారు. బిల్లు పాస్ అయిన తరువాత మేము వెంటనే గవర్నరు గారి దగ్గరకు వెళ్లి, ఒక నోటిఫికేషన్ ఇవ్వాలి. There is an urgency for CRDA Bill. అందుచేత ఒక రెండు మూడు బిల్లులు ప్రవేశ పెట్టాక మంత్రిగారిని పిలిపిస్తాము. వ్యవసాయ శాఖా మంత్రిగారితో పాటు అందరు కూడా ఉంటారు. టేబుల్ మీద ఏ బిజినెస్ ఉందో అది పూర్తి అయిన తరువాత సభ ముగిస్తారు. కాకపోతే కొంచెం తొందరగా ముగించమని కోరుతున్నాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అధ్యక్షా, కొన్ని కేంద్ర బిల్లులు ముందు ఇక్కడ కూడా ప్రవేశపెట్టవచ్చని నా అభిప్రాయం. అలా చేస్తే సులభంగా అయిపోతుంది. రాజ్యసభలో ఉన్న సంప్రదాయం ప్రకారం కొన్ని జనరల్ బిల్లులు ఇక్కడ కూడా ప్రవేశ పెట్టవచ్చు.

శ్రీ యనమల రామకృష్ణుడుః గౌరవ సభ్యులు చెప్పింది కూడా పరిశీలిస్తాము. రాజ్యాంగం ప్రకారం ఎక్కడ ఏ బిల్లులు ప్రవేశ పెట్టాలో చూడాలి. దాని ప్రకారం అవసరమయితే ఇక్కడ కూడా కొన్ని బిల్లులు ప్రవేశ పెడతాము.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

# ప్రభుత్వ బిల్లులు

**(L.A. Bill No.9 of 2014)**
&
**(L.A. Bill No.10 of 2014)**

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, I beg to move;

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014." be taken into consideration.

AND

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014." be taken into consideration."

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014." be taken into consideration.

AND

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014." be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bills were considered.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా అసెంబ్లీలో కూడా రెండు బిల్లులు చిన్నవి కాబట్టి వాటిని కలిపి తీసేసుకున్నాము. రెండు బిల్లులలో కూడా ఒక బిల్లులో purchase, sale అయిన తరువాత invoice correct గా tracking జరగాలి. ఎందుకంటే ఇన్‌పుట్ టాక్స్‌లో కొన్ని రాంగ్ క్లెయిమ్స్ కూడా చేస్తున్నారు. దాని వల్ల రాష్ట్రప్రభుత్వానికి కొంత నష్టం కూడా జరుగుతుంది. అందుచేత ఇన్‌పుట్ టాక్స్ కరెక్ట్‌గా జరుగాలంటే, invoice కూడా చెక్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వానికి కొంత ఆదాయం వచ్చే విధంగా ఆ ట్రాకింగ్ ప్రోపర్ గా జరిగితే ఎక్కడైతే ఒరిజినల్‌గా invoice purchase చేశారో, ఆ invoice ని కూడా computerize చేయవలసి ఉంటుంది. అందువల్ల అధికారులు కూడా ఏ షాపుకి వెళ్లకుండా, ఏ harassment లేకుండా computer లో చూసుకుంటే categorical గా ఎక్కడ కొన్నారు, ఎక్కడ అమ్మారు, మధ్యలో ఎక్కడ ఉంది అనేది తెలుస్తుంది. దానికి సంబంధించినటువంటి బిల్లు నెం.9 దీనిని ప్రవేశ పెట్టవలసిందిగా కోరుతున్నాము.

రెండవది ATF Aviation Turbo Fuel. దీనికి 16 శాతము ఉంది, దీనిని 1 శాతము చేస్తున్నాము. దీనివల్ల Air traffic పెరగడం లేదు. దానివల్ల మనకు అదనంగా పరిశ్రమలు కూడా రావడానికి అవకాశం ఉంది. దానివల్ల లోకల్ ఎకానమీ కూడా పెరగడానికి అవకాశం ఉంది. అందుచేత మిగతా రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే 16 శాతం నుంచి 1 శాతానికి తగ్గించడం జరిగింది. దానికి సంబంధించిన బిల్లు కూడా ప్రవేశ పెట్టాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా,బిల్లు నెం.10 టాక్స్ తగ్గించే విషయానికి సంబంధించి PRTU front తరుపున మేము మనస్ఫూర్తిగా ఆమోదిస్తున్నాము. ఎందువల్లంటే రాష్ట్రం విడిపోకముందు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ట్రాఫిక్ ఎక్కువగా ఉండేది. అక్కడ ట్యాక్స్‌లు తగ్గించడం వలన ఆదాయం తగ్గే ఇబ్బందులు ఉండేవి. కానీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత విశాఖపట్నానికే పెద్ద ఎయిర్‌పోర్ట్ ఉంది. దానికే ట్రాఫిక్ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ట్యాక్స్ ఎక్కువగా ఉండడం వలన చాలా ఎయిర్‌క్రాఫ్ట్ యాజమాన్యాలు హబ్‌గా ఏర్పాటు చేసుకోవడానికి వాళ్లు ముందుకు రాలేదు. ఈ ట్యాక్స్ ఐటి అభివృద్ధికి ఆటంకంగా ఉండేది. అయితే ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు, గంటా శ్రీనివాసరావు గారిని విశాఖను అభివృద్ధి చేయడానికి ట్యాక్స్ తగ్గించమని కోరినందుకు వారు ముందుకు వచ్చి ప్రాంతాల అభివృద్ధికి, ఎయిర్‌పోర్ట్‌ల అభివృద్ధికి వారిచ్చిన మాటకు కట్టుబడి ఉన్నందుకు ప్రభుత్వానికి, ఆ సంబంధిత మంత్రిగారికి హృదయ పూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ బిల్లుకు మద్దతు తెలుపుతూనే ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. విమానాలలో ప్రయాణించే వారికి సంబంధించి ఆ పెట్రోలు తీసుకోవడానికి 16 శాతం నుంచి ఒక్క సారిగా 1 శాతానికి తగ్గించడం వలన రాష్ట్రప్రభుత్వానికి ఇతరత్రా వచ్చే ఆదాయాలతో పోల్చుకున్నప్పుడు ఈ ట్యాక్స్ తక్కువ చేసినందువలన వచ్చేది తక్కువ అనే అభిప్రాయం వారికి ఉంది. ఆ statistical data నా దగ్గర ఏమి లేదు. కాబట్టి ప్రభుత్వం వారితో నేను ఏకీభవిస్తున్నాను. అయితే ఆంధ్రప్రదేశ్ ఆర్టీసి కి సంబంధించిన విషయం దీని కంటే ప్రధాన మైనది. ప్రతి సంవత్సరం 360 కోట్ల రూపాయలు ట్యాక్స్ కింద వసూలు చేస్తున్నారు. దీనిని కూడా పరిగణనలోనికి తీసుకుని fuel consumption కి ఉండే ట్యాక్స్‌ని తక్కువ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే అది కూడా ప్రభుత్వ సంస్థలలో ఒకటి. చాలా అప్పులలో ఉన్నటు వంటి సంస్థ కూడా. దీనికి సంబంధించినటువంటి దాని మీద ట్యాక్స్ తగ్గించడం కూడా న్యాయ సమ్మతంగా ఉంటుంది, అది కూడా ఈ బిల్లు లోనే ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. నేను సవరణ చేయమనడం లేదు కానీ, ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇక్కడ పర్సెంటేజ్ తగ్గించిందంటే ఎయిర్‌పోర్ట్ expansion కోసం. కానీ RTC already expand అయింది.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ప్రభుత్వము ట్యాక్స్‌ని 1 శాతానికి తగ్గిస్తే పరిశ్రమలు ఎక్కువ వస్తాయనుకుంటే నేను దానికి differ కాదలచుకోలేదు. పరిశ్రమలు ఇక్కడకు రావాలంటే, అందుకు తగిన వాతావరణం, infrastructure facilities, political stabilities ఉండాలి.

మ.01.40

పొలిటికల్ స్టెబిలిటీ ఉండాలి. అదిప్పుడు ఉంది. మరో నాలుగున్నరేళ్ల వరకు ఉంది. కాబట్టి, మిగతావి క్రియేట్ చేయండి. ఒక పర్సంటేజీ ఇచ్చిన దానివల్ల మేం ఒకటి చూస్తాము. ఢిల్లీలో పార్లమెంటు సెంట్రల్ హాలు ఒకటి ఉంది. అక్కడుండే వాళ్లంతా ఎంపీలు. సబ్సిడీ మీద అక్కడ కేవలం రెండు రూపాయలకే బిర్యానీ ఇచ్చేవాళ్లు. తరువాత, మేమంతా గొడవ చేస్తే, పది రూపాయలకు పెంచారు. అంటే సబ్సిడీకి చాలా డిజర్వుడు సెక్షన్ అది. 16 నుండి 1 శాతానికి

తగ్గించడానికి, ఆ విధంగా ఈ సెక్షను కూడా చాలా డిజర్వుడు సెక్షనుగా ప్రభుత్వం దృష్టిలో కనబడుతోంది. కామన్ మ్యాన్ గురించి కూడా కొంచెం ఆలోచించమని కోరుతున్నాను. మీకు ఒకవేళ నమ్మకముంటే, దీనివల్ల పరిశ్రమలు ఎక్కువగా రాష్ట్రానికి వస్తాయనుకుంటే మంచిదే. నేను దాని మీద ఎక్కువగా మాట్లాడదలుచుకోలేదు. ఎందుకంటే, Government has already taken a decision. అయితే, మీరు కామన్ మ్యాన్ గురించి కూడా కొంచెం ఆలోచించండి. మీ ప్రయారిటీస్ ముందు వాళ్ల మీద ఫోకస్ చేయండి. ఎందుకంటే, ఇప్పుడు దేవుడి దయవల్ల క్రూడాయిల్ ధర తగ్గిపోయింది కాబట్టి, దానికి ప్రపోర్షనేట్‌గా ఇక్కడ కన్స్యూమర్‌కిచ్చే పెట్రోలు గానీ, డీజిల్ ధరలు గానీ తగ్గుతున్నాయి. Administrative Price mechanism లో.. సందట్లో సడేమియా అని మళ్లీ వాళ్లు డ్యూటీస్ పెంచేసుకున్నారు. కాబట్టి, అది మామూలుగా జరుగుతున్నది. My request to the Government is kindly consider the commuters, who are traveling in APRTC and other Buses. Second thing is tracking of transactions. ఇది చాలా అవసరం. ఎందుకంటే, ప్రాపర్‌గా ట్రాకింగ్ చేయకపోతే, చాలా వరకు పన్నుల ఎగవేత జరుగుతోంది.

ఇంకొకటేమంటే, కమర్షియల్ ట్యాక్సెస్‌కు సంబంధించి వ్యాట్ అమల్లోకి వచ్చింది. ఎక్కువ శాతం కరప్షన్ చెక్‌పోస్టుల్లో ఉంది. కాబట్టి, ఆ చెక్ పోస్టుల్లో కరప్షన్‌ని ఏవిధంగా తగ్గించాలనే దాని మీద ఎక్కువ దృష్టి పెట్టమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఆర్టీసీకి సంబంధించి గౌరవ సభ్యులు చెప్పారు. ఇప్పటికే వివిధ కేటగిరీల క్రింద మనం ఆర్టీసికి దాదాపు రూ.150 కోట్ల నుండి రూ.190 కోట్ల వరకు రాయితీలిస్తున్నాము. ప్రైవేటు బస్సులని, ఆర్టీసీ బస్సులని డీజిల్‌ని మనం సెపరేట్ చేయడం కష్టమౌతుంది. అయినప్పటికీ కూడా గౌరవ సభ్యులు చెప్పిన దాన్ని తప్పకుండా పరిశీలిస్తాము. ఇప్పటికే ఫ్యూయల్ రేట్స్ తగ్గిపోవడం మూలంగా, సుమారు రూ.400 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతోంది. ఇవన్నీ కూడా పరిశీలించవలసిన అవసరముంది.

శ్రీ సి. రామచంద్రయ్యః దయచేసి, ఆర్టీసీ రేట్లు పెంచే ఆలోచనేం లేదు కదా!

శ్రీ యనమల రామకృష్ణుడుః మీరే కదా చెప్పారిప్పుడు. కేంద్రప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీలన్నీ వేసుకుని, వాళ్ల ఇంట్రస్ట్‌ని వాళ్లు ప్రొటెక్ట్ చేసుకుని, స్టేట్ గవర్నమెంట్ మీద భారం పడే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లు చేసారు. ఎప్పుడైతే, అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గాయో, సహజంగానే దాని మీద వచ్చే రెవిన్యూ కూడా తగ్గిపోతుంది. ఇందాకే ఎల్ఓపీ గారు చెప్పినట్టుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు మాత్రం వాళ్ల రెవిన్యూ తక్కువ కాకుండా, లాస్ రాకుండా బాగానే ప్రొటెక్ట్ చేసుకున్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం విషయానికి వస్తే, కొంచెం ఇబ్బంది ఉంది. క్రూడాయిల్ ధరలు పడిపోవడం వల్ల, మన రాష్ట్ర ప్రభుత్వానికి రూ.400 కోట్ల మేరకు నష్టం వాటిల్లుతోంది. దాన్ని ఏం చేయాలన్న విషయంలోకి వస్తే, రేట్లు పెంచాలన్న ఆలోచనేం కాదు గానీ, నష్టాన్ని పూడ్చుకోవడానికి ఏం చేయాలన్నది చూడాలి. అసలే మనకు రెవిన్యూస్ చాలా ఇబ్బందిగా ఉన్నాయి. దాంట్లో ఇదొక లాస్.

అదేవిధంగా ఇండస్ట్రియల్ పాలసీ గురించి కూడా చెప్పారు. మనకు ఇండస్ట్రీస్ రావాలంటే, కేవలం ఫ్యూయల్ రేట్స్ తగ్గిస్తే మాత్రమే రావు. అది అందరికీ తెలిసిన సత్యమే. దీనికి గాను

రాష్ట్రంలో ఒక కొత్త ఇండస్ట్రియల్ పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం. చాలా పాజిటివ్ పాలసీ, చాలా అట్రాక్టివ్‌గా ఉండే పాలసీని తీసుకు వస్తాము. ఇవన్నీ కూడా క్యుములేటివ్ ఎఫెక్ట్‌గా ఉంటాయి. వీటన్నింటి వల్ల ఇండస్ట్రియలైజేషన్ కూడా మనం వేగంగా చేసుకోవడానికి అవకాశముంటుంది.

అదేవిధంగా కామన్ మ్యాన్ కూడా చాలా ఇంపార్టెంటు. ఎప్పటికప్పుడు కామన్ మ్యాన్‌కు సంబంధించి కొన్ని పాలసీలు పెట్టాము. దీంట్లో కామన్ మ్యాన్‌కి సంబంధించి ఆర్టీసీలో ఉన్న రేట్లు చూశాము. కామన్ మ్యాన్ గురించి కూడా తప్పకుండా ఆలోచిస్తాము. ఏదేమైనా, గవర్నమెంటుకు కొంత వెసులుబాటు కలిగితే ఎవరికైనా ఇవ్వడానికి కొంత అవకాశముంది. ఏటిఎఫ్‌కు ఎందుకు ఆ పని చేశామంటే, వాళ్లకి ఒక కమిటీ ఉంది. ఆ కమిటీ రికమెండ్ చేసిన దాని మేరకు, మన సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ చేసిన సూచనల మేరకు మనం ఈ అమెండ్‌మెంట్‌ని తీసుకొచ్చాము. కాబట్టి, గౌరవ సభ్యులను ఈ బిల్లు పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

**<u>L.A.BILL NO.9 OF 2014</u>**

MR. CHAIRMAN: The question is:

"The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014" be taken into consideration.”

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:</u>**

MR. CHAIRMAN: The question is whether:

“Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill”.

(PAUSE)

The motion is carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of this Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (HON'BLE MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014 (L.A.Bill No.9 of 2014)” be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is that:

"The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014 (L.A.Bill No.9 of 2014)” be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**<u>L.A. BILL NO.10 OF 2014</u>**

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014" be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses-2, Clause-1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is whether:

"Clauses 2, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of this Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (HON'BLE MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move :

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014 (L.A.Bill No.10 of 2014)" be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is :

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014 (L.A.Bill No.10 of 2014)" be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL NO.11 OF 2014:**

MR. CHAIRMAN: I request the Hon'ble Minister for Human Resource Development to move the motion for taking into consideration "The Andhra Pradesh Education (Amendment) Bill, 2014 (L.A.Bill No.11 of 2014) (as passed by A.P. Legislative Assembly)"

SRI GANTA SRINIVASA RAO (HON'BLE MINISTER FOR HUMAN RESOURCE DEVELOPMENT): Chairman Sir, I beg to move :

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2014" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved.

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2014" be taken into consideration.

Now, the Minister for Human Resource Development may explain the aims and objects of the Bill.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, బహుశా దీని మీద ఎవరూ సవరణలు చెప్పకుండా, అందరూ యునానిమస్‌గా అప్రిషియేట్ చేస్తూ, యాక్సెప్ట్ చేస్తారని అనుకుంటున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావుః అధ్యక్షా, మినిస్టర్ గారు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌లో పని చేసే ఉద్యోగులకు సంబంధించి కూడా చెప్పాలి.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, ఏదైతే, ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసే సందర్భంలో సంతకం చేసిన దాంట్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచడమనేది కూడా ఒకటి. అయితే, ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్లలో పని చేస్తున్న వాళ్లకి కూడా ఈ వయో పరిమితిని పెంచాలనే డిమాండ్ ఎప్పటి నుండో ఉంది. మన ఎమ్మెల్సీలు కూడా దాని మీద చాలాసార్లు మాట్లాడటం జరిగింది. దాన్ని కన్సిడరేషన్‌లోకి తీసుకుని, ఈ వయోపరిమితిని 58 నుండి 60 సంవత్సరాలకు పెంచడం జరిగింది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః సార్..

మిస్టర్ ఛైర్మన్ః మీరే అడుగుతున్నారు కదా? బిల్లు పాస్ కావాలని నిన్నటి నుండి అడుగుతున్నారు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః బిల్లు పాస్ కావాలి సార్. కానీ..

MR.CHAIRMAN: So, there are no Amendments. కానీ, సూచనలు, సలహాలు ఇస్తామంటున్నారు. అంతేగదా.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అవును సార్. అమెండ్‌మెంట్స్ లేవు సార్. ఆనందంగా దీన్ని అంగీకరిస్తున్నాము. గత సమావేశాల సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ 58 నుండి 60 సంవత్సరాల వరకు పదవీ విరమణ వయోపరిమితిని పెంచుతూ బిల్లును సభలో ప్రవేశపెట్టినప్పుడు అదృష్టవశాత్తూ ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు. ఆ సందర్భంలో, ఈ సౌలభ్యాన్ని ఎయిడెడ్ వాళ్లకు కూడా వర్తింపచేయండి అని వారితో అన్నప్పుడు, చాలా ఉదారంగా వాళ్లకు కూడా వర్తింపచేస్తామని ముఖ్యమంత్రి గారు అన్నారు. ఆ హామీకి అనుగుణంగానే ఈ బిల్లు నేడు సభ ముందుకు రావడం జరిగింది. మేం దీన్ని చాలా సంతోషంగా స్వీకరిస్తున్నాము.

అయితే, ఈ బిల్లు సభ ముందుకు రావడానికి ఆర్నెల్లు పట్టింది. ఈ ఆర్నెల్లు రిటైరైన టీచర్లకు జీతం లేదు, పెన్షన్ లేదు. వాళ్లు బాగా సఫర్ అయ్యారు. ఇదే పరిస్థితి, 1984 లో కూడా పదవీ విరమణ వయోపరిమితిని 54 నుండి 58 కి పెంచినప్పుడు, ఎయిడెడ్ టీచర్లకు వర్తింపచేయడానికి గాను బిల్లు తెచ్చేందుకు మూడు నెలల సమయం పట్టింది. ఇప్పుడు ఆర్నెల్లు పట్టింది. దీన్నిబట్టి ప్రభుత్వం ఎంత వేగంగా పని చేస్తుందనేది అర్థమౌతోంది. దీన్ని కొంచెం ప్రత్యేకంగా చూడమని కోరుతున్నాను. దీనికి రూల్స్ కూడా తయారు కావాలి. ఒక్కరోజు లేటైతే, ఒక రోజు జీతం పోతుంది. ఈ రూల్సు కూడా వెంటనే ప్రిపేర్ చేసి ఇవ్వమని కోరుతున్నాను. ఈ విషయంలో మేం కొంచెం గాయపడ్డాము. అది కూడా ఈ సభలో చెప్పదలుచుకున్నాను.

మ.1.50 & 2.00

అధ్యక్షా, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సును 58 నుండి 60 సంవత్సరాలకు పెంచే సందర్భంలో పెద్ద ఎత్తును వసూళ్లు జరిగాయని వార్తలు వచ్చాయి. ఆ వసూళ్లు ఎవరు చేశారో వాళ్ల సంగతిని కూడా తేల్చాలని కోరుతున్నాము. చాలా పెద్ద, పెద్ద అధికారుల దగ్గరకు

మేము వెళ్లినప్పుడు ఇలా జరిగిందంట కదా, మీరు వాళ్లను పట్టివ్వండని మాతో అన్నారు. మేము ఏమైనా పోలీసు ఉద్యోగం చేసే వాళ్లమా? వాళ్లు అలా మాట్లాడడం చాలా బాధకరంగా ఉంది. మేము కూడా ఏదో culprit అయినట్లుగా కొంత మంది ఆఫీసర్లు చూచిన పరిస్థితి అది. మా 8 సంవత్సరాల ఈ ఎం.ఎల్.సీ జీవితంలో ఇటువంటి పరిస్థితిని ఎప్పుడూ ఎదుర్కొనలేదు. ఈ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా పోయింది. ఆయన కూడా దీనిని చాలా సీరియస్‌గా తీసుకొని ఎందుకు ఇలా జరిగిందని గట్టిగా అన్నారు. మేము కూడా చాలా బాధ పడ్డాము. అలాంటిది ఏమైనా జరిగి ఉంటే విచారణ జరిపించమనండి. మాకేమైనా సమాచారం ఉంటే మేము కూడా అందిస్తాము. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీని అమలుచేయడానికి ప్రభుత్వం పూనుకొని పనిచేస్తున్న సందర్భంలో ఆ పేరుతో వసూళ్లు చేయడం అనేది దుర్మార్గం. ఇంతకంటే దుర్మార్గం ఏమీ లేదు. ఇటువంటి అపవాదులు వచ్చినందుకు మేము చాలా ఫీల్ అయ్యాం.

ఎయిడెడ్ టీచర్లు ప్రతి విషయంలోను ఇదే రకమైన వివక్షతకు గురవుతున్నారు కాబట్టి ఈ విషయం మీద ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని విద్యా సంస్థలకు సంబంధించి, ఉద్యోగులకు సంబంధించి ఒక స్పష్టమైన విధానాన్ని, వైఖరిని ప్రకటించాలి. ఇలా మాటిమాటికి ప్రతి చిన్న దానికి నెలల తరబడి యుద్ధాలు చేయడం సరి కాదు. ఇప్పుడు మూడు నెలల నుండి వారికి జీతాలు లేవు. జీతాలు లేకపోవడమనేటటువంటిది వాళ్లు ఎప్పుడూ ఎదుర్కోలేదు. కాబట్టి దీనిమీద ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

చివరిగా, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ ఈ సౌకర్యాన్ని పొందినా గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి ఇంకా ఈ సౌకర్యాన్ని వర్తింపచేయలేదు. గురుకుల పాఠశాలల క్రింద ఉన్న ఏపి రెసిడెన్షియల్ స్కూల్స్‌నైతే డైరెక్ట్‌గా విద్యా శాఖే నిర్వహిస్తున్నది కాబట్టి వాళ్లకు కూడా ఈ 60 సంవత్సరాల పదవీ విరమణ వయస్సును వర్తింపచేయడం న్యాయం అవుతుంది. వాళ్లంతా పదవ షెడ్యూల్లో ఉన్నారనే కారణంతో ఆలస్యం చేస్తున్నారు. వాళ్లంతా ప్రభుత్వ ఉద్యోగులే. వాళ్లు ప్రభుత్వ ఖజానా నుండే జీతాలు తీసుకుంటున్నారు. పెద్ద, పెద్ద పాఠశాలలను, గౌరవప్రదమైన పాఠశాలలను, ప్రభుత్వానికి గౌరవం తీసుకువచ్చే పాఠశాలలను నడుపుతున్నటువంటి గురుకుల పాఠశాలలు, ఏపి రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసీ వెల్ఫేర్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపచేయమని కోరుతూ, ప్రభుత్వం చాలా జనరస్‌గా ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకువచ్చిన దానికి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ బిల్లును సమర్థిస్తున్నాము.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి మేనిఫెస్టోలో ప్రభుత్వ పరంగా ఆ రోజు అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు, అన్ని మేనేజ్‌మెంట్ల క్రింద పని చేస్తున్న వారందరికి కూడా ఉద్యోగ పదవీ విరమణ వయస్సును 60 చేస్తామని చెప్పి, జూన్, 8 వ తేదీన ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు ప్రమాణ స్వీకారం చేసిన రోజున ఐదవ సంతకంగా చేయడం జరిగింది. దాని పర్యవసానంగా వెంటనే గత సమావేశాల సమయంలో ఈ 60 సంవత్సరాలు చేసే బిల్లును మన సభలో ఆమోదించడంతో ఎంతో ఆనందించాము. కాని, కొన్ని టెక్నికాలిటీస్ వల్ల ఎయిడెడ్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న వాళ్లకు వర్తించకపోవడం వల్ల మరల మనం ప్రాతినిధ్యాలు చేయడం, ఆ ప్రాతినిధ్యాల మేరకు ఎయిడెడ్ సంస్థలలో ఎల్‌కెజీ నుండి డిగ్రీ వరకు పనిచేస్తున్న ఎయిడెడ్ ఉపాధ్యాయులందరికి కూడా ఈ 60

సంవత్సరాల పదవీ విరమణ  వయస్సు వర్తించే విధంగా మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు ప్రభుత్వం తరఫున ఈరోజు ప్రవేశపెట్టిన ఈ  బిల్లును  మనస్ఫూర్తిగా ఆమోదిస్తూ, ఇది ఎంతో అవసరమని కూడా తెలియజేస్తున్నాను. అయితే, విశ్వవిద్యాలయాల్లో  పనిచేస్తున్న వారికి 62 సంవత్సరాలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో దానిని కూడా extend చేసి వచ్చేటట్లుగా చేయాలని కోరుతున్నాను. అలాగే, సోదరులు చెప్పినట్లు.. స్వర్గీయ ఎన్.టి. రామారావు గారి టైంలో  వెనుకబడిన, దళిత, గిరిజన విద్యార్థుల కోసం మూడు గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు ప్రతి ఒకళ్లు కూడా ఏదైనా చెప్పవలసి వస్తే  రెసిడెన్షియల్ స్కూల్స్ మాదిరి అనే ఉదాహరణను తీసుకొని చెబుతున్నారు.  చాలా మంచిగా పనిచేస్తున్న గురుకుల పాఠశాలలు మన రాష్ట్రంలో ఉన్నాయి. కాబట్టి,  వాళ్లకు కూడా ఈ 60 సంవత్సరాల పదవీ విరమణ వయస్సును వర్తింపచేయడమనేది ప్రభుత్వ బాధ్యత. ఎందుకంటే.. ఇవి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఏర్పాటు చేసిన స్కూల్స్ కాబట్టి వారికి కూడా ఇవ్వడం చాలా మంచిదని, అలా ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

అదే విధంగా,  జూన్ మాసంలో కొద్దిమంది పదవీ విరమణ చేశారు. అలాగే, జులై నుండి నవంబర్  వరకు ప్రతి మాసంలోను కొద్దిమంది రిటైరయ్యారు. జూన్ నుండి   నవంబర్ వరకు దాదాపు 1000 నుండి 1500 వరకు పదవీ విరమణ చేసి ఉంటారు. వీరంతా ఒకే నెలలో పదవీ విరమణ చేసిన వారు కాదు. ఈ బిల్లు వచ్చే లోపు వాళ్ల వయస్సును బట్టి రిటైరవుతూ ఉన్నారు. ఇప్పుడు ఈ నెలలో రిటైర్ కావలసిన వాళ్లు ఈ బిల్లు వల్ల కొనసాగుతారు. వచ్చే నెల నుండి రిటైరవ్వవలసిన వారు రిటైర్ కాకుండా ఈ 60 సంవత్సరాల లబ్ధి వారికి కలుగుతుంది. కాని, గ్యాప్‌లో పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్ రాదు, జీతం రాదు. ఈ 6 నెలలు కూడా అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొని వస్తున్నారు. రూల్సులో కొన్ని ఒప్పుకోవచ్చు, కొన్ని ఒప్పుకోకపోవచ్చు. నో వర్క్, నో పే అని రకరకాల అడ్డంకులు ఉండవచ్చు. కాని, ప్రభుత్వం పెద్ద మనస్సుతో ప్రత్యేక ప్యాకేజీని అంటే pensionను కాని, payను కాని  రిటైరయ్యేటప్పుడు ఆ అమౌంట్‌ను కలిపేటట్లుగా ఏదో విధంగా ఒక మార్గంతో వారికి న్యాయం చేసి,  ఆ కుటుంబాలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ఇంత సాయం చేసిన ప్రభుత్వం ఆ కొద్ది దాని దగ్గర వెలితి పెట్టడమనేది బాగుండదు.  భోజనం పెట్టినప్పుడు కడుపు నిండా పెట్టినప్పుడే సంతృప్తి ఉంటుంది కాబట్టి ఆ రకంగా చేయవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా, మీరు పెద్ద మనస్సుతో  ఎయిడెడ్ సంస్థలలో ఉన్న  సమస్యలపై  షార్ట్ డిస్కషన్‌లో చర్చకు అనుమతి ఇచ్చారు కాని  సమయాభావం వల్ల ఈ సమావేశాలలో చర్చకు రావడం లేదు. ఆ ఎయిడెడ్ సంస్థలకు సంబంధించి ప్రధానమైన సమస్య  ఏమిటంటే.. తోటి ఉద్యోగులందరూ ప్రతి నెల ఒకటవ తేదీనే జీతాలు వారి  బ్యాంకు అకౌంట్‌కు వచ్చి ఇంటి అద్దె, పాలు  తదితర కార్యక్రమాల కోసం  వాడుకుంటున్నారు. కాని, ఎయిడెడ్ సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి మాత్రం కొన్ని కారణాల వల్ల ఒకటవ  తేదీన జీతాలు ఇవ్వలేకపోతున్నారు. బడ్జెట్‌ను విడుదల చేసినప్పటికి కూడా కొన్ని టెక్నికాలిటీస్ వల్ల నాలుగైదు నెలలు ఆలస్యమవుతోంది.  బడ్జెట్‌ను ఇచ్చి కూడా వారికి సకాలంలో జీతాలు అందించలేకపోతున్నాము కాబట్టి ఆర్థిక శాఖ మంత్రి గారు విద్యా శాఖ తరఫున ప్రత్యేకంగా దృష్టి సారించి ఒక మార్గాన్ని చూసి, ప్రతి నెలా ఒకటవ తేదీనే వారికి జీతాలు వచ్చేటట్లు చేయాలని కోరుకుంటున్నాను. ఇక్కడ గౌరవ సభ్యులు ఒక ప్రస్తావన తీసుకువచ్చారు. ఆటోమేటిక్‌గా అది మా

దృష్టికి కూడా వచ్చింది. ఎం.ఎల్.సీలుగా మా దృష్టికి ఏ సమస్య వచ్చినా పదే, పదే అధికారులను కాని, మంత్రులను కాని కలిసి ఈ సమస్య వచ్చింది పరిష్కరించమని అడుగుతాము తప్ప, క్రింది స్థాయిలో ఉన్న అంశాలకు, మాకు రిలేషన్ ఉండదు కాబట్టి దయచేసి అటువంటి అనుమానాలు ప్రభుత్వానికి ఏమైనా ఉన్నట్లయితే, ప్రభుత్వానికి ఉన్నటువంటి ఎగ్జామినేషన్ సిస్టమ్స్ ద్వారా విజిలెన్స్ ఎన్క్వైరీ వేస్తారా లేకపోతే సిబిసిఐడి ద్వారా విచారణ జరిపిస్తారా, ఇంకా ఏ ఎన్క్వైరీ వేస్తారో వేసి అటువంటి అపోహలకు స్వస్తి పలకాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ బిల్లును మనస్ఫూర్తిగా ఆమోదిస్తూ, ఈ రకమైన బిల్లును ప్రవేశపెట్టినందుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను. Thank you very much.

శ్రీ కె.వి.వి.వి.సత్యనారాయణ రాజు (ఉపాధ్యాయ నియోజకవర్గం, తూర్పు, పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, ఎయిడెడ్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సుకు సంబంధించి ఈరోజు ప్రవేశపెట్టినటువంటి బిల్లుపై హ్యూమన్ రిసోర్స్ మంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, దీనిపై మంత్రివర్గంలో ఆమోదం తెలిపిన గౌరవ ముఖ్యమంత్రి గారిని, ఆర్థిక శాఖ మంత్రి గారిని, ఇతర మంత్రివర్గ సభ్యులను అభినందిస్తూ, బిల్లుకు పూర్తి మద్దతునిస్తూ, స్వాగతిస్తున్నాను. అలాగే, దీనికి అవసరమైన రూల్సును కూడా తొందరగా ఫ్రేమ్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఆలాగే, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ గురుకులాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కూడా ఈ సౌకర్యం వర్తించేటట్లు ఒక నిర్ణయం తీసుకొని వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఆమోదించి చట్టం చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. బచల పుల్లయ్య : అధ్యక్షా, ఎయిడెడ్ సంస్థలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సంబంధించి ఈరోజు ఈ బిల్లు ప్రవేశపెట్టడమనేది చాలా సంతోషం. ఏదైతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సును 58 నుండి 60 సంవత్సరాలు చేసే బిల్లును ఆరోజు ముఖ్యమంత్రి గారే స్వయంగా శాసనమండలిలో ప్రవేశపెట్టిన రోజునే వీరిందరికి ఇచ్చారు చాలా బాగుంది, అలాగే, ఎయిడెడ్ విద్యా సంస్థలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపచేస్తే బాగుంటుందని ఉపాధ్యాయ ఎం.ఎల్.సీలందరం ముక్తకంఠంతో మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది. చూస్తామని ఆరోజు ఆయన చెప్పిన మాట ప్రకారంగానే కచ్చితంగా నిన్నటిరోజున అక్కడ శాసన సభలో బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఉపాధ్యాయులకు సంబంధించిన అంశం వచ్చింది కాబట్టి ఆతృతతో తప్పనిసరిగా అక్కడ ఉండాలనే అభిప్రాయంతో దాదాపుగా నిన్న రాత్రి 9.30 గంటల వరకు అసెంబ్లీలో మేము కూడా ఉండడం జరిగింది. ఈ బిల్లు నిన్న అక్కడ కంప్లీట్ కావడం, ఈరోజు ఇక్కడకు రావడమనేది చాలా సంతోషించదగ్గ విషయం.

జూన్, 2 వ తేదీనుండి ఇది వర్తిస్తుందనే సమాచారాన్ని బిల్లులో పేర్కొనడం జరిగింది. ఆయితే, జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలలో చాలామంది రిటైరయ్యారు. డిసెంబర్లో కూడా కొంతమంది రిటైరవుతున్నారు. వీరి విషయాన్ని కూడా మంత్రి గారు, ప్రభుత్వం ఆలోచన చేసి తప్పనిసరిగా వారికి జీతాలు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ బిల్లులో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్లు, అధ్యాపకుల గురించి

ప్రస్తావన లేదు కాబట్టి మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే.. ఆరోజు ముఖ్యమంత్రి గారు వీళ్ల విషయం కూడా పరిశీలిస్తాము అని చెప్పారు కాబట్టి తప్పనిసరిగా వాళ్ల గురించి కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా, ప్రభుత్వం నుండి జీతాలు తీసుకునే ప్రతి ఉద్యోగికి కూడా ఇది అప్లై చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను. Thank you very much.

మిస్టర్ ఛైర్మన్: పుల్లయ్య గారూ.. రిటైర్‌మెంట్ డిసెంబర్‌లో ఉన్నా ఇవ్వాలనా మీ ఉద్దేశం?

డా. బచల పుల్లయ్య: అధ్యక్షా, జూన్, 2 వ తేదీనుండి ఇది అప్లై అవుతుందని చెప్పడం జరిగింది కాబట్టి అందరికి ఇవ్వాలని కోరుతున్నాము.

MR. CHAIRMAN : You watnt to change the superannuation date? జూన్, 2 నుండి అప్లై అవుతుందని బిల్లులోనే ఉంది కదా.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు: అధ్యక్షా, ముందుగా సభలో హామీ ఇచ్చిన విధంగా ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు గారికి నేను అభినందనలు, ధన్యవాదాలు రెండు కూడా తెలియజేస్తున్నాను. అయితే హామీ ఇచ్చిన తరువాత ఇది అమలులోకి తీసుకురావడానికి చాలా ఆలస్యమైంది. మంత్రివర్గం నిర్ణయం తీసుకున్న తరువాత కూడా దీని అమలు కోసం మేము అనేక పర్యాయాలు మంత్రి గారి దగ్గరకు, అధికారుల దగ్గరకు వెళ్లవలసి వచ్చింది. ఇక ముందు అలా జరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. 58 నుండి 60 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సు పెంపును గురుకుల పాఠశాలల్లో , గ్రంథాలయ సంస్థలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న వారికి కూడా ఇచ్చినట్లయితే వారు కూడా సంతోషపడతారు. ఎందుకంటే.. ఇది కొనసాగేటటువంటి అంశం. ఈ అంశాన్ని మీ ద్వారా ఆర్థిక శాఖ మంత్రి గారికి, మానవ వనరుల శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తూ, మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు : అధ్యక్షా, ఉద్యోగ పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియపరుస్తూనే, ప్రభుత్వం, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్, ఆర్టీసీ, కోపరేటివ్ సెక్టార్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు విస్తృతమైన సంఖ్యలో ఉన్నారు. గతంలో ఈ రిటైర్‌మెంట్ వయస్సును 58 నుంచి 55కు తగ్గించినప్పుడు కాని, 55 నుంచి 58కు పెంచినప్పుడు కాని, ఇతర రాష్ట్రాలలో కాని, కేంద్రంలో కాని 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచినప్పుడు కాని ఇది అందరికి వర్తించే విధంగా ఒక జనరల్ సూత్రంగా దీనిని సవరించడం జరిగింది. ఈ విషయాన్ని గతంలో నేను సభలో గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు దీనిని పరిశీలన చేస్తామని చెప్పారు. ఇప్పుడు ఎయిడెడ్ స్కూల్సులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేస్తూ బిల్లును ప్రవేశపెట్టడం ఆహ్వానించదగిన పరిణామం. దానిని ఆహ్వానిస్తూనే, దీనిని మిగతా వారికి natural eligibility కలిగిన వారికి కూడా వర్తింపచేయవలసిన అవసరముంది.

రెండవ పాయింట్ ఏమిటంటే, మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్ అనే చట్టం ఉంది. ఆ చట్టంలో ఇది అమెండ్‌మెంట్ కావలసిన అవసరముంది. ఆ మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్ చట్టంలో ఇప్పటికి కూడా 55 సంవత్సరాలు అని ఉంది. దానిని 58 సంవత్సరాలకు మార్చాలి. 58 నుంచి ఇప్పుడు 60 సంవత్సరాలకు మార్చాలి. 60 సంవత్సరాలకు మార్చిన ఫలితంగా ప్రైవేటు సెక్టార్‌లో ఉన్న ఆర్గనైజేషన్స్‌లో పనిచేస్తున్న వారికి కూడా ఇది వర్తింపచేయడానికి అవకాశం ఉంటుంది. ఈ మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్‌ను ఉదాహరణగా తీసుకొని వాళ్ల కంపెనీ స్టాండింగ్ ఆర్డర్స్‌ను వర్కవుట్ చేసుకునే సాంప్రదాయం ఉంది. సర్టిఫైయింగ్ ఆఫీసర్‌గా డెప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్/రిజిస్ట్రార్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఉంటారు కాబట్టి వాళ్లు మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్‌ను ఫాలో అవుతారు. ప్రైవేటు సెక్టారులో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు ప్రభుత్వం డైరెక్ట్‌గా చేయకపోయినా, మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్‌ను సవరించి దానిని 60 సంవత్సరాలకు రిటైర్‌మెంట్ వయస్సును ప్రతిపాదించుకున్నట్లయితే ఆ రకంగా పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ అయితే వాళ్లు బోర్డు మీటింగ్‌లో పెట్టుకొని అది వాళ్లకు వయబుల్‌గా ఉంటే ఇవ్వవచ్చు. ఇవ్వలేకపోతే మాకు సాధ్యం కాదని చెప్పవచ్చు. కాని, ఎటువంటి ప్రతిపాదన కాని, ఆర్డర్స్ కాని ప్రభుత్వం వైపు నుండి లేనటువంటి నేపథ్యంలో అటు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో కాని, మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్ యాక్టులో కాని ఈ మార్పులు రావడం సాధ్యపడదు. గౌరవ మంత్రివర్యులకు మీ ద్వారా రెక్వెస్ట్ చేసేదేమిటంటే, చదువుకు సంబంధించిన విషయాలను మాత్రమే మాట్లాడండి అని అనేది కాకుండా, చదువుకు బయట కూడా ప్రపంచం ఉంది, చదువుల బయట ఉద్యోగులు ఉన్నారు, చదువుకు బయట కూడా చాలా వ్యవహారాలున్నాయి కాబట్టి వాళ్లందరికి కూడా ఇది చాలా అవసరమైన విషయం కాబట్టి, మంత్రులందరూ ఇక్కడ ఉన్నారు కాబట్టి దీనిని విస్తృత పరిధిలో మరల దీనిని తిరిగి చర్చించి విస్తృతమైన అర్థాన్ని సంపూర్ణంగా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, ముందుగా సభలో హామీ ఇచ్చిన విధంగానే గౌరవ ముఖ్యమంత్రి గారి మాటను నిలబెట్టి, 6 నెలలైనప్పటికి కూడా మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు గారు ఈరోజు ఈ బిల్లును ప్రవేశపెట్టి సభ ఆమోదం పొందేదానికి ప్రయత్నం చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరుగుతుంది. అందులో ఒకటి, రాష్ట్రంలో పని చేస్తున్న మొత్తం ఉద్యోగులందరికి కూడా పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలకు పెంచుతున్నట్లు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున చేసిన సంతకాలలో ఐదవదిగా ఉంది. అందులో భాగంగానే, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, గ్రంథాలయ సంస్థల ఉద్యోగులు, యూనివర్శిటీ ఉద్యోగులు మొదలైన వారు ఇంకా కొద్దిమంది ఉన్నారు. వారికి కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపచేయాలని కోరుతున్నాను.

రెండవది, ఎయిడెడ్ ఉద్యోగులకు నాలుగు క్వార్టర్లకు సంబంధించి బడ్జెట్‌ను రిలీజ్ చేశారు. నాలుగు క్వార్టర్ల బడ్జెట్ రిలీజ్ చేసినా కృష్ణా, గుంటూరు జిల్లాలలో సెప్టెంబర్ వరకే జీతాలు ఇచ్చారు. అక్టోబర్ నుండి ఫిబ్రవరి వరకు అంటే ఐదు నెలలకు జీతాలు ఇవ్వడానికి బడ్జెట్ లేదు కాబట్టి అడిషనల్ బడ్జెట్‌ను తప్పనిసరిగా మంజూరు చేసి, వారికి జీతాలు ఇచ్చే విధంగా చేయాలని మీ ద్వారా ఆర్థిక శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్) : అధ్యక్షా, ఈ బిల్లు ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపుకు సంబంధించింది. ముందుగా ప్రభుత్వం తరఫున ఈ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను. విద్యా రంగంలో డిపార్ట్‌మెంట్స్ వేరు, వేరుగా ఉన్నా ప్రభుత్వంలో ఒకటిగానే ఉంది. గతంలో ఎడ్యుకేషన్‌కు సంబంధించి ప్రభుత్వంలో ఇద్దరు, ముగ్గురు మంత్రులు ఉండేవారు. Now, there is an integration. ప్రాథమిక, ఉన్నత, యూనివర్శిటీ అనే మూడు విభాగాలు కాకుండా ఇప్పుడు అన్నింటికి ఒకే మంత్రివర్యులున్నారు. గౌరవ సభ్యులు ఇప్పటివరకు ప్రస్తావించినట్లుగా.. రెసిడెన్షియల్ స్కూల్సులో కాని, గ్రంథాలయాలలో కాని పనిచేస్తున్న ఉద్యోగులను దీనిలో ఇంక్లూడ్ చేయకపోవడంతో భవిష్యత్తులో మరల ఇంకొక యాజిటేషన్ చేయవలసిన అవసరం ఉంటుందేమో? లేకపోతే, ఫిబ్రవరి, మార్చిలో జరిగే సెషన్స్‌లో మరల ఇంకొక బిల్లు తయారవుతుందేమో? ఇవన్నీ కాకుండా, ప్రభుత్వం ఎట్లా integrate చేసింది కాబట్టి, సమాయాన్ని కాని లేక వారిలో ఉన్నటువంటి ఆందోళనను కాని మినిమైజ్ చేసే మార్గాన్ని ఎంచుకొని దీనిలో పెట్టి ఉన్నట్లయితే బాగుండేది. ఏమైనప్పటికీ, అది లేదు కాబట్టి దానిని కన్సిడర్ చేయమని కోరుతున్నాను.

రెండవది, రెసిడెన్షియల్ స్కూల్సులో ఉన్నటువంటి టీచింగ్, నాన్ –టీచింగ్ సిబ్బందిలో ఎక్కువ మంది వీకర్ సెక్షన్స్‌కు చెందిన వారే. అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎవరూ కూడా పేదవారు కాదు. ఇంతకుముందు సోదరులు మాట్లాడుతూ.. వాళ్లకు ఫుల్ భోజనం పెట్టాలి, లేకపోతే సగం విస్తరాకు ఇలా మాట్లాడడం సరికాదు. They are all respectable employees. వాళ్లకు పే ఫిక్సేషన్ ఉంటుంది. అది లేకపోతే పస్తులుంటారని అనడం సరి కాదు. వారికి గౌరవంగా ఇవ్వాల్సిన జీతం ఆ తేదీకో లేక వాళ్లు అనుకున్న సమయానికో ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇదేమో అడుక్కునేది కూడా కాదు. ఎడ్యుకేషన్‌కు సంబంధించి ప్రభుత్వంలో ఒకటిగా ఉండి, డిపార్ట్‌మెంట్లలో రకరకాలుగా ఉన్నటువంటి ఉద్యోగుల మొత్తానికి పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలను వర్తింపచేయమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. యూనివర్శిటీలలో పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలుగా ఉంది. ఇంకా అవకాశం ఉంటే వీరికి కూడా ప్రభుత్వం అక్కడి దాకా తీసుకెళ్లగలిగితే ఇంకా మంచిది.

మ.2.10

ఎందుకంటే, knowledge should always be shared. మిగతా శాఖలను కూడా సమన్వయం చేసుకుని విద్యాశాఖ ఒక్కటిగా ఉన్నది కాబట్టి, వాళ్లను కూడా కన్సిడర్ చేసే బిల్లుని తీసుకువచ్చి తదుపరి సమావేశాలలోనైనా పెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, ఉద్యోగుల వయో పరిమితి పెంచినందుకు మొట్టమొదట గౌరవ ముఖ్యమంత్రిగారికి, విద్యాశాఖ మంత్రిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః అని పెద్దలు అన్నారు. విద్య నేర్పిన గురువులు మనకు పూజనీయులు. గురువుల ఆశీస్సులు ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుందని నా అభిప్రాయం. గ్రంథాలయ సిబ్బంది విషయంలో కూడా మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. మంత్రిగారు గుంటూరులో కూడా హామీ ఇచ్చారు. ఏ విషయమైనా

మంత్రిగారు ఘంటాపథంగా చేస్తారు కాబట్టి, గ్రంథాలయ సిబ్బంది విషయంలో కూడా ఘంటాపథంగా పదవీ విరమణ వయోపరిమితి పెంచాలని కోరుతున్నాను. ఇప్పుడు చేయకపోతే వాళ్ల విషయం మూలన పడిపోతుంది. కాబట్టి విద్యాశాఖా మంత్రిగారు గ్రంథాలయ ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితి పెంచాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ గంటా శ్రీనివాస రావు : అధ్యక్షా, చాలామంది సభ్యులు కొన్ని విలువైన సూచనలు ఇచ్చారు. యూనివర్శిటీ ఉద్యోగులకు సంబంధించిన అంశం మొన్ననే క్యాబినెట్‌లో క్లియర్ అయింది. సభ్యులు కొంతమంది గురుకుల సంస్థలు, లైబ్రరీ ఉద్యోగులను కూడా ఇన్‌క్లూడ్ చేయమని చెప్పారు. లైబ్రరీకి సంబంధించి గుంటూరులో రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. దానికి నేను హాజరయ్యాను. అక్కడ నేను వారు తెలిపిన దానికి పాజిటివ్‌గానే మాట్లాడడం జరిగింది. అలాగే, గురుకుల సంస్థలకు సంబంధించి కూడా త్వరలో పరిశీలిస్తాము. సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్ గురించి చెప్పారు. ఇది నాకు కొత్త సబ్జెక్ట్. దాని గురించి నాకు అంత ఐడియా లేదు. మిగతా విషయాలను అధికారులతో కూడా మాట్లాడి పరిశీలిస్తాము. పదవీ విరమణ వయో పరిమితిని పెంచడమనే అంశం ఎలక్షన్ల ముందు మానిఫెస్టోలో పెట్టకపోయినా ఉద్యోగుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం ఇది. దీనిని ఎవరూ ఊహించ లేదు. ఏ రోజున ముఖ్యమంత్రిగారు సంతకం చేశారో, ఆరోజు నుండి అమలయ్యేలా చేయడం జరుగుతుంది. మధ్యలో రిటైర్ అయిన వాళ్లకు ఇ.ఎల్., ఇ.ఓ.ఎల్. కింద చేయాలా, ఏ విధంగా చేయాలనేది చూసి గైడ్‌లైన్స్ త్వరలో ఇస్తాము. త్వరలోనే రూల్స్ ఫ్రేమ్ చేసి ఏ విధంగా చేయాలో చూసి ఆ విధంగా చేస్తామని సభ్యులకు మనవి చేస్తున్నాను. అయితే, వీటి మీద కొన్ని ఆరోపణలు రావడం బాధాకరం. ఒక మంచి నిర్ణయం తీసుకుని కూడా వీటి మీద ఆరోపణలు వస్తున్నాయంటే, భవిష్యత్తులో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలన్నా ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సి వస్తున్నది. ముఖ్యమంత్రిగారు కూడా దీని మీద దృష్టి పెట్టడం జరిగింది. క్యాబినెట్‌లో కూడా చర్చించారు. సీనియర్ అధికారిని ఎన్‌క్వైరీకి నియమించి ఎవరు బాధ్యులో ఖచ్చితంగా వారిని శిక్షించడం జరుగుతుంది. ఒక మంచి బిల్లును సభ్యులందరూ ఆమోదించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఈ సభలో ఎక్కువ సమయం విద్యపైన చర్చించడం జరుగుతుంది. కాబట్టి, విద్యాశాఖ మంత్రిగారి మీద ఎక్కువ ప్రెషర్ ఉంటుంది. పాత రికార్డులు చూస్తే, గతంలో శ్రీ పి.వి. నరసింహారావుగారు విద్యాశాఖా మంత్రిగా పనిచేశారు. తరువాత మండలి వెంకట కృష్ణారావుగారు, భవనం వెంకట్రావు గారు విద్యాశాఖా మంత్రులుగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. Similarly, within a short time, you will also get good name.

**(L.A. Bill No.11 of 2014)**

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2014," be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clause-2, Clause-1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clause-2, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clause-2, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI GANTA SRINIVASA RAO: (HON'BLE MINISTER FOR HUMAN RESOURCE DEVELOPMENT ): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2014," be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2014 ," be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

శ్రీ గంటా శ్రీనివాస రావు : అధ్యక్షా, వ్యవసాయ శాఖామంత్రిగారు శాసనసభలో ఉన్నారు. కాబట్టి, ఈ బిల్లుని నన్ను మూవ్ చేయమని చెప్పారు.

**(L.A. Bill No.13 of 2014)**

SRI GANTA SRINIVASA RAO: (HON'BLE MINISTER FOR HUMAN RESOURCE DEVELOPMENT, (DEPUTIZED ON BEHALF OF SRI PRATHIPATI PULLA RAO, HON'BLE MINISTER FOR AGRICULTURE) : Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966," be taken into consideration.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966," be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, మార్కెట్ కమిటీలకు సంబంధించి బిల్లు పెట్టినందుకు సపోర్టు చేస్తూనే చిన్న సూచన చేయదల్చుకున్నాను. మార్కెట్ యార్డులలో, మార్కెట్ కమిటీలలో స్థానికంగా అనేకమంది హమాలీలు, వర్కర్లు, స్వీపర్లు, వాచ్‌మెన్‌లు పనిచేస్తుంటారు. There are number of people, who are directly involved and concerned వాళ్లెవరికీ అందులో సభ్యత్వం లేకపోతే అక్కడ ఫంక్షనింగ్ అంతా పొలిటికల్‌గా జరిగే అవకాశముంటుంది. పారదర్శకంగా ఆర్గనైజేషన్ చేయవలసిన బాధ్యత ఉన్న నేపథ్యంలో ప్రతి మార్కెట్‌లో వీరిలో

ఒక్కరినైనా సరే ఈ కమిటీలలో వేయడానికి ఈ బిల్లులో అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా చేసినట్లైతే మార్కెట్ కమిటీలు more democratic and more effective గా పనిచేసేందుకు అవకాశముంటుంది. దయచేసి, ఈ బిల్లులో అందుకు తగిన ప్రొవిజన్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తూనే, మీ ద్వారా వ్యవసాయ శాఖా మంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను. వ్యవసాయ మార్కెట్ యార్డులు చాలా పెద్దవి. ఉదాహరణకు గుంటూరులో ఉన్న మిర్చి యార్డు ఆసియా ఖండంలోనే అతి పెద్ద మిర్చి యార్డు. దుగ్గిరాలలో ఉన్న పసుపు యార్డు అతి పెద్ద పసుపు యార్డుగా పేరొందింది. కనుక, వీటికి ఛైర్మన్‌లను నియమించేటప్పుడు అవి రాజకీయ నియామకాలే అయినప్పటికీ కొంత నిజాయితీపరులను, మంచివాళ్లను చూసి నియమించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మ.2.20

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, ప్రభుత్వం వ్యవసాయదారులకు ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించడానికి మరియు మార్కెట్ కమిటీల పనితీరును మెరుగుపరచడానికి చట్టంలోని చిన్న చిన్న లోపాలను సవరించుటకు వీలుకల్పిస్తూ ఈ సవరణ బిల్లును ప్రతిపాదించడమైనది. సభ్యుల కాలపరిమితిని రెండు సంవత్సరాల నుండి ఒక సంవత్సరానికి తగ్గించుటకు ప్రతిపాదించడమైనది. అంతేకాకుండా, సభ్యులు, ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్ పదవులు విరమింపజేయడానికి ఉద్దేశింపబడిన చట్టంలోని 38వ సెక్షన్‌ను తొలగించాలని ప్రదిపాదించడమైనది. మరియు ఈ చట్టంలోని సభ్యులను "నియమించుట" అనే పదాన్ని "నామినేట్ చేయుట"అనే పదంగా మార్పు చేయుటకు ఈ బిల్లులో ప్రతిపాదించడమైనది. మరియు ఈ విధముగా నామినేట్ చేయబడినటువంటి కమిటీ సభ్యులు ప్రభుత్వ అనుగ్రహం ఉన్నంతకాలం మాత్రమే పదవిలో కొనసాగుదురు. పై సవరణలన్నీ తేది. 1.1.2012 నుంచి అమలులోకి వస్తాయి. అయితే, చట్టంలోని 38వ సెక్షన్‌ను తొలగించడం సవరణ చేసిన తేది నుండి అమలులోకి వస్తుంది.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అధ్యక్షా, సభ్యులను పెంచుతూ ప్రవేశపెట్టిన మార్కెట్ యార్డుకు సంబంధించిన బిల్లుకు నేను మనస్ఫూర్తిగా ఆమోదం తెలియజేస్తూ, ఈ బిల్లుకు చిన్న చేర్పును నేను కోరుతున్నాను. ఈ మార్కెట్ యార్డులకు కమిటీలను వేస్తున్నాము, వారికి పదవులను ఇస్తున్నాము కానీ దానికి సరిపడునంత ప్రభుత్వ నిధులను కూడా బడ్జెట్‌లో కేటాయించినట్లయితే వారు మార్కెట్ యార్డులను అభివృద్ధిపరచడానికి, రైతులకు సౌకర్యాలు కల్పించడానికి అవకాశముంటుంది. వర్షాలు, తుఫానులు వచ్చినపుడు వరిగానీ, పత్తిగానీ తడిసిపోయి నష్టం ఎక్కువగా వస్తున్నట్లుగా మనం టెలివిజన్లలో చూస్తున్నాము. వాటి గురించి అనేకసార్లు శాసనపరిషత్తులో మనం చర్చించడం కూడా జరిగింది. అందువల్ల, వర్షాలు, వరదలు వచ్చినపుడు మార్కెట్ యార్డుకు వచ్చే సరకు నష్టపోకుండా మార్కెట్ యార్డు ఛైర్మన్లకు, సభ్యులకు అధికారాలు, నిధులిచ్చి రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను. మార్కెట్ యార్డులలో ఉంచిన సరకులకు మార్కెట్ కమిటీల ద్వారా గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చేసిన సూచనను కూడా పరిగణనలోకి తీసుకుని మార్కెట్ యార్డులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, గతసారి కూడా మంత్రిగారు కన్సిడర్ చేస్తామని చెప్పారు. నేను కోరింది ఏమిటంటే, వ్యవసాయ మార్కెట్ యార్డులలో హమాలీలు, హెడ్‌లోడ్ వర్కర్లు, వాచ్‌మెన్‌లు, తూకాలు వేసేవారు రకరకాల ఉద్యోగులు వేల సంఖ్యలో ఉన్నారు. వారి నుంచి ఒక్కొక్కరిని మార్కెట్ కమిటీలలో నామినేట్ చేసినందువల్ల సొసైటి ఫంక్షనింగ్‌కు గానీ అక్కడ వ్యవహారాలు నిర్వహించుటకు గానీ మరింత సమర్థవంతంగా ఉంటుందనే విషయాన్ని తమరి దృష్టికి గతంలో కూడా నేను తీసుకురావడం జరిగింది. మంత్రిగారు పరిశీలిస్తామని చెప్పారు. దురదృష్టవశాత్తూ ఆ విషయం బిల్లులో లేదు. దానికి రూల్స్‌ను ఫ్రేమ్ చేసే సమయంలో అయినా వారిని ఒక invitee గా పిలవడానికి అవకాశముంటే చూడవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ఇచ్చిన ఈ సూచనను కూడా తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాము.

**(L.A. Bill No.13 of 2014)**

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Second Amendment) Bill, 2014," be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 8, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 8, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PRATHIPATI PULLA RAO, (HON'BLE MINISTER FOR AGRICULTURE ): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Second Amendment) Bill, 2014," be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Second Amendment) Bill, 2014,” be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

The House is adjourned to meet again at 3.30 p.m.
(Then, the House adjourned at 2.25 p.m. )

- - -

మ.3.30

**AFTER LUNCH BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 3-30 P.M.
(THE HON’BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: Now, I will take up “The Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014.”

## GOVERNMENT BILLS

**(L.A. Bill No.12 of 2014)**

Dr. P. NARAYANA, (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014 (L.A. Bill No.12 of 2014),” be taken into considered.

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014 (L.A. Bill No.12 of 2014).” be taken into considered.

Now, the Hon'ble Minister may explain the salient features of the Bill.

డా. పి. నారాయణ ః అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎలా విడిపోయిందో అందరికీ తెలిసిన విషయమే, ఒక శాస్త్రీయ పద్ధతిలో దీన్ని విభజించలేదు. అయితే 2014 పునర్నిర్మాణ చట్టంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఆస్తులు, అప్పుల విషయంలో కానీ, ఉద్యోగుల విభజన, విద్యుత్ వాడకం వంటి విషయాలను శాస్త్రీయంగా విభజించనందున, ఈ ఆరేడు మాసాల్లో జరిగిన విషయాలు అందరికీ తెలిసినవే. దాని వల్ల తెలుగు ప్రజల మధ్య విద్వేషాలు మొదలవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మనం నూతన రాజధానిని నిర్మించుకోవలసిన ఆవశ్యకత ఏర్పడుతోంది. అయితే చట్టంలో రాజధాని ఎక్కడ కట్టుకోవాలి, దానికి నిధులు ఎంత ఇస్తారు అనే విషయాన్ని ఎక్కడా పొందుపరచలేదు. అయితే మన రాష్ట్రప్రభుత్వం రాజధానిని కృష్ణానదికి ఇరువైపులా గుంటూరు, విజయవాడ మధ్యలో నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. అయితే రాజధానిని నిర్మించాలంటే, ప్రస్తుతమున్న చట్టం సరిపోదు. అందుకే ఈ రోజు ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ అథారిటీని తీసుకొస్తున్నాం. ఈ అథారిటీ ప్రణాళిక, సమన్వయం, నిర్వహణ, ఆర్థిక సహాయ నిధులను సమకూర్చుకోవటం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, క్యాపిటల్ సిటీని అభివృద్ధి పరచటం మొదలైన పనులన్నింటినీ నిర్వహిస్తుంది. ఈ అనివార్య పరిస్థితుల్లో అన్ని రాజకీయ పార్టీల వారు, పార్టీలకు అతీతంగా ఈ బిల్లును పాస్ చేసి మనం నిర్మించుకోబోయే రాజధానిని సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: We will take up the discussion in short and brief.

SRI C. RAMACHANDRAIAH: Sir, the issue is such an important one, this issue binds generations. The issue pertaining to five crore people belonging to Andhra Pradesh. Sir, you want to limit the discussion and conclude me within a few minutes. I don't think that it will serve the justice. It has got different connotations. సార్, ఇది చాలా ముఖ్యమైన నిర్ణయం. నేను రాజకీయాల జోలికి వెళ్లదలచుకోలేదు. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి ఆయన దృష్టికి ఈ విషయం తీసుకురావాలనుకున్నాను. అదేమిటంటే, మంత్రులు మాట్లాడేప్పుడు పాత విషయాల జోలికి వెళితే they are doing immense damage to the Government. నేను ఉదయమే ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారికి కూడా ఇదే విషయాన్ని తెలిపాను. ప్రతిసారి వాళ్లు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతుంటే, మా వాళ్లు కూడా అదే విధంగా రెచ్చిపోయి మాట్లాడడం అనేది బాగుండదు. దానివల్ల డ్యామేజ్ జరుగుతుంది. పెద్దల సభలో మాకున్న ప్రూడెన్స్, జ్ఞానంతో వీలైనంతవరకు సలహాలు, సూచనలు ఇస్తాం. వీలైతే మా సూచనలు ఫాలో అవండీ, లేదంటే you have your own decision.

The decision is very unfortunate Sir. ఇది ఒక రాజకీయ తప్పిదమని నేను ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. Sir, you are presuming that you have got power to select the site for the Capital. We are not denying it. ఎందుకంటే, రాష్ట్ర ప్రభుత్వానికి రాజధానిని నిర్ణయించే అధికారముందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు, తెలుగుదేశం మ్యానిఫెస్టోలో కూడా లేదు. కానీ, వారు ఉందని అనుకుంటున్నారు, దాన్ని మేము కాదనడం లేదు. కానీ ఇన్ని కోట్ల ప్రజానీకాన్ని, తరాలను ప్రభావితం చేసే నిర్ణయాన్ని, ఈ పార్లమెంటరీ డెమోక్రసీ సెటప్‌లో ఇంతమంది స్టేక్‌హోల్డర్స్ ఉంటే ఎవరి అభిప్రాయం తీసుకోకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతవరకు సమంజసమని నేను అడుగుతున్నాను. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలున్నారు, different walks of lifeలో eminent persons are also there. పార్లమెంట్‌లో చట్టం చేసినప్పుడు division has become inevitable. So, what are the facilities that can be provided to the deprived State of Andhra Pradesh. దానిపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ యం. వెంకయ్యనాయుడుగారు, ఇతరులు వెళ్లి నెగోషియేట్ చేశారు. అప్పుడు రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్రంలోని సమావేశానికి, రాష్ట్రంలోని సమావేశాలకూ హాజరవలేదు. They never made any suggestions. విభజన అడ్డగోలుగా చేశారని విమర్శించారు. కానీ, వారు ఎటువంటి సలహాలు ఇవ్వలేదు.

మ 3.40

At the same time, division has become inevitable. జరుగుతున్నది వారికి కూడా తెలుసు, కానీ వారు ఒక్క సూచనకూడా చేయలేదు. I may be constrained to say that the Hon'ble Leader of the Opposition then and the present Chief Minister has abdicated his responsibility. ఇప్పుడు తప్పులు పట్టడం ఎంతవరకు సమంజసం? వారు కొన్ని సూచనలు చేసి వాటిని అమలుచేయకుండా వుంటే అది వేరు. ఇప్పుడు అది జరిగిపోయింది. మేము ఒక నిర్దిష్టమైన స్థలానికి వ్యతిరేకం కాదు. కానీ ఇది రాబోయే తరాలను దృష్టిలో పెట్టుకొని చేయాల్సినటువంటి నిర్ణయం. ఒకటి మీరే చెబుతున్నారు – నిధుల కొరతవుంది, చాలా ఇబ్బందులు వున్నాయి, ఎక్స్‌పెండిచర్ ఎక్కువగావుంది, డెఫిసిట్ బడ్జెట్, ఇవన్నీ కరెక్టే. రాజధాని నిర్మాణం కొరకు చాలా డబ్బు అవసరం. Forest land de-notify చేయడానికి చట్టంలో ప్రొవిజన్ ఉంది. We are not advocating, not recommending, not proposing a

particular site. 30,000ల ఎకరాల ప్రభుత్వ భూమి ఒకేచోట కలిగిన రెండు మూడు స్థలాలు కూడా ఉన్నాయి. మీరు వాటిని ఎంచుకొని రాజధానిని ఏవిధంగా నిర్మించాలనుకుంటున్నారో ఆవిధంగానే ప్రణాళికలను తయారుచేయండి. మిగతా భూమిలో, అంటే ఒక 20 లేదా 25వేల ఎకరాలలో ఒక టౌన్‌షిప్‌ను అభివృద్ధిపరచండి, దానిని రూ.20,000/- లేదా రూ.30,000/-లకు ఒక గజము చొప్పున విక్రయించండి. దాని వల్ల రూ.40,000 లేదా రూ.50,000ల కోట్ల డబ్బు వస్తుంది. I don't know what are the factors that have influenced the mind of the CM to decide this particular location. I am yet to arrive at it. He is a very prudent man.

SRI BOJJALA GOPALA KRISHNA REDDY: (without mike) Central Location.

శ్రీ సి.రామచంద్రయ్య: ఆ విషయానికి వస్తే నేను చాలా చెప్పవలసివుంటుంది. అంతర్జాతీయస్థాయిలో, యూరోప్‌లో గానీ మరే ఇతరచోట కూడా రాజధాని నగరాలు సెంట్రల్‌లో లేవు, కానీ అవి బాగా అభివృద్ధి చెందాయి. ఈ దేశ రాజధాని చాలా దూరంలోవుంది. చెన్నై కానీ, బెంగళూరుకు గానీ రాజధానులు మధ్యలో లేవు. That is why I feel that, that is not a valid reason. Moreover, after the advent of technology, especially during his tenure in Andhra Pradesh, fast communication system is in place. ఈ రోజుల్లో నేను బయటకు వెళ్లి అమెరికాలో ఉన్న నా కుమారుడితో మాట్లాడవచ్చు. అటువంటి పరిస్థితులున్నప్పుడు, రాజధాని నగరం రాష్ట్రానికి మధ్యలోనే ఉండాలనేది సహేతుకం కాదని నా అభిప్రాయం. నేను ఆ ప్రాంతానికి వెళ్లాను. Sir, nowhere in the State I have seen such land. అది సంవత్సరానికి నాలుగు పంటలు పండే భూమి. అటువంటి భూమి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కూడా నాకు కనిపించలేదు. ఒక్కనెల ఖాళీగా ఉంటే ఆకుతోట వేస్తున్నారు. ఏడు/ఎనిమిది అడుగుల లోపట నీరు వస్తుంది. నీరు మాత్రమేకాదు, ఆ భూసారం తరాలు మారినా ఆ విధంగా కనిపిస్తుంది. You may locate the capital there in spite of many deficiencies, but you eliminate the river front lands. What is the necessity to forcefully acquire those lands from the ryots. నేను ఆ ప్రదేశానికి వ్యక్తిగతంగా వెళ్లాను. వాళ్లందరి అభిప్రాయాన్ని తెలుసుకున్నాను. నేనింకా చెప్పేదేమంటే అవన్నీ తెలుగుదేశానికి మద్దతు పలికిన గ్రామాలే. ఇప్పటికే మా భూములు రూ.75 లక్షలు పలుకుతున్నాయని, ఇంతకంటే మాకేం కావాలి అని వారు చెబుతున్నారు. సాంఘిక కారణాలు, ఇతర కారణాలు చెబుతున్నారు. దాదాపు 25,000 నుండి 30,000 వేల మంది వ్యవసాయ కార్మికులు వారి ఉపాధిని కోల్పోతారు. 7,000 నుండి 8,000ల మంది కౌలు రైతులున్నారు. ప్రభుత్వం ప్రకటించే కాంపెన్సేషన్ యజమానికే చెల్లిస్తారు కానీ కౌలు రైతులకు ఇవ్వరు కదా? వ్యవసాయ కార్మికులకు ఏవిధంగా పునరావాసం కల్పిస్తారు? Relief and rehabilitation is a very very important and significant aspect in setting up the industries. దీనివల్ల పెద్ద సంఘటనలు కూడా జరిగాయి. ఇది ముఖ్యమంత్రిగారికి తెలియని విషయం కాదు. I don't know why he is very particular that it should be located there. ప్రస్తుతం దేశంలో తలసరి వ్యవసాయ భూమి పడిపోతూ వున్నది. నేను చెప్పే ఆర్గ్యుమెంటు చాలా తేలికగా తీసుకునేటువంటిది కాదు. When we take a decision which affects the crores of people, we need to be very holistic. Food security is going to be a very big threat. జపాన్‌లో భూభాగం తక్కువగావుంది. అక్కడ ఒక్క అడుగు కూడా వృధా కానివ్వరు. అటువంటప్పుడు, తరతరాలుగా అభివృద్ధిచేసిన ఆ భూమిని, ఈ రోజు మనం వ్యవసాయేతర రంగానికి వినియోగిస్తే, తిరిగి అటువంటి భూమిని మనం ఎక్కడ

అభివృద్ధి చేయగలుగుతాము. దానికి ప్రత్యామ్నాయ భూమిని ఎక్కడ తీసుకురాగలుగుతారు. దానికి ఎంత పరిశ్రమకావాలో, ఎంత సమయం పడుతుందో ఒక్కసారి ఆలోచించమని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ సందర్భంలో, నేను ఎక్కువ సమయం తీసుకోకుండా ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ యం.యస్. స్వామినాథన్‌గారిని ఉటంకించదలుచుకున్నాను. ముఖ్యమంత్రిగారు ఆయన గురించి ఎక్కువగా చెబుతుంటారు. ఆయనేమన్నారంటే, "We need to concentrate on food security through protection of agricultural lands for our future generations." మనమిప్పుడు భావితరాలుంటాయి అనే ధోరణిలో పోవడంలేదు. విద్యుదుత్పత్తికి మన ఇష్టమొచ్చిన రీతిలో బొగ్గును త్రవ్వుతున్నాము. భావి తరమనేదేదీ ఉండదు, బొగ్గు కాల్చి విద్యుత్ తయారుచేస్తే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నాము. ప్రత్యామ్నాయ విద్యుదుత్పత్తి పద్ధతుల గురించి ఆలోచించడంలేదు. అదే విధంగా, వ్యవసాయం విషయంలో కూడా మనం భావి తరాలను దృష్టిలో పెట్టుకోకుండా పోతే, we will be doing lot of injustice to the future generation.

అధ్యక్షా, ప్రస్తుతం రాజధాని నగరానికి ఎంచుకున్న స్థలం, బహుశః ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా వచ్చిందేమో, అది highly susceptible for earthquakes, highly susceptible. This is not my prediction. As a layman I cannot predict. But, I can quote the reports.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః లేనిపోని అనుమాలు రేకెత్తిస్తున్నారు. తుఫాను వస్తుందేమో కానీ, భూకంపం అంటే నమ్మ శక్యంగాలేదు. అలాంటి ప్రిసిడెంట్స్ ఏమీలేవు కదా?

శ్రీ సి. రామచంద్రయ్య : అనుమానాలు కాదు, I am authenticating it with the reports of the Geological Survey of India and other agencies also, which reads thus:

"The earthquake vulnerability of the Vijayawada, even though the scientists are not ready to predict when the Vijayawada Region would be hit by the earthquake, they clearly say Vijayawada is seismically active zone."

Thus, it is recognized as Seismic Zone-III.

శ్రీ పి. నారాయణః సెస్మిక్ జోన్– III అంత ప్రమాదకరం కాదు. చెన్నై ప్రాంతమే కాకుండా, మొత్తం తీర ప్రాంతమంతా సెస్మిక్ జోన్– III గా గుర్తించబడింది.

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియావారు చెన్నై పట్టణాన్నిగానీ, ప్రాంతాన్నిగానీ సెస్మిక్ జోన్‌లో కలుపలేదు. మీరు కలుపుతానంటే నేను కాదనను. I am authenticating. ఈ రిపోర్టును మీకు పంపిస్తాను, ముఖ్యమంత్రిగారికివ్వండి. ఈ విషయాన్ని తేలికగా తీసుకోవద్దు.

డా. కామినేని శ్రీనివాస్ః ఇప్పటి వరకూ అలాంటి చరిత్రేలేదు కదా?

శ్రీ సి. రామచంద్రయ్యః అది వుంది. రిపోర్టులు ఆవిధంగా ఉన్నాయి. ఈ రిపోర్టు ప్రతులన్నీ మీకు పంపిస్తాను. మీరు గవర్నమెంటుకివ్వండి. ఇవి ఎంత అధికారికంగా ఉన్నాయో మీరే చూడండి. The paper circulated in the year 2004 by Earthquake Geology Division of Southern Region says, "High frequency value located along the

pediments lope of southwest of Vijayawada, north of Mangalagiri areas are not even suitable for single storied building.” ఆ పరిస్థితి వస్తున్నది. మీరు earthern sediments మారకుండా ఉంటాయని అనుకుంటున్నారు. ఆ విధంగా ఎప్పుడు ఉండదు. They will undergo a change. They can never be static. ఇప్పటి వరకూ రాలేదు కాబట్టి ఇక ముందుకూడా రాదని అనుకుంటున్నారు. కానీ అది సరియైనది కాదు. ఆ అప్రహెన్షన్ ఉన్నాయి. ఆ రిపోర్టులో ఇంకా ఏంచెప్పారంటే “They have warned that the City is likely to be hit by earthquakes every year due to its environmental imbalance and irregularities.” సార్ మీరు ఈ మధ్య ఎన్విరాన్‌మెంటల్ మీటింగుకు అటెండ్ అయినారు. ఎన్విరాన్‌మెంటు అనేది గ్లోబల్ లెవల్‌లో కంటిన్యుయస్‌గా మారుతూంది. That is called global warming. కాబట్టి ఇంతకు ముందు రాలేదు, ఇప్పుడు రాదు అనేది కరెక్టు కాదు.

డా. కామినేని శ్రీనివాస్: అలాంటప్పుడు ఎక్కడైనా రావచ్చు కదా? ఒంగోల్‌లో రావచ్చు, చిత్తూరులో రావచ్చు మరే ఇతర ప్రాంతంలోనైనా రావచ్చు.

శ్రీ సి. రామచంద్రయ్య: లేదు. అది ఒక సైంటిఫిక్ స్టడీ. Ongole is also included in it.

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్, బీహార్, ముంబాయి, వెస్ట్ బెంగాల్, తమిళనాడు, భువనేశ్వర్, కేరళ ఈ ప్రాంతాలన్నీకూడా గ్రేడ్-3 ప్రాంతాలుగా గుర్తింపబడ్డాయి. ఈ గ్రేడులు వాటి స్థాయినిబట్టి గ్రేడ్-1 నుండి గ్రేడ్-5గా సూచించబడ్డాయి. గ్రేడ్-5 అనేది అత్యంత ప్రమాదకరం. పైన చెప్పిన ప్రాంతాలన్నీకూడా గ్రేడ్-3 కింద ఉన్నాయి.

SRI C. RAMACHANDRAIAH: Sir, it was there in Grade-2, it was upgraded to Grade-3. That is the danger this area is going to face. I am not a pessimist.

డా. కామినేని శ్రీనివాస్: నేనదేమిటంటే, సస్పిషన్ వచ్చింది కాబట్టి, కట్టే కట్టడాలను కూడా భూకంపాలకు విత్‌స్టాండ్ అయ్యేవిధంగా కట్టుకుందాం.

మ3.50

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, ఎందుకంత కంపల్షన్. When it is prone earthquakes, what is that compelling factor. మంచి సేఫ్ ప్లేసెస్ ఉండే ప్రాంతాన్ని వదిలివేసి, ససెప్టబిలిటీ ఉన్న ప్రాంతాన్ని ఎంచుకొని, సేఫ్‌గార్డ్సుతో కడతామనే అవసరం ఏంటి అని అంటున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: రామచంద్రయ్య గారిని డైరెక్ట్‌గా అడుగుతున్నాను. Safe place అంటున్నారు, అది ఏమిటో చెబితే బాగుంటుంది.

శ్రీ సి.రామచంద్రయ్య: దీనికి ఒక కమిటీ వేశారు, Experts Committee శివరామకృష్ణ కమిటి. ఆ కమిటీలో నిష్ణాతులు ఉన్నారు. రిపోర్ట్ వచ్చిన తరువాత decision తీసుకుంటారని ఆ రిపోర్ట్‌లో ఉంది. మీరు ఆ రిపోర్టు రాకముందే నిర్ణయం తీసుకున్నారు.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః శివరామకృష్ణ కమిటీవారు విజయవాడనే సూచించారు.

SRI C. RAMACHANDRAIAH: They have not singled out any particular area, but they have opposed Vijayawada.

SRI YANAMALA RAMAKRISHNUDU: After having examined all probabilities, our Chief Minister or rather the Government has decided that place. మీకు ఏమైన objections ఉండవచ్చు and you may try to create apprehensions. కానీ నేను ఒకటే అడుగుతున్నాను, leaving aside these Committees and all that, మీ దృష్టిలో ఏదైన safe place ఉంటే చెప్పగలరా? అయితే చెప్పండి.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, ఈ 13 జిల్లాల్లో, అది తప్ప చాలా safe places ఉన్నాయి. మేమెందుకు చెప్పాలి. మా ప్రాంతానికేదో లాభం చేయాలనుకుంటున్నామని వారితో ఎందుకు అనిపించుకోవాలి. We are not recommending our area. మేము కడపలో పెట్టమని అడగటం లేదు. ముఖ్యమంత్రిగారు తిరుపతిలో పెట్టాలని ఆయన అడగటం లేదు. ముఖ్యమంత్రి గారు నిర్ణయం ఎప్పుడో తీసుకున్నారు. కాబట్టి safeplace వెతకమని అడుగుతున్నాను. Safe place లో పెట్టాలనుకుంటే తునిలో పెట్టండి.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, తుని గురించి మేము అడగలేదు. ప్రభుత్వం నిర్ణయించింది. రామచంద్రయ్య గారూ, ఒక place ఏదైన సూచించండి. మీరు ఇప్పుడు అన్ని పార్టీలను పిలువలేదన్నారు, వారి అభిప్రాయాన్ని తీసుకోలేదన్నారు. ఇప్పుడు నేరుగా అడుగుతున్నాము మీకు safe place అని ఏది అనిపిస్తుందో ఒకసారి చెప్పండి.

SRI C. RAMACHANDRAIAH: Sir, let them refer this issue to the Select Committee. We will have discussion and we will make recommendations. ఇంత important బిల్లు, ప్రజానీకాన్నీ ఇంతగా influence చేసేది, తరాల వెంబడి ఉండే irrevocable decision మీరు unilateralగా తీసుకొని ప్రజలపైన రుద్ది, ఇవాళ మీరు మళ్లీ ఎగతాళిగా మాట్లాడుతూ మీ ఆలోచనలో ఏది ఉందో చెప్పండని అంటున్నారు. దీనిని select కమిటీకి refer చేయండి. It is such an important issue, you have to refer it to the Committee. దానివల్ల నా ఒక్కడిదే కాకుండా అందరి అభిప్రాయాలు వస్తాయి.

SRI YANAMALA RAMAKRISHNUDU: Ramachandraiah garu, whole House is present here. ఎవరి అభిప్రాయం వారిని చెప్పమనండి. నాకు x place కావాలి, నాకు z place కావాలి, y place కావాలని చెప్పమనండి, మీరు కూడా చెప్పండి. ఫలాన place కావాలని చెబితే, whether that is suitable or not అనే అంశాన్ని మేము కూడా అర్థం చేసుకుంటాము.

SRI C. RAMACHANDRAIAH: This is a report titled Site characterization for Vijayawada. ఇది ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చిందని అనుకున్నాను. మరి ఆయన దృష్టికి రాలేదేమీ! It's a very big report. It is submitted by Geological Survey of India, Southern Region. Through this Report, Vijayawada has been upgraded to

Seismic Zone-II to Seismic Zone-III. ఇది అటువంటి ప్రమాదకరమైన పరిస్థితి. కాబట్టి మీరు ఎక్కడైనా పెట్టుకోండి కానీ భావితరాలు safe గా ఉండేవిధంగా, వాళ్లకు ఇబ్బంది లేకుండా చూడండి. ఏ ఒక్క చిన్న సంఘటన అయినా చాలు అప్పుడు no regrets.

SRI YANAMALA RAMAKRISHNUDU: There is no clarity in the mind of LoP. ఎందుచేతనంటే...

SRI C. RAMACHANDRAIAH: What type of clarity you need?

SRI YANAMALA RAMAKRISHNUDU: I need what is your suggestion regarding location of capital.

SRI C. RAMACHANDRAIAH: When you are posing a question strategically, my answer is also strategic. I only want the Government to select a safe place.

శ్రీ యనమల రామకృష్ణుడుః మేము ఈ ప్రాంతాన్ని సెలక్ట్ చేశాము.

శ్రీ సి.రామచంద్రయ్యః అది సేఫ్ కాదంటున్నాము.

శ్రీ యనమల రామకృష్ణుడుః మరి ఏ ప్రాంతం సురక్షితమో చెప్పండి.

SRI C. RAMACHANDRAIAH: You refer it to the Committee.

SRI YANAMALA RAMAKRISHNUDU: No, no. We need not. ఈ రోజు మాట్లాడుతారు. Each Member can suggest one place.

శ్రీ సి.రామచంద్రయ్యః మేమే కాదండి, ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు, నిష్ణాతులున్నారు, జియలాజికల్ సర్వేవారున్నారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః రామచంద్రయ్యగారూ, నా రెండవ ప్రశ్న ఏమిటంటే, ఈ ప్రాంతం వద్దని అంటారా?

శ్రీ సి.రామచంద్రయ్యః నేను సేఫ్ ప్లేస్ సెలక్ట్ చేయమంటున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః సేఫ్ ప్లేస్ అంటే ఏమిటి? ఇది వద్దని అంటారా?

SRI C. RAMACHANDRAIAH: If you certify that it is a safe place, you will go down in the history. If you are prepared for that, I don't have any objection.

శ్రీ యనమల రామకృష్ణుడుః మానవ చరిత్రలో మాకు తెలిసినంత వరకు 62 సంవత్సరాలు, నాకు తెలిసి కాని, నా పూర్వీకులకు తెలిసినంతకాలంలో కానీ ఆ ప్రదేశంలో ఎప్పుడూ భూకంపాలు రాలేదు. దాదాపు 100 సంవత్సరాల ముందు చూసినప్పుడు కూడా రాలేదు. ఇప్పుడు కొత్తగా రామచంద్రయ్యగారు ఆ రిపోర్టు వచ్చింది, ఈ రిపోర్టు వచ్చింది, భవిష్యత్తులో వస్తుందని అంటున్నారు. ఇదంతా చేసి రైతుల మధ్య కానీ, అక్కడున్నటువంటి ప్రజల మధ్య కానీ ఇలాంటి అపోహలు దయచేసి create చేయవద్దు. పాత historyలో కానీ, 100 సంవత్సరాల ముందు కానీ ఎక్కడా జరగలేదు, జరిగిఉంటే చెప్పండి.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, ఇంతకుముందు అటువంటివి జరిగి ఉంటే ఇప్పుడు ఇంత discussion చేయాల్సిన అవసరం ఏముంది? అక్కడ రాజధాని పెట్టవద్దని ప్రజలే మీకు చెప్పారు. I am quoting scientific information. మీరు దాన్ని reject చేసి proceed అయితే మీరు వెళ్లండి, నేను అడ్డుచెప్పను. కానీ such an important bill should be referred to the Select Committee. You have to take the opinion of all the strata of the society. శాస్త్రజ్ఞులనూ, అన్ని వర్గాల నిష్ణాతులను, జియాలజికల్ సర్వే నిపుణులను పిలిపించి discuss చేసిన తర్వాతనే మీరు నిర్ణయం చేయండి. మీరు ఆ దిశగా వెళ్లకుండా, మీకు ఏది ఇష్టం ఉందో దాన్ని చెప్పండి అంటే దాని భావం ఏంటి? మాకు ఏది ఇష్టం లేదు, మాకు safe place ఇష్టం.

MR. CHAIRMAN: Right sir, go to next point.

SRI YANAMALA RAMAKRISHNUDU: One thing I want to clear Sir. We don't want to refer it to the Select Committee. వారికి ఏమైనా అభిప్రాయాలు ఉంటే ఇక్కడే చెప్పమనండి. హౌస్ అంతా చర్చిస్తుంది. మేము నోట్ చేసుకుంటాము. If there is any valid thing, then we will follow it.

SRI C. RAMACHANDRAIAH: Sir, let the answer come from the Hon'ble Chief Minister.

MR. CHAIRMAN: He has given his answer.

SRI C. RAMACHANDRAIAH: In between intermittently how can they disturb me Sir. What is this? నేను మాట్లాడేదేదో మాట్లాడుతాను, తరువాత వాళ్ల అభిప్రాయాలు వారు చెబుతారు, వాళ్ల నిర్ణయాలు వారు తీసుకుంటారు. మేమేమి అభ్యంతరం పెట్టడం లేదు.

MR. CHAIRMAN: Please discuss the next point.

SRI C. RAMACHANDRAIAH: Sir, it is nothing but tyranny of majority.

MR. CHAIRMAN: Argument creates heat, discussion gives light.

SRI C. RAMACHANDRAIAH: What do you brand it Sir? Is it a discussion?

MR. CHAIRMAN: I don't know. Please proceed.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, ట్రెజరీ బెంచెస్‌లో టాలరెన్స్ లెవల్స్ మరీ ఇంత పడిపోతే ఎలా? నేను ఒక కథ చెబుతాను, 1962లో చైనా యుద్ధం జరిగినప్పుడు కౌల్ Army General ముందువరుసలో ఉంటాడు. యుద్ధం జరుగుతున్నపుడు డిస్‌గ్రేస్‌ఫుల్‌గా వెనుతిరిగి వస్తాడు. పార్లమెంటులో ప్రధానమంత్రిగారు ఒక ప్రకటన చేస్తే, చాలా హీటెడ్‌గా discussion జరుగుతుంది. ఆయన చాలా అవమానకరంగా ఫీల్ అవుతాడు. తరువాత రోజు ఉదయం శంకర్స్ వీక్లి అనే ప్రఖ్యాత మ్యాగజైన్‌లో నెహ్రూపై చాలా అవమానకరంగా ఒక కార్టూన్ వేశారు. ఆ రోజు సాయంత్రం ఒక సోషల్ dinner ఉంటే నెహ్రూగారు వెళ్లారు, శంకర్‌గారు అక్కడికి వెళ్లారు. నెహ్రూగారు హాల్లోకి వెళుతూనే మొదట శంకర్ దగ్గరకు వెళ్లి congratulate చేసి "You have truly depicted the picture" అని చెప్పారు. అది సార్ టాలరెన్స్. వీళ్లేమో ప్రతిదానికి ఈ విధంగా రియాక్ట్ అవుతున్నారు. మేమేదో సలహాలు ఇస్తాము, మీరు సలహాలు తీసుకోండి. మేము కూడా ప్రజల మేలు కోరే చెబుతున్నాము. మేము ఇటువైపు కూర్చున్న మాత్రాన దుర్మార్గులము, రాక్షసులము కాదు కదా?

మిస్టర్ ఛైర్మన్‌ః రామచంద్రయ్య గారూ, అప్పుడు మీరు అక్కడ కూర్చు న్నారు, ఇప్పుడు ఇక్కడ కూర్చున్నారు. Leader of the House, LoP అయ్యారు, LoP గారు లీడర్ ఆఫ్ ది హౌస్ అయ్యారు. That makes very difference in democracy.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, నేను ప్రభుత్వానికి helpful గానే చెప్పడానికి ప్రయత్నిస్తున్నాను. Judicial interventions are going to come in this.

సా. 04.00

మీరు ఎందుకు అన్ని అవకాశాలు ఇస్తారు ఎందుకు ఆలస్యం చేసుకుంటారు? ఇక్కడేమో వీళ్లు వెళ్లి పొమ్మంటున్నారు. పౌరుషం ఉందా లేదా, ఉప్పు, కారం తిన్నావా, లేదా అని ఒక మంత్రి అంటే తొందరగా వెళ్లాలనే ఉన్నాము. మీరు చేసిన దానికి లీగల్ సమస్యలు వస్తాయి. ఎప్పుడు అవుతుందో, ఎప్పుడు గట్టెక్కుతుందో అనుమానం. రాజధాని కట్టాలనే మేము అనుకుంటున్నాము. రీజనబుల్ గవర్నెన్స్‌కి ఏమేమి అవసరమో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా తొందరగా క్రియేట్ చేయండి. తరువాత మీ ఫాంటసీ ప్రకారము మీరు ఏమి చేసుకుంటారో అది చేయండి, మేమేమి కాదనడం లేదు. కనీస అవసరాలు ఏం ఉన్నాయో అవన్నీ ప్రొవైడ్ చేయండి, తప్పకుండా తొందరగా వెళ్లిపోదాం. సార్ నేను ఒక ఉదాహరణ చెబుతాను. మా ఇంటి ముందర రోడ్డు వైడెనింగ్ అయ్యి రెండున్నర సంవత్సరాలు అయ్యింది. ఒక భవనము కూడా కట్టలేదు. ఇప్పటికీ కోర్టులో ఉంది. కడప జిల్లా దాటి ఆ లిటిగేషన్ రాలేదు. ఇటువంటి లీగల్ సిస్టమ్ ఉంటే ఇక్కడ లీగల్‌గా భూమి యజమానులకి ఇన్ని అధికారాలు ఉన్నప్పుడు మీరేదంటే అది చేస్తామంటే ఎలా అవుతుంది? అది కష్టం సార్, మీకు మరీమరీ సలహా ఇస్తున్నా, మీరు లిటిగేషన్ లేని సేఫ్ ప్లేస్ చూడండి. దాని ప్రకారం రెవెన్యూ వచ్చే ఆలోచనలు ఉన్నాయి. వేరే ఇంట్రస్ట్, వేరే ఆలోచనలు ఉండి చెబుతున్నామని అనుకోవడం పొరపాటు, అటువంటిది లేనేలేదు. మా ప్రాంతంలో రాజధాని పెట్టమని మేము అడగడం లేదు, ఎక్కడ అయినా సేఫ్ ప్లేస్‌లో పెట్టండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, రాజధాని గురించి నేను చాలాసార్లు చెప్పాను, మీరు కూడా వినే వుంటారు. రాజధాని ఎక్కడ అంటే అక్కడ పెడితే అభివృద్ధి కాదు అధ్యక్షా, ఆ విషయం చాలా సార్లు పదే పదే చెప్పిందే. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండాలి. ఇక్కడ హైదరాబాదు, సికింద్రాబాదు ఎప్పటినుంచో ఉన్నాయి. దీనికి ప్రక్కనే సైబరాబాదు వచ్చింది. ఎందుకు వచ్చింది? హైదరాబాదు, సికింద్రాబాదు సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగపడింది. ఐ.టి.కి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి ప్రాధాన్యత ఇచ్చాము. దీని తరువాత ఒక్కొక్కటి వచ్చాయి. వైద్యశాలలు, ఎంటర్‌టైన్‌మెంట్, షాపింగ్‌మాల్స్, ఇంకా కొన్ని సౌకర్యాలు, మార్పులు వచ్చాయి. ఒక ఎంప్లాయిమెంట్ జనరేషన్, ఎకానమీ బిల్డప్ కావడం, మిగులు బడ్జెట్ రావడం ఇవన్నీ కూడా ఎలా వచ్చాయంటే సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన వచ్చాయి. గుజరాత్ రాజధానిని అహ్మదాబాదుకు దూరంగా గాంధీనగర్‌లో కట్టారు, ఏమైంది? ఇటీవల కాలంలో మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత కొంత అభివృద్ధి అయ్యింది తప్ప అది కూడా ఇప్పటికీ కలవలేదు. గాంధీనగర్‌కు వెళ్లి ఆఫీసు పనులు చూసుకుని సాయంత్రానికి అహ్మదాబాదుకు వెళ్లేవారు. నయా రాయపూర్ కట్టారు, అక్కడ 20 శాతం అదనంగా ఇంటి భత్యము ఇస్తే తీసుకుంటున్నారు, క్వార్టర్స్ తీసుకుంటున్నారు, కానీ ఎవరూ ఉండడంలేదు. నేరుగా రాయపూర్ పోతున్నారు అక్కడ నుండి ఉదయం ఆఫీసులకు పోతున్నారు, సాయంత్రం వస్తున్నారు, ఇది వాస్తవం. ఇలాంటివి పట్టుకుని మీరు ఎక్కడనో పెట్టండి

అంటున్నారు. ఇంతవరకూ అక్కడ చరిత్రే లేదు ఏదో జరుగుతుంది అని మనము ఊహించుకుంటున్నాము. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాదులో కూడా ఒక రోజు రాత్రి జుబ్లిహిల్స్‌లో రెండు, మూడు సార్లు భూకంపం వచ్చిందంటే అక్కడికి నేను వెళ్లాను. కాన్ఫిడెన్స్ ఇచ్చాం, ఏమీ కాలేదు. ఇలాంటివి లేనిపోని అనుమానాలు మనమే క్రియేట్ చేయడం మంచిది కాదు. నిన్న కూడా అసెంబ్లీలో చూశాను. లాజిక్ బై లాజిక్ మాట్లాడుతున్నారు. ఇప్పుడు అటుఇటుగా అదే అయ్యింది. పొమ్మన్నారు, తరువాత పోతే లిటిగేషన్ మాట్లాడారు. అంటే ఇప్పుడు ఉద్దేశ్యం ఏమిటి? లిటిగేషన్ పడిపోతుందని రాలేదు. నిన్న కూడా అదే అడిగాను. మొదట లిటిగేషన్ తీసుకోవాలంటే చట్టం అమలుచేయాలి. మేము తీసుకోలేదు. వాళ్లే ఇస్తే ఏమిటి? ఇచ్చినా కాదు. నాలుగు రోజులు అయిన తరువాత రాజధాని అక్కడ కాదు, నూజివీడులో ఉంది, ఇటుప్రక్క వినుకొండలో ఉంది, ఇంకో ప్రక్క ఒంగోలులో ఉంది అక్కడికి ఎందుకుపోరు ఇలాంటి లాజిక్స్ అన్ని వస్తున్నాయి. కాని మనం ఆలోచించాల్సింది రాజధాని అనేది మనం కావాలని కోరుకున్నది కాదు. ఫోర్స్‌డ్‌గా మనల్ని సంక్షోభంలో పడేశారు. పడేసిన తరువాత చాలాసార్లు చర్చించాము. చర్చించిన తరువాత మరలా ఒక రాజధాని పెట్టుకుని అక్కడ ఒక సస్టైనబుల్ ఎకనామిక్ యాక్టివిటీ, ఒక డైనమిక్ సిటీ, ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ఉండేవిధంగా చేయాలి. రెండవది, ఒక లివబుల్ సిటీగా మనం తయారుచేసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు ఒక ఐదు కోట్ల జనాభాకి ఎక్కడోచోట రాజధాని కట్టుకుని, ఒక అడ్మినిస్ట్రేటివ్ రాజధాని కట్టుకున్నంత మాత్రాన మనం సాధించేది ఏమి ఉండదు. అలాంటివాళ్లు చెప్పినట్లుగా అయితే చాలామంది కట్టడానికి రెడీగా ఉన్నారు. ఆరు నెలలలో కావాలంటే మొత్తం ఆఫీసు తక్కువ వ్యయంతో కట్టిస్తాం. అదే పని మీద ఉంటే మనం పోవచ్చు, ఉదయం పది గంటల నుండి నాలుగు, ఐదు గంటల వరకు ఆఫీసుల్లో ఉండొచ్చు. సాయంత్రం సిటీకి వచ్చి మరలా పోవచ్చు. మన తహసీల్‌దారు కార్యాలయం ఉంది, ఎవరూ ఊరులో స్థలాలు ఇవ్వరు, ఎక్కడ కడతారు? భూమి ఉందని మూడు, నాలుగు కిలోమీటర్లు అవతలకు వెళతారు. తహసీల్‌దారు పోతే ఓపెన్ చేస్తారు, లేదంటే ఓపెన్ చేయరు. ఆ టైపు చేద్దాం అనుకుంటున్నారు వారు. రాజధానికి లైఫ్ లేకుండా, యాక్టివిటీ లేకుండా చేసి ఒక అడ్మినిస్ట్రేటివ్ రాజధానిగా పెట్టుకుంటే ఏం వస్తుంది? ఏదీ వచ్చే పరిస్థితి ఉండదు. ఈరోజు కొన్ని సిటీలు చూస్తే – విశాఖపట్టణం ఒక కార్నర్‌లో ఉంది, విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి అన్ని కలుపుకుంటే కూడా ఇరవై, ఇరవై ఐదు లక్షల జనాభా ఉంటుంది. ఇంకా తిరుపతి జనాభా చూస్తే మూడు లక్షలే ఉంది. ఇవన్నీ మనం చూసినప్పుడు ఒక సెంటర్ ప్లేస్ ఉండాలి. రెండవది వాళ్లు చెప్పినట్లు మూడు, నాలుగు పంటలు పండుతాయి. నీళ్లు మూడు, నాలుగు పంటలకి వస్తాయి కదా? రాజధానికి నీరు కావాలి కదా? ఆ నీరు అక్కడ మిగిలితే, రాయలసీమకు పోతే డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకుంటే ఇంకా మూడు, నాలుగు రెట్లు పంటలు పండుతాయి కదా? ఎందుకు ఆ దృష్టితో వ్యవహరించరు? ఇంకొకటి ఆలోచిస్తే అక్కడ ఉండేవాళ్లు ఇష్టపడితే మనం ఎందుకు వ్యతిరేకించాలి? వాళ్లందరూ ఇష్టపూర్వకంగా ఇక్కడ రాజధాని పెడితే బాగుంటుది, మేము కూడా గర్వపడుతున్నాము, మా వాళ్లంతా ఎంప్లాయిమెంటు కోసం అమెరికా పోయారు, మా ఊరుకు రాజధాని వస్తే అందరూ వస్తారు, ఇక్కడ ఎకనామిక్ యాక్టివిటీ వస్తుంది, మేము కూడా గర్వపడుతున్నామని ఆ ప్రాంతం వారు అనుకుంటూ ఉంటే అన్నింటికి ఒక సయోధ్య కుదిరిన తరువాత కూడా క్లోజ్ అయిన ఇష్యూని మళ్లీ ఓపెన్ చేస్తూ కూర్చుంటే ముందుకు పోతున్నామో, వెనక్కి పోతున్నామో మీరు ఒకసారి ఆలోచించండి.

ఈరోజు సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. ఇక్కడ కూడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. అయితే, తెలుగు వారి మధ్య ఉన్న వైరుధ్యాలు, నేను అన్నానని కాదు, అది వాస్తవం. ఆరోజు బిల్లులో సక్రమంగా పెట్టలేదు. మీరు మాట్లాడారా అన్నారు. నిజమే మేము మాట్లాడలేదు. ఎవరు పిలిచారు మమ్మల్ని? ఏ పార్టీకైనా సమాచారం ఇచ్చారా? ఇవ్వలేదు. ఆరోజు ఏమని అడిగారు? చెప్పండి. అంటే మీరు ఏదోకటి చెప్పండి, మా ఇష్టం ప్రకారం మేము చేస్తాము. మీకు ఇక్కడ ఇంత ఆదాయం ఉంది, ఇంత అప్పు ఉంది, ఇక్కడ ఇన్ని కాలేజీలు ఉన్నాయి, లేకుంటే ఇక్కడ ఇన్ని సమస్యలు ఉన్నాయి, ఇక్కడ రాజధాని ఉంది, ఈ విషయాల మీద మీరు చెప్పండి అంటే చెబుతాము. ఏదీ కాకుండా, మీరు రండి, ఏదో చెప్పండి మేము రాసుకుంటాము, కానీ మా ఇష్టప్రకారం మేము చేస్తాం అన్నారు. అదే రకంగా చేశారు. భారతదేశ చరిత్రలో ఎక్కడైనా ఒక రాష్ట్ర విభజన ఈ విధంగా జరిగిందా? ఎన్నికల ముందు జరిగిందా? కాంగ్రెస్ వాళ్లు సఫర్ అయ్యారు, అయినా వారి పార్టీ పట్టించుకోదు. పట్టించుకోలేదు కాబట్టి లాస్ట్‌కి దాని ఫలితాలు ఎలా వచ్చాయో మనం చూశాము. భావితరాల గురించి మాట్లాడారు. అదే నేను దృష్టిలో పెట్టుకున్నాను. రాజధానిని ఎక్కడో కట్టి ఇప్పుడున్న వెనుకబాటుతనాన్ని అదే మాదిరిగా కంటిన్యూ చేసుకునేకంటే, ఈరోజు జపాన్ ఉంది ఎన్ని సైక్లోన్స్, తుఫానులు వచ్చాయి. ఆదేశం తట్టుకోలేదా? బ్రహ్మాండంగా తట్టుకుంది. ఇక్కడ వస్తాయని ఊహించుకోవడం కరెక్ట్ కాదు. విశాఖపట్టణంలో తుఫాను వస్తుందని ఎక్కడైనా రాశారా? అంత నష్టాన్ని కలిగిస్తుందని ఎవరైనా అనుకున్నారా? ఈ ప్రక్కకి వచ్చేది ఆ ప్రక్కకు పోయివుంటే విశాఖ నగరానికి వచ్చేది కాదు. వచ్చింది హిట్ చేసింది. అలా అని భయపడిపోయామా? భయపడలేదు, రికవరీ చేసుకుంటున్నాము, ముందుకు పోతున్నాము. తీరప్రాంతంలో ఉండే ఉపయోగాలు మనకున్నాయి. చిన్న, చిన్న తుఫానులు కూడా వస్తాయి. మనం అనుకోవలసిన అవసరం ఉంది, అది వాస్తవం కూడా. అయితే, అక్కడ చూసినట్లయితే సముద్రం మొత్తం 18 మీటర్లు డీప్ వాటర్ పోర్ట్‌లు ఉన్నాయి. సౌత్ ఈస్ట్ ఏషియన్‌కి ఇది ఒక హబ్ గా తయారవుతుంది. లాజిస్టిక్ హబ్‌గా తయారుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఒక్కోసారి నీళ్లలేక కరువుతో ఎంతో బాధ పడుతున్నాము. 5 సంవత్సరాలలో 4 సంవత్సరాలు కరువుతో బాధపడుతున్నాము. ఈరోజు రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం 15 సంవత్సరాలలో 12 సంవత్సరాలు కరువుతో ఉంది. ఇండియాలో తక్కువ వర్షపాతం మన రాష్ట్రంలో నమోదు అవుతుంది, ఒకప్రక్క కరువు ఉంది, మరోప్రక్క తుఫాను ఉంది. అయితే దీనిని ఏవిధంగా అధిగమించాలో ఆలోచించాలి, కాని ప్రతి ఒక్కసారి దీనినే డిబేట్‌గా తీసుకోవడం కరెక్టు కాదు.

సా.4.10

అధ్యక్షా, మేము అన్ని ఆలోచించుకుని నిర్ణయం తీసుకున్నాము. రాజధాని గురించి నిర్ణయం తీసుకున్నామని మీకు ఎవరు చెప్పారని వారు ఆ రోజు అడిగారు? విజయవాడ పరిసరాలలో రాజధాని ఉంటే బాగుంటుందని 80 శాతం మంది ప్రజల అభిప్రాయం. మీరన్నట్టుగా కృష్ణానది నీరు ఉంది. రెండోది విజయవాడ, గుంటూరు, తెనాలి ఇవన్నీ కలిసి ఉండడం వల్ల సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వచ్చి అభివృద్ధి చేయడానికి అవకాశం కలుగుతుంది. అందులోను అవి రాష్ట్రానికి మధ్యలో ఉన్నాయి. Information Technology అందుబాటులో ఉండే advantage రాజధానికి ఉండాలి. మనమందరం ఈ సభలో కూర్చుని చర్చలు చేస్తున్నాము. అంతేకాని Information Technology అందుబాటులో ఉందని video Conference ద్వారా ఇంట్లో కూర్చుని కౌన్సిలులో చర్చలు చేయలేము. కౌన్సిలు సమావేశాలు జరగాలంటే ఇక్కడకు రావాల్సిందే. అడ్మినిస్ట్రేషన్

జరగాలంటే సెక్రటేరియట్‌కి వెళ్లాల్సిందే. అక్కడ నుండి మరల డైరెక్టరేట్స్‌కి వెళ్లాల్సి ఉంటుంది. అందుకనే అనువైన ప్రదేశమని చర్చజరిపి, డిసైడ్ చేశాము. దీనిమీద చాలా డిబేట్ చేశాము. మళ్లీ ఆ విషయాన్ని తోడడం కంటే అందరం కలిసి దానిని ఏవిధంగా నిర్మించాలి, ఏమి చేస్తే బాగుంటుంది, ఏ విధంగా సహకారం అందించాలని చర్చిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. అందుకే మేము చాలా స్పష్టంగా, విస్తారంగా చర్చలు జరిపాము, రైతులతో మాట్లాడాము. మొట్టమొదటిసారి రైతులందర్నీ కలిసి, భూసేకరణకి వారిని ఒప్పించాము. ఒకరిద్దరికి కొన్ని కారణాల వల్ల ఇష్టం లేకపోవచ్చు కానీ, ఆ ఇష్టం లేని వాళ్లు వ్యవసాయం చేస్తారా? చేయరు. వాళ్ల అభిప్రాయమేమంటే మా భూమి విలువ పెరిగింది కాబట్టి మేము దానిని ఎక్కువ రేటుకి అమ్ముకుంటాము. నేనేమంటున్నానంటే అందరికి ఒక పద్ధతి ప్రకారం విలువ కట్టిస్తాం, మీరు అమ్ముకోవాలన్నా కూడా infrastructure తయారు చేయాలి. 50 శాతం infrastructureకి పోతుంది. మిగిలిన కమర్షియల్ ల్యాండ్‌కి 1000+300, మిగిలిన దానికి 1000+200 ఇస్తాము. అసైన్డ్ ల్యాండ్‌కి దామాషా ప్రకారం ఇస్తాము. ఇంకా లేబర్ విషయం మాట్లాడారు. లేబర్ ఎక్కడున్నా ఈ సమస్య ఉంటుంది. వాళ్లకు నెలకు రూ.2,500 ల చొప్పున పదేళ్లు ఇస్తామని హామీ ఇచ్చాము. 25 లక్షల రూపాయలు వడ్డీలేని రుణాలు ఇస్తామని కూడా వారికి హామీ ఇచ్చాము. ఇలా ప్రతి ఒక్కరికి కూడా ఒక నిర్దిష్ట మైన హామీ ఇచ్చి భారతదేశ చరిత్రలో ఎక్కడా ఇవ్వని ప్యాకేజీలు ఇచ్చాము. ఎందుకంటే ఈరోజు ల్యాండ్ అక్విజిషన్ తక్కువకే వస్తుంది, కానీ దానికి కొంత సమయం పడుతుంది. మనం ఇచ్చే రేటు రెండున్నర రెట్లు ఎక్కువ ఉంది. అక్కడ భూమి రేటు 4 లక్షల నుంచి 8 లక్షల వరకు ఉంది. కానీ భూసేకరణ వల్ల రైతులకు నష్టం వస్తుందని నా ఉద్దేశం. ఈ అభివృద్ధిలో రైతులు భాగస్వామ్యం కావాలి. అందుకని మనం ఈ రోజు ల్యాండ్ పూలింగ్‌కు వెళ్లాము. వారందరితో రెండు, మూడుసార్లు మాట్లాడాము. రామచంద్రయ్య గారు కూడా అక్కడకు వచ్చారు. కానీ, వాళ్లు వెళ్లిన ఉద్దేశం వేరు.

శ్రీ సి.రామచంద్రయ్య : మాకు వేరే bad intentions ఏమి లేవు సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: రామచంద్రయ్యగారూ, intention ఏమైనా కావచ్చు మీరు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు వెళ్లారు. మీరు కూడా మాట్లాడారు. నేను ఎవరిని తప్పు పట్టడం లేదు. మనమందరం ఇక్కడ కూర్చుని పొలిటికల్ అజెండా లేకుండా అందరూ మమ్మల్ని సమర్థిస్తారనుకోవడం మా పొరపాటు. కానీ మీరు అలా చేయరు. ఎందుకంటే ఎవరి పొలిటికల్ అజెండా వారికి ఉంటుంది. ఒక్కొక్క రాజకీయ పార్టీకి ఒక్కొక్క ఆలోచన ఉంటుంది. మీరు ముందుకు పోతుంటారు. కానీ మీరందరూ ఇచ్చిన ఫీడ్‌బాక్ తీసుకుని మీకు ఏది కరెక్ట్ అనే నిర్ణయం తీసుకునే హక్కు ఎక్కడుందని మీరన్నారు. కేంద్రప్రభుత్వానికి ఎక్కడైనా అధికారం ఉందా? రాజధాని నిర్ణయించకుండా రాష్ట్రవిభజన చేసే అధికారం ఉందా? కొత్త ప్రభుత్వానికి నిర్ణయం వదిలిపెట్టవచ్చు కదా? మీరు కమిటీ ఎందుకు వేశారు? కొత్త ప్రభుత్వం కంటే కమిటీకి ఎక్కువ బాధ్యత ఉంటుందా? వాళ్లకు ఏ బాధ్యత ఉంటుంది? వాళ్లు ఎక్కడినుండో వచ్చారు. వాళ్లు కూర్చొని ఏదో చేశారు. వాళ్ల వద్దనుండి నాలుగు రిపోర్టులు వచ్చాయి. మేము కూడా వాళ్లకు అదే రిప్రజెంట్ చేశాము. వాళ్లు అటుఇటు కాకుండా కన్ఫ్యూజ్ చేశారు. దానిని కూడా చర్చించిన తరువాతనే ఒక నిర్ణయం చేశాము. కేంద్రప్రభుత్వం వారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇది రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన విషయం, రాజధాని నిర్ణయం వాళ్లు తీసుకుంటే మేము సపోర్ట్ చేస్తామన్నారు. మేము కూడా ఏకపక్షంగా కాదు, చాలా చర్చించాము, ఫైనల్‌గా ఈ నిర్ణయం

తీసుకున్నాము, దయచేసి దీనిని ఇంతటితో ముగించి, ముందుకు ఎలా పోవాలనే విషయంలో మీ సలహాలు కూడా తీసుకుంటాము, మీరు ఇచ్చే మంచి సలహాలు పరిగణనలోకి తీసుకుని, మనం ప్రణాళిక తయారు చేసుకుందాము. దయచేసి సహకరించమని మళ్లీ మిమ్మల్ని కోరుతున్నాము. వీలైనంత త్వరగా పూర్తి చేయమని కోరారు. త్వరగా పూర్తి చేయాలంటే అందరి సహకారం ఉంటే తప్ప అది సాధ్యం కాదు. ఈ రోజు సింగపూర్ ప్రభుత్వం కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది. వాళ్లు ఒక రిపోర్టు తయారు చేస్తున్నారు. రిపోర్టు తయారు చేసిన తరువాత ట్రాన్స్‌పరెంటుగా ఏ విధంగా పెట్టుబడులు రావాలి, ఎవరెవరు తీసుకురావాలో అన్నీ తీసుకువస్తాము. ఎప్పటికప్పుడు అన్ని విషయాలు ప్రజలముందు ఉంచుతాము. మాకు ఏ మాత్రం స్వార్థం లేదు. ఈ రాష్ట్రం బాగుండాలి. మంచి రాజధాని నిర్మించుకోవాలి. ఈ రోజు మనకు ఎదురైన ఈ సంక్షోభాన్ని ఒక సవాలుగా తీసుకోవాలి. దీనిని ఒక అవకాశంగా తీసుకొని మనం కూడా ఒక మంచి రాజధానిని నిర్మాణం చేయగలుగుతాము. 21 వ శతాబ్దంలో ఇది ఒక అవకాశం. రాబోయే 22 వ శతాబ్దంలో కూడా అనుకూలమైన రాజధానిని, లివబుల్ సిటీగా మనం తయారుచేసుకోవలసిన అవసరం ఉంది. దానికి ముందుకు రావాల్సిందిగా మరొక్కసారి మీ అందరినీ కోరుకుంటున్నాను. మేము మొత్తం 27 పాయింట్లతో ఏమేమి ఇస్తామో చెప్పాము. అవన్నీ ఉన్నాయి. దయచేసి దీనిని ఇంకా కాంట్రవర్సీ చేయకుండా అందరం కలిసి ఏకగ్రీవంగా ముందుకు వెళితే ఇంకా ఎక్కువ శక్తి వస్తుంది, త్వరగా పూర్తి చేసే అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి సహకరించవలసిందిగా మరొక్కసారి కోరుకుంటున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షం వాళ్ల సహకారం కావాలని కోరినందుకు మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాము. ఇప్పుడున్న వాతావరణంలో ప్రతిపక్షం వాళ్లని గుర్తించడమే మేము పెద్ద వరంగా అనుకుంటున్నాము. నేను చెప్పిన కాంటెక్స్ట్ డిఫరెంట్ సార్, ముఖ్యమంత్రిగారు చెప్పింది వేరు. Every sin has a justification Sir. నేను వేరేగా అర్థం చేసుకున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను హైదరాబాదుని అభివృద్ధి చేసినప్పుడు అన్నీ ఇక్కడే చేశారని కొంతమంది అన్నారు. ఆ రోజు హైటెక్ సిటీ కట్టినా, మరొకటి కట్టినా, ఆరోజున్న పరిస్థితుల్ని బట్టి ఇక్కడ అభివృద్ధి చేశాము. తెలుగువారి కోసం అభివృద్ధి చేశాము. ఈరోజు కొన్ని పరిస్థితుల కారణంగా కొన్ని నిర్ణయాలు జరిగాయి. దానికి కూడా బాధపడ్డాము. అది గతం. ఇప్పుడు దాని కంటే బాగా చేస్తామనే ఒక నమ్మకం వచ్చింది. ఒక్కో రోజు ముందుకు పోతుంటే అక్కడుండే పరిస్థితులు చూసిన తరువాత హైదరాబాదుని ఆ రోజు అభివృద్ధి చేసిన దానికంటే ఇంకా ఎనర్జీ లెవల్ ఎక్కువ వచ్చే పరిస్థితి ఉంది. దానికి కారణం అక్కడ పుష్కలంగా వనరులు ఉన్నాయి. కానీ తాత్కాలిక ఇబ్బందులున్నాయి. ఈ ఇబ్బందులను అధిగమించే శక్తి, సామర్థ్యం మనకు ఉంది. అక్కడ వనరులు ఉన్నాయి కాబట్టి భయపడే పని లేదు. అనవసరంగా ప్రతి దానికి ఇది తప్పు అనుకుంటే తప్పుగానే ఉంటుంది, ఒప్పు అనుకుంటే ఒప్పు గానే ఉంటుంది. ఒక నిర్ణయం చేసిన తరువాత కారణం లేకుండా పెట్టుకుంటే ఏం జరగదు కాబట్టి దయచేసి రామచంద్రయ్య గారు పూర్వాపరాలు వదిలేసి, అనుమానాలు క్రియేట్ చేయడం వదిలిపెట్టి మనం ఎప్పుడూ జరగనిది జరుగుతుందనడం కరెక్ట్ కాదు. మనం బయటకు

వెళతాము, యాక్సిడెంట్ జరుగుతుందా? వెళ్లినప్పుడు యాక్సిడెంట్ జరగొచ్చు, జరగకపోవచ్చు. యాక్సిడెంట్ జరుగుతుందని బయటకు వెళ్లడం మానేశామనుకోండి, ఏం చేస్తాం ఏం చేయలేము. చరిత్రలో ఎప్పుడూ లేని దానికి మనం భయం తెచ్చుకుని మనం బయటకు వెళ్లకూడదు. బయటకు వెళితే పిడుగు పడుతుందని బయటకు పోకూడదు అనే ఆలోచన మనలో ఉండకూడదు. కాబట్టి ఇవన్నీ వదిలేసి, మనస్ఫూర్తిగా అందరూ సహకరించండి, రాజధాన్ని నిర్మిద్దాం. మీ అందరి సహకారం తీసుకుని ఎప్పటికప్పుడు ముందుకు వెళతాము. దయచేసి సహకరించవలసిందిగా మరొక్క సారి కోరుకుంటున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, నేను మరొక్క సారి మనవి చేస్తున్నాను, మేము సహకరిస్తాము. మా సహకారం అవసరం లేకుండానే నిర్మించగలరని కూడా నాకు తెలుసు. కానీ ఇన్ని ఇబ్బందులున్నాయి, వీటినన్నింటినీ ఓవర్‌కమ్ చేసి, the first thing is that you should see the safety of the posterity. I am requesting that you should also ensure the safety of the posterity. ఈ రోజు విశాఖపట్టణంలో 180 నుంచి 200 కిలో మీటర్ల వరకు gales వస్తాయని మీరు ఊహించారా? You can’t control the nature. You can’t control the Geology. Avoidable, unavoidable things కొన్ని ఉంటాయి. Japan is an unavoidable thing. వాళ్లకు వేరే అవకాశం లేదు. They are learnt to live with the Cyclones and everything మనకు అటువంటివి అవసరం లేదు. అటువంటి ప్రాంతాలలోకి వెళ్లి చేస్తామంటే I leave it to your prudence.

04.20 PM

నా బాధేమంటే, no proper study has been carried out, as far as the economic, social and environmental impact is concerned. అంత ఎమినెంట్ కమిటీని కేంద్రం వాళ్లు వేస్తే, వాళ్లిచ్చిన రిపోర్టును మీరు తేలిగ్గా తీసిపారేశారు. రాజధానికి సంబంధించి మీరు నియమించిన కేబినెట్ కొలీగ్స్ కొందరున్నారు. కేంద్రం నియమించిన కమిటీతో పోల్చితే, వీళ్లు ఎంత వరకు నిష్ణాతులో మీరే చెప్పండి. నేను వాళ్లని అండర్‌మైన్ చేయడం లేదు. కాకపోతే, వాళ్లని మించిన నిష్ణాతులా వీళ్లు అనేది నా ప్రశ్న. మీరు వాళ్లిచ్చిన రిపోర్టుని తీసుకుని, మంచి, చెడు రెండింటినీ అధ్యయనం చేస్తే తప్పేం లేదు. More light will be thrown on your decision. ఆ విషయమే చెబుతున్నాను తప్ప, మీరు చేసిన దాంట్లో తప్పులు ఎంచడం లేదు. కానీ, ఇంతవరకూ అలాంటి అధ్యయనమేదీ జరగలేదు.

ఇంకా నేను చాలా విషయాలు ప్రస్తావించాలనుకున్నాను. అయితే, ముఖ్యమంత్రి గారు అప్పీల్ చేస్తున్నారు కాబట్టి, నేను ఎక్కువగా మాట్లాడదలుచుకోలేదు. అయినా కూడా, నేను చేసింది క్రిటిసిజం మాత్రం కాదు. I am a very great optimist. ఆయన మాదిరిగానే నేను కూడా క్రింది స్థాయి నుండి యుద్ధం చేసి పైకి వచ్చిన వాణ్ణి. I am not a pessimist. But, not only optimist, I am a rationalist. I am totally a rationalist. ముఖ్యమంత్రి గారే చెప్పారు. ఆయన ఒకసారి పార్టీకి భిన్నంగా తీసుకున్న నిర్ణయాల్ని నేను వ్యతిరేకించాను. ఆయన కోప్పడితే దానికి బాధపడి నేను పార్టీకి దూరంగా ఉన్నాను. పార్లమెంటులో మూడు రాష్ట్రాల విభజనని సపోర్టు చేయమని సీఎం గారు చెప్పారని చెబితే, నేను ఆ రోజున అపోజ్ చేశాను. So, I am the only man leave on the repercussions. నేను ఆ రోజునే చెప్పాను. రాష్ట్రాల విభజనకు మద్దతిస్తే, భవిష్యత్తులో తెలంగాణా విభజన వాదం ముందుకు వస్తుంది. చిన్న రాష్ట్రాల డిమాండు వస్తే, మీరు ఇబ్బంది

పడతారని ఆ రోజునే చెప్పాను. ఇది సందర్భమో, అసందర్భమో నాకు తెలియదు గానీ, నేను టోటల్‌గా కాంప్రమైజ్ అయ్యేవాణ్ణి కాదు. I went there to study the facts. Many people in that area are prepared to give their uplands, except these riverfront villages. అక్కడ 9 గ్రామాలున్నాయి. ఆ గ్రామాల పేర్లు కూడా నా దగ్గరున్నాయి. నేను నోట్ చేసుకున్నాను. ఆ గ్రామాల వాళ్లు మాత్రమే భూములివ్వడానికి అపోజ్ చేశారు. ఆ విషయమే చెప్పాను. అదే డిస్కషన్‌లో మీ దృష్టికి తెచ్చాను. It is not an obstacle. You can also overcome it. You can convince them by paying more compensation. కానీ, ఇటువంటి ఇష్యూ ఉన్నప్పుడు, I have authenticated the study of the Geological Survey of India. దాన్ని కూడా మీరు నమ్మద్దంటే ఎట్లా? లేదా, మీరేమన్నా ఒక ఆల్టర్నేటివ్ స్టడీ చేశారా? What will be the impact economically and socially on the agricultural front అనేది మీరు స్టడీ చేయలేదు. అందువల్ల, ఇవన్నీ మీరు దృష్టిలో పెట్టుకుని, you please, refer this matter to the Select Committee and take the opinion of the Experts and all other stakeholders in that area. Then only, you take a decision. We will never object that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, కొద్దిగా పర్మిషన్ కావాలి.. అనుకోకుండా వెళ్లాల్సి వస్తోంది. మీరంతా అనుమతిస్తే వెళతాను.

శ్రీ సింగం బసవ పున్నయ్యః అధ్యక్షా..

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, బసవ పున్నయ్య గారు ముఖ్యమంత్రి గారికి ఎప్పుడూ నవ్వే అవకాశాన్నిస్తుంటారు.

శ్రీ సింగం బసవ పున్నయ్య (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య పట్టణాన్ని విజయవాడ-గుంటూరుల్లో పెట్టడానికి నిర్ణయం తీసుకున్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని నేను అభినందిస్తూ, చంద్రబాబు నాయుడు గారికి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఇంత చక్కటి నిర్ణయం తీసుకున్నారంటే అది సామాన్యమైన విషయం కాదు. ఆ ప్రదేశాన్ని మీరొక్కసారి పునరావలోకనం చేసుకుంటే అనేక రకాలుగా చెప్పొచ్చు. వైజాగ్, నెల్లూరు, కర్నూలు మొదలైన మూడు ప్రాంతాలకు మధ్యలో ఉన్న ప్రాంతం ఈ విజయవాడ-గుంటూరు. అంతేకాదు, ఈనాడు విజయవాడ నుండి ఇండియాలోని అన్ని ప్రాంతాలకూ రైళ్లున్నాయి. విజయవాడ నుండి అన్ని పట్టణాలకూ నాలుగు లైన్ల రోడ్లున్నాయి. క్యాపిటల్ మధ్యలో కృష్ణా నది పారుతూ వెళుతుంది. నీటి ఎద్దడి లేకుండా జీవనం సాగిపోయేందుకు అక్కడ అవకాశముంది. అక్కడి నుండి పలు ప్రాంతాలకు విమాన సౌకర్యం కూడా ఉంది. కాబట్టి, అలాంటి ప్రదేశాన్ని రాజధానిగా ఎంపిక చేసినందుకు నేను ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను.

ఇకపోతే, ఆ ప్రాంత విలువను చెప్పాలంటే, చాలా సమయం పడుతుంది. ఒక్క విషయం మాత్రం చెబుతాను. ఈ రోజున భారత దేశ ప్రజలంతా, రోజూ నమస్కారాలు చేస్తున్న మన జాతీయ జెండా కూడా అక్కడే పుట్టిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. శ్రీ పింగళి వెంకయ్య గారు ఆ జెండాను తయారు చేసి విడుదల చేశారు. ఆ జెండానే ఈ రోజు మన జాతీయ జెండాగా భారతదేశమంతా గౌరవిస్తోంది. అలాంటి ప్రదేశంలో మనం ముఖ్య పట్టణం కట్టుకుంటున్నామంటే, అంతకన్నా గర్వపడాల్సిన విషయం మనకేముంటుందండీ!

ఇంకా చెప్పాలంటే, ఆ ప్రాంతానికున్న విలువ చాలా గొప్పది. నాటి ఆలిండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ పట్టాభి సీతారామయ్య గారు అక్కడి నుండే వచ్చారు. నాటి ఆలిండియా కమ్యూనిస్ట్ పార్టీ సెక్రటరీ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గారు కూడా అక్కడ తట్టలు మోసే పెద్ద నాయకుడయ్యాడు. వారే కాకుండా, రాజకీయాలను గ్రామాలకు పాకించిన ఎన్జీ రంగా గారు పుట్టింది కూడా అక్కడే.

వీరు మాత్రమే కాదు. నేను ఏ పార్టీ వాడినైనాసరే ఒక్క విషయం చెబుతున్నాను. ఒక ప్రాంతీయ పార్టీని స్థాపించి, భారతదేశంలో ఆంధ్ర దేశానికంటూ ఒక గుర్తింపు తెచ్చిన నాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గారు పుట్టింది కూడా అక్కడేననే విషయాన్ని గుర్తుకు తెస్తున్నాను. అట్లాంటి ప్రదేశాన్ని చూసి మనం గర్వపడాలి. అక్కడ వృద్ధి కావాలి. అలా వృద్ధి చెందేందుకు మనకు ఎన్నో అవకాశాలున్నాయి. అలాంటి అవకాశాలున్న ప్రాంతాన్ని వదులుకోవడం ఉచితం కాదు. అంతేకాదు. ఇంకా చెప్పాలంటే, చాలా విషయాలున్నాయి.

శ్రీ సి. రామ చంద్రయ్య: మా పార్టీలో ఎంత ఫ్రీడం ఉందో చూడండి.

శ్రీ సింగం బసవ పున్నయ్య: రామచంద్రయ్య గారూ.. ఇది ఫ్రీడం కాదండీ. యథార్థం మాట్లాడుతున్నాను. బెజవాడ గురించి మాట్లాడుతున్నాను. అది సామాన్యమైన ప్రదేశం కాదు. జాతీయ జెండాని ఆవిష్కరించడానికి, అనేకమంది కార్యకర్తలు తెల్లవాళ్ల తుపాకీ గుళ్లకు బలైనటువంటి బందరు కోనేరు సెంటరు కూడా అక్కడే ఉందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇవన్నీ గుర్తు చేసుకోవాలంటే, ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడ ఈ క్యాపిటల్ కడుతున్నామంటే, భవిష్యత్తులో కూడా ఈ విషయాలను గుర్తు చేసుకోవడానికి అవకాశముంటుంది. అప్పుడప్పుడూ గుర్తు చేసుకుంటుంటాము.

అంతేకాదు. ప్రసిద్ధి చెందిన బెజవాడ కనకదుర్గమ్మ ఇంద్రకీలాద్రి కొండపై కూర్చుని ఉంది. మా రామచంద్రయ్య గారు భయపడ్డట్టుగా అక్కడికి ఏ తుఫానూ రానివ్వదు. ఏ భూకంపం రానివ్వదు. ఆ తల్లి అంతా కాపాడుతుంటుంది. అంతేకాదు. ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందిన అమరావతి కూడా అక్కడే ఉంది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు గారు అమరావతిని స్మార్ట్ సిటీగా ఎంపిక చేశారు. అమరావతికి రూ.20 కోట్లు కేటాయించారు.

శ్రీ సింగం బసవ పున్నయ్య: అవునండీ. అమరావతి ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందిన ప్రాంతం. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ప్రదేశం, ప్రపంచ పటంలో గుర్తింపు పొందిందంటే, నిజంగా నేను ఆ పార్టీని అభినందిస్తున్నాను. నాకు ఏ రాజకీయ పార్టీతో నిమిత్తం లేదు. ఇది ప్రజలకు సంబంధించిన విషయం. అందుచేత, మరొక్కసారి ఆ పార్టీని అభినందిస్తూ, ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి నమస్కారాలు తెలుపుతూ, అతి త్వరలో అక్కడ క్యాపిటల్ నిర్మాణమయ్యేలా చూడాలని మరీ మరీ కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావుః అధ్యక్షా, నాకు పెద్ద కన్ఫ్యూజన్ ఉండేది. ఈ రోజున ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ బిల్లు – 2014 కు సంబంధించి మాట్లాడటానికి నాకు అవకాశమిచ్చిన మీకు ముందుగా ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను. అయితే, గౌరవ ముఖ్యమంత్రి గారు, మిగతాపెద్దలు మాట్లాడిన తరువాత అసలు బిల్లు మీద చర్చిస్తున్నామా, లేకపోతే క్యాపిటల్ సిటీ ఎక్కడుంది, దాని మంచి–చెడుల గురించి చర్చిస్తున్నామా అన్న సందిగ్ధత కలుగుతోంది. మన ముందున్న విషయం ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఏర్పడబోయేటటువంటి ముఖ్యపట్టణానికి, ఒక అధికారయుతమైన పరిపాలనా యంత్రాంగం ఉండాలనే దానికి సంబంధించి ఈ బిల్లును మన ముందు పెట్టారని నేను భావిస్తున్నాను. అయితే, ముఖ్య పట్టణం విజయవాడలో ఉండాలా, అక్కర్లేదా, దానివల్ల మెరిట్స్, డిమెరిట్స్ ఏమిటనే విషయం మాత్రం మన ముందు చర్చలో ఉందని నేను అభిప్రాయపడటం లేదు. అందుకని, నేను మనవి చేసేదేమంటే – ఈ బిల్లుకు సంబంధించినంత వరకు ఏ చట్టం ప్రకారం, ఏ డైరెక్షన్ ప్రకారం మనం ఈ సిఆర్‌డిఏ బిల్లును రూపొందిస్తున్నాము. ఏ హక్కు ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనికి రూపకల్పన చేస్తోందనే విషయాన్ని బిల్లులో ఎక్కడా కూడా చెప్పలేదు.

సా.4.30

నేను మనవి చేయదల్చుకున్నదేమంటే, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్నటువంటి ప్రొవిజన్ ప్రకారం కొత్తగా ఏర్పడిన శేషాంధ్రప్రదేశ్‌కు రాజధాని నగరం కావాల్సిన అవసరాన్ని ఆ చట్టం గుర్తించింది. రాజధానిని ఏర్పాటు చేయడానికి మూడు నెలల లోపల ఒక కమిటీని అపాయింట్ చేసి ఆ నివేదికను ఆధారంగా రాజధాని నగరం ఏర్పాటు చేయాలనేది ఆ చట్టంలోని అంశం. ఆ చట్టం ప్రకారమే శివరామకృష్ణన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ 11 జిల్లాలు పర్యటించి అందరి దగ్గరనుండి దాదాపు 4,700 అభిప్రాయాలను సేకరించింది. సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి కేంద్రప్రభుత్వానికి, హోం మినిస్ట్రీకి అందచేయడం జరిగింది. అనేక వార్తా పత్రికలలో వస్తున్న పుకార్లను దృష్టిలో ఉంచుకుని, ఆ విషయాలు అవాస్తవాలు మాకిచ్చిన రిపోర్టు మేము వెబ్‌సైట్‌లో పెట్టాము అని హోం మినిస్ట్రీ వారు చెప్పడం జరిగింది. మనందరం ఇక్కడ కూర్చుని మాట్లాడుకునేటప్పుడు ఎక్కడ రాజధాని పెట్టాలనే విషయపై ఏకాభిప్రాయం రాకపోవచ్చు. శివరామకృష్ణన్ కమిటీ సేకరించిన అభిప్రాయాలను స్టాటిస్టికల్‌గా చూసినప్పుడు మెజారిటీ ఆఫ్ ది పీపుల్ విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాన్నే రాజధానిగా కోరుతున్నారు అని వారు ప్రకటించారు. విజయవాడ చుట్టుపక్కల ప్రకటించిన రాజధానికి సంబంధించి వారు అనేక సూచనలు చేశారు. శేషాంధ్రప్రదేశ్‌లో రాజధానికి సంబంధించిన ప్రతికూల ఫలితాలకు ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకే చోట బ్రహ్మాండమైన, భవ్యమైన, సుందరమైన, చరిత్రలో ఎక్కడా లేనటువంటి రాజధానిని కట్టుకోవడమనేదానిని పక్కన పెట్టి, రాజధానికి కావలసిన కనీస అవసరాలకు, రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు, అభివృద్ధి వైపు తీసుకువెళ్లవలసిన సౌకర్యాలకు సంబంధించిన వనరులకు రాజధాని నిర్మాణాన్ని పరిమితమై చేయవలసిన అవసరం ఉన్నదని నా అభిప్రాయం. విద్యాసంస్థలు, ఇండస్ట్రియల్ పార్కులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను మొత్తం 13 జిల్లాలలో విస్తరించేలా చూడాల్సిన అవసరం ఉన్నది. కేవలం రాజధాని కేంద్రీకృతమైన పరిసరాలలో మాత్రమే అభివృద్ధి అయ్యేలా కాకుండా మిగతా ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నది. హైదరాబాదు యొక్క అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కేవలం ఒక్క ప్రాంతాన్నే అభివృద్ధి చేసి మిగతా ప్రాంతాలను నిర్లక్ష్యం చేసినటువంటి వాస్తవాల వెలుగులో మన రాష్ట్రంలో వచ్చిన విభజన క్రమం భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో 13 జిల్లాలను కూడా

simultaneous గా అభివృద్ధి చేయాల్సిన అవసరమున్నది. ఈ సూచనలు, హెచ్చరికలు కూడా మనకు ఈ క్రమంలో తెలిశాయి. శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన సూచనలను, సలహాలను పరిశీలించి వారు ఏ విధంగా అడ్రస్ చేస్తున్నారు, వారు వ్యక్త పరచిన సందేహాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. అవి environmental, economical, social groups పరంగా కావచ్చు, ఏవైనా సరే వాటిని అధిగమించాలనే విషయంపై ప్రభుత్వం వైపు నుండి స్పష్టత రాలేదు. అలాగే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తెలుగు దేశం పార్టీ, బిజెపి పార్టీల వాళ్లు ఆంధ్రప్రదేశ్ రాజధాని అనేది వాళ్ల స్వంత వ్యవహారం మాదిరిగా, వాళ్లకు సంబంధించిన private affair మాదిరిగా, వాళ్లకు సంబంధించిన రహస్య కార్యక్రమం క్రింద భావించి ఎవరితోనూ చర్చించకపోవడమనేది చాలా విచిత్రంగా ఉన్నది. ఈ విషయంలో అఖిలపక్షాన్ని, రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను పిలిచి వారి యొక్క అభిప్రాయాలను వినవచ్చు. శాస్త్రవేత్తల అభిప్రాయాలను తీసుకోవచ్చు. అందరితోనూ చర్చించి, ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యాలను వారితో పంచుకుని వాళ్లు ఇచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకోవచ్చు. Inclusive opinion building mechanism వాళ్లకు తెలుసు. కానీ, కావాలనే ఉద్దేశ్యపూర్వకంగానే రాజకీయ దృక్కోణంలో చూస్తూ, మిగతావారిని isolate చేసి, ఈ ప్రభుత్వం తన స్వంత వ్యవహారం మాదిరిగా తాము మాత్రమే చేసిన గొప్ప విషయంగా భావిస్తున్నది. అది మంచి ఫలితాలనివ్వదు. ఈ వ్యవహారం ప్రజలను own చేసుకోదు. ప్రభుత్వమనేది democratic representative of the Governance. ప్రజలందరికీ వాళ్లు ప్రాతినిధ్యం వహించాలి. కానీ, ప్రభుత్వం ఆ విధంగా చేయడం లేదు. అనేక సంఘాలు, అనేక పార్టీలు, అనేక శక్తులు ఈ సమాజంలో ఉన్నాయి. డ్రైవర్ సీట్లో కూర్చున్నప్పుడు అందరినీ కలుపుకుని పోవాల్సిన అవసరమున్నది. You can’t drive a vehicle without a passenger. Even though, if you drive you have no destination. డ్రైవర్ స్థానంలో ఉన్న ప్రభుత్వం – కండక్టర్, పాసింజర్స్ ఉన్నప్పుడు వారి డెస్టినేషన్స్‌ను గమనించి, వారి అభిప్రాయాలను గౌరవించవలసిన అవసరం ఉన్నది. కానీ, ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించకపోవడం వల్ల రాజధాని విషయంలో ఒంటి చేత్తో స్వంత వ్యవహారం మాదిరిగా, వాళ్ల వంటింటి వ్యవహారం మాదిరిగా నడిపించుకోవడమనేది అప్రజాస్వామికంగా ఉన్నది. అంతేకాకుండా, రాబోయే రోజులలో కావాలని దీనికి వ్యతిరేకతను కొనితెచ్చుకునేందుకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, కేంద్రంలో బిజెపి పార్టీ ఇప్పుడు విత్తనాలు నాటుతున్నాయి. వారి యెడల గౌరవం, సానుకూలతో, రాజధాని పట్ల ప్రేమతో నేను మనవి చేసేదేమంటే, ఈ ప్రభుత్వం వీలైనంతమందిని కలుపుకుని, వీలైనంత సహకారంతో, difference of opinion ను తీసుకుని అందరినీ ఒప్పించి ఈ పనిని మొదలు పెట్టలేదు. అలా చేయకపోగా, కావాలని avoid చేస్తున్నారు. ఆ విధంగా చేయడం వల్ల భవిష్యత్తు తరాలకు నష్టం వాటిల్లుతుంది. కాబట్టి, ప్రభుత్వం విశాల దృక్పథంతో, ప్రజాస్వామిక దృక్పథంతో ఉండాలని, ప్రస్తుతం అవలంబిస్తున్న వైఖరి సరైనది కాదని నేను ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. దీనిని మార్చుకోవాలని కోరుతున్నాను. Simple majority ఉన్నది కదా మేము ఏది చెబితే అది నడుస్తుంది, కేంద్రంలో మా ప్రభుత్వమే ఉన్నది కదా అనే పాజిటివ్ పాయింట్స్‌ని లెక్క వేసుకుంటే దానికి పదింతలుగా నెగెటివ్ పాయింట్స్ జతగూడే ప్రమాదమున్నది. రాజధానికి సంబంధించిన బిల్లు తీసుకువస్తున్నామంటే, కేంద్రానికి సంబంధించిన ఆబ్లిగేషన్ ఏమిటి, ఇందులో మనకు కేంద్రం ఇచ్చే హామీ ఏమిటి, ఎన్ని కోట్లు కేటాయిస్తారు, ఎన్ని కోట్లకు మనం అప్పీల్ చేస్తున్నాము, వాళ్లు ఎంత ఇస్తారు? అనే అవగాహన ప్రభుత్వానికి ఉండాలి. Perspective plan for 100 years అని పెట్టారు. అలాగే మాస్టర్ ప్లాన్ అని పెట్టారు. అవేవీ బిల్లులో ఉండవు. వాటికి రూల్సు ఫ్రేమ్ చేసేటప్పుడో లేదా అడ్మినిస్ట్రేషన్ చేసే సమయంలో వివరంగా తయారు చేస్తారు. రూల్సు ఫ్రేమ్

చేసేటప్పుడు  కలెక్టివ్ ఒపీనియన్‌ని వర్కవుట్ చేసి లీడ్ చేసే అవకాశం ఈ ప్రభుత్వానికి ఉన్నది. ఆ అవకాశాన్ని కోల్పోయి, ఎవరినీ ఇటువైపు రానివ్వకుండా, ఎవరి అభిప్రాయానికి విలువ లేకుండా, ఎవరి అభిప్రాయాన్ని కన్సిడర్ చేయకుండా monopolistic method లో ఉన్నటువంటి గవర్నెన్స్ తీవ్రమైన అభ్యంతరకమైన విషయమని నేను మనవి చేస్తున్నాను. ఈ బిల్లుకు సంబంధించినంతవరకూ పేదప్రజలకు 5 శాతం భూమిని కేటాయిస్తామని చెప్పారు. పేద ప్రజలకు కేవలం 5 శాతం కేటాయిస్తారా? ఇది చాలా అన్యాయం. ఇందులో ఉన్న విషయాలను కోర్టులో ప్రశ్నించడానికి వీలు లేదని పెట్టారు. కోర్టుకు వెళ్లడం, వెళ్లకపోవడం, న్యాయం, అన్యాయం అనే విషయాలపై ముందుగానే చేతులు కట్టేసే విధంగా ఈ బిల్లులో పెట్టినట్లుగా మాకు అనిపిస్తున్నది.

సా.4.40

అనేక విషయాలకు సంబంధించి స్వీపింగ్ రైట్స్‌ను ఈ బిల్లుద్వారా పొందుతున్నారు. కార్పోరేషన్లకు, మునిసిపాలిటీలకు, పంచాయితీలకు,  మండలాలకు అనేక చట్టాలున్నాయి. ఆ చట్టాల్లో స్థానిక సంస్థలకు సంబంధించిన రాజ్యాంగబద్ధమైన  హక్కులున్నాయి.  వాటిని కూడా సూపర్‌సీడ్ చేయడం జరిగిందని ఈ చట్టంలో మెన్షన్ చేయడం జరిగింది. ఈ సూపర్‌సీడ్ చేసేటటువంటి హక్కును రాజ్యాంగంలో  ఏ ప్రొవిజన్ ప్రకారం దీనిలో introduce చేశారు? ఈ విషయంలో బాధ్యులైన మంత్రివర్యులు  శ్రీ నారాయణగారు కూడా సభలో  ఉన్నారు. వారు  దీనిపై మొదటి నుంచి కసరత్తు చేస్తున్నారు. “మనం కీడెంచి మేలెంచాలి” అనే ఒక  సామెత కూడా ఉంది.  ఏదైనా ఒక ప్రాజెక్టుకు సంబంధించి లేదా భవిష్యత్తుకు సంబంధించిన విషయంలోగానీ, ఒక పెళ్లి వ్యవహారంలోగానీ అనేక విషయాలు పరిశీలించిన తర్వాత, అనేక మందితో సంప్రదింపులు జరిపిన తర్వాత, అనేక మంది వ్యక్తం చేసిన సందేహాలను వీలైనంత మేరకు నివృత్తిచేసుకున్న  తర్వాత, అందుబాటులో ఉన్న ఆప్షన్లలో అన్నింటికంటే తక్కువ నష్టం కలిగించేది, ఎక్కువ లాభం కలిగించే దానిని ఎంపిక చేయడంలో ఒక democratic process అనేది మన సంఘంలో,  మన సంస్కారంలో, మన  సంస్కృతిలో, మన నాగరికతలో evolve అయి ఉన్నది. రాజకీయ రంగంలో మరియు ప్రజాస్వామ్యంలో దానిని మరింత expand చేయవలసిన అవసరముంది. ప్రభుత్వంలో ఉన్న  ముఖ్యమంత్రిగారు, మంత్రులు దీనిని కావాలని avoid చేస్తున్నారనే భావన ప్రజల్లో బలంగా ఉంది. దీనిని దూరం చేయడమనేది ప్రభుత్వ తక్షణ కర్తవ్యంగా చెబుతూ,  నేను చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని ఈ బిల్లులో  తగిన సవరణలను చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలని కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు:  అధ్యక్షా,  ఈ ప్రభుత్వం రాజధానిని ప్రకటించి, సంవత్సరానికి మూడు మరియు నాలుగు పంటలు పండే  రైతుల భూమిని తీసుకోవాలనుకున్నప్పుడు “పంటలు పండే ఈ భూములకన్నా పంటలు పండని అటవీ భూములు తీసుకుని ఉంటే రైతులకు ఉపశమనం కలిగి ఉండేదని, విజయవాడ  - గుంటూరుకు మధ్య రాజధానిని పెట్టడానికి మేము వ్యతిరేకం కాదని” శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారు చెప్పడం జరిగింది. నవ్యాంధ్ర రాజధాని కోసం నియమించిన శివరామకృష్ణన్ కమిటీ “సంవత్సరానికి మూడు పంటలు పండే భూమిని తీసుకోవడం అనేది మంచిదికాదు, దేశ ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుందని, అది చాలా సున్నితమైన అంశమని” చెప్పడం జరిగింది.  అయినా,  విజయవాడ – గుంటూరు మధ్య రాజధానిని పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిని మేము వ్యతిరేకించడం లేదు.  కానీ, దానికంటే ముందుగా మీరు అన్ని పార్టీల నాయకులతో ఒక సమావేశం నిర్వహించి ఉంటే, అందరి సలహాలు తీసుకునే అవకాశం  ఉండి ఉండేది.

1894, భూసేకరణ చట్టాన్ని 2013 వ సంవత్సరంలో సవరించి, తేది. 01.01.2014 న ఆ చట్టాన్ని ఆచరణలోకి తీసుకురావడం జరిగింది. "ఈ చట్టం భూసేకరణ విషయంలో రైతులను, అక్కడున్న రైతుకూలీల అభిప్రాయాలను తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని" కొత్తగా వచ్చిన 2013,భూసేకరణ చట్టంలో ఉంది. రైతుల భూములను ప్రభుత్వం సేకరించాలంటే, అక్కడున్న రైతుల అభిప్రాయం 60 శాతం అనుకూలంగా ఉండాలి. ఆవిధంగా ఉంటేనే భూమి సేకరించాలనేది కొత్త భూసేకరణ చట్టం యొక్క ఉద్దేశ్యం. ప్రయివేటుగా భూసేకరణ చేయాలంటే, 80 శాతం మంది రైతులు వారి సమ్మతిని తెలియజేయవలసిన అవసరముంది. ఈ ల్యాండ్ పూలింగ్ విషయంలో ఇటీవల ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా చెబుతున్నారు. "అందరికీ నచ్చజెప్పి భూములను తీసుకుంటున్నాము. ఒకవేళ ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమిని తీసుకోవడం వీలుకాకపోతే, భూసేకరణ చట్టం ద్వారా రైతులనుంచి భూములను తీసుకోవడం జరుగుతుందని" మంత్రులు స్టేట్‌మెంట్లు ఇవ్వడం వార్తాపత్రికలలో మనం చూడడం జరిగింది.

కొత్త భూసేకరణ చట్టం ఏవిధంగా ఉందంటే, no irrigation multiple cropped land shall be acquired under this Act. "మల్టిపుల్ క్రాప్స్‌ను పండించే భూమిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోరాదు" అని 2013, భూసేకరణ చట్టంలో ఉంది. ఒక వేళ exceptional cases లో భూమిని తీసుకోవాలనుకున్నా, దానిని కొంత పరిమితి వరకే కుదించాలి తప్ప extra-ordinaryగా భూమిని తీసుకోకూడదు. Whenever multiple cropped irrigated land is acquired under sub section (ii) and equitable cultivable land shall be developed for the purpose of agriculture. ఎంత భూమిని మనం సేకరిస్తున్నామో, పండించడానికి అనుకూలంగా ఉన్న అంతే భూమిని మాత్రమే తీసుకోవాలి. Otherwise, an amount equivalent to the value of the land acquired shall be deposited with the appropriate Government for investment in the agriculture for enhancing food security. ఒకవేళ ఆ భూమినే కనుక తీసుకోవలసి వస్తే, ఆహార ధాన్యాలను, ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకుని వేరే భూమిని తీసుకుని అభివృద్ధిచేయాలి. లేనట్లయితే, ఎంత భూమిని అయితే సేకరిస్తున్నామో ఆ భూమి విలువకు సమానంగా డబ్బును డిపాజిట్ చేయాలి. That amount should be utilized for the development of the agriculture.

SRI YANAMALA RAMAKRISHNUDU: In this, there are two different Acts. We are not invoking the Land Acquisition Act. Since we are not invoking the Land Acquisition Act, the provision of the Land Acquisition Act will not be applicable in this case. That is the reason why, we are having separate law, under which we are going for land pooling. This is the clarification Sir.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, మూడు పంటలు పండే భూమిని రైతుల వద్ద నుంచి తీసుకునే బదులు మంగళగిరి చుట్టుప్రక్కల పంటలు పండించని భూమిగానీ, అటవీ భూమిగానీ, ఖాళీగా ఉన్న భూమి గానీ సుమారు 15 ఎకరాలకు పైగా ఉంది. ఆ భూమిని ప్రభుత్వం తీసుకుని ఉంటే, మూడు పంటలు, నాలుగు పంటలు పండించే రైతులకు ఇబ్బంది లేకుండా ఉండేదని మాపార్టీ యొక్క అభిప్రాయం.

మరో విషయం, థర్డ్ పార్టీ అయిన ఒక private developer entity ని ఆహ్వానించి ప్రభుత్వం వారితో ఎమ్.ఓ.యూ. కూడా కుదుర్చుకోవడం జరిగింది. ఉభయ సభల్లో కూడా ఈ బిల్లు నేడు చట్టంగా అవుతుంది. అది కాకముందే ఒక ప్రయివేటు పార్టీతో ఎమ్.ఓ.యూ. కుదుర్చుకోవడానికి అవకాశముందా? ఇది చట్టానికి విరుద్ధం కాదా అనేది నా అభిప్రాయం. ఈ బిల్లు చట్టంగా అవకముందే ఈ నిర్ణయం తీసుకుంటే లెజిస్లేచర్‌ను consult చేసినట్లా, కాదా అనేది మా సందేహం, ఇది చట్ట విరుద్ధం అవునా, కాదా అని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

గతంలో మనదేశంలో ఆహారధాన్యాల కొరత ఏవిధంగా ఉండేది, గ్రీన్ రెవల్యూషన్ వచ్చిన తర్వాత గతంలో ఎకరానికి 20 బస్తాలు పండే భూములన్నీ నేడు 40 నుంచి 50 బస్తాలు కూడా పండి మనకు ఆహారధాన్యాల కొరత లేకుండా ఉన్నప్పుడు, ఈ విధంగా సంవత్సరానికి మూడు పంటలు, నాలుగు పంటలు పండే భూమిని తీసుకోవడం వల్ల మనకు భవిష్యత్తులో ఆహారధాన్యాల కొరత వస్తే మన పరిస్థితి ఏమిటన్నది ఒకసారి మనం ఆలోచించుకోవాలి. అందుకోసం 2013, భూసేకరణ చట్టంలో కూడా ఆహారధాన్యాలను దృష్టిలో పెట్టుకునే భూమిని సేకరించాలని ఉంది.

ల్యాండ్ పూలింగ్ విషయానికి వస్తే, the land pooling scheme is intended for land owners voluntarily to surrender their land against the guaranteed return of developed and reconstituted plot or land. The reservation and the allotment of land for various purposes in the land pooling may be specified in the Act, as mentioned below:

10% of the total area in the scheme meant for parks and play grounds etc. 30% of the total area of the scheme meant for roads and utility of the services. 5% of the total area of the scheme meant for schools, dispensaries and various other facilities. At least 5% of the total are of the scheme for providing affordable housing for the poor. This total is 50% Sir. The remaining 50%, a share of the total area schemes meant by the Authority for reconstituted plots or land reallotted to the land owners. మిగిలిన 50 శాతంలో రైతులకు ఎంత ఇస్తాము, ప్రయివేటు డెవలపర్‌కు ఎంత భూమి ఇస్తామనేది ఈ బిల్లులో లేదు. Provided that the percentage of the allotment of the land as specified in the clause-III that is totally 50%, may be altered by the Authority, while preparing the land pooling scheme depending up on the nature and the existing proposed development.

సా.4.50

అంటే కొన్ని ఎమినిటీస్ ప్యాకేజ్ క్రింద 40 శాతం మినహాయించగా, మిగిలిన 50 శాతంలో రైతులకు ఎంత వాటా ఇస్తారు? అలాగే ప్రైవేటు డెవ్‌లప్డ్ ఎంటిటీకి ఎంత శాతం ఇస్తారనే విషయాన్ని నిబంధనల్లో పొందుపరచలేదు. That may be changed depending upon the facilities and various other things available. అలాంటప్పుడు రైతులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందా? అలాగే మిగిలిన 50 శాతంలో రైతులకు కొంత వాటా ఇచ్చిన తరువాత, మిగిలిన దాంట్లో ప్రైవేటు డెవ్‌లప్డ్ ఎంటిటీకి కొంత శాతం ఇచ్చే బదులు ప్రభుత్వం వద్దనే ఉంచుకొని ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బులు ఇచ్చే విధంగా చేస్తే, మనకు ఎంత భూమి అవసరమో అంత భూమిని మాత్రమే రైతుల వద్ద తీసుకొంటే, ఎక్కువ భూమిని రైతుల వద్ద నుండి సేకరించే అవసరం ఉండదు కదా అనేది మా అభిప్రాయం. 50,000 ఎకరాల భూమికి బదులు 30,000 ఎకరాల భూమిని తీసుకొని ఉంటే రైతులపై కొంత ఒత్తిడి తగ్గేది. రాజధానిని నిర్మించుకోడానికి కేంద్ర ప్రభుత్వం నిధులిస్తుందని, ఫారెస్ట్ లాండ్‌ను డీ-నోటిఫై చేస్తామని

చెప్పారు. మరి అలాంటి అవకాశాలున్నప్పుడు రైతులను ఇబ్బంది పెట్టి తద్వారా మూడు పంటలు పండే భూములన్నింటినీ సేకరించి, దేశ ఆహార భద్రతలేకుండా చేసుకోవడం ఎందుకనే ఉద్దేశంతోటి మా అభిప్రాయం చెప్పాం తప్ప వేరే ఉద్దేశంతో కాదు. ఎక్కువ భూమిని సేకరించి విజయవాడ, విజయవాడ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నప్పుడు, గతంలో హైదరాబాదును చంద్రబాబునాయుడు గారు బాగా అభివృద్ధి చేశారు, ఒక ప్రాంతంపైనే దృష్టి కేంద్రీకరించడం వల్ల అభివృద్ధి ఒక ప్రాంతంలోనే కేంద్రీకృతమై, రాష్ట్రం విడిపోయినపుడు అభివృద్ధి చెందిన ప్రాంతమంతా ఒక రాష్ట్రానికి వెళ్లిపోయి, ప్రస్తుతం మనం కొత్త రాజధానిని నిర్మించుకునే పరిస్థితులు వచ్చాయి. కనుక వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ఫారెస్ట్ లాండ్‌ను బట్టి, ప్రభుత్వ భూములను బట్టి మనం వివిధ ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తే ముమ్ముందు ఇలాంటి ప్రమాదం ఉండదనేది నా అభిప్రాయం. ఏది ఏమైనా ఈ చట్టం చాలా బలంగా ఉంది. ఇందులో ఒక సామెత ఉంది – "కట్నం ఇచ్చినా, తీసుకున్నా, ఇద్దరు ఇష్టపడి దాన్ని చేసినా అది చట్ట విరుద్ధం". అలాగే భూమిని వారు ఇవ్వడానికి సిద్ధపడినా, మనమే తీసుకోడానికి సిద్ధపడినా, కేంద్ర ప్రభుత్వ భూసేకరణ చట్టం–2013 ప్రకారం అది చట్ట బద్ధత కాదేమో అని నా అభిప్రాయం. ఏది ఏమైనా రైతులకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశ్యంతోనే నేను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మా అభిప్రాయం చెప్పాం తప్ప వేరే ఉద్దేశ్యంతో కాదు. దయచేసి రైతుల భద్రతను దృష్టిలో పెట్టుకొని, దేశ ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకోవాలని కోరుతూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.యస్. లక్ష్మణరావు : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి ఐదు అంశాలు మీ దృష్టికి తీసుకువస్తాను. మొదటగా ఈ బిల్లు ప్రకారం ఏర్పడే కమిటీకి ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఉంటారు. ఇద్దరు మంత్రులు మరియు అధికారులుంటారు. కానీ ఇందులో స్థానిక సంస్థల ప్రతినిధులు లేరు. 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు స్వయం ప్రతిపత్తి కలిగిన విషయం అందరికీ తెలిసిందే. కనుక తుళ్లూరు ప్రాంతం, తాడేపల్లి గూడెం మండలంలోని ఉండవల్లి ప్రాంతం, మంగళగిరి మండలంలోని నిడమానూరు ప్రాంతాలకు చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులకు కమిటీలో భాగస్వామ్యం ఉండే విధంగా బిల్లును సవరణ చేయాలని మీ ద్వారా ప్రభుతాన్ని కోరుతున్నాను. రాజధాని నిర్ణయానికి సంబంధించి ఇంత ముఖ్యమైన బిల్లుపై చర్చ చేసేప్పుడు పౌర సమాజంలోని మేధావులు, స్టేక్ హోల్డర్స్, రాజకీయ పార్టీలు అందరితో చర్చ చేపట్టవలసి ఉండేది. ఎందుకంటే, ప్రజాస్వామ్యంలో చర్చ అనేది చాలా ముఖ్యం. ఉదాహరణకు ఆ ప్రాంతంలో ఉండే వడ్డే శోభనాద్రీశ్వర రావు గారు మాజీ మంత్రివర్యులు, ఎలమంచిలి శివాజీ గారు మాజీ రాజ్యసభ సభ్యులు తెలగుదేశం పార్టీకి చెందిన వారే. రాజధాని నిర్మాణంలో అటువంటి వారి సూచనలు, సలహాలు కూడా తీసుకొని ఉంటే బాగుండేది.

ముఖ్యంగా మూడు అంశాలను మీ దృష్టికి తీసుకువస్తాను. మొదటిది రైతాంగం గురించి – మీరు తీసుకున్న భూమికి సంబంధించి, పరిహారానికి సంబంధించి, వారికి భూమి రూపంలో 1000, 1200 లేక 1300 గజాలిస్తారా, అనే అంశాన్ని కూడా ఈ బిల్లులో పొందుపరిచి ఉంటే బాగుండేది. ఆ అంశానికి సంబంధించిన నిబంధనలేవీ ఈ బిల్లులో లేవు. వాటికి సంబంధించిన నియమనిబంధనలు రూపొందించేప్పుడు పొందుపరుస్తామని అంటున్నారు కానీ, గతంలో చరిత్ర చెపుతున్న సత్యం విషయమేమంటే – నిర్వాసితులైన తరువాత ప్రభుత్వాలెప్పుడూ రైతులను పట్టించుకోలేదు. ఉదాహరణకు, విశాఖపట్నంలోని మారికవలస అనే గ్రామంలో ఓజోన్ వ్యాలీకోసం 300 ఎకరాల ల్యాండ్ పూలింగ్ జరిగింది. కానీ, తరువాత రైతులకు కల్పించే సౌకర్యాల విషయంలో

వారికి పూర్తి అన్యాయం జరిగింది. ప్రస్తుతం ఆ విధంగా అన్యాయం జరుగుతుందని కాదు, కానీ రైతులకు ఇవ్వదలచుకున్న పరిహారం, భూమికి సంబంధించిన నియమనిబంధనలు ముందుగానే స్పష్టంగా ఈ బిల్లులో పొందుపరచాలని కోరుతున్నాను. రెండవది, కౌలు రైతులు గురించి – మందాడం, రాయపూడి, ఉద్దండరాయపాలెం మొదలైన గ్రామాలు మేము పర్యటించాం. ఆ గ్రామాలన్నింటిలో 70 శాతం వరకు కౌలు రైతులే. ప్రస్తుతం ప్రభుత్వం భూసేకరణ చేయడం వల్ల కౌలు రైతులందరూ ఉపాధి కోల్పోయే అవకాశం ఉంది. కనుక కౌలురైతులకు ప్రభుత్వం ఏమి చేయదలచుకుంది అనే విషయాన్ని కూడా స్పష్టంగా బిల్లులో చేర్చాలని మీ ద్వారా కోరుతున్నాను. మూడవది, వ్యవసాయ కూలీలు – తుళ్లూరు మండలం యొక్క ప్రత్యేకత ఏమిటంటే... 13 జిల్లాలోని దళితులు 17 శాతం. గుంటూరు జిల్లాలో 13 శాతం, కానీ తుళ్లూరు మండలంలో దళితుల శాతం 24, అలాగే తాడేపల్లిగూడెంలో కూడా 24 శాతం ఉన్నారు. ఈ దళితుల్లో ఎక్కువ భాగం వ్యవసాయ కూలీలు. భూసేకరణ వల్ల వీరంతా ఉపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. కనుక ఉపాధికోల్పోయే వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఏమి చేయబోతోందనే విషయాన్ని కూడా బిల్లులో స్పష్టంగా పేర్కొనాలని మీ ద్వారా కోరుతున్నాను. ప్రాముఖ్యమైన రైతులు, కౌలురైతులు, వ్యవసాయకూలీలు ముగ్గురికి సంబంధించిన నియమనిబంధనలను కూడా బిల్లులో చేర్చాలని కోరుతున్నాను. ఇంతకు ముందు సభ్యులు శ్రీ ఆదిరెడ్డి అప్పారావు గారు భూసేకరణ చట్టం – 2013 గురించి చెప్పారు. భూసేకరణకు సంబంధించి దేశంలో అనేక వివాధాలు నెలకొన్న తరువాత వాటి నివారణకు సంబంధంచి పార్లమెంటులో 2013 లో చట్టం చేశారు. కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బిల్లు ఆ చట్టపరిధిలో లేదు. సదరు చట్టాన్ని అధిగమించేదిగా ప్రస్తుత ల్యాండ్ పూలింగ్ ఉంది. దానికి సంబంధించి కూడా ప్రజలకు అన్యాయం జరగకుండా ఉండేవిధంగా చూడాలని మిమ్ములను కోరుతున్నాను. చివరిగా ఈ బిల్లులోని 46వ క్లాజ్ ప్రకారం రైతులు న్యాయస్థానాలకు వెళ్లకూడదని స్పష్టం చేస్తోంది, సదరు క్లాజ్‌ను కూడా తొలగించాలని మీ ద్వారా కోరుతున్నాను. రాజధాని నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు, రాజధాని నిర్మాణం జరగాలని మేము కోరుతున్నాం, కానీ అదే సమయంలో ప్రజలకు అన్యాయం జరగకూడదని కోరుకుంటున్నాను.

సా 5.00

శ్రీ యనమల రామకృష్ణుడు ః న్యాయస్థానానికి వెళ్ళకూడదని It is only pertaining to the suit. It is an enabling provision. It says that “No suit should be filed in the Civil Court.” రిట్ వేసుకోవడానికి ఎప్పుడూ హక్కుంటుంది. అది వేరు. ఇది వేరు.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు ః రాజధాని నిర్మాణం దాని వే చూసినప్పుడు మన రాజ్యాంగం ప్రకారం కేంద్ర రాష్ట్ర సంబంధాల గురించి మనకు తెలిసిందే. రాష్ట్రాలకు ఉన్నటువంటి నిధులు చాలా పరిమితం. కేంద్ర సహాయం లేకుండా అది నిర్మాణం చేయలేము. అందుకని ప్రభుత్వానికి నా సలహా ఏమిటంటే ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు ఒక ప్రాధాన్యత ఉంది. అవసరమైతే కేంద్రంవద్దకు అన్ని పార్టీలు అఖిలపక్షంగా వెళ్ళి అయినా సరే రాజధాని నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు పొందాల్సిన అవసరముంది. ఆ రకమైన కృషిచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, అభివృద్ధిచెందడానికి అవకాశమున్న ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రానికి మధ్య ఉన్నటువంటి ప్రాంతం విజయవాడ, గుంటూరు. సమైక్యాంధ్రలో ఈ రాష్ట్రం విడిపోకూడదని ఎంతో ఆవేదనతో ఉపాధ్యాయులందరి తరఫున పోరాటం చేసి చివరికి రాష్ట్రం విడిపోయిందని బాధపడుతున్న సందర్భంలో మరో వివాదానికి అవకాశం లేకుండా, మరొక చర్చకు అవకాశం లేకుండా ఎక్కువ శాతం ఈ రాజధాని సరైన ప్రాంతమేనని నమ్మి గుర్తించే విధంగా నిర్ణయం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికీ, చంద్రబాబునాయుడుగారికీ, పెద్దలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అయితే ఈ బిల్లులో కొన్ని చిన్న చిన్న మార్పులను చేర్చాలని కోరుతున్నాను. మొదటిది, అన్ని జిల్లాల నుండి రాజధాని నగరానికి చేరుకోవడానికి ఉన్న హైవే రహదారులను కూడా రాజధాని నిర్మాణంతోపాటు అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చెయ్యాలని మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా, ఒకే ప్రాంతంలో రాజధానిగా అభివృద్ధి చేయడంవల్ల విభజన సందర్భంగా హైదరాబాద్ విషయంలో ఎంతగానో ఇబ్బంది పడ్డాము కాబట్టి భవిష్యత్తులో అంటువంటిది లేకుండా ఒక్కో జిల్లాకు ఒక్కో ప్రాధాన్యతనిస్తామని మొదటి నుంచి చెపుతూ వచ్చినవిధంగానే అన్నీ కూడా నిర్మాణం జరిగే విధంగా రాజధాని నిర్మాణంతోపాటు సమాంతరంగా జరిగేటట్లుగా కూడా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

విభజనవల్ల హైదరాబాద్‌లో ఉన్నటువంటి కేంద్రవిద్యాసంస్థలను కోల్పోయాము. ఆ విద్యాసంస్థలకు అనుమతులను తీసుకొచ్చి విద్యా సంవత్సరం నష్టపోకుండా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఆ విద్యాసంస్థలను ఏర్పాటు చేయడానికి ఒక కమిటీ వేయాలని నేను కోరుతున్నాను.

నిరుద్యోగులకు హైదరాబాద్‌లో ఉద్యోగావకాశాలున్నాయి, విభజనవల్ల ఉద్యోగావకాశాలను ప్రస్తుతం కోల్పోయామనే బాధతో ఉన్న యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి భరోసా ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కూడా మా అసోసియేషన్ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి హైదరాబాద్‌లో కార్యాలయాలు నిర్మించుకున్నాము. కానీ రాష్ట్రం విడిపోవడంవల్ల అవన్నీ తెలంగాణ ప్రాంతానికి పోయాయి. కాబట్టి రాజధాని నిర్మాణం చేసేటప్పుడు జాయింట్‌గా సివిల్ కౌన్సిల్‌లో సభ్యత్వమున్నటువంటి సంఘాలకు కూడా స్థలం కేటాయించి అక్కడ కార్యాలయాలు నిర్మాణం చేసే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా భూమి నష్టపోయిన రైతులకు సంబంధించి ప్రత్యేక ప్యాకేజీని, ఎంప్లాయిమెంట్‌కార్డును, ఆల్టర్‌నేట్ ల్యాండ్‌ను కూడా కేటాయించి, వారి త్యాగాన్ని గుర్తించి వారు నష్టపోకుండా ప్రత్యేకచర్యలు తీసుకోవాలని కోరుకుంటూ ఈ బిల్లును మనస్ఫూర్తిగా ఆమోదిస్తున్నాను.

MR. CHAIRMAN: Reply by minister.

డా. పి.నారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. వాటిల్లో ఒకటి ల్యాండ్ 30,000, 50,000 ఎకరాలన్నారు. రాజధాని కట్టడానికి కారణాలను చెప్పాము. ఆ ప్రాంతంలో 50,000 ఎకరాలుంది. అయితే అక్కడ గ్రామాలు, పట్టణాలు దాదాపు 12,000 ఎకరాలలోనూ, రహదార్లు, నీటి చెరువులకు ఇంకొక 10,000 ఎకరాలుంది. ఇవన్నీ పోగా 30,000 ఎకరాలు మాత్రమే ఇప్పుడు తీసుకునేది. 50,000, 60,000, లక్ష ఎకరాలనేది కరెక్టు కాదు.

30,000 ఎకరాలు కూడా ఎందుకనే ప్రశ్న వస్తుంది. మన భారతదేశంలో ఇటీవలనే చండీగఢ్, నయా రాయపూర్, గాంధీనగర్ లాంటి కొత్త రాజధానుల నిర్మాణాలు జరిగాయి. అయితే ఆ రాజధానులకు ఎన్ని ఎకరాలను తీసుకున్నారనే అంశాన్ని పరిశీలిస్తే ఛత్తీస్‌ఘడ్ రాజధాని నయా రాయపూర్‌లో 19,875 ఎకరాలలో వాళ్ళు రాజధానిని నిర్మించి, భవిష్యత్ అవసరాలకు మరొక 38,795 ఎకరాలు ఖాళీగా పెట్టుకున్నారు. మొత్తం 58,667 ఎకరాలు కేటాయించారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర జనాభా 2.55 కోట్లు. మన రాష్ట్రంయొక్క జనాభా 4.93 కోట్లు. వాళ్ళు 19,875 ఎకరాల్లో రాజధాని కట్టారు. ఇంకా విస్తరించడానికి కూడా ఖాళీ స్థలాన్ని పెట్టుకున్నారు. అదేవిధంగా కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో 28,170 ఎకరాలలో రాజధానిని నిర్మించారు. ఇక ఒరిస్సా రాష్ట్ర జనాభా 4.19 కోట్లు. వాళ్ళు 33,359 ఎకరాలలో రాజధాని నగరాన్ని నిర్మించారు.

కొంతమంది మన రాష్ట్ర రాజధానికి 500, 1000 ఎకరాలు సరిపోతుందని చెప్తున్నారు. కొత్తగా నిర్మితమైన రాజధానులను పరిశీలించాము. నయాపూర్‌లో పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్‌కు 4,579 ఎకరాలు, రిక్రియేషన్ ఏరియాకు 5300 ఎకరాలు, రవాణాకు 2494 ఎకరాలు, ఇండస్ట్రీ అండ్ స్పెషల్ ఇండస్ట్రీకి 1133 ఎకరాలు, కాంపోజిట్‌కు 440 ఎకరాలు, కమర్షియల్ అండ్ రీటెయిల్‌కు 358 ఎకరాలు, హోల్‌సేల్ 324 ఎకరాలు, రెసిడెన్షియల్ 5,241 ఎకరాలు, మొత్తం కలిపి 19,872 ఎకరాలు. ఇంకా మరింత లోతుకు వెళ్ళి పరిశీలిస్తే కేవలం ప్రభుత్వ భవనాలకు మాత్రమే 823 ఎకరాలు, సోషల్ అండ్ కల్చర్‌కు 708 ఎకరాలు, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు 744 ఎకరాలు, విశ్వవిద్యాలయాలకు 1020 ఎకరాలు, ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ రీసెర్చ్ ఏరియాకు 657 ఎకరాలు, వైద్యసంస్థల సముదాయాలకు 86 ఎకరాలు, విద్యాసంస్థల సముదాయాలకు 227 ఎకరాలు, ఎన్.సి.సి అండ్ పోలీస్ అకాడమీకి 95 ఎకరాలు, స్పెషాలిటీ ఆసుపత్రులకు 24 ఎకరాలు, డిసాస్టర్ మేనేజ్‌మెంట్‌కు 9 ఎకరాలు, ఫిల్మ్‌సిటీకి 115 ఎకరాలు, స్టేడియం అండ్ స్పోర్ట్స్‌కు 100 ఎకరాలు, పార్క్స్ అండ్ ప్లే గ్రౌండ్‌కు 907 ఎకరాలు, నేషనల్ రిసార్ట్స్‌కు 647 ఎకరాలు, సిటీ పార్క్‌కు 1159 ఎకరాలు, బొటానికల్ గార్డెన్‌కు 967 ఎకరాలు కేటాయించారు.

శ్రీ సింగం బసవపున్నయ్య : లెజిస్లేచర్ హాస్టల్‌కు ఏమీ కేటాయించలేదా?

డా పి.నారాయణ : వారికి కూడా రెసిడెన్షియల్ కోసం కేటాయించిన దానిలో ఉంది. ఈ విధంగా అన్నీ పరిశీలించిన తరువాత మన రాష్ట్రానికుండే జనాభా అవసరాలకు సరిపడా రాజధాని నిర్మాణానికి కనీసం 30,000 ఎకరాలు కావాలనే ఉద్దేశంతో దానిని నిర్మించాము. అందువల్ల ఈ 30,000 ఎకరాలనేది కనిష్టం.

**L.A.BILL NO.12 OF 2014:**

MR. CHAIRMAN: The question is:

"The Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014" be considered.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

I shall now put the clauses to vote. The Amendments to Clause 11, 53, 135 and Clause 146 given notice of by Sri M.V.S. Sarma and 5 Others are deemed to have been moved.

**Clause 2 to 10:**

MR. CHAIRMAN: The question is whether:

"Clauses 2 to 10" do stand part of this Bill.

(PAUSE)

The motion is carried and the Clauses 2 to 10 do stand part of this Bill.

**Clause 11**:

There is one non-official amendment to Clause-11. (Addressing Sri M.V.S. Sarma) You are not pressing I hope.

SRI M.V.S. SARMA: Sir, I am pressing because it is a question of legality. మేమున్నదేమిటంటే, రాజ్యాంగంలో 73, 74వ సవరణ ప్రకారం లోకల్ బాడీస్ కున్న అధికారాలను అతిక్రమించే చట్టం వీళ్లు చేయలేరు. చేసినా అది చెల్లదు. అందుకని ఓవర్‌రైడ్ చేసే పద్ధతిలో ఈ చట్టం ఉండకూడదని మేము చెప్పాం. లేదు ఓవర్‌రైడ్ చేస్తామని వారు ప్రకటిస్తే చట్టమే చెల్లకుండా పోతుంది. ఈ బిల్లుకు చట్ట బద్ధత కల్పించడం కొరకే ఈ సవరణను ప్రతిపాదించాము. అక్కర్లేదని వారనుకుంటే, they are preparing for an illegal act. Let them prepare. That is left to the wisdom of the Government. But, I am insisting on the amendment because I am not an votary to an illegal act.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఏవైతే లోకల్ బాడీస్ ఉన్నాయో, ఆ లోకల్ బాడీస్‌యొక్క అధికారాలుగానీ, వాటి పరిధిగానీ, వాటికుండే ఆక్టివిటీస్‌ను కూడా డిస్టర్బ్ చేయడం లేదు. గౌరవ సభ్యులు ఏదైతే నాన్ అఫీషియల్ అమెండ్‌మెంట్ మూవ్ చేశారో, దానికి సరిపడే క్లాజ్ ఈ బిల్లులో క్లాజ్ 3, సబ్ క్లాజ్ 5లో ఉంది. అది వారు సూచించిన అమెండ్‌మెంటుకు సరిపోతుంది.

MR. CHAIRMAN: The question is that the amendment given notice of by Sri M.V.S. Sarma & others to:

"Substitute the following as sub clause 4 to Clause 11:

"In no case, the Authority shall encroach upon, contravene or override the powers and authorities of elected local bodies such as Municipal Corporations, Municipalities, Zilla Parishads, Mandal Praja Parishads or Gram Panchayats."

(PAUSE)

The amendment is lost.

Clause 11 is before the House. The question is:

"Clauses 11" do stand part of this Bill.

(PAUSE)

The motion is carried and the Clause11 do stand part of this Bill.

Clauses 12 to 52:

There are no amendments to Clause 12 to 52 and they are before this House. The Question is:

"Clauses 12 to 52" do stand part of this Bill.

(PAUSE)

The motion is carried and the Clause12 to 52 do stand part of this Bill.

Clause 53:

There is one non-official amendment to Clause-53.

The question is that the amendment given notice of by Sri M.V.S. Sarma & others to:

"Substitute the following as sub clause (1)(d) to Clause 53:

"(d) at least twenty five percent of the total area of the scheme for providing affordable housing for the poor."

(PAUSE)

The amendment is lost.

Clause 53 is before the House. The question is:

"Clauses 53" do stand part of this Bill.

(PAUSE)

The motion is carried and the Clause 53 do stand part of this Bill.

Clauses 54 to 134:

There are no amendments to Clause 54 to 134 and they are before this House. The Question is:

"Clauses 54 to 134" do stand part of this Bill.

(PAUSE)

The motion is carried and the Clause54to 134 do stand part of this Bill.

Clause 135:

There is one non-official amendment to Clause-135.

The question is that the amendment given notice of by Sri M.V.S. Sarma & others to:

"Substitute the following as sub clause (1) to Clause 135:

"The provisions of this Act, shall in no case, contravene the provisions contained in the Andhra Pradesh Town Planning Act 1920 or Greater Hyderabad Municipal Corporation Act 1955 or the Andhra Pradesh Municipalities Act 1965 or the Andhra Pradesh Urban Areas (Development) Act 1975 or Vijayawada Municipal Corporation Act 1981 or Andhra Pradesh Municipal Corporation Act 1994, the Andhra Pradesh Panchayat Raj Act 1994."

(PAUSE)

The amendment is lost.

Clause 135 is before the House. The question is:

"Clauses 135" do stand part of this Bill.

(PAUSE)

The motion is carried and the Clause135 do stand part of this Bill.

Clauses 136 to 145:

There are no amendments to Clause 136 to 145 and they are before this House. The Question is:

"Clauses 136 to 145" do stand part of this Bill.

(PAUSE)

The motion is carried and the Clause136 to 145 do stand part of this Bill.

Clause 146:

There is one non-official amendment to Clause-146. (Addressing Sri M.V.S. Sarma) Are you pressing the amendment?

SRI M.V.S. SARMA: Sir, I am satisfied with the explanation given regarding Clause 146. Hence, I am not pressing the same.

Amendment is withdrawn. The question is:

"Clauses 146" do stand part of this Bill.

(PAUSE)

The motion is carried and the Clause146 do stand part of this Bill.

Clauses 147 to 152, Schedule, Clause 1 Enacting Formula & Long Title:

The question is:

"Clauses 147 to 152, Schedule, Clause 1 Enacting Formula & Long Title" do stand part of this Bill.

(PAUSE)

The motion is carried and "Clauses 147 to 152, Schedule, Clause 1 Enacting Formula & Long Title" do stand part of this Bill.

DR. P. NARAYANA (HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Chairman Sir, I beg to move that:

"The Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014 (L.A. Bill No.12 of 2014) (as passed by the A.P. Legislative Assembly)." be passed.

MR. CHAIRMAN: The question is:

"The Andhra Pradesh Capital Region Development Authority Bill, 2014" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

సా. 05.20

శ్రీ ఎం.వి.యస్ శర్మ : అధ్యక్షా, మొదటి అంశం ఏమిటంటే ఈ రుణమాఫీ 01.04.2007 నుండి అప్లై అవుతుందని చెప్పారు. విశాఖపట్టణం జిల్లాలో కేంద్రం గతంలో ప్రకటించిన రుణమాఫీ సహకార రుణాలకు 2007 జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు వర్తించలేదు. దానివల్ల వాళ్లు తరువాత రుణాలు తీసుకునే పరిస్థితి లేదు. రుణమాఫీకూడా వారికి వర్తించడం లేదు. దాదాపు రూ. వెయ్యికోట్లు ఈ రకంగా సహకార రుణాలు మాఫీ ఆ మూడు నెలలకు వర్తించనందున ఇప్పుడు ఈ రుణమాఫీ కూడా వారికి వర్తించడం లేదు. విశాఖ జిల్లాలో ఎక్కువగా ఉంది, మిగతా జిల్లాలలో కూడా అక్కడక్కడా ఇది ఉంటుంది. దానిని ఈ మూడు నెలలకు కూడా వర్తింపచేసి ఇవ్వకపోతే చంద్రబాబునాయుడు గారు ఎంతో మంచి హృదయంతో ఇచ్చిన హామీ మా విశాఖ జిల్లాలో చాలా మందికి అప్లై అవ్వదు. రెండవది ఈ రూ. 50 వేల లోన్లు వరకూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌తో నిమిత్తం లేకుండా రుణమాఫీ ఇస్తామన్నారు. అలాగే ఒక్కసారిగా మొత్తం మాఫీ చేస్తామన్నారు. కానీ స్కేలు వాళ్లకి కూడా అప్లై చేస్తున్నారు. రూ. 20 వేలు లోను తీసుకున్న వాళ్లకు కూడా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అప్లై చేయడం వలన వాళ్లకు పూర్తి ప్రయోజనం కలగడం లేదు. ఇచ్చిన హామీకి అనుగుణంగా రూ. 50వేలు లోన్లు వరకూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ తో నిమిత్తం లేకుండా వాళ్లు బంగారు రుణాలు, ల్యాండ్ తాకట్టు పెట్టి తీసుకున్న లోన్లు కూడా మాఫీ చేయాలి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రస్తుత సంవత్సరాన్ని బట్టి ఇవ్వాలి తప్ప నాలుగు సంవత్సరాల క్రితం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ బట్టి చేయకూడదు అనేది నా అభిప్రాయం. మూడవది రుణమాఫీ నిజంగా బ్యాంకులు వసూలు చేస్తున్న వడ్డీ కట్టడానికి ఉపయోగపడుతోంది తప్ప, రైతులకు అసలు డబ్బులు రావడం లేదు. ఎందుకంటే మార్చి 31 నాటికి వడ్డీ లెక్కగట్టారు. డిశంబరు 2014 లో 20 శాతం మాఫీ చేస్తున్నారు. 9 నెలలకు బ్యాంకు వారు 14 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. రుణమాఫీ 20 శాతం క్రింద ఎంత ఇస్తున్నారో అది ఆ బ్యాంకుల వాళ్లు వసూలు చేస్తున్న వడ్డీకే సరిపోతుంది. మరలా వచ్చే సంవత్సరం 20 శాతం ఎప్పుడో ఇస్తారు. ఈ మాఫీలో కూడా 14 శాతం పోతుంది. కాబట్టి మొత్తానికి నాలుగు సంవత్సరాల కాలానికి బ్యాంకులకు గవర్నమెంటు వడ్డీ కడుతోంది తప్ప రైతులకు అసలు డబ్బులు మాఫీ కావడం లేదు. కాబట్టి ఇది రైతు రుణమాఫీ కాదు, బ్యాంకులకు ఇచ్చే వడ్డీ మాఫీ అని నాకు అనిపిస్తోంది. ఇది ఎవరికి ఉపశమనం ఇస్తుంది? అప్పుడే కట్టుకుంటే ఈ 14 శాతం అపరాధ వడ్డీ భారం పడదుకదా. ముందే అప్పులు బ్యాంకులలో కట్టుకోండి అంటే ఈ పని చేయనక్కర్లేదు. ప్రభుత్వం వారు రూపాయి ఇవ్వాల్సిన పని లేదు, రైతులు ఇన్నాళ్లూ ఎదురు చూడాల్సిన పని లేదు. కాబట్టి ఇది ఎవ్వరికీ సంతోషం కలిగించే విషయం కాదు. రుణమాఫీ చేయాలనేది ఎంతమంచి నిర్ణయమైనా ఆచరణలో జరిగే ఆలస్యం వల్ల రైతులలో అసంతృప్తిని మిగిలిస్తుందే తప్ప ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కనపడడం లేదు. అలాగే, ఖరీఫ్ రుణాలు ఇవ్వడం లేదు. ఇవ్వాలంటే బ్యాంకులు 20 శాతం కాదు, మిగతా 80 శాతం కడితేనే బ్యాంకులు ఇస్తాయి. ఇప్పుడు 80 శాతం అప్పులు 14 శాతం వడ్డీమీద కట్టుకోవాలి. రుణం కావాలంటే 14 శాతం వడ్డీ పడుతుంది. ఒక రకంగా రైతులు అయోమయ పరిస్థితిలో పడ్డారు. What is the

Government is gaining out of this అనేది నాకు అర్థం కావడం లేదు. రుణమాఫీకి నిలబడినప్పుడు నిజంగా రైతులకు ఉపయోగపడితే వాళ్లు సంతోషిస్తారు. ప్రతిపక్షపార్టీవాళ్లు బాధపడినా పెద్ద సమస్య లేదు. రైతులు ఆనందపడేట్లు ఉండాలంటే రైతులకు ఆ ప్రయోజనం కలగాలి. ఇప్పుడు బెనిఫిట్ రావడం లేదు, కొత్త రుణాలు వాళ్లకు రావడం లేదు, రబీ పంటకాలం అయిపోయింది, మరలా ఖరీఫ్‌నాటికి పరిస్థితి ఏమిటనేది అయోమయంగా ఉంది. ఎందుకంటే మొత్తం కోటీ ఎనిమిది లక్షల మంది రైతులు బ్యాంకులలో అప్పులు తీసుకున్న వాళ్లు ఉంటే ఇప్పుడు కవర్ చేసింది సుమారు 42 లక్షల మందికి మాత్రమే. ఇంకా మిగిలిపోయిన వాళ్లకి ఎలిజిబిలిటీ క్రైటీరియా కు జనవరి నెల వరకూ టైం తీసుకుంటున్నారు. వాళ్లకి ఎప్పటికి రుణమాఫీ చేస్తారో తెలియదు. బడ్జెట్ ప్రొవిజన్ ఉన్నదేమో పరిమితంగా ఉంది. ఇంకొకటి ఏమిటంటే హార్టీకల్చర్‌కు రూ. 10,000 పరిమితం చేశారు. మిగతా రైతుల లాగే వాళ్లది కూడా వ్యవసాయమే. కాబట్టి హార్టీకల్చర్‌కు కూడా మిగతా రైతుల లాగానే డీల్ చేయాలని కోరుతున్నాను. అలాగే ఆన్ లైను, మీ సేవా కేంద్రం ద్వారా అప్లికేషన్స్ పెట్టాలంటున్నారు. మీ సేవాలో చాలా చోట్ల సర్వర్లు పనిచేయడం లేదు. తహశీల్దారుల వద్దకు వెళితే అప్లికేషన్స్ తీసుకోవడం లేదు. ఇప్పుడు ఈ రుణమాఫీ పథకం అమలు గురించి రైతుకి ఎవరు జవాబు చెప్పాలనేది పెద్ద ప్రశ్న. జవాబు చెప్పే వాళ్లు లేరు. తహశీల్దారు నాకు సంబంధం లేదంటున్నారు, మీ సేవాకు వెళితే సర్వర్లు పనిచేయడం లేదు, కమిటీలు ఏవీ కూడా రైతులకు అందుబాటులో లేవు. They are all political appointed committees. ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదు. There should be some mechanism, make the M.R.O answerable. మీ సేవా పని చేయనప్పుడు తహశీల్దారు సమాధానం చెబితే పని అవుతుంది. అంత చిన్న విషయం. అలాగే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అనేది ఈ సంవత్సరం వరికి రూ. 24 వేలు ఉంటే మాఫీ చేసినప్పుడు 2007-08 సంవత్సరం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ లెక్కన మాఫీ చేస్తున్నారు. ఈ రోజుకి అప్పు ఎంతుంది, వడ్డీ ఎంత అయ్యింది, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రస్తుత సంవత్సరానిది తీసుకోవాలని కోరుతున్నాను. వీటన్నింటినీ క్లారిఫై చేసి, రైతులకు ఉపయోగ పడితే ఈ రుణమాఫీ పథకాన్ని మేము మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తాం. ఇది జయప్రదం కావాలని కోరుకుంటున్నాము.

సా.5.30

శ్రీ కె.యస్. లక్ష్మణరావు : అధ్యక్షా, పాస్‌బుక్ పట్టదారు, కౌలు రైతు ఇద్దరు వ్యవసాయ రుణాలు తీసుకున్నారు. ఈ విధమైన clash చాలా చోట్ల జరుగుతుంది. మా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కౌలు రైతులు ఎక్కువ ఉన్నారు. ఇలా ఉన్నప్పుడు ఏవిధంగా రుణమాఫీని చేస్తారో మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, నమస్కారం. ఈ రుణమాఫీపై జరిగిన లఘుచర్చలో గౌరవ సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు గారు, రుద్రరాజు పద్మరాజు గారు, నన్నపనేని రాజకుమారి గారు, పి.జె. చంద్రశేఖర రావు గారు, ఎం.వి.యస్.శర్మగారు, కె.యస్.లక్ష్మణరావు గారు మాట్లాడడం జరిగింది. రెండు సంవత్సరాల క్రితం గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలోని హిందూపురం నుంచి 208 రోజులు, దాదాపు 2817 కి.మీ. పాదయాత్ర చేసి రైతుల కష్టాలు, కన్నీళ్లుచూసి , వారి పరిస్థితికి చలించిపోయి ఈ రుణమాఫీని ప్రకటించడం జరిగింది. అప్పుడు మన రాష్ట్రం కలిసి ఉంది. తరువాత మన రాష్ట్రం విడిపోవడం జరిగింది. అయినప్పటికి ఇచ్చినమాటకు కట్టుబడి ఉండాలని,

ఎటువంటి పరిస్థితిలోనైనా రైతులు మనోధైర్యాన్ని కోల్పోకుండా చేయాలని, వారిలో ఆత్మ విశ్వాసాన్ని కలుగజేయాలని దానికి పరిష్కార మార్గంగా రుణమాఫీ చేస్తేతప్ప రైతులు రుణాల నుంచి బయట పడరనే ఉద్దేశంతో రుణమాఫీని ప్రకటించడం జరిగింది. ఎన్ని ఇబ్బందులున్నా, విడిపోయినా, మనకు లోటు బడ్జెటు ఉన్నా కూడా రుణమాఫీని మానిఫెస్టోలో పెట్టారు, అంతేకాక తొలిసంతకం కూడా దానిపైనే చేశారు. ఆ తరువాత కోటయ్య కమిటీని కూడా వేశారు. ఆ కమిటీ లక్షరూపాయల వరకే ఆ నాడు రికమెండ్ చేసినప్పటికి, రైతుల కష్టాలు, కన్నీళ్లు చూసిన ముఖ్యమంత్రిగారు లక్షా యాభైవేల వరకైనా రుణమాఫీ చేస్తే, 96.5 శాతం రుణ ఉపశమనం పొందుతారనే ఆలోచనతో, SLBC ఇచ్చిన సమాచారం ప్రకారం మూడున్నర కోట్లు అంటే లక్షా యాభైవేల పైన 96.5 శాతం రుణ ఉపశమనం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది కూడా 30.12.2013వ సంవత్సరం వరకూ ఉన్న రుణాలను లెక్కలోకి తీసుకోవడం జరిగింది. ఆ తరువాత 174 జీ.ఓ కూడా ఇష్యూ చేయడం జరిగింది. బ్యాంకులు ఇచ్చిన సమాచారం ప్రకారం దాదాపు 82,66,000మంది రుణం తీసుకున్న ఖాతాదారులు ఉన్నారు. మేము రూపొందించిన ఫార్మెట్ ప్రకారం మొదటి విడతలో 40,43,000 మందికి రుణాలు మాఫీ అయ్యాయి. దాని ప్రకారం ముఖ్యమంత్రి గారు కూడా ఒక నిర్ణయం తీసుకున్నారు. రూ. 50,000/- లోపు రుణాలు తీసుకున్న వాళ్లకు మొత్తం ఒకసారే రుణమాఫీ చేయాలి. రూ. 50,000/- నుండి రూ. 1,50,000 లోపు ఉన్న వాళ్లకు 20 శాతం వారి ఖాతాలో జమ చేయాలి. రూ. 50,000/- లోపు రుణాలు తీసుకున్న వారికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తింప చేయకూడదు. రూ. 50,000/- నుండి రూ. 1,50,000 లోపు ఉన్న వాళ్లకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తింప చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కూడా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం రిజర్వ్ బ్యాంకు గైడ్‌లైన్స్ ప్రకారం జిల్లా కమిటీ గాని, రాష్ట్రకమిటీ గాని SLBC గైడ్‌లైన్స్ తో చేసిన దాని ప్రకారం చేశారు. SLBC ఏ జిల్లాకు ఆ జిల్లా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ తేడా ఉంది. బ్యాంకులు NIC కి ఇచ్చిన సమాచారం ప్రకారం ఎక్కడా కూడా డీవియేషన్ లేకుండా ఆ జిల్లాలో ఉండే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ని బట్టే చేయడం జరిగింది. నిన్న అసెంబ్లీలో కూడా గౌరవసభ్యులు ముఖ్యమంత్రిగారిని రూ. 50,000/- లోపు ఉన్నవారికి ఎలాగూ మొత్తం ఒకే సారి మాఫీ చేస్తున్నారు కాబట్టి రూ. 50,000/- నుండి రూ. 70,000/- లోపు వాళ్లు ఎవరైతే ఉన్నారో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అప్లై చేస్తే రూ. 50,000/- లోపుకి వస్తున్నారు. కాబట్టి వారికి కూడా ఒకే సారి రుణమాఫీ చేయాల్సిందిగా కోరారు. దానిని కూడా అమలు చేయడానికి ఆలోచన చేస్తున్నాము. అలాగే గౌరవసభ్యులు వడ్డీ గురించి అడిగారు. రూ. 50,000/- కంటే ఎక్కువ రుణం తీసుకున్న వారికి మొదటి విడతలో 20 శాతం ఇస్తే మిగతా 80 శాతానికి వడ్డీ గురించి అడిగారు. రాష్ట్రప్రభుత్వం బ్యాంకర్స్‌తో ఒక ఒప్పందానికి రావడం జరిగింది. 20 శాతం కట్టిన తరువాత రుణాలు రెన్యూ చేయాలి. రెన్యూవల్ చేసి 4 శాతానికే ఇవ్వాలి. ప్రభుత్వం 10 శాతం చెల్లించడం జరుగుతుంది. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి గారు శాసనసభలో కూడా చెప్పడం జరిగింది. ప్రతీ సంవత్సరం రెన్యూవల్ చేయాలి. ప్రతీ సంవత్సరం 20 శాతం చెల్లిస్తాము, ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేస్తే 4 శాతానికే రావాలి. ఈరోజు వరకు రూ.1,00,000/- వడ్డీ లేని రుణం అలాగే కొనసాగుతుంది. రూ.1,00,000/- నుండి రూ. 3,00,000/- వరకూ ఉన్న రుణాలకు పావలా వడ్డీ లో ఒక శాతం రాష్ట్రప్రభుత్వం భరిస్తోంది, మిగతా 3 శాతం కేంద్రప్రభుత్వం భరిస్తుంది. ఈ విధానం అలాగే కొనసాగుతుంది. రైతులు కూడా రెన్యువల్ చేసుకుంటూ వెళితే 4 శాతానికి రైతుకు వస్తుంది, 6 శాతం గవర్నమెంట్ ఇచ్చేది అదనంగా రైతుకు ప్రయోజనం ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పాము. ఎక్కడా కూడా penal వడ్డీ పడే అవకాశం లేదు. ఆ విధంగా కూడా క్లారిటీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 2007 వ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు రుణమాఫీ

వర్తించలేదని అడిగారు.  అది కూడా ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉంది.  అది ఎంత ఖర్చవుతుంది అనేది పరిశీలనలో ఉంది.  ఎందుకంటే కో ఆపరేటివ్ బ్యాంకులలోనే ఉంది మరెక్కడా లేదు.  కో ఆపరేటివ్ బ్యాంకులలో ఉండే దానికి కూడా ఎంత అనేది అసెస్ చేస్తున్నాం.  కో ఆపరేటివ్ బ్యాంకులో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది.  వాటి మీద కూడా విచారణ జరుగుతోంది.  జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన డబ్బులు ఎంత అనేది కూడా అసెస్ చేస్తున్నాము. దాని గురించి ఇంకా నిర్ణయమైతే తీసుకోలేదు.  అదే విధంగా ఇన్సూరెన్సు కు వచ్చిన డబ్బుని రుణఖాతాలో జమ చేయాలని గతంలో భావించడం జరిగింది.  ఆ తరువాత రుణమాఫీకి, ఇన్సూరెన్సుకు సంబంధం లేదు కాబట్టి ఇన్సూరెన్సు ఎవరి ఖాతాలో వారికి జమ చేస్తున్నాము.  రుణమాఫీ పథకానికి ఇన్సూరెన్సుతో సంబంధం లేకుండా బ్యాంకులకు చెల్లించడం జరుగుతుంది.  ఆ విధంగా ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది.  ఈ రుణమాఫీ వర్తించని వారు  దాదాపు 42 లక్షల మంది ఉన్నారు.  వీరికి కూడా జనవరి 8 వరకూ సమయం ఇవ్వడం జరిగింది.  ఈలోపు క్లియర్ చేసుకున్నవారికి వారి ఖాతాలో ఇదే పద్ధతిలో జమ చేయడం జరుగుతుంది.  ఆ తరువాత ఖర్చు విషయంలో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.  రుణమాఫీకి బాధ్యతగా ఎవరున్నారుని గౌరవ సభ్యులు అడిగారు.  దీనికి ఒక కమిటీని కూడా పెట్టాము. వి.ఆర్.ఏ, జన్మభూమి అన్నాము.  తరువాత 3 మెన్ కమిటీ కూడా పెట్టాము.  తహశీల్దారు, ఏ.ఓ, జిల్లా లెవల్‌లో కలెక్టర్, జె.డీ అలా కూడా పెట్టాము.  ఈ విధంగా ఎప్పటికప్పుడు జన్మభూమి కమిటీ దృష్టికి వచ్చిన వారిలో రెండు పార్టీలకు చెందిన వాళ్లు ఉంటారు, మూడు పార్టీలకు చెందిన వాళ్లు ఉంటారు.  ఎందుకంటే వారిలో ఎం.పి.టి.సి, లేదా సర్పంచ్ ఉంటారు. మిగిలిన వాళ్లు రూలింగ్ పార్టీకి సంబంధించిన  వాళ్లు ఉంటారు.

సా. 05.40

కాబట్టి, ఇక్కడ అన్ని పార్టీలకు సంబంధించిన సభ్యులున్నారు. అలాగే, ఒక గ్రామంలో వైఎస్సార్ సీపీ ఉంటే, మరొక గ్రామంలో కాంగ్రెస్ వాళ్లుంటారు. ఇంకొన్ని చోట్ల టీడీపీ వాళ్లు ఉంటారు. కాబట్టి, ఎక్కడా వ్యత్యాసం రాకుండా, స్థానికంగా ఉండే విఆర్ఏని రెస్పాన్సిబుల్‌గా పెట్టాము. ఈ విధంగా ఎక్కడ కంప్లెయింట్స్ వచ్చినా వాటిని క్లియర్ చేయడానికి  ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

ప్రస్తుతం రాష్ట్రంలో రైతుల కోసం కాల్ సెంటర్ పెట్టాము. మీరన్నట్టు ఆ నెంబరుకు ఒక కాల్ వచ్చే లోపల, సుమారు  పదో, పదిహేనో కాల్స్ రైతులు చేస్తారు. అందుకు నా ఫోనే ఉదాహరణ. ఇందాకే మన మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు గారు కూడా చెప్పారు. ఒక కాల్ మాట్లాడే లోపల, పది మంది రైతులు వెయింటింగ్‌లో ఉంటారు. వాళ్లు కాల్ చేసినప్పుడు మిస్డ్ కాల్ పడుతుంది. మళ్లీ ఫోన్ చేద్దామంటే అవుట్ గోయింగ్ కాల్ పోవడం లేదు. ఎందుకంటే, ఈ ఫోన్ నుండి ఒక కాల్ బయటకు వెళ్లే లోపలే, రెండో కాల్ వచ్చేస్తుంది. ఫోన్ నెంబర్లు పది అంకెలు కొట్టే లోపలే కాల్ వస్తుంది. డయల్ చేసిన నెంబర్లు ఎగిరిపోతుంటాయి. పోనీ, అటెండ్ అయిన కాల్‌ని ముందుగానే ఫినిష్ చేద్దామంటే, అవతల వాళ్లు శాటిస్ఫై కాకపోతే తిట్టుకుంటారు. అంటే, ఒకసారి కాల్ వచ్చిన తరువాత, కాల్ చేసిన వాళ్లని శాటిస్ఫై చేయకుండా కాల్ కట్ చేయలేము.

ప్రస్తుతం ప్రభుత్వం పెట్టిన కాల్ సెంటరులో కూడా అదే పరిస్థితి. నాలుగు నెంబర్లు పెట్టాము. నాలుగు నెంబర్లలో ఇప్పటి వరకు సుమారు 80 నుండి 90 వేల వరకు కాల్స్ అటెండ్

అయ్యారు. ఎందుకంటే, అందరికీ యాంగ్జయిటీ ఉంటుంది. చిన్న టెక్నికల్ ప్రాబ్లం ఉంటే తప్ప.. ఈ కంప్యూటర్ వచ్చిన తరువాత, 5 ఎకరాల లోపు వాళ్లు కూడా 5 ఎకరాల పైన సాగు చేస్తున్నారు. ఇవన్నీ కరెక్టు చేస్తున్నాము. చివరి నిమిషం వరకు ఎలిజిబిలిటీ ఉన్న ప్రతి ఒక్క రైతుకు కూడా ఈ 82 లక్షల అకౌంట్లు ఏవైతే ఉన్నాయో వారందరికీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఇంకా ఎక్కడైనా టెక్నికల్‌గా మిస్టేక్ జరిగి, వాళ్లకు ఎలిజిబిలిటీ రాకపోయినా అన్నీ క్లారిఫై చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఏ ఒక్కర్నీ అవాయిడ్ చేయాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం లేదు.

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌లో కూడా ఎక్కడా మేం జోక్యం చేసుకోలేదు. బ్యాంకర్లు అప్‌డేట్ చేసి ఎన్ఐసికి సమాచారం ఇస్తున్నారు. ఎన్ఐసి వాళ్లు వాటిని ప్రాసెస్ చేస్తున్నారు. ఈ ప్రాసెస్‌లో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా జోక్యం చేసుకోవడం లేదు. వాళ్లు ఇచ్చిన దాన్నే మన బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తున్నాము. రెండవదేమంటే, ఇప్పుడు రూ.4,600 కోట్లు బ్యాంకులో జమ చేశాము. బ్యాలెన్స్ ఏదైతే సెకండ్ ఫేజ్ ఉందో, దాన్లో ఎంతమంది ఉంటే అంతమందికి రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కనుక, మిగిలిపోయిన 80 శాతం విషయంలో కూడా బ్యాంకర్లతో స్పష్టంగా మేము మాట్లాడటం జరిగింది. వాళ్లంతా రెన్యువల్ చేసుకోవాలి. 20 శాతం మంది సిస్టమ్యాటిక్‌గా లోన్లు తిరిగి కడతారు. ఈ లోపల కూడా ఇంకా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంట్స్ కూడా చేస్తున్నారు. వీలైనంతవరకు నాలుగేళ్లకు పైగా వెళ్లకుండా కూడా చూస్తున్నారు. But, not yet confirmed. ఆ విధంగా అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయని నేను మీకు తెలియజేస్తూ, ప్రభుత్వం ఏదైతే జీఓ ఇష్యూ చేయడం జరిగిందో, దానికి కట్టుబడి ప్రతి ఒక్క రైతుకి కూడా రుణ ఉపశమనం పొందే విధంగా అన్ని రకాల చర్యలూ తీసుకోవడం జరుగుతుందని మీకు తెలియజేస్తున్నాను. ఇంకా ఏమైనా క్లారిఫికేషన్స్ కావాలంటే..

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు: మంత్రి గారూ.. రైతులు, కౌలు రైతులు గురించి చెప్పండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: రూ.1,50,000 ల లోపు రుణముంటే.. ఒక సంవత్సరం కౌలు రైతు తీసుకుంటాడు. రెండవ సంవత్సరం, ఎవరైతే భూ యజమాని ఉంటాడో అతను పంట వేస్తాడు. ఆ విధంగా రూ.1,50,000 వరకు ఇద్దరికీ ఎలిజిబిలిటీ ఉంది. ఒక సంవత్సరం కౌలుకిస్తాము, రెండవ సంవత్సరం సొంతంగా పంట వేసుకున్న భూ యజమానికి కూడా ఇస్తాము. ఒక్కోసారి ఒకే సంవత్సరంలో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌లో ఖరీఫ్ అండ్ రబీని తీసుకుంటే, రెండింటికీ వస్తుంది. క్లారిటీ వచ్చిందా మీకు?

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు: అర్థం కాలేదండీ..

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అంటే ఒక సంవత్సరం భూ యజమాని తన భూమిని కౌలుకిస్తాడు. రెండవ సంవత్సరం ఆయనే సొంతంగా పంట వేస్తాడు. ఎవ్వరికీ కౌలుకివ్వడు. అలాంటప్పుడు, ఇద్దరికీ ఎలిజిబిలిటీ వస్తుంది. అంటే, అటు కౌలు రైతుకూ ఇస్తున్నాము, ఇటు భూ యజమానికీ ఇస్తున్నాము. అయితే, అది రూ.1,50,000 కంటే తక్కువగా ఉంటే ఇస్తున్నాము.

అదే విధంగా ఒకే సంవత్సరంలో ఖరీఫ్, రబీ రెండు పంటలనూ తీసుకుంటాడనుకుందాము. అది కూడా రూ.1,50,000 కంటే తక్కువగా వుంటే, రెండు పంటలకూ ఈ రుణమాఫీ వర్తిస్తుంది.

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావుః మంత్రి గారూ.. కీలకమైన అంశం ఇదే. ఈ రుణమాఫీలో పాస్ బుక్కున్న రైతు అంటే భూ యజమాని ఒక లక్ష రూపాయలు రుణం తీసుకున్నాడనుకుందాము. అతను పొలం కౌలుకిచ్చాడు. కౌలు రైతు జాయింట్ లయబిలిటీ గ్రూపులో ఉన్నాడనుకుందాము. అతను రూ.50,000 తీసుకున్నాడు. ఇలాంటి సందర్భంలో ఎవరి రుణం రద్దవుతుంది?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః ఫస్ట్ ప్రయారిటీ కౌలు రైతు. సెకండ్ ప్రయారిటీ యజమాని. అది కూడా రూ.1,50,000 దాటకూడదు.

శ్రీ సి.రామచంద్రయ్యః ఇప్పుడు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కి సంబంధించి బ్యాంకులు అడ్వాన్స్ చేసేటప్పుడు, ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ ప్రకారం ఏ క్రాప్‌కు ఎంతివ్వాలనేది వాళ్లు ఫిక్స్ చేస్తారు. దాని ప్రకారమే బ్యాంకర్లు ఫండింగ్ చేస్తారు. మరి డ్యూ డిలిజన్స్ జరిగిన తరువాత ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ ప్రకారమే వాళ్లు లోన్ ఫండింగ్ చేస్తారు. అలాంటప్పుడు, ఈ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ తరువాత ఎందుకు డిఫర్ అవుతోంది?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, కొన్ని బ్యాంకులు అడిషనల్‌గా కూడా ఫండ్స్ ఇచ్చాయి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ని బట్టి కాకుండా, కొంత ఎక్సెస్ అమౌంట్స్ కూడా రిలీజ్ చేశాయి. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారమే వీళ్లు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఫిక్స్ చేసినప్పటికీ, దాని ప్రకారం కాకుండా, అదనంగా కూడా రైతులకు రుణాలిచ్చారు.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావుః రుణమాఫీ వ్యవహారంలో కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే మొత్తం 40 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 13 జిల్లాల్లో ఇంకా చనిపోయిన ఉన్నారు. వాళ్లకి సంబంధించి గవర్నమెంటు దగ్గర రికార్డ్సు కూడా ఉన్నాయి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఎక్కడైనా రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాము. అనంతపురం జిల్లాలో ఇప్పటికే ఆరుగురు చనిపోవడం జరిగింది. ఇంకా కొంతమంది చనిపోయారని సమాచారముంది. ఆ మరణాల విషయంలో విచారణ జరుగుతోంది. ఈ చనిపోయినటువంటి వారికి, ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతోంది.

డా. ఎం. గేయానంద్ః మంత్రి గారూ.. అనంతపురంలో కేవలం ఆరు మందే చనిపోయారని అంటున్నారేమిటి?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అంటే, ప్రభుత్వానికి ఇప్పుడు వచ్చిన సమాచారం ఆరుగురు అని. మిగతా వాటిపై విచారణ చేస్తున్నారు.

డా. ఎం. గేయానంద్ః 40 మంది చనిపోయినట్లు పబ్లిక్ డొమైన్‌లో ఉంది సార్. మీరు వాటిని ఎంక్వైరీ చేయండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః గేయానంద్ గారూ, ఆరు మందికి సంబంధించి మాకొచ్చిన రిపోర్టు కలెక్టరు నుండి వచ్చింది. మిగతా వాళ్లు ఏ విధంగా చనిపోయారనేది మాకు తెలియాలి. అవి ఖచ్చితంగా రైతు ఆత్మహత్యలైతే మాత్రం, రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆ మరణాలకు సంబంధించిన విచారణ నివేదిక రావాలి. రుణం వల్ల ఆత్మహత్య చేసుకుంటే మాత్రం ఎక్స్‌గ్రేషియా తప్పకుండా చెల్లిస్తాము.

డా.ఎం. గేయానంద్ః అధ్యక్షా, రైతులు రుణం వల్లనే ఆత్మహత్య చేసుకుంటారు. కనీసం మీరు రుణ మాఫీ చేస్తేనన్నా ఆ కుటుంబాలు సంతోషిస్తాయి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అలా అనుకుంటే, ఇప్పుడు ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించిన ఈ ఆరుగురులో, కొంత మందికి బ్యాంకుల్లో రుణాలేమీ లేవని కూడా రిపోర్టు వచ్చింది.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావుః సార్, చనిపోయేవాడు రుణమాఫీ లేదు కాబట్టి, నేను చనిపోతున్నానని చెప్పి చనిపోతాడా సార్? ఒక వ్యవసాయదారుడు చనిపోయాడు, ఆత్మహత్య చేసుకున్నాడంటే ఇంక అదే కారణం తప్ప, మరేముంటుంది?

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః ఇప్పుడూ.. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి రైతు అయ్యుండాలి. బ్యాంకుల్లో అతనికి అప్పుండాలి. ఇప్పుడు చనిపోయిన కొంత మంది రైతులకు బ్యాంకుల్లో అప్పు కూడా లేదు. ఏ కారణం చేతనో చనిపోయుంటారు. అలా చనిపోయిన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలంటే ఎలా? కేవలం రైతు ఆత్మహత్యలకు మాత్రమే ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.

సా.5.50

శ్రీ మెట్టు గోవిందరెడ్డి: అధ్యక్షా, బళ్లారిలో కూడా రూ. 1 కోట్లు లోనుగా ఇచ్చారు.

శ్రీ గుండుమల తిప్పేస్వామి: అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఉన్న ఐదారు మండలాల్లో పూర్వం బ్యాంకు ఉండేది కాదు. కాబట్టి కర్నాటక వెళ్లి గతంలో రైతులు పంట రుణాలు తీసుకునేవారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో భూమి ఉండి ఇతర రాష్ట్రాల్లో రైతులు బ్యాంకు రుణాలు తీసుకోవడం ఇంతవరకూ మా దృష్టికి రాలేదు. తప్పకుండా దీనిని వెరిఫై చేస్తాము. లోన్ కావలసిన వారికి ఆధార్‌కార్డు మరియు రేషన్‌కార్డులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండాలి.

శ్రీ సి.రామచంద్రయ్య: మంత్రిగారూ, ఏదో ఒక ఐడెంటిఫికేషన్ కార్డు ఇస్తే చాలు కదా!

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: ఆధార్‌కార్డు తప్పనిసరిగా ఉండాలి. రేషన్‌కార్డు లేదా ఓటర్‌కార్డు కూడా ఉండాలి. 10-1 అడంగళ్ లేదా పాస్‌బుక్ ఉండాలి. ఎల్.ఈ.సి.కి అయితే ఆధార్‌కార్డు మరియు ఓటర్ కార్డు ఉంటే చాలు. ఎల్.ఈ.సి. కార్డుదారులకు నియమాలు చాలా సరళతరం చేయడం జరిగింది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. విశాఖపట్నం జిల్లాలో పొలం ఉంది. బ్యాంకు నుంచి డబ్బు తీసుకున్నారు. పిల్లల చదువుకోసం హైదరాబాదులో ఆయన ఉండడం వల్ల ఆధార్ కార్డు ఇక్కడ ఉంది. ఆధార్‌కార్డు హైదరాబాదులో ఉన్న వారికి మేము విశాఖపట్నంలో ఎందుకు రుణమాఫీ ఇస్తామని వారు చెబుతున్నారు. ఇటువంటి కేసులు చాలా పెండింగ్‌లో ఉన్నాయి. హైదరాబాదులో ఆధార్‌కార్డు కలిగివున్న వారికి కూడా ఇస్తామని ఏవో కొన్ని పత్రికల్లో వచ్చింది. ఆ వార్త వాస్తవమా, కాదా అనేది మంత్రిగారు చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను. సుమారు 90 శాతం మంది పిల్లల చదువుకోసం లేదా చిన్నచిన్న వ్యాపారాల కోసం హైదరాబాదులో నివసిస్తూ, ఆంధ్రాకు వెళుతూ, వస్తూ అక్కడున్న పొలాలను చూసుకునేవారు చాలా మంది ఉన్నారు. వారికి కూడా న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ఆధార్‌కార్డు ఇక్కడ ఉన్నందువల్ల వారికి అక్కడ రుణమాఫీ ఇవ్వకపోవడం అనేది సరైంది కాదనేది నా ఉద్దేశ్యం.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, ఇప్పటివరకూ ఉన్న సమాచారం ప్రకారం, ఆధార్‌కార్డు హైదరాబాద్‌లో కావచ్చు, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ తీసుకున్నా, రేషన్‌కార్డు ఇతర రాష్ట్రాల్లో ఎక్కడున్నా ఇప్పటివరకు అయితే రుణమాఫీ వర్తించడంలేదు. కానీ, ఇవన్నీ అయ్యాక, ముఖ్యమంత్రిగారి దృష్టిలో పెట్టి ఏదైనా పరిశీలనలోకి తీసుకోవాలి. అదే విధంగా, ఇతర రాష్ట్రాల్లో బ్యాంకుల్లో లోను తీసుకున్నా రుణమాఫీ వర్తించదని చెబుతున్నారు. ఆంధ్రాలో భూమి ఉండి, ఆంధ్రాలో ఆధార్‌కార్డు ఉన్నా, ఇతర రాష్ట్రాల్లో లోను తీసుకున్నా నేటికయితే వర్తించదు. ఈ 82 లక్షల అకౌంట్లు క్లోజ్ అయ్యాక గౌరవసభ్యులు చెప్పిన కేసులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి మళ్లీ సవరణ చేయవలసిన అవసరముంది. వీటిని తప్పకుండా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది.

Now statistics for the Twenty Second Session held from 18-12-2014 to 23-12-2014

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days the Council sat | : | 05 |
| 2. | No. of hours the Council worked | : | 19 |
| 3. | No. of Short Questions Answered | : | 35 |
| 4. | No. of Answers to Starred Questions | : | 15 |
| 5. | No. of Supplementaries | : | 58 |
| 6. | No. of Answers to Short Notice Questions | : | 04 |
| 7. | No. of speeches made by the Members | : | 50 |
| 8. | No. of Bills passed | : | 05 |
| 9. | No. of Short Discussions Answered | : | 03 |
| 10. | No. of resolutions moved by the Government | : | 02 |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 14-06-2014**

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | : | 13 |
| 2. | Telugu Desam Party | : | 08 |
| 3. | Communist Party of India | : | 01 |
| 4. | YSR Congress Party | : | 01 |
| 5. | Progressive Democratic Front | : | 06 |
| 6. | Progressive Recognized Teachers Union | : | 02 |
| 7. | Nominated | : | 06 |
| | Total | : | 37 |

Now with the consent of the House, I adjourn the House *sine die*.

(With the consent of the House, the House was adjourned at 05.58 p.m. *sine die*)

---